www.andhrajyothy.com
వెల (Price) : Rs. 6.50
వరంగల్

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHI
పేజీలు: 14
సంపుటి (Volume) : 23
సంచిక (Issue) : 200

శనివారం | 18-10-2025

శ్రీ విశ్వావసునామ సంవత్సరం, దక్షిణాయనం, శరదృతువు, ఆశ్వయుజమాసం, బహుళపక్షం; తిథి: ద్వాదశి మ.12:19 తదుపరి త్రయోదశి; నక్షత్రం: పుబ్బ మ.3:42 తదుపరి ఉత్తర, వర్జ్యం: రా.11:32-1:16; దుర్ముహూర్తం: ఉ.6:12-7:45, అమృతఘడియలు: ఉ.8:50-10:33; రాహుకాలం: ఉ.9:00-10:30; సూర్యోదయం: 6:12; సూర్యాస్తమయం: 5:47

Warangal | Hyderabad | Mahaboobnagar | Vijayawada | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru

నేరస్థుడి చేతిలో కానిస్టేబుల్ హత్య



మృతిచెందిన కానిస్టేబుల్ ప్రమోద్ (ఫైల్)

- నిజామాబాద్ జిల్లా కేంద్రంలో నడిరోడ్డుపై దారుణం
- బైక్ చోరీ కేసు నిందితుణ్ని అరెస్ట్ చేసి బైక్ మీద తీసుకెళ్తుండగా వెనుక నుంచి కానిస్టేబుల్ ఛాతీలో పొడిచిన నిందితుడు
- అడ్డుకునేందుకు ప్రయత్నించిన ఎస్సైపై కూడా దాడి.. పరార్
- నిందితుడి కోసం గాలిస్తున్న పోలీసులు

12





నర్సరీ నుంచి 4వ తరగతి వరకు..

ప్రత్యేకంగా కొత్త బడులు

- వచ్చే విద్యా సంవత్సరంలో ప్రయోగాత్మకంగా..
- కార్పొరేట్ స్కూళ్ల తరహాలో వసతుల కల్పన
- విద్యార్థులకు అల్పాహారం, పాలు, భోజనం
- సౌకర్యాలు లేని పాఠశాలలు ఇతర బడుల్లో విలీనం

13

- అన్ని ప్రభుత్వ బడుల్లో వసతుల కల్పన ప్రణాళిక
- విద్యాశాఖపై సమీక్షలో సీఎం రేవంత్ ఆదేశం
- ఉన్నతవిద్యలో సంస్కరణలపై సీఎంకు ఉన్నత విద్యా మండలి నివేదిక

నేడు తెలంగాణ బీసీ బంద్

42% రిజర్వేషన్లపై హైకోర్టు స్టేకు నిరసనగా బీసీ జేఏసీ పిలుపు



బంద్‌కు మద్దతుగా హైదరాబాద్‌లో నిర్వహించిన సంఘీభావ ర్యాలీలో అంబేడ్కర్ విగ్రహం వద్ద ఆర్.కృష్ణయ్య, మందకృష్ణ, అద్దంకి దయాకర్, జాజుల శ్రీనివాస్‌గౌడ్, దాసు సురేశ్, రాజారాం యాదవ్ తదితరులు

- అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల మద్దతు
- పలు విద్యా, వ్యాపార సంస్థల స్వచ్ఛంద మద్దతు
- 42 శాతం రిజర్వేషన్లు సాధించేదాకా ఉద్యమం
- సుప్రీంకోర్టు ఏమైనా శిలాశాసనమా?: కృష్ణయ్య
- అందరూ బంద్‌కు మద్దతుగా నిలవాలి: జాజుల
- జర్నలిస్టులూ బాసటగా నిలవాలి: దాసు సురేశ్
- కాంగ్రెస్ శ్రేణులు పాల్గొనాలి: మహేశ్‌గౌడ్
- శాంతియుతంగా నిర్వహించాలి.. అవాంఛనీయ ఘటనలకు పాల్పడితే కఠిన చర్యలు: డీజీపీ
- **కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డి అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్తే మేమూ వస్తాం**
- బీసీ రిజర్వేషన్లను బీజేపీ అడ్డుకుంటోంది
- పార్లమెంట్‌లో బిల్లు పెట్టకుండా జాప్యం చేస్తోంది: ఉప ముఖ్యమంత్రి భట్టి

హైదరాబాద్/హైదరాబాద్ సిటీ, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్ల కల్పనపై హైకోర్టు ఇచ్చిన స్టేను నిరసిస్తూ బీసీ సంఘాల జేఏసీ శనివారం తెలంగాణ బంద్ నిర్వహించనుంది. ఈ బంద్‌కు రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలతోపాటు పలు ప్రజా సంఘాలు మద్దతు తెలిపాయి. విద్యా సంస్థలు, వ్యాపార వర్గాలు స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొనాలని బీసీ జేఏసీ కోరడంతో ఆయా వర్గాలు కూడా సానుకూలత వ్యక్తం చేశాయి. కొన్ని ఇంజనీరింగ్ కాలేజీలు, విద్యాసంస్థలు సెలవు ప్రకటించాయి. కాగా, బంద్‌కు టీజీఎస్ ఆర్టీసీ కూడా మద్దతు తెలపాలని బీసీ సంఘాలు కోరాయి. దీనిపై ఆర్టీసీ కార్మిక సంఘాలు కూడా కొంతమేర సుముఖత వ్యక్తం చేశాయి. అయితే ఉదయం బంద్‌లో పాల్గొని, తీవ్రత తగ్గిన తరువాత బస్సులు

మిగతా 12వ పేజీలో...

స్థానిక ఎన్నికలు ఎప్పుడు?

- రెండు వారాల్లోగా వివరాలు తెలియజేయండి
- రాష్ట్ర ప్రభుత్వం, ఎస్ఈసీకి హైకోర్టు ఆదేశం
- **42% రిజర్వేషన్ల జీవోపై మాత్రమే హైకోర్టు స్టే**
- ఎన్నికలు ఆపాలని ఎక్కడా చెప్పలేదు
- పాత 50% రిజర్వేషన్లతో ఎన్నికల ప్రక్రియ కొనసాగించాలని స్పష్టం చేసింది
- కాబట్టి కొత్తగా ఎన్నికల నోటిఫికేషన్ ఇవ్వాలి
- ధర్మాసనం ఎదుట పిటిషనర్ వాదనలు

హైదరాబాద్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థలకు ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారో చెప్పాలని హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఎన్నికల షెడ్యూల్ వివరాలు తమకు తెలియజేయాలని ప్రభుత్వం తోపాటు రాష్ట్ర ఎన్నికల కమిషన్ (ఎస్ఈసీ)కు ఆదేశాలు జారీచేసింది. వివరాలు తెలిపేందుకు రెండు వారాల గడువిచ్చింది. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ కోసం ఇటీవల జారీచేసిన నోటిఫికేషన్‌ను నిలిపివేస్తూ ఎస్ఈసీ జారీచేసిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ మంచిర్యాల జిల్లా లక్సెట్టిపేట మండలం కొత్తకొమ్ముగూడేనికి చెందిన రెంక సురేందర్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై ప్రధాన న్యాయమూర్తి

మిగతా 13వ పేజీలో...

కేసీఆర్ హయాంలో.. ఓటర్ల సమాచారం

దుర్వినియోగం

2019 నవంబరు 1న 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన పరిశోధనాత్మక కథనం


బిగ్‌బాస్ చూస్తున్నాడు!
పౌరుల కదలికలపై సర్కారు నిఘా నేత్రం
భారత జర్నలిస్టుల ఫోన్లు హ్యాక్
ప్రైవేటు సంస్థతో కలిసి ఐటీ శాఖ కృత్రిమ మేధ ఉపకరణం

- ఆధార్‌తో లింకు కోసం మా నుంచి డేటా తీసుకుంది
- ఆరేళ్లపాటు సమాచారాన్ని తన గుప్పిట్లో ఉంచుకుంది
- పౌరుల వ్యక్తిగత డేటాను దుర్వినియోగం చేసింది
- చివరికి దానిని ప్రైవేటు కంపెనీలకూ అప్పగించింది
- కేంద్ర ఎన్నికల సంఘానికి రాసిన లేఖలో రాష్ట్ర సీఈవో
- దీనిపై 2019లోనే 'ఆంధ్రజ్యోతి' కథనాలు
- ప్రజల సమాచారమంతా పోసిడెక్స్ కంపెనీ చేతుల్లోకి..
- అప్పట్లో ఖండించిన సర్కారు.. ఇప్పుడు నిజమని నిర్ధారణ
- 2018 అసెంబ్లీ ఎన్నికల్లో రాజకీయ లబ్ధికి వినియోగం

హైదరాబాద్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): కేసీఆర్ హయాంలో రాష్ట్ర ప్రభుత్వం ఓటర్ల జాబితాను చేజిక్కించుకుని, ప్రభుత్వ పథకాల కోసం దానిని దుర్వినియోగం చేసిందని ఎన్నికల ప్రధానాధికారి సి.సుదర్శన్ రెడ్డి కేంద్ర ఎన్నికల సంఘానికి(సీఈసీ) తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 2.16 లక్షల మంది పింఛనుదారులను అప్పటి రాష్ట్ర ప్రభుత్వం ముఖ గుర్తింపు ద్వారా ఎంపిక చేసిందని, వారి ఫొటోలు, చిరునామా తదితర వివరాలను దుర్వినియోగం చేసిందన్నారు. ఈ మేరకు సీఈసీకి ఇటీవల లేఖ

మిగతా 12వ పేజీలో...





ఆయుధాలు వీడిన మావోయిస్టులతో ఆశన్న (వృత్తంలో)

ఆయుధం వీడి..

- జన జీవన స్రవంతిలోకి మావోయిస్టు అగ్ర నేత ఆశన్న
- మరో 208 మంది కూడా..
- వీరిలో 110 మంది మహిళలు
- పోరు వదల్లేదు.. ఇకపై రాజ్యాంగబద్ధంగా పని: ఆశన్న

2

జూబ్లీహిల్స్‌లో అట్టహాసంగా

నవీన్ నామినేషన్

- పాల్గొన్న మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్, గద్వాల విజయలక్ష్మి, వీహెచ్, అజారుద్దీన్
- సర్కారు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే గెలిపిస్తాయి: పొన్నం
- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్‌కు మజ్లిస్ మద్దతు
- మా మద్దతు కాంగ్రెస్‌కే: కూనంనేని
- కాంగ్రెస్‌కు ఎంఐఎం మద్దతు సిగ్గుచేటు: బండి సంజయ్



నామినేషన్ దాఖలు చేయడానికి ర్యాలీగా వెళ్తున్న నవీన్

బంజారాహిల్స్, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక బరిలోకి దిగిన వి.నవీన్ యాదవ్.. శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. ఇంట్లో తల్లిదండ్రుల ఆశీర్వాదం తీసుకున్న ఆయన.. రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్‌యాదవ్‌తో


మిగతా 13వ పేజీలో...



బంగారం @ రూ. 1.35 లక్షలు

- ఒక్కరోజులోనే రూ.3,200 పెరుగుదల
- ధన త్రయోదశి నేపథ్యంలో ఒక్కసారిగా డిమాండ్
- స్వల్పంగా తగ్గిన వెండి ధర
- **10 నిమిషాల్లో ఇంటి వద్దకే బంగారం!**
- సేవలు ప్రారంభించిన స్విగ్గీ ఇన్‌స్టామార్ట్, బ్లింకిట్

9



గుజరాత్ మంత్రివర్గంలోకి క్రికెటర్ జడేజా భార్య రివాబా!

» 26 మందితో మెగా క్యాబినెట్ ఏర్పాటు



గాంధీనగర్, అక్టోబరు 17: గుజరాత్ సీఎం భూపేంద్ర పటేల్ తన మంత్రివర్గాన్ని పునర్వ్యవస్థీకరించారు. మెగా క్యాబినెట్‌ను ఏర్పాటు చేశారు. గత మంత్రివర్గంలో 17 మంది ఉండగా.. ప్రస్తుతం ఆ సంఖ్య 26కు చేరింది. తాజా క్యాబినెట్‌లో 19 మంది కొత్త వారికి చోటు కల్పించారు. ఇందులో అనూహ్యంగా క్రికెటర్ రవీంద్ర జడేజా భార్య రివాబాకు కూడా అవకాశం దక్కింది. మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణలో భాగంగా సీఎం భూపేంద్ర పటేల్ మినహా మిగిలిన 16 మంది మంత్రులూ గురువారం రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. గుజరాత్‌లో 2027లో అసెంబ్లీ ఎన్నికలు జరగనుండగా.. కొద్ది నెలల్లోనే స్థానిక సంస్థలకు ఎన్నికలు జరగనున్నాయి. ఈ తరుణంలో మంత్రివర్గాన్ని పునర్వ్యవస్థీకరించడం గమనార్హం. శుక్రవారం గుజరాత్ గవర్నర్ ఆచార్య దేవవ్రత్ నూతన మంత్రులతో ప్రమాణం చేయించారు. పాత వారిలో హోం శాఖ సహాయ మంత్రిగా చేసిన సంఘావికి డిప్యూటీ సీఎంగా పదోన్నతి కల్పించడం విశేషం. 2022లో జరిగిన గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో రివాబా జామ్‌నగర్ నార్త్ నుంచి గెలుపొందారు.

5 కోట్ల నగదు.. కిలోన్నర నగలు!

» పంజాబ్ డీఐజీ భుల్లార్ నివాసాల్లో స్వాధీనం

మొహాలీ, అక్టోబరు 17: పంజాబ్‌లో అవినీతి తిమింగలం సీబీఐకి చిక్కింది. తుక్కు వ్యాపారిని లంచం డిమాండ్ చేసిన కేసులో రోపర్‌రేంజ్ డీఐజీ హర్‌చరణ్‌సింగ్ భుల్లార్‌ను గురువారం సీబీఐ అధికారులు పట్టుకున్నారు. ఆయనతో పాటు మధ్యవర్తిని కూడా అరెస్టు చేశారు. ఈ నేపథ్యంలోనే డీఐజీకి చెందిన నివాసాల్లో తనిఖీలు చేసి.. ఏకంగా రూ.5 కోట్ల నగదు, 1.5 కిలోల ఆభరణాలు, 22 లగ్జరీ వాచ్‌లు, 2 విలాసవంతమైన కార్లు, 40 లీటర్ల మద్యం, పలు తుపాకులు, మందుగుండు సామగ్రిని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. సీబీఐ వివరాల మేరకు.. ఫతేగఢ్ సాహిబ్ జిల్లాకు చెందిన తుక్కు వ్యాపారి ఆకాశ్ భట్టాపై నమోదైన చోరీ కేసును కొట్టేసేందుకు.. అలాగే అతడి వ్యాపారంపై చర్యలు తీసుకోకుండా ఉండేందుకు మధ్యవర్తి ద్వారా డీఐజీ హర్‌చరణ్ సింగ్ లంచం డిమాండ్ చేశారు. రూ.8 లక్షలతో పాటు నెలవారీ మామూళ్లు ఇవ్వాలని బెదిరించారు. దీంతో ఆకాశ్ భట్టా సీబీఐని ఆశ్రయించాడు. ఈ నేపథ్యంలోనే అతడి నుంచి 8 లక్షలు తీసుకుంటుండగా మధ్యవర్తిని సీబీఐ పట్టుకుంది.

ఆహార ఉత్పత్తులపై ఓఆర్‌ఎస్ వద్దు

» కంపెనీలకు ఎఫ్‌ఎస్‌ఎస్‌ఏఐ ఆదేశం

న్యూఢిల్లీ, అక్టోబరు 17: ఆహార ఉత్పత్తుల ప్యాకేజీల మీదగానీ, వాటికి సంబంధించిన ప్రకటనల్లోగానీ ఓఆర్‌ఎస్ (ఓరల్ రీహైడ్రేషన్ సొల్యూషన్) అనే పదాన్ని ఉపయోగించకూడదని భారత ఆహార భద్రత, ప్రమాణాల సంస్థ (ఎఫ్‌ఎస్‌ఎస్‌ఏఐ) ఆదేశాలు జారీ చేసింది. ఆహార ఉత్పత్తుల బ్రాండ్‌నేమ్‌లతో ఓఆర్‌ఎస్ పదాన్ని కలిపి ఉపయోగించటం ఆహార భద్రత, ప్రమాణాల చట్టం-2006కు విరుద్ధమని తెలిపింది. ఈ మేరకు ఓఆర్‌ఎస్ వాడకంపై గతంలో ఇచ్చిన మినహాయింపును ఉపసంహరించుకుంది. 'ప్రపంచ ఆరోగ్య సంస్థ సిఫార్సుల మేరకు రూపొందించిన ఓఆర్‌ఎస్ ఫార్ములా కాదు' అనే హెచ్చరికతో ఓఆర్‌ఎస్ పదాన్ని ఉపయోగించుకోవటానికి ఎఫ్‌ఎస్‌ఎస్‌ఏఐ 2022 జూలైలో, 2024 ఫిబ్రవరిలో అనుమతులు జారీ చేసింది. అయితే, దీనివల్ల వినియోగదారులను మోసపుచ్చేలా కంపెనీలు తప్పుడు ప్రకటనలు ఇస్తున్నట్లు వెల్లడైందని తాజాగా నిర్ధారించింది. ఎఫ్‌ఎస్‌ఎస్‌ఏఐ నిబంధనల్లో మార్పు వెనుక హైదరాబాద్‌కు చెందిన పిల్లల డాక్టర్ శివరంజనీ సంతోష్ ఉండటం విశేషం. ఎఫ్‌ఎస్‌ఎస్‌ఏఐ గతంలో ఇచ్చిన మినహాయింపుతో పలు కంపెనీలు.. అత్యధికంగా చక్కెర ఉంటున్న ద్రావకాలను ఓఆర్‌ఎస్ పేరుతో విక్రయిస్తున్నాయని శివరంజనీ గత 8 ఏళ్లుగా న్యాయపోరాటం చేశారు.

ఇన్ఫోసిస్ వారు బృహస్పతులా: సిద్దరామయ్య

బెంగళూరు, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): కర్ణాటకలో సామాజిక, ఆర్థిక సమగ్ర గణాంకాల కోసం చేపడుతున్న కులగణన సర్వేలో పాల్గొనేది లేదన్న ప్రముఖ టెక్ కంపెనీ ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకులు నారాయణ మూర్తి, సుధామూర్తి దంపతులపై సీఎం సిద్దరామయ్య మండిపడ్డారు. ఇన్ఫోసిస్ వారు బృహస్పతులా అంటూ ప్రశ్నించారు. సర్వే చేస్తున్నది బీసీ కమిషన్ ద్వారా అయినా కేవలం వెనుకబడినవర్గాల కోసం మాత్రమే కాదన్నారు. రాష్ట్రంలో ఏడు కోట్లమంది సర్వేలో పాల్గొంటుండగా ఇన్ఫోసిస్ వ్యవస్థాపకులు వివరాలు ఇవ్వమని చెప్పడం సమంజసం కాదన్నారు.

జనాభా లెక్కల ప్రక్రియ ప్రారంభం!

న్యూఢిల్లీ, అక్టోబరు 17: జనగణన-2027 ప్రక్రియను కేంద్రం ప్రారంభించింది. పౌరులు ఈ ఏడాది నవంబరు 1 నుంచి 7 వరకు స్వీయ ఎన్యూమరేషన్ విండో ద్వారా తమ వ్యక్తిగత వివరాలను డిజిటల్‌గా సమర్పించవచ్చని ప్రకటించింది. 2027లో నిర్వహించనున్న జనాభా లెక్కల తొలి దశకు సంబంధించి నవంబరు 10 నుంచి 30 మధ్య ముందస్తు కసరత్తు జరుగుతుందని ఉన్నతాధికారి ఒకరు శుక్రవారం వెల్లడించారు. ఇందులో భాగంగా అన్ని రాష్ట్రాలు, యూటీల్లో ఎంపిక చేసిన ప్రాంతాల్లో హౌస్ లిస్టింగ్, హౌసింగ్ సెన్సస్ వంటివి జరుగుతాయని పేర్కొన్నారు. స్వీయ ఎన్యూమరేషన్ ఆప్షన్ నవంబరు 1-7 వరకు అందుబాటులో ఉంటుంది.

లేహ్ అల్లర్లపై దర్యాప్తునకు జస్టిస్ చౌహాన్ కమిషన్

న్యూఢిల్లీ, అక్టోబరు 17: కేంద్రపాలిత ప్రాంతం లద్దాఖ్‌లోని లేహ్‌లో జరిగిన అల్లర్లపై దర్యాప్తు జరిపేందుకు సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి.ఎస్.చౌహాన్ ఆధ్వర్యంలో కమిషన్‌ను నియమిస్తూ శుక్రవారం కేంద్ర హోంశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. సెప్టెంబరు 24న లేహ్‌లో జరిగిన అల్లర్లలో 1999నాటి కార్గిల్ యుద్ధంలో పాల్గొన్న మాజీ జవాను సహా, నలుగురు మరణించారు. దీనిపై సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తితో దర్యాప్తు చేయించాలని ఆందోళనకారులు డిమాండు చేస్తూ వస్తున్నారు. ఇందుకు కేంద్రం సానుకూలంగా స్పందించింది.



ఆయుధం వీడి..

జన జీవనంలోకి మావోయిస్టు అగ్ర నేత ఆశన్న సహా 208 మంది

» ఛత్తీస్‌గఢ్ సీఎం విష్ణుదేవ్ సాయి సమక్షంలో భారీగా ఆయుధాల అప్పగింత

చర్ల/చింతూరు, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): దాదాపు మూడున్నర దశాబ్దాల సాయుధ పోరాటానికి మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు తక్కెళ్లపల్లి వాసుదేవరావు అలియాస్ ఆశన్న వీడ్కోలు పలికారు. ఆయనతోపాటు దండకారణ్యం స్పెషల్ జోనల్ కమిటీ సభ్యులు భాస్కర్ (రాజ్‌మాన్ మాంధవీ), రాజు సలాం, వెన్ను దట్టి (సంతు), మాడ్ డివిజన్ కార్యదర్శి రణిత సహా మొత్తం 208 మంది మావోయిస్టులు ఆయుధాలు వీడారు. వీరిలో 110 మంది మహిళలు ఉండగా, 98 మంది పురుషులు. జగదల్‌పూర్‌లోని పోలీస్ లైన్‌లో ఛత్తీస్‌గఢ్ సీఎం విష్ణుదేవ్ సాయి సమక్షంలో శుక్రవారం వీరంతా ఆయుధాలు అప్పగించారు. దేశంలో ఇంత భారీ సంఖ్యలో మావోయిస్టులు లొంగిపోవడం మావోయిస్టు చరిత్రలో ఇదే మొదటిసారి. ఈ లొంగుబాటు చరితలో నిలిచిపోతుందని సీఎం విష్ణుదేవ్ సాయి అన్నారు. కాగా, గడిచిన మూడు రోజుల్లోనే 348 మంది మావోయిస్టులు మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్‌ల్లో జన జీవన స్రవంతిలో కలిశారు.

ఎర్ర గులాబీలతో స్వాగతం

కాంకేర్ జిల్లా నుంచి 60 మంది, బీజాపూర్ నుంచి 148 మంది మావోయిస్టులు గురువారం అడవుల నుంచి బయటకు వచ్చి జన జీవన స్రవంతిలో కలిసిన సంగతి తెలిసిందే. వీరిని ప్రత్యేక బస్సుల్లో జగదల్‌పూర్‌లోని పోలీస్ లైన్ కార్యాలయానికి తరలించారు. శుక్రవారం ఉదయం వారిని సీఎం సభ ప్రాంగణం వద్దకు బస్సుల్లో తీసుకొచ్చారు. కొంత మంది మావోయిస్టులు డ్రెస్ కోడ్ మార్చగా.. మరి కొంతమంది సివిల్ దుస్తుల్లో వచ్చారు. అత్యధికులు మాత్రం మావోయిస్టు పార్టీ డ్రెస్ కోడ్‌లోనే అక్కడికి చేరుకున్నారు. ఛత్తీస్‌గఢ్ డీజీపీ అరుణ్ దేవ్ గౌతమ్ వారికి స్వాగతం పలికారు. శాంతి, ప్రేమ, నూతన జీవితానికి గుర్తుగా రాజ్యాంగం పుస్తకం, ఎర్ర గులాబీ అందజేశారు. ఆశన్నను మాత్రం కారులో సభా ప్రాంగణానికి తీసుకొచ్చారు. లొంగిపోయిన 208 మంది మావోయిస్టులు ఇప్పటి వరకు తాము వాడిన 153 తుపాకులను అప్పగించారు. వాటిలో ఎల్ఎంజీ తుపాకీ 1, ఏకే 47 తుపాకులు 19, ఇన్సాస్ తుపాకులు 23, ఎల్ఎల్ఆర్ 17, 303 రైఫిళ్లు 36, కార్బన్ 4, బీజీఎల్ తుపాకులు 11, 12 బోర్ తుపాకులు 41, పిస్టోలు ఒకటి ఉన్నాయి.

మౌనంగా కనిపించిన అన్నలు

లొంగిపోవడానికి వచ్చిన మావోయిస్టులు మౌనంగా కనిపించారు. వారి ముఖాల్లో ఏమాత్రం చిరునవ్వు కనిపించలేదు. బస్సులు దిగిన దగ్గర నుంచి పోలీసులు చెప్పినట్లు చేశారు. కార్యక్రమం ముగింపులో లొంగిపోయిన అందరితో రాజ్యాంగంపై ప్రమాణం చేయించారు. కాగా, "నేటి నక్సల్స్ లొంగుబాటు చారిత్రక విజయం. లొంగిపోయిన వారికి రాష్ట్ర ప్రభుత్వం మూడేళ్లపాటు ఆర్థిక సాయం అందిస్తుంది. ఇల్లు, భూమి కూడా ఇస్తాం" అని విష్ణుదేవ్‌సాయి వ్యాఖ్యానించారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి విజయ శర్మ మాట్లాడుతూ, లొంగిపోయిన వారు డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ (డీఆర్‌జీ)లో చేరతామంటే అవకాశం కల్పిస్తామని, డీఆర్‌జీలో కేవలం 10 శాతం మాత్రమే లొంగిపోయిన నక్సల్స్ ఉన్నారని తెలిపారు.

ఆయుధాలు అప్పగించింది వీరే..

సెంట్రల్ కమిటీ సభ్యుడు ఆశన్న

దండకారణ్య స్పెషల్ జోన్ కమిటీ సభ్యులు	- 4
రీజనల్ కమిటీ మెంబర్	- 1
డివిజన్ కమిటీ సభ్యులు	- 21
ఏరియా కమిటీ సభ్యులు	- 61
పార్టీ సభ్యులు	- 98
పీఎల్‌జీఏ సభ్యులు	- 22

తుపాకులు అప్పగించడంపై అన్నల గుర్రు!

ఆయుధాలు వీడాలని లేఖలు రాస్తూ మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్‌లో లొంగిపోయిన కేంద్ర కమిటీ మాజీ సభ్యులు అభయ్, ఆశన్నపై మావోయిస్టు పార్టీ గుర్రుగా ఉన్నట్టు తెలుస్తోంది. కొద్ది రోజుల క్రితమే కేంద్ర కమిటీ ఓ లేఖ విడుదల చేసింది. "లొంగిపోవడం మీ వ్యక్తిగత అభిప్రాయం. అది పార్టీ అభిప్రాయం కాదు" అని అందులో స్పష్టం చేసింది. లొంగిపోతే లొంగిపోవాలని, కానీ, పార్టీ ఇచ్చిన తుపాకులను పార్టీకి అప్పగించి లొంగిపోవాలంటూ వారికి సూచించింది. తుపాకులు ఇవ్వకపోతే పీఎల్‌జీఏతో దాడి చేయిస్తామని కూడా హెచ్చరించింది. కానీ, అభయ్, ఆశన్నలు తమ దళాలతో లొంగిపోతూ భారీగా ఆయుధాలను అప్పగించారు. ఈ నేపథ్యంలో, 200పైగా తుపాకులను పోలీసులకు అప్పగించడంపై మావోయిస్టు అగ్రనాయకత్వం గుర్రుగా ఉందన్న వార్తలొస్తున్నాయి.

మావోయిస్టుల్లో చీలికలు తీవ్రతరం

మావోయిస్టు ఉద్యమంలో చీలికలు తీవ్ర రూపం దాల్చాయని, ఆయుధాలు వదిలి లొంగిపోయేందుకు ఇంకా చాలామంది మావోయిస్టులు సిద్ధంగా ఉన్నారని ఇటీవల లొంగిపోయిన మావోయిస్టు అగ్రనేత మల్లోజుల వేణుగోపాల్‌రావు (సోను, భూపతి) తమకు చెప్పినట్లు పోలీసు వర్గాలు తెలిపాయి. "ఉద్యమం రెండు గ్రూపులుగా చీలిపోయింది. శాంతి చర్చలను కోరుతున్న సోను, ఆశన్న, రాజ్‌మాన్ మందావీ తదితరులు ఒక గ్రూపు కాగా, ఈ ప్రతిపాదనను వ్యతిరేకిస్తున్న దేవ్‌జీ, హిడ్మా, ప్రభాకర్ తదితరులు మరో గ్రూపుగా ఏర్పడ్డారు" అని పేర్కొన్నాయి.

లోకం తీరు



వదులుతోంది ఆయుధాలనే.. పోరును కాదు

» పంథాను మార్చుకుని రాజ్యాంగబద్ధంగా పనిచేస్తాం: ఆశన్న

భారీ సంఖ్యలో మావోయిస్టులతో కలిసి వచ్చి ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వానికి ఆయుధాలను అప్పగించిన కేంద్ర కమిటీ సభ్యుడు ఆశన్న.. దానికి ఒకరోజు ముందు జాతీయ న్యూస్ చానల్‌తో మాట్లాడారు. తాము ఆయుధాలను మాత్రమే వదిలిపెడుతున్నామని, పోరాటాన్ని కాదని తెలిపారు. తమ చర్యను లొంగుబాటుగా ప్రభుత్వం భావిస్తే తమకు అభ్యంతరం లేదన్నారు. "పోరాటం కొనసాగుతుంది. అయితే, పోరాటానికి సంబంధించిన పంథా మారుతుంది. ఆయుధాలతో ప్రజా యుద్ధాన్ని కొనసాగించలేమని మా పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి నంబాళ్ల కేశవరావు(బసవరాజ్) సహా పలువురు సీనియర్ నాయకులు గ్రహించారు" అని తెలిపారు. ఈ ఏడాది మే 25న జరిగిన ఎన్‌కౌంటరులో ఆయన మరణించారని, ఆయుధాలను వదిలి, భవిష్యత్తు ప్రణాళికలను ప్రజాస్వామ్య పద్ధతిలో రూపొందించాలని అంతకుముందు ఆయన సూచించారని ఆశన్న తెలిపారు. ఆయన మరణం తర్వాత ఈ అంశంపై తమ పార్టీలో అంతర్గత కుమ్ములాటలు, అసమ్మతి పెరిగిపోయాయని వివరించారు. ప్రభుత్వ బలగాల్లో చేరి తాము నక్సల్స్ వ్యతిరేక ఆపరేషన్లలో భాగం కాబోమన్నారు.

అన్నల దారెటు!?

లొంగుబాటా..!? సమరం కొనసాగింపా!?

» 3000 నుంచి 500కు పడిపోయిన సంఖ్య

హైదరాబాద్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): ఎన్‌కౌంటర్లు, వరుస లొంగుబాట్లతో మావోయిస్టులతోపాటు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుల సంఖ్య కూడా గణనీయంగా పడిపోయింది. దేశవ్యాప్తంగా ఆపరేషన్ కగార్ పేరిట భీకర ఆపరేషన్ ప్రారంభించిన తర్వాత ఈ ఏడాది జనవరిలో సుమారు 3000 మంది మావోయిస్టులు ఉన్నట్లు అప్పట్లో నిఘా వర్గాలు పేర్కొన్నాయి. తాజా లొంగుబాట్లు, ఎన్‌కౌంటర్ల తర్వాత ప్రస్తుతం వీరి సంఖ్య 500కి చేరిందని సమాచారం. మావోయిస్టులకు గుండెకాయ లాంటి దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీలో 250, తెలంగాణ కమిటీలో 60, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ స్పెషల్ జోనల్ కమిటీలో 70, ఈస్ట్రన్ రీజనల్ బ్యూరోలో 70, ఒడిసా రాష్ట్ర కమిటీలో 50 మంది మాత్రమే మిగిలారని తెలుస్తోంది. వీరికి మద్దతుగా సుమారు 5000 మంది మిలీషియా సభ్యులు ఉండవచ్చని నిఘా వర్గాలు ప్రస్తుత పరిస్థితిని అంచనా వేస్తున్నాయి. ఇక, కేంద్ర కమిటీ సభ్యుల సంఖ్య కూడా 20 నుంచి పదికి పడిపోయింది. వీరిలో తెలంగాణ ప్రాంతానికి చెందిన నాయకులు ఆరుగురు, జార్ఖండ్, ఛత్తీస్‌గఢ్ నుంచి ఇద్దరేసి చొప్పున ఉన్నారు. వీరిలో అత్యధికులు 60 ఏళ్లు దాటినవారు. తెలంగాణకు చెందిన తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీ (62) ప్రస్తుతం మాడ్ ఏరియాలో పనిచేస్తున్నారు. కేంద్ర కమిటీ సలహాదారు, సీనియర్ మావోయిస్టు నేత ముప్పాళ్ల లక్ష్మణ్‌రావు అలియాస్ గణపతి (75) అనారోగ్య సమస్యలతో ఇబ్బందిపడుతూ దళాల రక్షణలో ఉన్నారు. పుల్లూరి ప్రసాదరావు అలియాస్ చంద్రన్న (64) తెలంగాణ రాష్ట్ర కమిటీకి మార్గదర్శకత్వం వహిస్తున్నారు. పాక హన్మంతు అలియాస్ ఉకే గణేశ్ (64) ఒడిసాలో బాధ్యతలు నిర్వహిస్తున్నారు. మల్ల రాజిరెడ్డి అలియాస్ సంగ్రామ్ (73) పార్టీ రక్షణలో ఉన్నారు. పసునూరి నరహరి అలియాస్ విశ్వనాథ్ (58) జార్ఖండ్‌లో శరందా ఏరియా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఇక, ఛత్తీస్‌గఢ్‌కు చెందిన మాడ్వి హిడ్మా (51) పార్టీలో చురుకుగా కార్యకలాపాలు నిర్వహిస్తూ దాడులకు ఎప్పటికప్పుడు వ్యూహరచన చేస్తుంటారని నిఘా వర్గాలు పేర్కొంటున్నాయి. మాడ్ ఏరియా బాధ్యతలు నిర్వహిస్తున్న మజ్జిదేవ్ అలియాస్ రణధీర్ (56) దళం నుంచి చాలామంది ఇటీవల లొంగిపోయారు. ఇక, మావోయిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీలో బడే చొక్కారావు (46), కొయ్యాడ సాంబయ్య అలియాస్ ఆజాద్ (49), రాజిరెడ్డి అలియాస్ వెంకటేశ్ (50) వివిధ ఏరియాల్లో బాధ్యతలు నిర్వహిస్తున్నారు. వీరితోపాటు ఉన్న దళ సభ్యుల సంఖ్య సుమారు 60 మంది మాత్రమేనని, దళ సభ్యుల్లో అత్యధికం ఇతర రాష్ట్రాల వారేనని నిఘా వర్గాలు స్పష్టం చేస్తున్నాయి. కాగా, మావోయిస్టు పార్టీలో కీలకమైన ప్రజా గెరిల్లా సైన్యాన్ని నడిపించడానికి కావాల్సిన నాయకత్వంలో చాలామంది కనుమరుగు కాగా, తిరుపతి, హిడ్మా లాంటి దూకుడుగా వ్యవహరించే నాయకులు ఉన్నారని, లొంగుబాట్ల ప్రభావం వీరిపై తక్కువగా ఉండవచ్చని ప్రజా సంఘాల నేతలు అభిప్రాయపడుతున్నారు. ఇటువంటి క్లిష్ట పరిస్థితుల్లో.. పార్టీ కార్యదర్శి బాధ్యతలను ఎవరు చేపట్టవచ్చనే విషయంలోనూ భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మావోయిస్టు పార్టీ సారథిగా తిప్పిరి తిరుపతికి బాధ్యతలు అప్పగించినట్లు ప్రచారం జరిగినా.. లొంగిపోయిన మావోయిస్టులు అది వాస్తవం కాదని చెబుతున్నారు. మరోవైపు, మావోయిస్టు పార్టీ కార్యదర్శి నంబాల కేశవరావు ఎన్‌కౌంటర్ వెనక కుట్ర కోణం ఉందన్న అనుమానాలను ప్రజా సంఘాల నేతలు తాజా లొంగుబాట్ల నేపథ్యంలో మరోసారి లేవనెత్తుతున్నారు. అయినా.. మిగిలిన మావోయిస్టుల దారెటు!? వాళ్లు కూడా లొంగిపోతారా!? లేక ఉద్యమాన్ని కొనసాగిస్తారా!? అనే అంశం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది.

ఇప్పటికైనా లొంగిపోండి

అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టు పార్టీ నాయకులు, సభ్యులు లొంగిపోయి జన జీవన స్రవంతిలో కలవాలని డీజీపీ శివధర్ రెడ్డి మరోసారి పిలుపునిచ్చారు. ప్రభుత్వం అందచేస్తున్న పునరావాస ప్యాకేజీ ప్రకారం లొంగిపోయిన మావోయిస్టులకు గౌరవప్రదమైన జీవితం లభిస్తుందని, వారిపై కేసుల విషయంలో సానుభూతిగా ఉంటామని ఆయన స్పష్టం చేశారు.

పార్శిల్ బుక్ చేసిన 24 గంటల్లో ఇండియా పోస్టు డెలివరీ సేవలు

» 2026 జనవరి నుంచి ప్రారంభం

న్యూఢిల్లీ, అక్టోబరు 17: భారత తపాలా శాఖ వచ్చే ఏడాది నుంచి తన వినియోగదారులకు 24 గంటల్లో బుక్ చేసిన పార్శిల్‌ను గమ్యస్థానానికి చేర్చనున్నది. కేంద్ర టెలికం శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా శుక్రవారం స్పందిస్తూ.. 2026 జనవరి నుంచి న్యూ సింగిల్ విండో స్పీడ్ డెలివరీ సర్వీసును ఇండియా పోస్టు అందుబాటులోకి తెస్తుందని చెప్పారు. దీని ప్రకారం వచ్చే ఏడాది జనవరి నుంచి దేశంలోని మెట్రోపాలిటన్ నగరాలు, రాష్ట్రాల రాజధానులకు 48 గంటల్లో లగేజీని ఇండియా పోస్టు డెలివరీ చేయనున్నది. 2026 మార్చి నుంచి దేశంలోని మారుమూల ప్రాంతాలకు అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ వంటి ఈ-కామర్స్ సంస్థల సాయంతో డెలివరీ సర్వీసులందిస్తుంది. ప్రస్తుతం సంస్థ ఫాస్టెస్ట్ డెలివరీ సర్వీసు కింద బుక్ చేసిన 3, 5 రోజుల్లోపు గమ్యస్థానానికి చేరుకుంది.

నాసిక్‌లో తొలి తేజస్సు

తేజస్-ఎంకే1ఏ తొలి ప్రయాణం విజయవంతం



నాసిక్, అక్టోబరు 17: హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హాల్) నాసిక్‌లో తయారు చేసిన లైట్ కాంబాట్ ఎయిర్ క్రాఫ్ట్ (ఎల్‌సీఏ) తేజస్-ఎంకే1ఏ యుద్ధ విమానం శుక్రవారం తొలి ప్రయాణాన్ని విజయవంతంగా పూర్తిచేసుకుంది. ప్రభుత్వ రంగ రక్షణ సంస్థ హాల్‌కు చెందిన మూడో ఉత్పత్తి కేంద్రమైన మహారాష్ట్రలోని నాసిక్‌లో ఈ ఫైటర్ జెట్‌ను తయారు చేశారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఇక్కడి ఎల్‌సీఏ, హిందుస్థాన్ టర్బో ట్రైనర్ (హెచ్‌టీటీ-40) ఉత్పత్తి కేంద్రాలను శుక్రవారం అధికారికంగా ప్రారంభించారు. అనంతరం రక్షణ మంత్రి సమక్షంలో తేజస్-ఎంకే1ఏ తన విన్యాసాలను ప్రదర్శించింది. ఈ సందర్భంగా నాసిక్ ఎయిర్‌బేస్‌లో దీనికి జలఫిరంగులతో స్వాగతం పలికారు. తేజస్-ఎంకే1ఏ తన తొలిప్రయాణాన్ని విజయవంతంగా పూర్తిచేసుకున్నప్పటికీ.. దీన్ని భారత వాయుసేన (ఐఏఎఫ్)కు అప్పగించాలంటే మరికొంత సమయం పడుతుంది. వెపన్, రాడార్ ఇంటిగ్రేషన్ పరీక్షలు కూడా పూర్తయిన తర్వాతే దీన్ని ఐఏఎఫ్‌లోకి చేర్చే అవకాశం ఉంది. తేజస్-ఎంకే1ఏ ఫైటర్ జెట్లను హాల్ ఇప్పటికే బెంగళూరులోని రెండు కేంద్రాల్లో ఉత్పత్తి చేస్తోంది. ఇప్పుడు నాసిక్‌లోనూ కొత్తగా మరో ఉత్పత్తి కేంద్రాన్ని ప్రారంభించింది. ఇక్కడ ప్రతి ఏటా ఎనిమిది తేజస్ యుద్ధ విమానాలు తయారు చేస్తారు. కాగా, శుక్రవారం జరిగిన కార్యక్రమంలో తేజస్-ఎంకే1ఏతోపాటు హెచ్‌టీటీ-40, సుఖోయ్30-ఎంకేఐ ఫైటర్ జెట్లు కూడా విన్యాసాలు ప్రదర్శించాయి.

హాల్.. దేశ రక్షణ శక్తికి చిహ్నం

హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హాల్) దేశ రక్షణ శక్తికి చిహ్నంగా ఉందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ అన్నారు. నాసిక్‌లో హాల్ ఏర్పాటు చేసిన ఎస్‌సీఏ, హెచ్‌టీటీ-40 ఉత్పత్తి కేంద్రాలను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. 'నాసిక్‌లోని హాల్ ఉత్పత్తి కేంద్రాన్ని సందర్శించడం ఇదే తొలిసారి. ఇక్కడ పనిచేస్తున్న ప్రతిఒక్కరిలోనూ ఉత్సాహం కనిపిస్తోంది. తేజస్-ఎంకే1ఏ, సుఖోయ్30-ఎంకేఐ ఫైటర్ జెట్లను నడిపిన పైలట్లకు నా శుభాకాంక్షలు. హాల్ దేశ రక్షణ రంగాన్ని బలోపేతం చేస్తోంది. ఈ రోజు తేజస్ ఎకే1ఏ, సుఖోయ్-30, హెచ్‌టీటీ-40 యుద్ధ విమానాలను చూసినప్పుడు నా హృదయం గర్వంతో ఉప్పొంగింది. ఇది మనం సాధించిన స్వావలంబనకు నిజమైన ఉదాహరణ' అని తెలిపారు.

తేజస్‌పై అనేక దేశాలు ఆసక్తి: డీకే సునీల్

ఎల్‌సీఏ తేజస్ ఎంకే1ఏ యుద్ధ విమానాలను కొనుగోలు చేసేందుకు అనేక దేశాలు ఆసక్తి చూపుతున్నాయని హాల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ డీకే సునీల్ అన్నారు. కొన్ని దేశాలతో చర్చలు ప్రారంభ దశలో ఉన్నాయని పేర్కొన్నారు. తేజస్ ఎంకే1ఏ సామర్థ్యం ఏమిటో.. దీనిలో తాము ఏమేం మార్పులు చేయగలమో వారికి వివరిస్తున్నామని వెల్లడించారు. నాసిక్‌లో తాము రెండేళ్ల కంటే తక్కువ వ్యవధిలోనే మొదటి తేజస్‌ను తయారు చేశామని, మరో రెండు తయారీ దశలో ఉన్నాయని చెప్పారు. ఇది హాల్ సాధించిన గొప్ప విజయమని అన్నారు. 2032-33 నాటికి 180 యుద్ధ విమానాలను తయారు చేయాలని భావిస్తున్నామని చెప్పారు. అలాగే ఎస్‌టీఏ ఎంకే2 ఫైటర్ జెట్ల నిర్మాణానికి కూడా ప్రణాళిక చేస్తున్నామని తెలిపారు.



2 వేల తొమహాక్ క్షిపణులు ఉక్రెయిన్‌కు ఇవ్వాలా?

పుతిన్‌ను హెచ్చరించా.. ఇవ్వొద్దని ఆయన అభ్యర్థించారు: ట్రంప్

వాషింగ్టన్/మాస్కో, అక్టోబరు 17: ఉక్రెయిన్, రష్యా మధ్య యుద్ధాన్ని ఆపి, శాంతికాముకుడిగా పేరుపొందాలని తపిస్తున్న ట్రంప్.. ఇందుకోసం కీలకమైన తొమహాక్ క్షిపణుల అంశాన్ని లేవనెత్తారు. ఉక్రెయిన్‌కు వేల తొమహాక్ క్షిపణులు ఇవ్వమంటారా అని రష్యా అధ్యక్షుడు పుతిన్‌ను నేరుగా బెదిరించానని గురువారం రాత్రి వెల్లడించారు. అలా చేయవద్దంటూ పుతిన్ తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేశారని తెలిపారు. "పుతిన్ నాకు ఫోన్ చేశారు. గాజాలో శాంతి ఒప్పందం కుదర్చడంపై అభినందించారు. ఉక్రెయిన్‌తో యుద్ధ విరమణపై చర్చించా. ఈ సందర్భంగా ఉక్రెయిన్‌కు ఓ రెండు వేల తొమహాక్ క్షిపణులు ఇస్తే మీకేమైనా అభ్యంతరమా అని పుతిన్‌ను అడిగా. నిజంగానే నేరుగా ఇలాగే అడిగా. కానీ ఇది ఆయనకు నచ్చలేదు. ఇవ్వవద్దని అభ్యర్థించారు. అమెరికా వద్ద పెద్ద సంఖ్యలో తొమహాక్ క్షిపణులు ఉన్నాయి. అయినా అమెరికా కోసం అవి అవసరం. అంటే మాకు కొరత తలెత్తకుండా చూసుకోవాలి కదా. శుక్రవారం ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ నన్ను కలుస్తున్నారు. పుతిన్‌తో ఏం మాట్లాడినదీ ఆయనకు చెప్తాను" అని ట్రంప్ పేర్కొన్నారు. ఇక కాగా, ఉక్రెయిన్‌తో యుద్ధం నిలిపివేత, వాణిజ్య అంశాలపై చర్చించేందుకు హంగరీలోని బుడాపెస్ట్ నగరంలో పుతిన్‌తో భేటీకానున్నట్టు ట్రంప్ వెల్లడించారు. రెండు వారాల్లో ఈ సమావేశం ఉండవచ్చని తెలిపారు. వాస్తవానికి రష్యాలోని కీలక మిలటరీ ప్రాంతాలపై దాడులు చేయడం కోసం తమకు తొమహాక్ క్షిపణులు ఇవ్వాలని ఉక్రెయిన్ ఎప్పటినుంచో కోరుతోంది. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ అమెరికాలో ట్రంప్‌తో త్వరలో భేటీకానున్నారు. ఈ క్రమంలోనే ట్రంప్‌కు పుతిన్ ఫోన్ చేయడం గమనార్హం. ఇదిలా ఉండగా, ఉక్రెయిన్‌లోని చెర్విన్‌స్కా పట్టణంలోని ఒక పార్కుకు ట్రంప్ పేరు పెట్టారు. "ఇప్పటి వరకు కజ్కా పేరిట ఉన్న ఈ పార్కుకు.. ప్రపంచ శాంతి కోసం పాటుపడుతున్న ట్రంప్ పేరును పెట్టాలని నిర్ణయించాం. ఎన్నో యుద్ధాలు ఆపిన ఆయన మరో యుద్ధాన్ని కూడా ఆపి శాంతిని నెలకొల్పుతారని ఆశిస్తున్నాం. ఆయనను మా నగరానికి రావాల్సిందిగా ఆహ్వానిస్తాం" అని ఆ పట్టణ కౌన్సిలర్ మరైనా సెమెనెన్కో వెల్లడించారు.

సౌదీ, యూఎస్ రక్షణ ఒప్పందంపై చర్చలు

అమెరికా, సౌదీ అరేబియా మధ్య రక్షణ ఒప్పందం కుదుర్చుకునే దిశగా అడుగులు పడుతున్నాయి. దీనికి సంబంధించి ఇప్పటికే ఇరుదేశాల మధ్య చర్చలు జరుగుతున్నాయి. సౌదీ రాజు మహమ్మద్ బిన్ సల్మాన్ వచ్చే నెలలో అమెరికాలో పర్యటించనున్నారు. ఆ సమయంలో ఒప్పందంపై సంతకాలు జరిగే అవకాశం ఉంది.

అఫ్గాన్‌పై పాక్ వైమానిక దాడులు

» పక్తికా ప్రావిన్స్‌లో బాంబుల వర్షం

» ప్రతీకారం తీర్చుకుంటామన్న అఫ్గాన్

కాబూల్/ఇస్లామాబాద్, అక్టోబరు 17: అఫ్గానిస్థాన్‌పై పాకిస్థాన్ వైమానిక దాడులు నిర్వహించింది. కాల్పుల విరమణ మరో రెండు రోజుల పాటు పొడిగించిన కాసేపటికే అఫ్గాన్‌లోని పక్తికా ప్రావిన్స్‌లో పాక్ బాంబుల వర్షం కురిపించింది. తమ భూభాగంలోని మూడు ప్రాంతాల్లో పాక్ వైమానిక దాడులు జరిపిందని నిర్ధారించిన తాలిబన్ ప్రభుత్వం ప్రతీకారం తీర్చుకుంటామని హెచ్చరించింది. దాడుల్లో ప్రాణనష్టం వివరాలు తెలియాల్సి ఉంది. మరోవైపు ఇప్పటికే తాలిబన్ ఫైటర్లు పెద్ద సంఖ్యలో సరిహద్దుకు తరలి వెళ్లారు. దీనికి తోడు తాలిబన్ రక్షణ శాఖ 400 కిలోమీటర్ల లక్ష్యాన్ని ఛేదించే సామర్థ్యం గల క్షిపణి పరీక్ష నిర్వహించిందని కథనాలు వెలువడ్డాయి. ఈ తరుణంలో దోహాలో శాంతి చర్చలు జరిపేందుకు ఖతార్ ముందుకు వచ్చినట్లు సమాచారం.

ఆత్మాహుతితో పాక్ ఆర్మీ ఉలికిపాటు

ఖైబర్ ఫఖ్తుంక్వాలోని ఉత్తర వజీరిస్థాన్‌కు చెందిన మిర్ అలీ పాక్ మిలిటరీ క్యాంప్‌పై తెహ్రీక్ ఎ తాలిబన్ పాకిస్థాన్ ఉగ్రవాదులు ఆత్మాహుతి కారుబాంబు దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో ఏడుగురు పాక్ సైనికులతో పాటు మరో 13 మంది మృతిచెందారు. దాడికి పాల్పడిన నలుగురు టీటీపీ ఉగ్రవాదులను మట్టుబెట్టామని పాక్ ఆర్మీ ప్రకటించింది. మరోవైపు పాక్‌లో ఉన్న మరో 28 అఫ్గాన్ శరణార్థుల శిబిరాలను మూసివేశారు. శరణార్థులంతా తక్షణమే అఫ్గాన్‌కు వెళ్లిపోవాలని పాక్ అధికారులు ఆదేశించారు. ఇప్పటివరకు 14 లక్షల మంది శరణార్థులను అఫ్గాన్‌కు తరలించినట్లు వెల్లడించారు.

ద్విముఖ యుద్ధానికి పాక్ సిద్ధం

పాక్ రక్షణ మంత్రి ఖ్వాజా ఆసిఫ్ మాట్లాడుతూ అఫ్గాన్‌తో పాటు భారత్‌తో కూడా సరిహద్దుల్లో ఉద్రిక్తతలు ఏర్పడితే ఏకకాలంలో ద్విముఖ యుద్ధం చేసేందుకు సిద్ధమన్నారు. ఈ నెల 11న ఖైబర్ ఫఖ్తుంక్వా, బలోచిస్తాన్ సరిహద్దు వెంబడి 58మంది పాకిస్థానీ సైనికులను హతమార్చడంతో పాటు 20 పాక్ ఆర్మీ పోస్టులను ధ్వంసం చేశామని అఫ్గాన్ వెల్లడించింది. పాకిస్థాన్ కూడా తాము 200 మంది తాలిబన్లను మట్టుబెట్టామని, ఘర్షణలో తమ సైనికులు 23 మంది మృతిచెందారని అంగీకరించింది.

దీపావళి శుభాకాంక్షలు

తగ్గించిన 28% 18% GST ధరలతో LED, ఎయిర్ కండీషనర్ కొనుగోలుచేయండి.

ధనత్రయోదశి శుభాకాంక్షలు



ధనం ఆదాచేసి,
లక్ష్మీదేవి అనుగ్రహాన్ని పొందండి.

దానిపైన దీపావళి ప్రత్యేక తగ్గింపు

సోనోవిజన్
దీపావళి డిస్కౌంట్ సేల్

మా నూతన ప్రారంభమైన షోరూంలు



6% పైన అదనపు డిస్కౌంట్ లభించే స్క్రాచ్ కార్డ్ స్కీమ్

ప్రతి ₹ 2000/- కొనుగోలుతో స్క్రాచ్ కార్డ్ పొందండి

₹100/- నుండి ₹1,00,000/- వరకు తక్షణ నగదు బహుమతి అందుకోండి.
(Selected Models)

అద్భుతమైన క్యాష్‌బ్యాక్ ఆఫర్స్‌తో దీపావళి పండగ జరుపుకోండి

HDB Financial Services — Upto 25000 క్యాష్ బ్యాక్ — క్రెడిట్ కార్డ్ & డెబిట్ కార్డ్ ఇ.యం.ఐ. కొనుగోలుదారులకు. సెలెక్టెడ్ మోడల్స్‌పై. షరతులు వర్తిస్తాయి.

IDFC First Bank — Upto 30000 క్యాష్ బ్యాక్ — కాంజ్యూమర్ కొనుగోలుదారులకు. ఎర్లీస్టేటింగ్ కొనుగోలుదారులకు. క్రెడిట్ కార్డ్ కొనుగోలుదారులకు. సెలెక్టెడ్ మోడల్స్‌పై. షరతులు వర్తిస్తాయి.

Bajaj Finserv — Upto 15000 క్యాష్ బ్యాక్ — బజాజ్ ఫైనాన్స్ ఇ.యం.ఐ. కొనుగోలుదారులకు. సెలెక్టెడ్ మోడల్స్‌పై. షరతులు వర్తిస్తాయి.

1 EMI FREE — క్రెడిట్ కార్డ్ కొనుగోలుదారులకు. సెలెక్టెడ్ మోడల్స్‌పై. షరతులు వర్తిస్తాయి. HDFC BANK, ICICI Bank, SBI, AXIS BANK

LED UHD 4K Smart Tv's

LG SAMSUNG SONY Haier TCL LLOYD



- 195 Cm (77") OLED UHD
- 189 Cm (75") LED 4K Ultra HD
- 164 Cm (65") LED 4K Ultra HD
- 139 Cm (55") LED 4K Ultra HD
- 108 Cm (43") LED 4K Ultra HD

Air Conditioners

LG LLOYD BLUE STAR VOLTAS DAIKIN Godrej HITACHI Haier



5Star & 3Star Inverter A.C's | 5Star & 3Star Inverter A.C's | 5Star & 3Star Inverter A.C's

Refrigerators

LG SAMSUNG Whirlpool Haier Godrej VOLTAS beko LLOYD



SBS Ref. 630 Ltrs | SBS Ref. 650 Ltrs | FF Ref. 466 Ltrs | FF Ref. 272 Ltrs | DC Ref. 210 Ltrs | DC Ref. 188 Ltrs

Washing Machines

LG SAMSUNG BOSCH IFB Whirlpool LLOYD

Automatic Washing Machines



12/7 KG Front Load | 9 KG Front Load | 12 KG Front Load | 7 KG Top Load | 7 KG Top Load | 7 KG Semi Load

Mobile Phones

iPhone 17, 17 Pro Upto 4000/- Cash Back
16 Pro, 16 Pro Max Upto 3000/- Cash Back
iPhone Air New Arrival
9/0, 12/0, 24/0 Schemes Available SBI, ICICI, Kotak Credit Cards and Selected Bank Cards (Exchange Bonus)

SAMSUNG S-25 Ultra 5G Discount Upto 15000/-
A-56 5G Instant Discount Upto 3000/-
9/0, 12/0, 24/0 Schemes Available

vivo 5G V-60e New Arrival Upto 10% Cash Back 9/0, 10/2, 12/4 Schemes Available

oppo 5G F-31, F-31 Pro 6/0, 7/0, 8/0, 11/2 Schemes Available

ONEPLUS 5G 13-S CashBack 4500/- SBI, RBL Credit Card 12/4 Scheme Available

realme 5G 15 Pro 6/0, 8/2, 10/3 Schemes Available

Redmi 5G Note 15 Series 6/0, 8/0, 10/2, 12/4 Schemes Available

Laptops & Mobile Accessories

hp 12/4 Scheme Available
Lenovo 12/4 Scheme Available
DELL 15/5 Scheme Available
ASUS 12/4 Scheme Available
MacBook 24/0 Scheme Available
Smart Watch, Ear Buds
Mobile Accessories Boat, Realme, Fastrack, Hapipola
boAt JBL Sound Bar

Conditions Apply

అందరికన్న తక్కువ ధరలు, నమ్మకమైన సర్వీస్‌తో అందరి అభిమానం పొందిన షోరూం సోనోవిజన్

ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ ఎదురు, వినాయక్ నగర్, నిజామాబాద్ - 8712648766, 67, 68.
అదాలత్ సర్కిల్, హనుమకొండ, వరంగల్. 8712648718, 19, 20.
కుడకుడ రోడ్, సూర్యాపేట. 8712648761, 62, 63
ప్రకాశం బజార్, నల్గొండ. 8712648715, 16, 17

Opp. వైష్ణవి గ్రాండ్ హోటల్, ఆర్ & బి సాగర్ రోడ్, మిర్యాలగూడ. ఫోన్: 8712635848, 49, 50
వి. పార్క్ ఎదురుగా, సీతారాంపురం, జగిత్యాల రోడ్, కరీంనగర్. 8712635843, 44, 45.
వేములవాడ రోడ్, మంకమ్మ తోట, కరీంనగర్ - 8712635841, 42.
పర్ణశాల ఎదురు, వైరా రోడ్, ఖమ్మం. 8333924931, 9154281637, 38
కస్బాబజార్, ఖమ్మం. 9246666319, 9154281634
వైరా రోడ్, ఖమ్మం. 9100991709, 9154281635
కొత్తగూడెం. 9154867825, 26, 27

పంజాగుట్ట, హైదరాబాద్. 9246663535, 9440804181, 9154281183, 84
మెట్రోస్టేషన్ దగ్గర, బిగ్‌బజార్ ప్రక్కన, కూకట్‌పల్లి, హైదరాబాద్. 9154281180, 81, 82
హైదర్‌నగర్, మియాపూర్, హైదరాబాద్. 7331149363, 64, 65
మలక్‌పేట, హైదరాబాద్. 9154281187, 8333924932, 33
ఎల్.బి.నగర్, హైదరాబాద్. 9154281188, 8333924940, 41
బి.యన్.రెడ్డి నగర్, సాగర్ రోడ్, హైదరాబాద్. 8712648707, 708, 709
ప్యారడైస్ కాలని, షాద్‌నగర్, ఫారూఖ్ నగర్, రంగారెడ్డి జిల్లా. ఫోన్: 8712648701, 02, 03.
గవర్నమెంట్ హాస్పిటల్ దగ్గర, మెట్టుగడ్డ, మహబూబ్‌నగర్ 8712635851, 52, 53

ఆంధ్రజ్యోతి
▲ తమసోమా జ్యోతిర్గమయ

'సుప్రీం' టపాసు!

దీపావళి రాకముందే ఢిల్లీలో వాయుకాలుష్యం తీవ్రంగా ఉంది. ఢిల్లీ వాసులు ఏటా అనుభవించే నరకమే ఇది. ఇంకా చెప్పుకోవాలంటే, పొరుగు రాష్ట్రాల్లో పంటవ్యర్థాలను తగులబెట్టే ప్రక్రియ ఇంకా పతాక స్థాయిని చేరకముందే ఢిల్లీ ఉక్కిరిబిక్కిరవుతోంది. గత నాలుగురోజుల్లో దేశరాజధానిలోని అధికప్రాంతాల్లో కాలుష్యం 'పూర్' నుంచి 'వెరీపూర్'కు చేరుకుంది. వాతావరణం ఇంత కలుషితంగా ఉన్నస్థితిలోనే, సుప్రీంకోర్టు మొన్న బుధవారం టపాసులు కాల్చుకోవడానికి అనుమతించడం పర్యావరణ ప్రేమికులను ఆశ్చర్యపరిచింది. 'గ్రీన్ క్రాకర్స్'ను మాత్రమే అనుమతించి, మూడురోజుల పాటు నిర్దిష్టసమయాలను నిర్దేశించినప్పటికీ, కాలుష్యం ఏ స్థాయికి చేరుకుంటుందోనన్న భయం అత్యధికుల్లో ఉంది.

ఢిల్లీ, నేషనల్ కాపిటల్ రీజియన్ (ఎన్సీఆర్) పరిధిలో టపాసుల అమ్మకాలమీద ప్రస్తుతం ఉన్న నిషేధాన్ని ఎత్తివేయించేందుకు కేంద్రం, ఢిల్లీ ప్రభుత్వం తెగతాపత్రయపడ్డాయి. పండుగపూట టపాసులు కాల్చనివ్వకుండా కేజ్రీవాల్ ప్రభుత్వం హిందువులకు వ్యతిరేకంగా వ్యవహరిస్తోందని, న్యాయస్థానాలను అడ్డుపెట్టుకొని కుట్రలు పన్నుతోందని అప్పట్లో విపక్షంలో ఉన్న బీజేపీ నాయకులు విమర్శించేవారు. ఇప్పుడు తాము అధికారంలోకి వచ్చిన తరువాత కూడా దీపావళిని కేవలం దీపాలతో సరిపెడితే ఎలా? జనం సెంటిమెంట్‌ను గౌరవించి తీరాల్సిందేనంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సుప్రీంకోర్టు వెంటపడ్డాయి. ప్రజల మనోభిప్రాయాలను సంగతి అటుంచితే, పాలకుల మనోభీష్టం ఏమిటన్నది సుస్పష్టం కనుక, సుప్రీంకోర్టు కూడా సరే కానివ్వమన్నది. చీఫ్ జస్టిస్ గవాయ్ ఆధ్వర్యంలోని బెంచ్ గ్రీన్ క్రాకర్స్‌ను మాత్రమే అనుమతించడం ఉపరితలంలో కొంతనయంగా కనిపిస్తున్నప్పటికీ, టపాసులమీద ఇప్పటివరకూ ఉన్న పూర్తిస్థాయి నిషేధాన్ని ఈ ఏడాది ఆ మేరకు సడలించడం విశేషం.

గతంలోనూ ఇలా గ్రీన్ క్రాకర్స్, అంటే తయారీలో బేరియం లవణాలను వినియోగించని టపాసులకు అనుమతి ఇచ్చినప్పటికీ, క్రమంగా ఆ మినహాయింపు కూడా దుర్వినియోగం కావడంతో పూర్తిగా నిషేధించవలసి వచ్చింది. సాధారణ టపాసులతో పోల్చితే ప్రమాదకర వాయువులను, కాలుష్య కారకాలను ఓ మూడోవంతు మేరకు తక్కువ విడుదల చేస్తాయి కనుక వాటికి ఆ పేరు వచ్చిందే తప్ప, అవి పూర్తి కాలుష్యరహితమైనవికావు. గత పాలకుల చొరవ, న్యాయస్థానాల ఆదేశాలు, చేజేతులా వాతావరణాన్ని మనమే కలుషితం చేసుకోవడం ఎందుకన్న జ్ఞానం వల్లనూ దేశరాజధానివాసుల్లో క్రాకర్స్ మీద ప్రేమ ఇటీవలి కాలంలో బాగా తగ్గింది. ఇప్పుడు వాటి తయారీ, వినియోగాన్ని పాక్షికంగానైనా మళ్ళీ అనుమతించినందున, ఢిల్లీ ప్రజల్లో టపాసుల మోజు తిరిగి రాజుకుంటుంది. గతంలో పూర్తి నిషేధం ఉన్నప్పటికీ, పొరుగు రాష్ట్రాలనుంచి ఢిల్లీ రాజధాని ప్రాంతంలోకి టపాసుల అక్రమ సరఫరా ఎంతోకొంత జరుగుతూనే ఉండేది. ఆ కారణంగానే 'దియాజలావ్' వంటి కార్యక్రమాలతో ప్రజల్లో చైతన్యం పెంచేందుకు గత ప్రభుత్వం కొన్ని ప్రయత్నాలు చేసింది. ఇంతటి కాలుష్యం మధ్యన టపాసుల జోలికి పోవద్దంటూ ప్రజలకు విజ్ఞప్తులు చేసేది. ఇప్పుడు తక్కువ విషం ఉన్న గ్రీన్‌క్రాకర్స్ వినియోగానికే సుప్రీంకోర్టు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చివుండవచ్చునుగానీ, ప్రభుత్వం ఆశీస్సులతో తయారీ, అమ్మకాలు, వినియోగమూ అనేక రెట్లు హెచ్చి కాలుష్యం అంతిమంగా సాధారణ టపాసుల స్థాయికో, ఇంకా ఎక్కువకో చేరడం ఖాయం. దీనికితోడు, గ్రీన్ క్రాకర్స్ పేరిట సాధారణ టపాసుల తయారీ గతంలో ఉధృతంగా సాగడం, పర్యవేక్షణ కొరవడటం గతానుభవమే. గత ఏడాది అక్టోబర్ 14న ఢిల్లీ ప్రభుత్వం అన్ని రకాల టపాసులనూ నిషేధించినప్పుడు, సదరు నిర్ణయంలో జాప్యం జరిగినందుకు సుప్రీంకోర్టు పడచీవాట్లు పెట్టింది. ఏ మతమూ వాతావరణాన్ని కలుషితం చేయమని చెప్పదనీ, పౌరుడి ప్రాథమిక ఆరోగ్యహక్కును ప్రభుత్వాలు ఆరునూరైనా పరిరక్షించవలసిందేనని న్యాయస్థానం స్పష్టంచేసింది. ఢిల్లీ ప్రభుత్వం ఈ ఏడాది జనవరి వరకూ ప్రకటించిన ఆ నిషేధాన్ని మార్చివరకూ పెంచిన సుప్రీంకోర్టే ఇప్పుడు పూర్తిభిన్నమైన వైఖరి తీసుకుంది. పంటవ్యర్థాలను తగులబెట్టే పొరుగు రాష్ట్రాల రైతులను ఏ విధంగా నియంత్రించవచ్చు, ఏయే రూపాల్లో శిక్షించవచ్చు అన్న అంశాలను నాలుగువారాల క్రితమే తీవ్రంగా చర్చించిన న్యాయమూర్తులే ఇప్పుడు గ్యాస్ చాంబర్‌లాగా మారిపోయిన ఢిల్లీలో 'ప్రజల సెంటిమెంట్' వాదనకు విలువివ్వడం విచిత్రం.

ఈ వృద్ధి రేటు గర్వకారణమా?

భారత్‌ను బహిరంగ ఆర్థిక వ్యవస్థగా రూపొందించేందుకు, వివేకవంతమైన ఆర్థిక నిర్వహణకు నిర్విరామంగా కృషిచేస్తోన్న ఆర్థిక పాలనాదక్షుడు డాక్టర్ సి.రంగరాజన్. ఈ 93 ఏళ్ల తలపండిన ఆర్థికవేత్త చాలా సంవత్సరాల పాటు ఒక సెంట్రల్ బ్యాంకర్‌గా ఉన్నారు. భారతీయ రిజర్వ్ బ్యాంకు (ఆర్బీఐ)కు 19వ గవర్నర్ (1992–97)గా అనితరసాధ్యమైన సారథ్యం వహించారు. భారతదేశ సంభావ్య వృద్ధి రేటు వ్యవహారాన్ని లోతుగా, విస్తృతంగా తర్కించి అది ఏడాదికి 6.5 శాతంగా ఉన్నదనే నిర్ణయానికి వచ్చారు. ఈ విషయమై మరో ఆర్థికవేత్త డాక్టర్ కె.శ్రీవాస్తవ సహ రచయితగా ఆయన రాసిన వ్యాసం ఒకటి అక్టోబర్ 14, 2025న ఒక జాతీయ దినపత్రికలో వెలువడింది. 'ప్రస్తుత ప్రపంచ ఆర్థిక వాతావరణంలో ఈ వృద్ధిరేటు అధిక స్థాయిలో ఉందని సహేతుకంగా చెప్పవచ్చు' అని డాక్టర్ రంగరాజన్ ఉదారంగా వ్యాఖ్యానిస్తూ వెన్వెంటనే ఈ క్రింది వ్యాఖ్య జోడించారు: 'ఉద్యోగ అవకాశాలను మరింత అధిక స్థాయిలో సృష్టించేందుకు సంభావ్య పెరుగుదల సామర్థ్యాన్ని మరింత అధికం చేయవలసిన అవసరమున్నది'.



■ పి. చిదంబరం

'పళని' పలుకు

అనేక సంవత్సరాలుగా మన ఆర్థిక వ్యవస్థ సగటు వృద్ధిరేటు 6.5శాతంగా ఉండడమనేది చాలా నిరాశాజనక విషయమని నేను భావిస్తున్నాను. ఆ వృద్ధిరేటు భారత్‌ను 'దిగువ మధ్యతరగతి ఆదాయ ఆర్థిక వ్యవస్థ'గా మాత్రమే ఉంచుతోంది. ప్రపంచ బ్యాంకు నిర్వచనం ప్రకారం స్థూల జాతీయ తలసరి ఆదాయం 1,146 నుంచి 4,515 డాలర్ల మధ్య ఉన్న దేశాలు దిగువ మధ్యతరగతి ఆర్థిక వ్యవస్థల కిందకు వస్తాయి. 2024లో మన స్థూల జాతీయ తలసరి ఆదాయం 2,650 డాలర్లుగా ఉన్నది. ఈ ప్రకారం ఈజిప్ట్, పాకిస్థాన్, ఫిలిప్పీన్స్, వియత్నాం, నైజీరియా ఆర్థిక వ్యవస్థల శ్రేణిలోనే మన ఆర్థిక వ్యవస్థ ఉన్నది. దిగువ మధ్యతరగతి ఆదాయ ఆర్థిక స్థితి నుంచి బయటపడి పురోగమించాలంటే మన స్థూల తలసరి జాతీయ ఆదాయం రెట్టింపు కావలసిన అవసరమున్నది. భారతదేశ ప్రస్తుత వృద్ధిరేటు నిలకడగా ఉంటే అటువంటి పురోగతి సాధించేందుకు మనకు 9 సంవత్సరాల వ్యవధి పడుతుంది. అయితే అదే సమయంలో నిరుద్యోగిత పరిస్థితి మరింతగా దిగజారుతుంది.

ఆర్బీఐ అంచనా ప్రకారం 2025–26 ఆర్థిక సంవత్సరంలో మన ఆర్థిక వ్యవస్థ వృద్ధి రేటు 6.5 శాతం నుంచి 6.8 శాతానికి పెరుగుతుంది. అయితే నిరుద్యోగిత విషయమై ఆర్బీఐ చెప్పగలిగేది తక్కువే. 'ఉద్యోగావకాశాల సృష్టికి సంబంధించిన వివిధ సూచికలు ఆగస్టులో ఒక మిశ్రమ దృశ్యాన్ని చూపించాయి. అఖిల భారత స్థాయిలో నిరుద్యోగిత రేటు 5.1 శాతానికి తగ్గింది' అని సెప్టెంబర్ 2025 ఆర్బీఐ 'స్టేట్ ఆఫ్ ది ఎకానమీ' బులెటిన్ వెల్లడించింది. ఆర్థిక మంత్రిత్వశాఖ వారి 'మంత్లీ ఎకనామిక్ రివ్యూ' ఆగస్టు సంచికలో వృద్ధి రేటు అంచనా 6.3 నుంచి 6.8 శాతం మధ్యలో ఉంటుందని పేర్కొంది. నిజానికి ఇది అంతకు ముందటి అంచనానే. నిరుద్యోగిత పరిస్థితి గురించి ఈ ఎకానమిక్ రివ్యూ' కూడా ఎలాంటి అభిప్రాయాన్ని వ్యక్తం చేయలేదు.



జీడీపీ వృద్ధిరేటు 6.5 శాతంగా ఉండడమనేది పండుగ చేసుకునే సందర్భం కానేకాదు. భారత్ ఒక 'దిగువ మధ్యతరగతి వ్యవస్థ'గా మాత్రమే ఉన్నదనేది ఆ వృద్ధిరేటు చెప్పుతున్న సత్యం. గడ్డు పరిస్థితులను అధిగమించి ఆర్థిక వ్యవస్థ ప్రగతి బాటలో పరుగులు పెట్టేందుకు డాక్టర్ మన్మోహన్‌సింగ్‌లా సాహసోపేత నిర్ణయాలు తీసుకోవల్సిన సమయమిది.

2025–26 ఆర్థిక సంవత్సరంలో భారత ఆర్థిక వ్యవస్థ వృద్ధి రేటు 6.5 శాతంగా ఉంటుందని ప్రపంచ బ్యాంకు అంచనా వేసింది. అయితే 2026–27 ఆర్థిక సంవత్సరంలో ఈ వృద్ధిరేటు 6.3 శాతానికి తగ్గుతుందని పేర్కొంది. భారత్ వృద్ధిరేటుపై అంతర్జాతీయ ద్రవ్యనిధి (ఐఎమ్ఎఫ్) సంస్థ తన అంచనాను 2025లో 6.6 శాతానికి పెంచింది. అయితే ఈ పెరుగుదల 2026లో 6.2 శాతానికి తగ్గుతుందని స్పష్టం చేసింది. ఆర్థిక సహకార, అభివృద్ధి సంస్థ అంచనా ప్రకారం భారత్ వృద్ధిరేటు 2025–26లో 6.7 శాతంగా ఉంటుంది. 2026–27లో అది 6.2 శాతానికి తగ్గుతుంది.

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో భారత్ ఆర్థిక వ్యవస్థ వృద్ధిరేటు 6.5 శాతంగా ఉండగలదని, తదుపరి ఆర్థిక సంవత్సరంలో తగ్గుతుందనే విషయమై ఏకాభిప్రాయం వ్యక్తమయింది. ఈ అంచనాలు డాక్టర్ రంగరాజన్ అంచనాను ధ్రువీకరిస్తున్నాయి. వృద్ధి రేటు స్వల్ప స్థాయిలో ఉండేందుకు కారణాలు ఏమిటో కూడా ఆయన గుర్తించారు: గత కొద్ది సంవత్సరాలుగా స్థూల స్థిర మూలధన నిర్మాణం (జీఎఫ్‌సీఎఫ్) స్థిరంగా ఉంది. ఇది స్థిరంగా ఉండడానికి దారితీసిన కారణాలు కూడా స్థిరంగా ఉన్నాయి. జీఎఫ్‌సీఎఫ్ 2007–08లో జీడీపీలో 35.8 శాతం నుంచి 2024–25లో జీడీపీలో 30.1 శాతానికి తగ్గిపోయింది. ఇది గత పదేళ్లుగా ఇంచుమించు 28 నుంచి 30 శాతం మధ్యనే ఉంటోంది. మొత్తం జీఎఫ్‌సీఎఫ్‌లో భాగమైన 'ప్రైవేట్ మూలధన నిర్మాణం' (పీఎఫ్‌సీఎఫ్) 2007–08లో జీడీపీలో 27.5శాతం నుంచి 2022–23లో జీడీపీలో 23.8శాతానికి తగ్గిపోయింది. జీఎఫ్‌సీఎఫ్/పీఎఫ్‌సీఎఫ్ మెరుగుపడని పక్షంలో భారత్ వృద్ధిరేటు 6.5శాతంగా ఉన్నది.

నాణ్యమైన మౌలిక సదుపాయాలను అభివృద్ధిపరచడం, నాణ్యమైన ఉద్యోగాలను సృష్టించడం అనేవి ఒక అభివృద్ధి చెందుతున్న దేశంలో ప్రభుత్వ సామర్థ్యానికి తార్కాణాలు. గత దశాబ్దంలో నిర్మించిన మౌలిక సదుపాయాల పరిమాణం చాలా భారీ స్థాయిలో (వాటికి వెచ్చించిన నిధుల పరిమాణం కూడా చాలా అత్యధిక స్థాయిలో ఉన్నదని ప్రత్యేకంగా చెప్పాలా?) ఉన్నది. మరి నాణ్యత సంగతేమిటి? అభివృద్ధి చెందిన దేశాలు త్యజించిన రూపకల్పనల నమూనాలు, కాలం చెల్లిన సాంకేతికతలు, పడిపోతున్న వంతెనలు, కూలిపోతున్న భవనాలు, ఋతుపవనాలు వర్షించిన తొలి జల్లులకే కొట్టుకుపోతున్న హైవేలు... కొత్త మౌలిక సదుపాయాల నాణ్యత గురించి ఇంకా ఏమి చెప్పాలి? ఉద్యోగాల నాణ్యత గురించి ఎంత తక్కువ చెబితే అంత మంచిది. విద్యావంతులు అయిన నిరుద్యోగులకు ఉద్యోగాలే లేవు. ఈ శ్రేణి యువజనులలో నిరుద్యోగిత 29.1 శాతంగా ఉన్నది. యువజనులలో మొత్తంగా నిరుద్యోగిత 45.4 శాతంగా ఉన్నది. పాఠశాల విద్యావంతులు, విద్యాభ్యాసాన్ని పాఠశాల స్థాయిలోనే మానివేసినవారు జీవనోపాధికి ఏవో చిన్నా చితక పనులు చేసుకోవడం లేదా వలసపోవడం జరుగుతోంది. సెప్టెంబర్‌లో అధికారిక నిరుద్యోగిత రేటు 5.2 శాతం కాగా అధికారిక కిరాణా ద్రవ్యోల్బణ రేటు 1.54 శాతం అట! ఎంత హాస్యాస్పదం! ప్రజలను క్రూరంగా పరిహసించడమే ఇది, సందేహం లేదు.

స్థూల దేశీయోత్పత్తి వృద్ధిరేటు 6.5 శాతంగా ఉండడమనేది పండుగ చేసుకునే సందర్భం కానేకాదు. భారత్ ఒక 'దిగువ మధ్యతరగతి వ్యవస్థ'గా మాత్రమే ఉండిపోయిందన్నది ఆ వృద్ధిరేటు చెప్పుతున్న సత్యం. మరి ఈ పరిస్థితి నుంచి బయటపడి పురోగమనపథంలో ముందుకు సాగేందుకు దోహదం చేసే ఆలోచనలు, ప్రణాళికలు ఏవీ ప్రభుత్వానికి లేవు. గడ్డు పరిస్థితులను అధిగమించి ఆర్థిక వ్యవస్థ ప్రగతిబాటలో పరుగులు పెట్టేందుకు డాక్టర్ మన్మోహన్‌సింగ్‌లా సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకోవల్సిన సమయం మళ్లీ ఆసన్నమయింది.

(వ్యాసకర్త కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు)

గాజా శాంతితో పాలస్తీనా ప్రభవించేనా?

గాజాలో ఎట్టకేలకు శాంతివీచిక వీస్తోంది. హమాస్ చెరలో (బతికి) ఉన్న ఇజ్రాయెలీలు స్వగృహాలకు చేరుకున్నారు. ఇజ్రాయెలీ సైనిక దళాలు, వైమానిక సేన తమ పాశవిక దాడులను (ప్రస్తుతానికి) నిలిపివేశాయి. క్రూర ముట్టడిలో అల్లాడిపోయిన పాలస్తీనియన్లకు మళ్లీ ఆహారం, ఔషధాలు, ఇతర సహాయ సామగ్రి అందుబాటులోకి రావడం ఆరంభమయింది. ఈ శుభ పరిణామాలకు హర్షించని వివేకశీలురు ఈ ధరిత్రిపై ఎవరుంటారు? అయితే గాజాలో కాల్పుల విరమణ ఒక చిన్న ముందడుగు మాత్రమే అని సమస్త దేశాల ప్రజలకూ తెలుసు. సుస్థిర శాంతికి ఇంకా ఎన్నో అవరోధాలు ఉన్నాయి. కష్టసాధ్యమైన గమ్యమది. ఆ దిశగా ప్రస్థానం చాలా కఠినమైనది. ఈ వాస్తవమూ ప్రపంచ శాంతికాముకులు అందరికీ తెలుసు.



గాజాకు శాంతి పునరాగమిస్తున్న వేళ, పాలస్తీనియన్లు–యూదుల మధ్య ఘర్షణపై ముందుచూపుతో వ్యక్తం చేసిన భావాలు, అభిప్రాయాలు ఉన్న రెండు విశిష్ట పుస్తకాలను చదవడం తటస్థించింది. ఆ రెండూ 1980ల్లో ప్రచురితమయ్యాయి. విశాల దృక్పథంతో రాసిన పుస్తకాలవి. పాలస్తీనియన్ల–ఇజ్రాయెలీల ఘర్షణ గురించి నాలుగు దశాబ్దాలకు పూర్వం రచయితలు చేసిన వ్యాఖ్యలు ప్రస్తుత పరిస్థితులకూ ఉపయుక్తమైనవి. వీటిలో మొదటిది దక్షిణాఫ్రికాకు చెందిన ప్రముఖ స్వాతంత్ర్యసమరయోధుడు జో స్లోవో ఆత్మకథ. స్లోవో 1926లో లిథువేనియాలో జన్మించారు. 1930ల్లో యూరోప్‌లో యూదు వ్యతిరేక దమనకాండ తీవ్రమైనప్పుడు ఆయన కుటుంబం దక్షిణాఫ్రికాకు వలసపోయి జోహాన్నెస్‌బర్గ్‌లో స్థిరపడింది. 1960ల్లో ప్రవాసానికి వెళ్లేదాకా స్లోవో ఆ నగరంలోనే నివసించారు. వర్ణ వివక్ష పాలన నుంచి విముక్తమైన తరువాత దక్షిణాఫ్రికాకు తిరిగివచ్చిన స్లోవో కొద్ది కాలం నెల్సన్ మండేలా ప్రభుత్వంలో గృహ నిర్మాణ శాఖ మంత్రిగా పనిచేశారు. కేన్సర్ వ్యాధితో 1995లో మరణించారు. ద్వితీయ ప్రపంచ యుద్ధం చివరిదశలో ఆయన ఇటలీలో మిత్ర రాజ్యాల తరఫున పోరాడారు. యుద్ధం ముగిసిన తరువాత కూడా సైనికుడుగా యూరోప్‌లో కొంతకాలం ఉన్నారు. 1946లో సైనిక విధుల నుంచి విడుదలైన తరువాత దక్షిణాఫ్రికాకు తిరిగివస్తూ ఇజ్రాయెల్ వెళ్లారు. అక్కడ ఒక కిబ్బుట్జ్ (సామూహిక జీవన గ్రామం)ను సందర్శించారు. టెల్ అవీవ్‌కు సమీపంలో ఉన్న కిబ్బుట్జ్ సామ్యవాద సమాజ జీవనశైలికి ప్రతిబింబంగా ఉందని స్లోవో అభిప్రాయపడ్డారు. కిబ్బుట్జ్‌లోని ఈ వెలుగునేకాకుండా చీకటి పార్శ్వాన్ని కూడా ఆయన గుర్తించారు. బైబిల్ ఆదేశాలలో ఒకటి ఆ కిబ్బుట్జ్ వాసుల ఆలోచనలను బాగా ప్రభావితం చేస్తోందని స్లోవో రాశారు. పాలస్తీనా భూమిని మళ్లీ స్వాధీనం చేసుకోవడమనేది ప్రతి యూదు మతస్థుడి కర్తవ్యంగా ఉండాలన్నదే ఆ ఆదేశం. ఇరవయో శతాబ్ది పరిస్థితుల్లో ఆ ఆదేశానికి అర్థమేమిటి? పాలస్తీనాలో ఐదు వేల సంవత్సరాలకు పైగా నివసిస్తున్న వారినందరినీ పారద్రోలి ఆ భూమిని యూదు రాజ్యంగా చేసుకోవడమే. అంతిమంగా జరిగింది కూడా ఇదే కదా.

నేను చదివిన రెండో పుస్తకం– 'One Earth, Four or Five Worlds : Reflections on Contemporary History'– లో కూడా పాలస్తీనా సమస్య గురించి సంక్షిప్త అయితే ప్రభావదాయక వ్యాఖ్యలు ఉన్నాయి. ఈ పుస్తక రచయిత మెక్సికన్ కవి, నోబెల్ పురస్కార గ్రహీత, మన దేశంలో మెక్సికో రాయబారిగా పనిచేసిన ఆక్టావియో పాజ్.

ఉభయ అమెరికా ఖండాలు, పశ్చిమాసియా, భారత్ చరిత్ర, సంస్కృతులపై విలువైన వ్యాసాలు ఉన్న పుస్తకమది. 1960ల్లోను, 1970ల్లోను పాలస్తీనియన్ గెరిల్లాలు ఇజ్రాయెల్ క్రీడాకారులను వధించారు, ఇజ్రాయెల్ పౌర విమానాలను హైజాక్ చేశారు. పాలస్తీనియన్ స్వయం నిర్ణయాధికార హక్కు కోసం పోరాడుతున్న పీఎల్ఓ, ఇతర మిలిటెంట్ బృందాలు పాల్పడిన ఈ చర్యలను పాజ్ ఏ మాత్రం సమర్థించలేదు. 'పాలస్తీనియన్లు అనుసరిస్తున్న పోరాట పద్ధతులు ఎటువంటి మినహాయింపు లేకుండా అసహ్యకరమైనవి.

> **ద్వితీయ ప్రపంచ యుద్ధ కాలంలో ఫ్రెంచ్ కవి ఆంద్రే బ్రెటన్ ఒక వ్యాసంలో 'ప్రపంచం యూదు ప్రజలకు నష్టపరిహారం చెల్లించాల్సి ఉంది' అని రాశారు. ఈ మాటలు నా మనసులో నిలిచిపోయాయి. బ్రెటన్ స్ఫూర్తితో ఒక సందర్భంలో 'ఇజ్రాయెల్ విధిగా పాలస్తీనియన్లకు నష్టపరిహారం చెల్లించవలసి ఉంది' అని చెప్పాను. ఇజ్రాయెల్ మాత్రమే కాదు, ఆ యూదు రాజ్య–విస్తరణవాద, వలసవాద విధానాలను పూర్తిగా సమర్థించిన, ప్రోత్సహించిన బ్రిటన్, ఫ్రాన్స్, మరీ ముఖ్యంగా అమెరికా సైతం పాలస్తీనియన్లకు నష్టపరిహారం చెల్లించితీరాలి.**

వారి విధానాల్లో మతోన్మాదం ఉన్నది. రాజీలేని మొండి వైఖరి లక్ష్యసాధనకు తోడ్పడుతుందా?' అని ప్రశ్నిస్తూ ఆయన ఇంకా ఇలా వ్యాఖ్యానించారు: 'అనుసరిస్తున్న పోరాట పద్ధతులు ఆమోదయోగ్యమైనవి కాకపోయినప్పటికీ స్వయం నిర్ణయాధికార హక్కుకై వారి డిమాండ్ పూర్తిగా న్యాయబద్ధమైనది'. ఈ పోరాటంలో ఎవరూ నిర్ణయాత్మక విజయాన్ని సాధించలేరు. యూదులు, పాలస్తీనియన్లు ఇరుగు పొరుగువారుగా ఉండి తీరక తప్పదు' అని పాజ్ స్పష్టం చేశారు.

పాజ్ ఈ వ్యాఖ్యలు చేస్తున్న కాలంలో పాలస్తీనా సమస్యకు రెండు దేశాల పరిష్కారం సాధ్యమని ఎవరూ భావించలేదు. 1967లో తాము ఆక్రమించుకున్న ప్రాంతాన్ని వదిలివేసేందుకు ఇజ్రాయెల్ ససేమిరా అంగీకరించలేదు. 1967కు పూర్వపు సరిహద్దులతోనైనా ఇజ్రాయెల్‌ను గుర్తించేందుకు పీఎల్ఓ అంగీకరించడం లేదు. పాలస్తీనియన్ల, ఇజ్రాయెలీల మొండివైఖరి నీతిబాహ్యమైనది, ఆచరణ సాధ్యంకానిదని పాజ్ గర్హించారు. పాలస్తీనా సమస్యకు సైనిక పద్ధతుల్లో ఏ నాటికీ పరిష్కారం లభించదని ఆయన స్పష్టం చేశారు. సుస్థిర శాంతికి, సమ న్యాయానికి ప్రాధాన్యమిచ్చే సూత్రబద్ధ రాజకీయ చర్చల ద్వారా మాత్రమే శాశ్వత పరిష్కారం లభించగలదని ఆయన అన్నారు.



■ రామచంద్ర గుహ

గతానుగతం

యూదులకు వలే పాలస్తీనియన్లకు కూడా మాతృదేశాన్ని కలిగి ఉండే హక్కు ఉందని పాజ్ కరాఖండీగా చెప్పారు.

పాలస్తీనియన్లు, యూదుల మధ్య ఎడతెగని ఘర్షణకు శాశ్వత పరిష్కారం ఏమిటి? తమ సొంత దేశంగా చెప్పుకోగల మాతృభూమిని ఇరువురూ పొందడం మాత్రమేనని పాజ్ నొక్కి చెప్పారు. ఇది సత్యం. ఆ మెక్సికన్ కవి ఈ నిజాన్ని వక్కాణించిన పది సంవత్సరాల తరువాత 1990వ దశకం ప్రథమార్థంలో పీఎల్ఓ, ఇజ్రాయెల్ ప్రభుత్వం ఓస్లో ఒప్పందాలపై సంతకం చేశాయి. ఇజ్రాయెల్ అస్తిత్వ హక్కును పీఎల్ఓ గుర్తించగా పాలస్తీనియన్లకు గాజా, వెస్ట్ బ్యాంక్‌లలోని నిర్దిష్ట ప్రాంతాలు భాగంగా ఉండే ఒక దేశం అవసరమని ఇజ్రాయెల్ అంగీకరించింది. గత మూడు దశాబ్దాల కాలంలో ఇజ్రాయెల్ రాజకీయంగా, ఆర్థికంగా మరింత శక్తిమంతమైన రాజ్యంగా పరిణమించడంతో పాటు ప్రాదేశికంగా విస్తరించింది. పాలస్తీనియన్లకు ఓస్లో ఒప్పందాలు అభయమిచ్చిన సొంత దేశం అనేది వారికి ఒక స్వప్నంగానే మిగిలిపోయింది. ఆ స్వప్న సాకారానికి అడుగడుగునా ఆటంకాలే. మాతృభూమి విముక్తికై పాలస్తీనియన్ల సమస్త ప్రయత్నాలు నిరర్థకమయ్యాయి. శాంతివాది అయిన ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి యిత్‌జాక్ రాబిన్‌ను జియోనిస్ట్ ఉగ్రవాది ఒకడు హతమార్చడంతో ఓస్లో ఒప్పందాలకు మొదటి చావుదెబ్బ వాటిల్లింది. ఆ వెన్వెంటనే వెస్ట్ బ్యాంక్‌కు ఇజ్రాయెలీ యూదుల వలసలు వెల్లువెత్తాయి. వలస వచ్చి స్థిరపడిన యూదులు పాలస్తీనియన్ల భూమిని స్వాధీనం చేసుకున్నారు. వారి చట్టవిరుద్ధ చర్యలకు ఇజ్రాయెల్ సైన్యం పూర్తిగా సహాయపడింది, ప్రోత్సహించింది, ఇతరత్రా మద్దతునిచ్చింది. గాజా, వెస్ట్ బ్యాంక్‌లు ఇరుగు పొరుగు ప్రాంతాలు కాకపోవడమనే భౌగోళిక వాస్తవం పాలస్తీనియన్ల సొంత దేశం ఆవిర్భావానికి పూర్తిగా ఆటంకమయింది. కొత్తగా ఏర్పాటైన యూదు కాలనీలు పాలస్తీనియన్ల ఇక్కట్లను మరింతగా బాధాకరం చేశాయి. యూదుల నివాస సముదాయాలు ప్రబలిపోవడంతో వెస్ట్ బ్యాంక్ రెండు విభిన్న ప్రాంతాలుగా మారిపోయింది. ఒకదానిలో యూదులు సకల సౌకర్యాలతో ఇజ్రాయెల్ సైన్య సంపూర్ణ సంరక్షణలో సుఖదాయక జీవనాన్ని కొనసాగిస్తుండగా రెండో ప్రాంతంలో పాలస్తీనియన్లు నిత్యం వేధింపులు, హింసాత్మక దాడులకు గురవుతూ అభద్రతలో కునారిల్లిపోతుండడం జరిగింది. ఫలితంగా ఒకనాడు వర్ణవివక్ష రాజ్యమేలిన దక్షిణాఫ్రికాకు వెస్ట్ బ్యాంక్ ప్రతిబింబమైపోయింది. ఈ పోలిక పూర్తిగా న్యాయబద్ధమైనది.

యూదులు, పాలస్తీనియన్ల మధ్య ఘర్షణపై జో స్లోవో ఆలోచనలు చాలా దూరదృష్టితో చేసినవి. 1980ల్లో ఆక్టావియో పాజ్ వ్యాఖ్యల్లో బహుశా, అంతకంటే ఎక్కువ ముందుచూపు ఉన్నది. పాజ్ ఇప్పుడు సజీవుడై ఉండి ఉంటే హమాస్ చర్యలను తప్పక ఖండించేవారు. గతంలో పాలస్తీనియన్ గెరిల్లా పోరాటకారుల పద్ధతుల కంటే హమాస్ అనుసరిస్తున్న పద్ధతులు చాలా ఉన్మాదపూరితమైనవని, అత్యంత అసహ్యకరమైనవని మరెవ్వరి కంటే ముందుగానే అంగీకరించి ఉండేవారనడంలో సందేహం లేదు. అయితే, పాలస్తీనియన్లకు వ్యతిరేకంగా ఇజ్రాయెల్ సైన్యం పాల్పడుతున్న క్రూర దాడులను ఏ మాత్రం సమర్థించలేనివని ఆయన నొక్కిచెప్పేవారు. సొంత దేశాన్ని సాధించుకునేందుకు పాలస్తీనియన్ల పోరాట న్యాయబద్ధతను కూడా అవి కొట్టివేయలేవు. పాజ్ తన పుస్తకంలో ఒకచోట ఇలా పేర్కొన్నారు: 'ద్వితీయ ప్రపంచ యుద్ధ కాలంలో ఫ్రెంచ్ కవి ఆంద్రే బ్రెటన్ (1896–1966) ఒక వ్యాసంలో 'ప్రపంచం యూదు ప్రజలకు నష్టపరిహారం చెల్లించాల్సి ఉంది' అని రాశారు. ఇది చదివిన క్షణం నుంచీ బ్రెటన్ మాటలు నా మనసులో నిలిచిపోయాయి. నలభై సంవత్సరాల అనంతరం ఒక సందర్భంలో 'ఇజ్రాయెల్ విధిగా పాలస్తీనియన్లకు నష్టపరిహారం చెల్లించవలసి ఉంది' అని చెప్పాను. మరో నలభై సంవత్సరాల తరువాత ఇది రాస్తున్న నేను పాజ్ అభిప్రాయాలకు రెండు సవరణలు చేయదలిచాను. మొదటిది, ద్వితీయ ప్రపంచ సంగ్రామంలో యూదులకు వ్యతిరేకంగా జర్మన్ నాజీలు పాల్పడిన మారణహోమం (హోలోకాస్ట్)కు ప్రాయశ్చిత్తంగా ప్రపంచ దేశాలన్నీ కాకుండా ముఖ్యంగా పశ్చిమ, తూర్పు యూరోపియన్ దేశాలు మాత్రమే యూదులకు నష్టపరిహారం చెల్లించాల్సి ఉంది. రెండవది, (2025లో మరింత స్పష్టమయిన సత్యమిది) పాలస్తీనియన్లకు ఇజ్రాయెల్‌తో పాటు, ఆ యూదు రాజ్య విస్తరణవాద, వలసవాద విధానాలను పూర్తిగా సమర్థించిన, ప్రోత్సహించిన బ్రిటన్, ఫ్రాన్స్, మరీ ముఖ్యంగా అమెరికా నష్టపరిహారం చెల్లించితీరాలి.

(వ్యాసకర్త చరిత్రకారుడు)

పర్యాటకానికి అపార అవకాశాలు

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇటీవల నూతన పర్యాటక విధానాన్ని ప్రకటించడం అభినందనీయం. తొలిసారిగా తెలంగాణలో ప్రపంచ సుందరి పోటీలను రాష్ట్ర ప్రభుత్వం విజయవంతంగా నిర్వహించి మన సత్తాను నిరూపించింది. ఇదే స్ఫూర్తితో పర్యాటకంలో కూడా ముందడుగు వేయాలి. రాష్ట్రంలోని పది ఉమ్మడి జిల్లాల పరిధిలో అనేక చారిత్రక కోటలు, ఆమ్రాబాద్ టైగర్ రిజర్వ్–సఫారీ, పోచారం, కవ్వాల్ వైల్డ్ లైఫ్ సఫారీలు, ఇంకా ఎన్నో గొప్ప పర్యాటక ప్రాంతాలున్నాయి.

ఆదిలాబాద్ జిల్లా ప్రకృతి రమణీయతకు పెట్టింది పేరు. గతంలో ఈ జిల్లాను సందర్శించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదిలాబాద్‌ను కశ్మీర్‌తో పోల్చారు. స్థానిక బయో డైవర్సిటీ పార్క్, కుంటాల జలపాతం ప్రసిద్ధమైనవి. ఈ జలపాత ప్రాంతంలో మా సంస్థ(యాక్ట్)తో పాటు, నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో అనేక సాహస క్రీడల శిక్షణా శిబిరాలను విజయవంతంగా నిర్వహించాం. ఇక్కడి పర్యావరణం ట్రెక్కింగ్, క్యాంపింగ్‌లకు, స్థానిక వాటర్‌బాడీస్ ప్రాంతం ర్యాఫ్టింగ్‌కు అనుకూలమైనది. సాహస పర్యాటకానికి ప్రత్యేక బోర్డ్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేయాలి. స్థానిక క్రీడలను, స్పోర్ట్స్ టూరిజంను ప్రోత్సహించాలి. సాలార్జంగ్ మ్యూజియం, చార్మినార్, గోల్కొండ, రామప్పగుడి మొదలైన పర్యాటక ప్రాంతాల్లో సర్వే చేసి, అక్కడి పూర్తి విషయాలను పొందుపర్చాలి. స్థానిక యువతకు శిక్షణ, కావలసిన సామగ్రిని అందించి సాంకేతిక, మార్కెటింగ్ మద్దతు ఇవ్వాలి. పర్యాటకరంగం అభివృద్ధి చెందాలంటే అటవీ, పర్యాటక శాఖల మధ్య సమన్వయం తప్పనిసరి. పర్యాటకరంగ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి, అన్ని శాఖలను భాగస్వాములను చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది.

– కె.రంగారావు, Acts వ్యవస్థాపకుడు

బంగారు దివ్వెలో కానరాని అమరుల స్మృతి!

తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ఆత్మబలిదానం చేసుకున్న అమరవీరుల కోసం హైదరాబాద్ నడిబొడ్డున, సచివాలయం సమీపంలో అమరజ్యోతి స్మారకాన్ని నిర్మించారు. అసెంబ్లీ ఎదుట ఉన్న గన్‌పార్క్, సికింద్రాబాద్ క్లాక్ టవర్ దగ్గర ఉన్న అమరుల స్మారకాలు కలిగించినంత ప్రేరణను ఈ కొత్త స్మారకం కలిగిస్తున్నదా? కోట్లాది రూపాయలు వెచ్చించి భారీతనంతో కూడిన ప్రదర్శన వసతులతో ఒక లివింగ్ మెమోరియల్‌గా దీన్ని నిర్మించారు అందులోకి అడుగుపెట్టగానే ఒక స్మారక భవనంలోకి గాక, ఒక పెద్ద షాపింగ్ మాల్‌లోకి వచ్చినట్లు అనిపిస్తుంది. సెంట్రల్ ఎయిర్ కండిషనింగ్, ఎస్కలేటర్లు, కన్నులు చెదిరే రంగులు, వీడియో స్క్రీనింగ్ హాల్... ఇలా అన్ని హంగులూ ఉన్నాయి కానీ, ఆత్మ లేదు. స్టెయిన్‌లెస్ స్టీల్ చట్రంలోని బంగారు రంగు దివ్వె అత్యంత సాహసోపేతమైన, త్యాగభరితమైన, విషాదకరమైన బలిదానాలనో, అవి సాధించిన విలువైన విజయాన్నో ఆవిష్కరించలేకపోతున్నది. మట్టి ప్రమిదని పెట్టమని కోరడం లేదు కానీ, ఆ ప్రాకారానికో బయటకు కనిపించే గోడలకో తెలంగాణ సాంస్కృతికతను ప్రతిబింబించే కళారచన చేసి ఉండవచ్చును. అక్కడి గోడల మీద ఒక్కొక్క అమరుని పేరు ఉండాల్సింది. కానీ కనీసం అమరవీరులెవరో ఇంకా లెక్క తేల్చలేదు. అందుకు కావలసిన పరిశోధనే జరగలేదు. వారి కథనాలు సంకలితం కాలేదు. రాష్ట్రం అవతరణ తరువాత, ఉద్యమ చరిత్రను, రాష్ట్ర ప్రత్యేక చరిత్రను నిర్మించే పని జరగలేదు. చిన్నస్థలంలోనే ఉన్నప్పటికీ, గన్‌పార్క్ అమరవీరుల స్థూపం మలిదశ ఉద్యమానికి అంతటికీ యాత్రాస్థలంగా మారింది. ప్రతి చిన్న కార్యాచరణ గన్‌పార్క్ నుంచే ఆరంభమైంది. అన్ని పాయల ఉద్యమకారులకూ అది ఉమ్మడి పవిత్ర స్థలం. మరి ఈ కొత్త అమరజ్యోతి అందరికీ అందుబాటులో ఉంటున్నదా? అమరజ్యోతిలో భాగమైన ఆడిటోరియంలో అన్ని రకాల సభలకూ అనుమతి ఉన్నదా? ఉద్యమ లక్ష్యాలు ఎంతవరకు నెరవేరాయి అని మేధావులు చర్చలు చేయడానికి ఇక్కడ వీలు ఉంటుందా? కవులకు, కళాకారులకు, చిత్రకారులకు, సృజనకారులకు కార్యక్షేత్రంగా ఇది ఎప్పుడు మారుతుంది? అమరజ్యోతి సముదాయం అంతటా సన్నగా తెలంగాణ ఉద్యమ సంగీతం ఎప్పుడు వినిపిస్తుంది? తెలంగాణ స్మారక చిహ్నాన్ని ప్రజా ఉద్యమాలకు వేదికగా చేయటమే మిగిలింది. ఆ దీపంలోకి కొంచెం ప్రజాస్వామ్యాన్ని కూడా ఒంపగలిగితే సరే, లేకపోతే, బంగారు, రత్నాల తెలంగాణ వాదులు మినహా తక్కిన వారందరికీ గన్‌పార్క్ మాత్రమే దిక్కవుతుంది.



– శ్రీచంద్ర, చిత్రకారుడు, జర్నలిస్ట్

మాటల్లో మద్దతు.. చేతల్లో మోసం!

తెలంగాణలో బీసీలు 42శాతం(వాస్తవంలో 56శాతానికి పైగా) ఉన్నప్పటికీ, వారి సామాజిక, రాజకీయ, ఆర్థిక హక్కులు, అవకాశాలు ఇప్పటికీ అగ్రకులాల చేతుల్లోనే ఉన్నాయి. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు కాకుండా అడ్డుకుంటున్న ప్రధాన శక్తి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం. గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ ద్వారా బీసీ రిజర్వేషన్ బిల్లును ఆపేస్తూ, బీసీల సామాజిక విప్లవాన్ని కేంద్రం అణచివేస్తోంది.

అసెంబ్లీలో బీసీ బిల్లును కాంగ్రెస్ ప్రభుత్వం పాస్ చేసినా (రిజర్వేషన్లు 50శాతానికి మించరాదనే కారణంగా అనంతరం హైకోర్టులో గానీ, సుప్రీంకోర్టులో గానీ ఈ ప్రతిపాదనలు తిరస్కరణకు గురవుతాయని ముందే తెలిసి కూడా!) దాన్ని అమలు చేయకుండా ఉండటం రేవంత్‌రెడ్డి వైఫల్యమే. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా ఇదే తప్పు చేసింది. దీనిబట్టి చూస్తే 'ఈ పాలకుల మాటల్లో మద్దతు, చేతల్లో మోసం' అన్నమాట! బీసీలను వీరు కేవలం ఓటు బ్యాంక్‌గా మాత్రమే వాడుకుంటున్నారు. పరిశీలిస్తే... బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ అన్నీ ఒక తాను ముక్కలే అని అర్థమవుతోంది.

ప్రత్యేక రాష్ట్రం ఇవ్వకపోతే తమ పార్టీకి మనుగడ ఉండదని పాలకులు గ్రహించడం వల్లే నాడు తెలంగాణ ఏర్పడింది. అదే స్ఫూర్తితో ఇప్పుడు రాష్ట్రంలోని బీసీలంతా ఏకమై మాస్ మూమెంట్‌ను నిర్మించాలి. ఇది విప్లవాత్మక ఉద్యమంగా మారాలి. బీసీ రిజర్వేషన్లు అమలయ్యే వరకూ అసెంబ్లీ, రాజ్‌భవన్, రోడ్లు, రైళ్లు, బస్సులు, స్కూళ్ళు, కాలేజీలు, యూనివర్సిటీలు... ఇలా అన్ని బంద్ పాటించాలి. ధర్నాలు, రాస్తారోకోలు, పికెటింగ్‌లు, ర్యాలీలు, నిరసనలు చేయాలి. ఈ బంద్‌లో కేవలం బీసీలే కాకుండా ఎస్సీలు, ఎస్టీలు, మైనార్టీలు, ఆడవాళ్లు, అగ్రకుల పేదలు, ఎంబీసీలు, సంచార జాతులు... అందరూ ఐక్యమై జనాభా దామాషా ప్రకారం తమ రిజర్వేషన్లు, హక్కుల కోసం పోరాడాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై రాజకీయ ఒత్తిడిని తెచ్చేందుకు బీసీ ఎంపీలు, ఎమ్మెల్యేలు రాజీనామాలు చేయాలి. బీసీలు ఓటు శక్తిని ఉపయోగించి, ఎన్నికల్లో పాలకులను శిక్షించాలి. ఇది ఒక సామాజిక విప్లవ పోరాటంగా మారాలి. బీసీలు తమ హక్కుల కోసం పోరాడకపోతే, పాలకవర్గాలు ఎప్పటికీ ఆ అధికారాన్ని బహుజనులకు ఇవ్వవు. సాధించండి!

– పాపని నాగరాజు, కొంకల వెంకటనారాయణ

ANDHRAJYOTHY
ఆంధ్రజ్యోతి
హనుమకొండ
HANUMAKONDA
శనివారం 18 అక్టోబరు 2025



జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియం (జేఎన్ఎస్) వేదికగా జరుగుతున్న 5వ జాతీయస్థాయి ఓపెన్ అండర్-23 మెన్ అండ్ ఉమెన్ అథ్లెటిక్స్ పోటీలు రెండోరోజు శుక్రవారం హోరాహోరీగా సాగాయి. పతకాలను సాధించేందుకు అథ్లెట్లు పోటీ పడ్డారు. శుక్రవారం ఉదయం నిర్వహించిన మెన్ అండ్ ఉమెన్, 20 వేల మీటర్ల రేస్‌వాక్, 100, 110మీటర్ల హార్డిల్స్, 200, 400, 800, 1500 మీటర్ల పరుగు పందెం, జావెలిన్ త్రో, డిస్కస్ త్రో, పోల్‌వాల్ట్, హైజంప్, లాంగ్‌జంప్, త్రిపుల్ జంప్, షాట్‌పుట్ క్రీడాంశాల్లో వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన క్రీడాకారులు గెలుపే లక్ష్యంగా పోటీల్లో పాల్గొన్నారు. అలాగే రెండో రోజు పలువురు అథ్లెట్లు రికార్డులు సృష్టించారు. రాజస్థాన్‌కు చెందిన సంజయ్‌కుమార్ 2022లో బిలాస్‌పూర్ నిర్వహించిన 20వేల మీటర్ల రేస్‌వాక్‌లో సాధించిన 1.27.14ను మీట్ రికార్డును.. జేఎన్ఎస్‌లోని సింథటిక్‌ట్రాక్‌పై నిర్వహించిన మెన్ 20వేల మీటర్ల రేస్‌వాక్‌లో ఆర్మీకి చెందిన సచిన్ బోహ్రా 1.26.59తో రికార్డు బద్దలు కొట్టి చరిత్రను సృష్టించాడు. 1500మీటర్ల పరుగు పందెంలో పంజాబ్‌కు చెందిన ప్రభ్‌జ్యోత్ సింగ్‌కు స్వర్ణ పతకం సాధించాడు. అదే విధంగా మహిళా విభాగంలో 20 వేల మీటర్ల రేస్‌వాక్‌లో రాజస్థాన్‌కు చెందిన మహిమా చౌదరి అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానంలో నిలిచి స్వర్ణ పతకాన్ని కొల్లగొట్టింది.

- వరంగల్ స్పోర్ట్స్ (ఆంధ్రజ్యోతి)

'జావలెన్ త్రో' విసురుతున్న అథ్లెట్

హోరా.. హోరీ..

ఉత్కంఠగా సాగుతున్న జాతీయస్థాయి అథ్లెటిక్స్ పోటీలు

- రెండో రోజూ పోటాపోటీగా ఈవెంట్లు
- డెకాథ్లాన్, హెప్టథ్లాన్, హార్డిల్స్, రిలే పరుగుపందాలు
- పోటీలను తిలకించేందుకు పెద్ద ఎత్తున వచ్చిన జనం
- కిటకిటలాడిన జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియం

7



డిస్కస్‌త్రోలో పాల్గొన్న అథ్లెట్

పరుగు పందెంలో పోటీ పడుతున్న అథ్లెట్లు

హార్డిల్స్‌లో పోటీ పడుతున్న మహిళా అథ్లెట్

లాంగ్ జంప్ చేస్తున్న అథ్లెట్

ఏసీబీకి చిక్కిన అవినీతి 'చేప'

- లంచం తీసుకుంటుండగా మత్స్యశాఖాధికారి నాగమణి పట్టివేత
- సొసైటీలో సభ్యత్వం ఇచ్చేందుకు రూ.80వేలు డిమాండ్
- రూ.70వేలు తీసుకుంటుండగా పట్టుకున్న అధికారులు



ఏసీబీ అధికారులకు పట్టుబడిన వరంగల్ జిల్లా మత్స్యశాఖాధికారి నాగమణి, ఫీల్డ్ ఆఫీసర్ హరీష్

వరంగల్ సిటీ, అక్టోబరు17(ఆంధ్రజ్యోతి): వరంగల్ జిల్లా మత్స్యశాఖ అధికారులు ఏసీబీ వలలో పడ్డారు. రూ.70 వేలు లంచం తీసుకుంటుండగా అధికారులు పట్టుకున్నారు. ఏసీబీ డీఎస్పీ సాంబయ్య కథనం ప్రకారం.. నర్సంపేట మండలం మాధన్నపేట గ్రామ మత్స్య సహకార సొసైటీలో కొత్త సభ్యులను తీసుకునేందుకు సొసైటీ అధ్యక్షుడు గడ్డం నర్సయ్యను మత్స్యశాఖ అధికారి నాగమణి, ఫీల్డ్ ఆఫీసర్ హరీష్ రూ.80 వేలు డిమాండ్ చేశారు. దీంతో బాధితులు రూ.70వేలు ఇచ్చేందుకు ఒప్పందం చేసుకొని ఏసీబీని ఆశ్రయించారు. దీంతో పథకం ప్రకారం శుక్రవారం మత్స్యశాఖ కార్యాలయంలో మత్స్యశాఖ అధికారి నాగమణి సూచనల మేరకు ఫీల్డ్ ఆఫీసర్ హరీష్ రూ.70వేలు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. శనివారం వారిని ఏసీబీ కోర్టుకు తరలిస్తామని డీఎస్పీ సాంబయ్య తెలిపారు. కాగా, గతంలో మహబూబాబాద్ జిల్లాలో మత్స్యశాఖ అధికారిగా పనిచేసిన సందర్భంలో కూడా నాగమణిపై అవినీతి ఆరోపణలు వచ్చాయి. ఈమె భర్త కూడా భూపాల్‌పల్లి జిల్లా మత్స్యశాఖ అధికారిగా పనిచేస్తున్నారు. ఆయనపై కూడా అవినీతి ఆరోపణలు ఉన్నాయి.



డీసీసీ

జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవులకు పోటాపోటీ

- రెండు సార్లు అధ్యక్ష పదవిలో ఉన్నవారికి నో చాన్స్
- ఐదేళ్లు పార్టీ సభ్యత్వం ఉండాలనే నిబంధనతో మరికొందరికి నిరాశ
- నాయిని తప్పుకోవడంతో హనుమకొండ అధ్యక్ష పీఠంపై ఉత్కంఠ
- ఇనుగాల, మార్క పింగిళి, దొమ్మాటితో పాటు పలువురి పేర్లు
- వరంగల్ జిల్లా అధ్యక్ష పదవిపై పలువురు నేతల కన్ను
- ములుగులో తెరపైకి గొల్లపల్లి.. తనకే కావాలంటున్న రాంరెడ్డి
- జనగామలో కొమ్మూరికి చాన్స్ లేకుంటే రేసులో ఝాన్సీరెడ్డి, ప్రశాంత్‌రెడ్డి
- భూపాలపల్లి, మహబూబాబాద్‌లోనూ డీసీసీ కుర్చీపై పలువురి నజర్

▪ ఆంధ్రజ్యోతి ప్రతినిధి, వరంగల్

కాంగ్రెస్‌లో డీసీసీ అధ్యక్ష పదవి కోసం పోటాపోటీ నెలకొంది. ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షినటరాజన్ పెట్టిన కొత్త నిబంధనలు పాత కాపులకు షాక్ ఇచ్చింది. మళ్లీ పార్టీ పగ్గాలు చేపట్టాలని భావిస్తున్న నేతలకు అధిష్ఠానం ఝలక్ ఇచ్చింది. ఐదేళ్ల పార్టీ సభ్యత్వం కూడా మరికొందరికి నిరాశ పరిచింది. దీంతో పార్టీలో సీనియర్‌లు, యువ నేతలు డీసీసీ రేసులోకి వస్తున్నారు. ఇప్పటికే ఉమ్మడి జిల్లాల్లో ఏఐసీసీ పరిశీలకుడు డీసీసీ అధ్యక్షుడి ఎన్నిక కోసం సమావేశాలు నిర్వహిస్తున్నారు. అయితే హనుమకొండలో డీసీసీ ప్రెసిడెంట్ పదవికి గట్టి పోటీ ఉండగా, మిగతా జిల్లాల్లోనూ ఇదే తీరు కనిపిస్తోంది. కులాల సమీకరణలో డీసీసీ పగ్గాలు ఎవరికి దక్కుతాయో అనే ఉత్కంఠ కాంగ్రెస్ శ్రేణుల్లో నెలకొంది.



పాత వారికి నో చాన్స్

రెండు పర్యాయాలు డీసీసీ అధ్యక్షులుగా పని చేస్తున్నవారు.. మూడోసారి అధ్యక్ష పదవికి అవకాశం లేదని మీనాక్షినటరాజన్ తేల్చి చెప్పడంతో హనుమకొండ జిల్లా అధ్యక్షుడిగా మరోసారి ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి కొనసాగుతారనే చర్చకు బ్రేక్ పడింది. హనుమకొండ జిల్లా పరిధిలోని ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాష్‌రెడ్డి, కేఆర్.నాగరాజు తదితరులు నాయిని మరోసారి కొనసాగించాలని అధిష్ఠానానికి విజ్ఞప్తి చేశారు. సీఎం వరంగల్ పర్యటనలో ఇదే అంశాన్ని ఎమ్మెల్యే ప్రస్తావించగా, పార్టీ నిబంధనలు మార్చటం కుదరదని కుండబద్దలు కొట్టినట్లుగా సమాచారం. అయితే మరోసారి జిల్లా అధ్యక్ష పదవి తనకు ఆసక్తి లేదని నాయిని రాజేందర్‌రెడ్డి అధిష్ఠానానికి లేఖ కూడా రాశారు. అయితే రాజకీయ సమీకరణలో నేపథ్యంలో నాయినినే కొనసాగించాలని ఎమ్మెల్యేలు చేసిన ప్రయత్నాలు ఫలించే పరిస్థితి కనిపించటం లేదు. అలాగే వరంగల్ డీసీసీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, ములుగు జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు ఐతే ప్రకాష్‌రెడ్డి, జనగామ జిల్లా అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు భరత్‌చంద్రారెడ్డి తదితరులకు కూడా మరోసారి చాన్స్ దక్కే అవకాశాలు లేకుండాపోయాయి. వీరిలో దాదాపు అందరూ రెండోసారి అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన వారే. భూపాలపల్లి జిల్లా అధ్యక్ష పదవి కోసం గాజర్ల అశోక్, అప్పం కిషన్‌తో పాటు

(మిగతా 7లో..)

చెత్త శుభ్రం చేస్తే ఎగ్జామ్‌లో పాస్

- కేయూ సోషియాలజీ విభాగంలో వింత ఘటన
- సెమినార్ పెట్టకుండానే మార్కులు వేసిన ప్రొఫెసర్
- విద్యా ప్రమాణాలను దిగజార్చడమే అంటున్న విద్యావేత్తలు

7



ఆంధ్రజ్యోతికి 23 వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

ప్రోగ్రెస్ హై స్కూల్

తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ సర్టిఫికేషన్ కార్యక్రమం

అక్టోబర్ 17 2025, మ॥ 2 : 30 ని॥లకు
పాఠశాల ప్రాంగణంలో
తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ లో స్థానం సంపాదించిన
మా విద్యార్థులకు
హృదయపూర్వక అభినందనలు!

మీ ప్రతిభ, పట్టుదల, మరియు అంకితభావం ప్రోగ్రెస్ కుటుంబానికి గర్వకారణం.
ఈ సర్టిఫికేషన్ కార్యక్రమం మీ కృషికి చిహ్నం, మీ భవిష్యత్తుకు ప్రేరణ.
మీరు సృష్టించిన ఈ రికార్డులు మరిన్ని విజయాల దారుల చూపుతాయి

Phone No. : 0870-2577469 Email : ceo_wgl@wgldccb.org

THE WARANGAL DISTRICT CO. OPERATIVE CENTRAL BANK LTD.,
SUBEDARI, HANAMKONDA - 506 001
(A STATE PARTNERED BANK) (ESTD-1917) (REG.NO.20976)
WDCCB

RECRUITMENT NOTIFICATION

Applications are invited for appointment to the post of **Staff Assistant** for filling up of the vacancies in **WARANGAL DCCB** by direct recruitment, throgh IBPS.

1. No. of Posts : **Staff Assistant - 21**
2. Online Acceptance of fees : **From 18-10-2025 to 06-11-2025**
3. Online Registration of Application : **From 18-10-2025 to 06-11-2025**
4. Tentative dates of online examinations : **December, 2025**

For detailed notification containing full details such as qualification, age, vacancies as per rule of reservation, payment of fee, examination methodology, on-line registration of application, etc., please visit our website **https://warangaldccb.in** from **18-10-2025.**

The candidates are advised to take a print out of the complete notification and read carefully before making fee remittance and registration of application on-line.

Sd/-
Date : 18-10-2025 CHIEF EXECUTIVE OFFICER

GOVERNMENT OF INDIA
MINISTRY OF STATISTICS & PROGRAMME IMPL. EMENTATION
NATIONAL STATISTICS OFFICE (FIELD OPERATIONS DIVISION)

OFFICE ACCOMMODATION IS REQUIRED

Accommodation is sought for the Sub-Regional Office, NSO (FOD) for immediate occupancy in a centrally located place in the **Greater Warangal Municipal Corporation on rent.The required Carpet area is around 3000 Square Feet, excluding non-functional utilities like Toilets, Corridors, etc. The internal partitions are to be done by the party.** The Owner should mention the age of the building in her/his proposal. The building should have sufficient parking and basic amenities. Interested parties may send their offer proposals **Within Ten Days from the date of advertisement to the Assistant Director, NSO (FOD), D. No. 7-1-140, Srimmanarayana Residency, Opp. DIET, Balasamudram, Hanumakonda- 506001,** with full details such as approved plan copy, copy of Property Tax paid, quoting minimum acceptable rent with an undertaking to accept the rent assessed by Central Public Works Department or rent quoted by the party whichever is lower.

Dated: 18.10.2025

Phone No. 0870- 2578592 **(K V A P Swamy)**
Mobile No. 8919274632, 9292008555 **Assistant Director**
Email: fodsro.wrn@gmail.com, sro.wrn-fod@nic.in **SRO- Warangal**

బీసీ ఉద్యమం దేశానికే ఆదర్శం కావాలి

శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మధుసూదనాచారి

హనుమకొండ టౌన్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): తెలంగాణలో 42శాతం రిజర్వేషన్లు అమలు కోసం బీసీలు చేస్తున్న ఉద్యమం దేశానికే ఆదర్శం కావాలని శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి అన్నారు. శుక్రవారం హనుమకొండ బాలసముద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిరికొండ మాట్లాడారు. రిజర్వేషన్లు అడ్డుకునే శక్తుల కుట్రలను ఛేదించి విజయం సాధించే వరకు పోరాటం చేయాలన్నారు. స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్లు అమలుకాకుండా కొంతమంది అగ్రకులాలు నాయకులు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. దేశంలో 50 లక్షల కోట్ల బడ్జెట్‌లో 60శాతం ఉన్న బీసీ జనాభాకు కేవలం 3వేల కోట్లు మాత్రమే కేటాయిస్తున్నారని అన్నారు. బీసీలకు రావాల్సిన వాటా కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. బీసీల బంద్‌కు బీఆర్ఎస్ పార్టీ మద్దతు ప్రకటించిందని, ఈ ప్రాంత ప్రజలు, వ్యాపార వర్గాలు బంద్‌ను విజయవంతం చేయాలని కోరారు. మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు

(మిగతా 6లో..)

పార్టీ పటిష్ఠతకు విప్లవాత్మక సంస్కరణలు

- డీసీసీ అధ్యక్ష ఎంపిక విధానమే నిదర్శనం
- నియోజకవర్గ సమావేశంలో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



సమావేశంలో మాట్లాడుతున్న వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

హనుమకొండ సిటీ, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): పార్టీ పటిష్ఠతకు ఏఐసీసీ అధిష్ఠానం విప్లవాత్మక సంస్కరణలు ప్రవేశపెట్టిందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు వెల్లడించారు. శుక్రవారం హనుమకొండ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గ సమావేశం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఎమ్మెల్యే నాగరాజు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పార్టీ పటిష్ఠత, నాయకత్వ ఉత్పత్తి, పదవుల కల్పన, తదితర అంశాలతో బలమైన నిర్మాణం దిశగా అధిష్ఠానం ప్రణాళికలు రూపొందించినట్లు చెప్పారు. ఇందులో భాగంగానే సంఘటన్ శ్రీజన్ అభియాన్ పేరిట చేపట్టిన కార్యక్రమం ద్వారా జిల్లా అధ్యక్షుల ఎంపిక నిర్వహణ ఉంటుందని పేర్కొన్నారు. పార్టీ కోసం కష్టపడిన ప్రతీ ఒక్కరికి న్యాయం జరుగుతుందన్నారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్రనేత రాహుల్‌గాంధీ ఆధ్వర్యంలో పారదర్శకంగా జిల్లా అధ్యక్షుల ఎంపిక జరిగేలా ప్రణాళికలు రూపొందించామన్నారు. కార్యకర్త కూడా పార్టీలో తన హక్కును స్వేచ్ఛాయుతంగా వినియోగించుకునే అవకాశం కల్పించారన్నారు. అన్నివర్గాల నుంచి అభిప్రాయాల సేకరణతో జిల్లా అధ్యక్షుల ఎంపిక

(మిగతా 6లో..)



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ సత్యశారద

ఎయిర్‌పోర్ట్ భూ సేకరణపై సమీక్ష

వరంగల్ కలెక్టరేట్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): మామునూరు ఎయిర్‌పోర్ట్ భూ సేకరణ కోసం కలెక్టర్ సత్యశారద శుక్రవారం కలెక్టరేట్‌లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఎయిర్‌పోర్ట్ నిర్మాణం అనేది వరంగల్ ప్రజల ఆకాంక్ష అని, హైదరాబాద్ తరువాత రెండో రాజధానిగా పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్నందున ఎయిర్‌పోర్ట్ ఏర్పాటుకు భూములు అవసరమన్నారు. 220 ఎకరాల భూ సేకరణకు ప్రభుత్వం ఇప్పటికే నోటిఫికేషన్ జారీ చేసిందని గుర్తుచేశారు. నీటి పారుదల శాఖ పరిధిలోని చెరువులు, కుంటలు, ఎలక్ట్రికల్ హై పోల్స్, టవర్స్, భవనాలు, చెట్లను గుర్తించి సంబంధిత శాఖల అధికారులు నివేదిక అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డీఆర్‌వో విజయలక్ష్మి, ఖిలావరంగల్ తహసీల్దార్ ఇక్బాల్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మార్కెట్‌ను సందర్శించిన జేడీ శ్రీనివాస్

పత్తి కొనుగోళ్ల పరిశీలన



మార్కెట్లో పత్తి కొనుగోళ్లను పరిశీలిస్తున్న ఉప్పుల శ్రీనివాస్

వరంగల్ వ్యవసాయం, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌ను శుక్రవారం మార్కెటింగ్‌శాఖ జాయింట్ డైరెక్టర్, ఆ మార్కెట్ పర్సన్ ఇన్‌చార్జి ఉప్పుల శ్రీనివాస్ సందర్శించారు. గ్రేడ్ 2 కార్యదర్శులు రామోజు రాము, అంజిత్‌రావుతో కలిసి పత్తి యార్డును సందర్శించి కొనుగోళ్లను పరిశీలించారు. రైతులతో మాట్లాడి పంట దిగుబడి, ధరల గురించి తెలుసుకున్నారు. మార్కెట్లో ఏర్పాటు చేసిన అగ్నిమాపక పరికరాలను పరిశీలించారు.

మార్కెట్‌కు 7500ల పత్తి బస్తాలు

ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌కు పత్తి రాక మొదలైంది. శుక్రవారం సుమారు 7500ల బస్తాలు వచ్చాయి. అయితే అందులో తేమశాతం అధికంగా ఉండడంతో క్వింటాళ్‌కు గరిష్ఠ ధర రూ.6860లు పలుకగా కనిష్ఠంగా రూ.6400లు ధర పలికింది.

మార్కెట్‌కు నాలుగు రోజులు సెలవు

వరంగల్ వ్యవసాయం, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌కు నాలుగు రోజుల పాటు సెలవులు ప్రకటించారు. శనివారం వారాంతపు బంద్, ఆదివారం సాధారణ సెలవు, సోమవారం దీపావళి పండుగ, మంగళవారం అమావాస్య సందర్భంగా మార్కెట్ బంద్ ఉంటుంది. తిరిగి బుధవారం నుంచి క్రయవిక్రయాలు యథావిధిగా కొనసాగుతాయని మార్కెట్ గ్రేడ్ 2 కార్యదర్శి రాము శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

నేడు కేయూ పరిధిలో పరీక్షలు వాయిదా

కేయూ క్యాంపస్ అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ బీసీ జేఏసీ బంద్ నేపథ్యంలో కాకతీయ యూనివర్సిటీ పరిధిలో జరుగుతున్న ఎల్‌ఎల్‌బీ, బీటెక్, ఎంఎస్సీ ఐదేళ్ల కెమిస్ట్రీ, బయో టెక్నాలజీ, ఎంటెక్, ఎస్డీఎల్‌సీఈ సీఎల్ఐఎస్సీ పరీక్షలను వాయిదా వేసినట్లు కేయూ పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ కట్ల రాజేందర్, అదనపు పరీక్షల నియంత్రణాధికారులు డాక్టర్ పద్మజ, డాక్టర్ పోడేటి శ్రీనివాస్, డాక్టర్ ఆసీం ఇక్బాల్‌లు శుక్రవారం ప్రకటించారు. 18న జరగాల్సిన పరీక్షల సబ్జెక్టు వాయిదా వేశామని, ఇతర పరీక్షలన్నీ షెడ్యూల్ మేరకు యథావిధిగా జరుగుతాయని స్పష్టం చేశారు. వాయిదా పడిన పరీక్షల రీషెడ్యూల్‌ను తర్వాత ప్రకటిస్తామని వెల్లడించారు.

భద్రతా ప్రమాణాలతో వ్యాపారాలు నిర్వహించుకోవాలి

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్

వరంగల్ క్రైం, అక్టోబర్ 17 (ఆంధ్రజ్యోతి): భద్రతా ప్రమాణాల మధ్య బాణాసంచా వ్యాపారాలు నిర్వహించుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ విక్రయదారులకు సూచించారు. బాణాసంచా విక్రయదారులతో సీపీ కమిషనరేట్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. బాణాసంచా విక్రయదారులు తప్పనిసరిగా అనుమతులు పొందాలన్నారు. విక్రయదారులు విక్రయ ప్రాంతాల్లో అగ్ని ప్రమాద నివారణకు నీరు, ఇసుక, ఇతర అగ్నిమాపక నిరోధక సాధనాలను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఇరుకు ప్రదేశాల్లో కాకుండా విశాలమైన ప్రదేశాల్లో విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. అనుమతులు లేకుండా బాణాసంచా వ్యాపారం చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాంటి వారిని కట్టడి చేసేందుకు టాస్క్‌ఫోర్స్ ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తుందన్నారు. బాణాసంచా కాల్చే సమయంలో పెద్దలు, పిల్లలు తగు జాగ్రత్తల పాటిస్తూ దీపావళి వేడుకలను ఆనందంగా జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీపీలు అంకిత్‌కుమార్, రాజ మహేంద్ర నాయక్, జిల్లా అగ్నిమాపక అధికారులు సుదర్శన్‌రెడ్డి, రేమాండ్ బాబు, శ్రీధర్‌రెడ్డి, అదనపు డీసీపీ రవి, ఏఎస్పీ శుభం, ఏసీపీలు మూల జితేందర్ రెడ్డి, పింగిళి ప్రశాంత్‌రెడ్డి, నర్సింహారావు, ఇన్‌స్పెక్టర్ వ్యాపారస్థులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సీపీ సన్‌ప్రీత్ సింగ్

ఎస్‌బీఐ సేవా కేంద్రంలో రూ.59 వేలు డ్రా

● పోలీసులకు ఫిర్యాదు చేసిన ఖాతాదారుడు

చెన్నారావుపేట, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఉప్పరపల్లి ఎస్‌బీఐ వినియోగదారుల సేవా కేంద్రం (మినీ బ్యాంకు)లో తన ఖాతా నుంచి నిర్వాహకురాలు తనకు తెలియకుండా రూ.59వేలు డ్రా చేసిందని బాధితుడు పోలీసులకు శుక్రవారం ఫిర్యాదు చేశాడు. బాధితుడి కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. ఇదే గ్రామానికి చెందిన అరెల్లి సాంబయ్యకు ఎల్ఐసీ సంబంధించిన డబ్బులు రూ.59వేలు ఎస్‌బీఐ అకౌంట్‌లో మార్చి నెలలో జమ అయ్యాయి. డబ్బులను డ్రా చేయడానికి సాంబయ్య గ్రామంలోని మినీ బ్యాంకు వెళ్లాడు. బ్యాంకు నిర్వాహకురాలు స్రవంతిని కలిశాడు. తన డబ్బులు డ్రా చేయమని మార్చి 23న అడగడంతో అకౌంట్‌లో డబ్బులు లేవని, రూ.1000 డిపాజిట్ చేయమని నిర్వాహకురాలు తెలుపగా, సాంబయ్య రూ.1000లను ఖాతాలో డిపాజిట్ చేసి వెళ్లిపోయాడు. తిరిగి డబ్బుల కోసం ఏప్రిల్ 24న సాంబయ్య మినీ బ్యాంకుకు వెళ్లాడు. నిర్వాహకురాలిని అడుగగా డబ్బులు పడలేదని చెప్పింది.

అయితే అనుమానం వచ్చిన సాంబయ్య తిరిగి వారం కిందట బ్యాంకు మినీ స్టేట్‌మెంట్ తీసుకోగా, తన ఖాతాలో డబ్బులు రూ.29 వేలు ఒకసారి, రూ.30వేలు మరోసారి డ్రా చేసినట్లు వచ్చింది. తాను బ్యాంకులో డబ్బులు తీసుకోలేదని, తన డబ్బులు తనకు ఇవ్వాలని నిర్వహకురాలు స్రవంతిని కోరగా ఇవ్వడం లేదని బాధితుడు సాంబయ్య తెలిపాడు. దీంతో శుక్రవారం ఇదే విషయాన్ని పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు.

ఈ విషయంపై నిర్వాహకురాలు స్రవంతిని వివరణ కోరగా.. సాంబయ్యకు తన పుస్తకంలో సంతకం చేయించి డబ్బులు ఇచ్చానని, బ్యాంకుకు వచ్చినప్పుడు డబ్బులు డ్రా చేసి ఇచ్చానన్నారు. ఆరు నెలల కిందట బ్యాంకుకు వచ్చినప్పుడు డబ్బులు తీసుకున్నట్లు తన సీసీ కెమెరాలోనూ రికార్డు అయిందని ఆమె వివరించారు.

మత్తు మందులు దుర్వినియోగం కాకుండా చర్యలు

వరంగల్ మెడికల్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): మత్తు మందులు దుర్వినియోగం కాకుండా చర్యలు తీసుకుంటున్నట్లు డ్రగ్ అసిస్టెంట్ డైరెక్టర్ రాజలక్ష్మీ, డ్రగ్ ఇన్‌స్పెక్టర్ జె.కిరణ్‌కుమార్ తెలిపారు. మత్తు మందుల దుర్వినియోగం, ఇతర మందులకు సంబంధించిన చట్టవిరుద్ధ కార్యకలాపాలను తెలిపి ప్రజల విలువైన ప్రాణాలను కాపాడటంలో సహాయపడాలని వారు కోరారు. ప్రజలకు హాని కలిగించే మందులు, ఇతర ఔషధాలకు సంబంధించిన అక్రమ కార్యకలాపాలను అరికట్టడంలో ప్రజల సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. మత్తు మందులు, ఇతర ఔషధాలకు సంబంధించిన అక్రమ తయారీ, విక్రయాలు, పంపిణీలాంటివి గమనిస్తే వెంటనే తెలియజేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

చికిత్స పొందుతూ డ్రైవర్ మృతి

ప్రియురాలి తల్లిదండ్రులు దూషించారని మనస్తాపం

ఐనవోలు, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): పురుగు మందు తాగిన యువకుడు చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసుల కథనం ప్రకారం.. రాంనగర్ గ్రామానికి చెందిన అవివాహితుడైన యాకర హరిబాబు(27) ప్రైవేటు డ్రైవర్‌గా పనిచేసేవాడు. ఒక యువతి ప్రేమ వ్యవహారంలో యువతి తల్లిదండ్రులు మందలించారని మనస్తాపంతో ఈ నెల 12న పురుగు మందు తాగి స్నేహితులకు ఫోన్ చేసి చెప్పాడు. కుటుంబసభ్యులు అతడిని ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ గురువారం అర్ధరాత్రి మృతి చెందాడు. యువతి, ఆమె తల్లిదండ్రులు దూషించడం వల్లనే తన మేనల్లుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడని హరిబాబు మేనమామ కలకోట రత్నం ఇచ్చిన ఫిర్యాదుతో ముగ్గురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

నేటి బీసీ బంద్‌కు సహకరించాలి

బీసీ జేఏసీ వరంగల్ ఉమ్మడి జిల్లా చైర్మన్ వేణుగోపాల్ గౌడ్



ప్రెస్ క్లబ్‌లో మాట్లాడుతున్న వేణుగోపాల్ గౌడ్

వడ్డెపల్లి, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ శనివారం నిర్వహించ తలపెట్టిన బీసీల బంద్‌కు ప్రజలు సహకరించాలని బీసీ జేఏసీ వరంగల్ ఉమ్మడి జిల్లా చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్‌గౌడ్ కోరారు. శుక్రవారం హనుమకొండ బాలసముద్రంలోని ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

జనాభాలో సగభాగానికి పైగా 60 శాతం ఉన్న బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ల కోసం జీవో నంబర్ 9 ద్వారా ఎన్నికల నోటిఫికేషన్ ప్రభుత్వం ఇచ్చిందన్నారు. దీన్ని ఓర్వలేని కొంతమంది అడ్డుకుంటున్నారని దుయ్యబట్టారు. దీంతో ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లపైన హైకోర్టు స్టే ఇవ్వడం ద్వారా బీసీల రాజకీయ ఎదుగుదలకు గండి పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి నిరసనగా బీసీ జేఏసీ ఆధ్వర్యంలో శనివారం బంద్ ఫర్ జస్టిస్ పేరుతో రాష్ట్ర బంద్‌కు పిలుపు ఇచ్చినట్లు తెలిపారు. బంద్‌కు అన్ని పార్టీలు, ప్రజా సంఘాలు మద్దతు ప్రకటించాయని పేర్కొన్నారు. విద్యా, వ్యాపార, వాణిజ్య సంస్థలు, పెట్రోల్ బంక్‌లు, సినిమా హాల్స్, బ్యాంకులు, చిట్ ఫండ్స్, చిరు వ్యాపార సంస్థలు రవాణాకు సంబంధించిన ఆర్టీసీ, ఆటోలు బంద్‌కు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని కోరారు.

శనివారం ఉదయం 8 గంటలకు కేయూ జంక్షన్‌లోని పూలే విగ్రహం నుంచి టూ, ఫోర్‌వీలర్ వాహనాలతో ర్యాలీ కాజీపేట రైల్వే స్టేషన్ వరకు ర్యాలీ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. సమావేశంలో విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు ఎర్రోజు భిక్షపతి, బీసీ జేఏసీ వరంగల్ ఉమ్మడి జిల్లా వర్కింగ్ చైర్మన్ దొడ్డపల్లి రఘుపతి, వైస్ చైర్మన్లు దాడి మల్లయ్య యాదవ్, బొనగాని యాదగిరి గౌడ్, వైద్యం రాజగోపాల్, తమ్మల శోభారాణి, తంగెళ్లపల్లి రమేష్, అరెగంటి నాగరాజు, రుద్రోజు మణింద్రనాథ్ పాల్గొన్నారు.

బీసీ ఉద్యమం దేశానికే ఆదర్శం కావాలి

(5వ పేజీ తరువాయి)

రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. ఎన్నికల సమయంలో కామారెడ్డి బీసీ డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ పార్టీ బీసీలను మోసం చేసిందన్నారు. 42శాతం రిజర్వేషన్లు చెప్పి ఆర్డినెన్స్‌లు, జీవోలు, కోర్టులు, ఢిల్లీలో ధర్నాల పేరుతో బీసీ సమాజాన్ని మోసం చేసిందన్నారు. బీసీలుగా తాము ఇకపై స్థానిక సంస్థలతో పాటు చట్టసభల్లోనూ రిజర్వేషన్ల కోసం కొట్లాడుతామని, ఓరుగల్లు వేదికగా బీసీ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ చైర్మన్ సాంబారి సమ్మారావు, బీఆర్ఎస్ లీగల్ సెల్ అధ్యక్షుడు తాళ్లపెల్లి జనార్దన్‌గౌడ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు చింతం సదానందం, మేడిపల్లి శోభన్‌బాబు, పులి రజనికాంత్, పోలెపాక రాంమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

పార్టీ పటిష్ఠతకు విప్లవాత్మక సంస్కరణలు

(5వ పేజీ తరువాయి)

ఉంటుందన్నారు. ఏఐసీసీ పరిశీలకుడు నవజ్యోతి పట్నాయక్ మాట్లాడుతూ.. జిల్లా అధ్యక్ష ఎంపిక కసరత్తులో క్షేత్రస్థాయిలోకి వెళ్లి నాయకత్వాన్ని గుర్తిస్తున్నట్లు తెలిపారు. కార్యకర్త నుంచి ఏఐసీసీ అధ్యక్షుడి వరకు పార్టీ నిబంధన ఒక్కటిగానే ఉంటాయని, ఇదే సమన్యాయం ఉద్దేశమన్నారు. గుజరాత్‌లో పైలట్ ప్రాజెక్టుగా చేపట్టిన డీసీసీ అధ్యక్ష ఎంపిక విధానం.. దేశ వ్యాప్తంగా అమలు చేస్తున్నట్లు చెప్పారు. వరంగల్ ఎంపీ కావ్య మాట్లాడుతూ.. పార్టీలో ఏకపక్ష నిర్ణయాలకు తావు లేకుండా అధిష్ఠానం వ్యవహరిస్తోందన్నారు. పార్టీ నిర్మాణంలో క్షేత్రస్థాయిలోని కార్యకర్తలకు కూడా అవకాశాలు కల్పిస్తోందన్నారు. అందరి అభిప్రాయాలను సేకరించి ఆ మేరకే డీసీసీ అధ్యక్ష పదవి పూర్తి చేస్తారన్నారు. ఈ సమావేశంలో టీపీసీసీ పరిశీలకులు సునిత, డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, మహిళా కాంగ్రెస్ హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు బంక సరళా, వర్ధన్నపేట నియోజకవర్గ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన పాల ఉత్పత్తికి జనగామ ప్రసిద్ధి

పాల ఉత్పత్తికి సర్కారు తోడ్పాటునిస్తోంది

స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

లింగాలఘనపురం, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): నాణ్యమైన పాల ఉత్పత్తికి రాష్ట్రంలోనే జిల్లా ప్రసిద్ధిగాంచిందని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. జిల్లా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం చీటూర్‌లో నిర్వహించిన జాతీయ పశువ్యాధుల నిర్మూలన కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పశువులకు సీజనల్ వ్యాధులు గాలికుంటు నివారణ కార్యక్రమంలో భాగంగా ఉచిత టీకాలు, మందుల పంపిణీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణలోనే నాణ్యమైన పాల ఉత్పత్తికి చిరునామాగా జిల్లా నిలుస్తోందన్నారు. రైతుల ఉత్సాహానికి తోడుగా విజయ డెయిరీ అధికారులు పాడి రైతులకు సకాలంలో పాల బిల్లులను చెల్లిస్తూ ప్రోత్సహించాలన్నారు. పశువులు ఆరోగ్యంగా ఉంటేనే పాల ఉత్పత్తి పెరిగి రైతులకు లాభదాయకంగా ఉంటుందన్నారు.

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతులు ధాన్యాన్ని విక్రయకేంద్రాల్లోని అమ్మి లబ్ధి పొందాలని కడియం సూచించారు. ధాన్యం అమ్మిన ప్రతీ రైతుకు గిట్టుబాటు ధరతో పాటుగా సన్నధాన్యానికి రూ.500 బోనస్ కూడా ఒకేసారి రైతుల ఖాతాల్లో ప్రభుత్వం జమ చేస్తోందన్నారు. రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఇందుకోసం రూ21వేల కోట్ల వ్యవసాయ రుణాల మాఫీ, ఉచిత విద్యుత్, పెట్టుబడి సాయం, సన్నాలకు బోనస్ అందజేస్తుందన్నారు. చీటూర్‌లో పాల శీతలీకరణ కేంద్రం, పాఠశాల భవనం శిథిలవస్థలో ఉందని త్వరలోనే నూతన భవనం మంజూరి చేయిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

అనంతరం నెల్లుట్ల, నవాబుపేటలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలతో పాటు, నెల్లుట్లలో కురుమ సంఘం కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో ఆర్డీవో గోపిరాం, జిల్లా పశు సంవర్ధక శాఖాధికారి డాక్టర్ మురళీధర్, ఏడీ రనజిత్, విజయ డెయిరీ డిప్యూటీ డైరెక్టర్ గోపాల్ సింగ్, తహసీల్దార్ రవీందర్, ఎంపీడీవో రఘురామ కృష్ణ, మండల పశువైద్యాధికారి అనిత, మాజీ జడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొల్లూరు శివకుమార్, పాల ఉత్పత్తిదారుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దామెర నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



రైతులకు మందులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఏసీపీ ప్రశాంత్‌రెడ్డి

చైల్డ్ వెల్ఫేర్‌కు పిల్లల అప్పగింత

ధర్మసాగర్, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): భర్తను హత్య చేసిన కేసులో వారి నలుగురు పిల్లలను హనుమకొండ చైల్డ్ హోమ్‌కు అప్పగించినట్టు కాజీపేట్ ఏసీపీ ప్రశాంత్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం ధర్మసాగర్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలోని పెద్దపెండ్యాల గ్రామానికి చెందిన రాజారపు ఆశోక్ (35), చిల్పూర్ మండలం పల్లగుట్టకు చెందిన తాటి యాదలక్ష్మిని 2013లో ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. వారికి ఇద్దరు కుమారులు నాని, విశాల్, ఇద్దరు కూతుర్లు చైతన్య, చరణ్య ఉన్నారు. ఆశోక్ టీస్టాల్ మేనేజర్‌గా ఆశోక్ పని చేసేవాడు. ఈ క్రమంలో మద్యానికి బానిసై భార్య యాదలక్ష్మితో తరచూ గొడవ పడేవాడు. మూడు నెలల నుంచి హైదరాబాద్‌లో టీస్టాల్ మేనేజర్‌గా పనిచేస్తున్నాడు. అప్పుడప్పుడు గ్రామానికి వచ్చి వెళ్తుండేవాడు. ఇటీవల భార్య ప్రవర్తనపై అనుమానంతో గురువారం ఘర్షణ పడ్డాడు. దీంతో అదేరోజు రాత్రి భర్త మెడకు చున్నీతో బిగించి యాదలక్ష్మి హత్య చేసింది. నిందితురాలిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మృతుడి తల్లిదండ్రులు వృద్ధాప్యంలో ఉండడంతో వారి పిల్లలను చైల్డ్ వెల్ఫేర్ కమిటీకి అప్పగించినట్టు ఏసీపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ శ్రీధర్‌రావు, ఎస్సైలు జానీపాషా, నర్సింగరావు పాల్గొన్నారు.

వర్సిటీ క్యాంపస్ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు

కేయూ క్యాంపస్ అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): హనుమకొండ కాకతీయ యూనివర్సిటీ క్యాంపస్ కళాశాలలో ఎంసీఏ రెగ్యులర్, ఎస్ఎఫ్‌సీ విభాగాల్లో కోర్సుల్లో మిగిలిన సీట్లకు టీజీఐసెట్-25 ద్వారా స్పాట్ అడ్మిషన్లు కల్పిస్తున్నట్లు క్యాంపస్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ తాళ్ళపల్లి మనోహర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ఐసెట్-2025 కన్వీనర్ మార్గదర్శకాలకు అనుగుణంగా 2025-26 ఏడాదికి అడ్మిషన్లు కల్పిస్తామని పేర్కొన్నారు. అర్హత, ఆసక్తి కల్గిన అభ్యర్థులు అక్టోబరు 17 నుంచి 21 వరకు కళాశాలకు ఒరిజినల్ ధృవపత్రాలను తీసుకునివచ్చి అడ్మిషన్లు పొందాలని కోరారు. మిగిలిన సీట్ల వివరాలు కళాశాలలో అందుబాటులో ఉంచమని, అలాగే వెబ్‌సైట్ http://tgicet.nic.in/ లోనూ ఉన్నాయని పేర్కొన్నారు.

అభ్యర్థులందరూ ఒరిజినల్ సర్టిఫికెట్లతో రావాలని, జిరాక్స్ సెట్‌తో పాటు టీసీ కళాశాలలో సమర్పించాలని పేర్కొన్నారు. ఎంజీఏ రెగ్యులర్‌గా ఓసీ- జనరల్-1, ఓసీ గర్ల్స్-1, ఎస్సీ-3 కేటగిరి-1, బీసీ-ఏ-1, బీసీ-ఈ కేటగిరి-1, ఎంసీఏ ఎస్ఎఫ్‌సీలో ఎస్సీ జనరల్-1, బీసీ -బీ జనరల్‌లో -1 సీట్లు ఖాళీ ఉందని ప్రిన్సిపాల్ తాళ్ళపల్లి మనోహర్ తెలిపారు. స్పాట్ అడ్మిషన్లు పొందిన విద్యార్థులకు ఫీజు రీయంబర్స్‌మెంట్ వర్తించదని పేర్కొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

రాంనగర్, అక్టోబర్ 17 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ మరమ్మతుల దృష్ట్యా శనివారం నగరంలోని పలుసబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని హనుమకొండ టౌన్ డీఈ జి.సాంబరెడ్డి తెలిపారు. న్యూశాయంపేట సబ్‌స్టేషన్ పరిధిలోని ప్రకాశ్‌రెడ్డిపేట, పోస్టల్ కాలనీ, పోలీస్‌కాలనీ, ఎఫ్‌సీఐకాలనీ, విద్యుత్‌నగర్ ఏరియాలో 10 గంటల నుంచి 11 గంటల వరకు, యాదవనగర్ సబ్‌స్టేషన్ పరిధిలో మాతా బార్, తొటబడి బ్యాక్‌సైడ్ ఉయదం 10గంటల నుంచి 12 గంటల వరకు, కొత్తూర్ మార్కెట్, కుమార్‌పల్లి, తోటబడి బ్యాక్‌సైడ్ మధ్యాహ్నం 2 గంటల నుంచి 4 గంటల వరకు, నక్కలగుట్ట సబ్‌స్టేషన్ పరిధిలోని భవానినగర్, గోకుల్ నగర్, హౌసింగ్ బోర్డు, కేఎల్ఎన్‌రెడ్డి కాలనీ, సుమంగళి ఫంక్షన్‌హాల్ ఏరియా, అశోక్‌కాలనీ, విద్యానగర్ ఏరియా, రాంనగర్ ఏరియా, సోమిడి, వెస్ట్‌సిటీ సబ్‌స్టేషన్ ఏరియాల్లో ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా జరగదని డీఈ తెలిపారు.

నాగారం మత్స్య పారిశ్రామిక సంఘంలో వివాదం

● ఆందోళనలో మత్స్యకారులు.. పోలీసుస్టేషన్‌కు చేరిన వివాదం


హసన్‌పర్తి, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నాగారం మత్స్య పారిశ్రామిక సహకార సంఘంలో గురువారం సభ్యులు ఆందోళనకు దిగారు. సంఘ పెద్దలు కాంట్రాక్టర్‌కు వంతపాడుతూ కుల సభ్యులను దగా చేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. కుల పెద్దలు సంఘ సభ్యులకు ఒకరికి తెలియకుండా మరొకరికి ముడుపులు చెల్లించి సదరు వ్యక్తికి కాంట్రాక్ట్ దక్కేలా ఒప్పందం కుదుర్చుకున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. కొంత మంది సంఘం సభ్యులు తమకు అన్యాయం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నాగారం, భైరాన్‌పల్లి గ్రామాలకు చెందిన 570 మందికి పైగా సంఘ సభ్యులు ఉండగా, కాంట్రాక్టు వ్యవస్థ ద్వారా అధిక సంఖ్యలో ఉన్న మత్స్యకారులు కుల వృత్తి లేక రోడ్డున పడే పరిస్థితి నెలకొందని ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. ఇంత జరుగుతున్నా సంఘం పెద్దలు కాంట్రాక్టర్‌కే చెరువు అప్పజెప్పేలా ప్రయత్నాలు చేస్తుండగా వ్యతిరేకిస్తున్న సంఘం సభ్యులపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదులు చేస్తున్నారని వాపోతున్నారు. ఈ వివాదం పరిష్కారం కోసం శనివారం కలెక్టర్‌ను కలువనున్నట్లు బాధితులు పేర్కొంటున్నారు.

వరంగల్ మార్కెట్ ధరలు

(రూ. వేలల్లో)

పంట	క్వింటా గరిష్ఠం	క్వింటా కనిష్ఠం
పత్తి	6860	5300
మక్కలు	1922	1521
కందులు	5522	3022
పెసళ్లు	5350	3022
పల్లికాయ (సూక)	6000	3500
పల్లికాయ (పచ్చిది)	4200	3420
పసుపు (కాడి)	10509	8699
పసుపు (గోల)	10509	8906
తేజ మిర్చి	12500	9500
తేజ ఏసీ	-	-
వండర్‌హాట్	-	-
వండర్‌హాట్ ఏసీ	16500	12000
యూఎస్341ఏసీ	15100	9000
దీపిక	-	-
సింగిల్‌పట్టి ఏసీ	-	-
తాలు మిర్చి	6000	4000

- వరంగల్ వ్యవసాయం



WANTED

★ Multinational Company part time/Full time work Trainnig /Support Given. Contact 8500342432

AJW-243528

WANTED

★ Wanted Experienced Master (Male) and Experienced Tailor Cum Helper (female) for Boutique in Waranagal. Contact : 7842282866

AJW-3202

WANTED

★ హాస్పిటల్‌లో పని చేయుటకు ఫార్మసిస్ట్, ల్యాబ్ టెక్నీషియన్ సిస్టర్స్ మరియు ఆయాలు (స్వీపర్స్) కావలెను. జీవీస్ లైఫ్ హాస్పిటల్ కాకాజీ కాలని హన్మకొండ. సంప్ర: 9032753764

AJW-243443

WANTED

★ హన్మకొండ, వరంగల్, కాజీపేట ఆఫీసులో పని చేయుటకు రిసెప్షనిస్ట్, టెలికాలర్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, సూపర్‌వైజర్స్, ఎగ్జిక్యూటివ్స్ ANM, GNM వర్కర్లు, డ్రైవర్స్, హౌస్‌కీపర్స్, సెక్యూరిటీగార్డ్స్, ఆఫీస్ బాయ్స్ కావలెను. Salary : 7000/- 15000/- సంప్ర: 7996732697, చైతన్య గ్రూప్ సర్వీసెస్, హన్మకొండ.

AJW-436

CHANGE OF NAME

★ I, KODAMALA SANTHOSHA (Old Name), Dob : 24-6-1968, H.No: 5-1-48, Bokkalagadda, Hanumakonda, T.G., Have Changed my name from KODAMALA SANTHOSHA to KODAMALA SATHOSHAM (New Name), W/o. Kodamala John Dayakar in all my Records

AJW-243529

PLOT FOR SALE

300 Square Yards South Facing Clear Titile Registered Plot Adjacent to Alluri College Shayampet with 33 Feet road and (45X60) Size Ready to Construction of Duplex House.

9848045527
9989150806

LEASE / RENT

★ Wgl, Opp : CKM College Ground, Enumamula Road, 196 Sq.Yards Land Available for Lease / Rent. Cell : 9908577722

AJW-237447

వైన్ షాప్ టెండర్ అవకాశం

★ హనుమకొండ, వరంగల్ మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో వైన్ షాప్ టెండర్ కోసం General Category (Open) పెట్టుబడిదారులను కోరుతున్న Scheduled Caste కోటా హోల్డర్. డ్రా కేటాయించినట్లయితే వ్యాపార సామర్థ్యాన్ని అన్వేషించడానికి నాతో భాగస్వామ్యం చేసుకోండి. రాకేష్ సంప్రదించండి :9849170862

AJW-3201

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడీవిటి

ప్రతి నాలుగు లైన్ల క్లాసిఫైడ్ ప్రకటనకు రూ. 250/- మాత్రమే. అదనపు లైనుకు రూ. 45/-

గమనిక : మీరు ఇచ్చే ప్రతీ ప్రకటనలకు 5% GST అదనంగా చెల్లించవలెను.

ప్రకటనల కొరకు సంప్రదించండి

హన్మకొండ
9985400013
8978510273
9985411677
వరంగల్
9949638376
9985408173
జనగామ
9866431354
మహబూబాబాద్
9985418040
తొర్రూర్
9985418040
నర్సంపేట
9949638376
భూపాలపల్లి
9985401232
పరకాల
9985401232



200 మీటర్ల పరుగు పందెంలో పోటీ పడుతున్న అథ్లెట్లు

- రెండో రోజు పోటాపోటీగా ఈవెంట్లు
- డెకాథ్లాన్, హెప్టథ్లాన్, హార్డిల్స్, రిలే పరుగుపందాలు
- పోటీలను తిలకించేందుకు పెద్ద ఎత్తున వచ్చిన జనం
- కిటకిటలాడిన జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియం



హార్డిల్స్‌లో పోటీ పడుతున్న మహిళా అథ్లెట్లు

హోరు.. జోరు..

ఉత్కంఠగా సాగుతున్న జాతీయస్థాయి అథ్లెటిక్స్ పోటీలు

వరంగల్ స్పోర్ట్స్, అక్టోబర్ 17 (ఆంధ్రజ్యోతి): జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియం (జేఎన్ఎస్) వేదికగా జరుగుతున్న 5వ జాతీయస్థాయి ఓపెన్ అండర్-23 మెన్ అండ్ ఉమెన్ అథ్లెటిక్స్ పోటీలు రెండోరోజు శుక్రవారం ఉత్కంఠగా సాగాయి. పోటీలు ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్లలో జరిగాయి. ఉదయం తొలుత 20కి.మీ. రేస్‌వాక్ జరిగింది. ఈ రేస్‌వాక్‌లో పాల్గొన్న అథ్లెట్లలో ఒకరిద్దరు అస్వస్థతకు గురయ్యారు. వారికి స్టేడియంలోని వైద్య బృందాలు వైద్యసహాయం అందించాయి. రాష్ట్ర అథ్లెటిక్స్ అసోయేషన్ అధ్యక్షుడు స్టాన్లీ జోన్స్, అథ్లెటిక్ ఇండియన్ టీం చీఫ్ కోచ్ రాధాక్రిష్ణన్, అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సారంగపాణి పోటీలను పర్యవేక్షించారు.

ఈవెంట్లు

శుక్రవారం ఉదయం నిర్వహించిన మెన్ అండ్ ఉమెన్, 20వేల మీటర్ల రేస్‌వాక్, 100, 110మీటర్ల హార్డిల్స్, 200, 400, 800, 1500 మీటర్ల పరుగు పందెం, జావెలిన్ త్రో, డిస్కస్ త్రో, పోల్‌వాల్ట్, హైజంప్, లాంగ్‌జంప్, త్రిపుల్ జంప్, షాట్‌పుట్ క్రీడాంశాల్లో వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన క్రీడాకారులు గెలుపే లక్ష్యంగా పోటీల్లో పాల్గొన్నారు. క్రీడా పోటీల్లో రెండో రోజు మొత్తం 13 ఫైనల్ ఈవెంట్లు నిర్వహించగా, మరికొన్ని క్వాలీఫైయింగ్ రౌండ్లలో పోటీలు నిర్వహించారు.

రేస్‌వాక్‌లో..

శుక్రవారం ఉదయం ప్రారంభమైన 20వేల మీటర్ల రేస్‌వాక్‌లో పాల్గొనే క్రీడాకారుల కోసం ఒలింపిక్స్ నిబంధనల మేరకు పెనాల్టీ జోన్(పిట్‌లైన్)ను సింథటిక్ ట్రాక్‌పై నిర్వాహకులు ఏర్పాటు చేశారు. రేస్‌వాక్‌లో పాల్గొన్న క్రీడాకారుల్లో కొందరు తమ లెగ్ ఆఫ్ కాంటాక్ట్, బెంట్‌నీ కదలికలు సరైన పద్ధతిలో నిర్వర్తించలేకపోవడంతో వారికి రెడ్ ట్యాగ్‌తో రిఫరీ హెచ్చరికలు జారీ చేశారు. అలాగే 3సార్లు ఆ క్రీడాకారుడు కదలికలను మార్చుకోకపోతే పెనాల్టీ జోన్ వద్ద రెండు నిమిషాలపాటు పోటీల్లో పాల్గొనకుండా నిలువరించారు. రెండు నిమిషాల అనంతరం పెనాల్టీ జోన్‌ల నుంచి తిరిగి పోటీలో పాల్గొనే విధంగా అథ్లెట్‌కు రెఫరీలు అవకాశం కల్పించారు.



హై జంప్‌లో పోటీ పడుతున్న మహిళా అథ్లెట్లు



లాంగ్ జంప్ చేస్తున్న అథ్లెట్


200 మీటర్ల పరుగులో స్వర్ణం లక్ష్యం



జాతీయస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో 200మీటర్ల పరుగు పందెంలో స్వర్ణ పతకమే సాధించడమే నా లక్ష్యం. హోరాహోరీగా జరిగిన 200మీటర్ల క్వాలిఫై రౌండ్‌లో నెగ్గాను. జేఎన్ఎస్‌లో సింథటిక్ ట్రాక్‌పై పరుగులు తీయడం ఎంతో ఆనందంగా ఉంది.

\- ఇ.నితిన్ హైదరాబాద్, తెలంగాణ

తొలిసారి జాతీయస్థాయి పోటీల్లో పాల్గొన్నా..



జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనడం ఇదే తొలిసారి. 1500మీటర్ల పరుగు పందెంలో ప్రథమ స్థానంలో నిలిచి స్వర్ణ పతకం సాధించాను. స్వర్ణ పతకం సాధించడంతో ఎంతో ఆనందంగా ఉంది. హనుమకొండలో జేఎన్ఎస్‌లోని సింథటిక్ ట్రాక్ అథ్లెట్లకు ఎంతో అనువుగా ఉంది. తొలిసారే పాల్గొన్న జాతీయస్థాయి పోటీల్లో స్వర్ణం సాధించడంతో గర్వంగా ఉంది.

\- ప్రభ్‌జ్యోత్ సింగ్, పంజాబ్

\- హనుమకొండ కలెక్టరేట్

జాతీయ స్థాయి అండర్- 23 అథ్లెటిక్స్ పోటీల్లో రెండో రోజు విజేతలు

- పురుషుల 20వేల మీటర్ల రేస్ వాక్ పోటీల్లో..: సచిన్ గోహ్రా ప్రథమ స్థానం (ఆర్మీ), రోషన్ కుమార్ ద్వితీయ స్థానం (ఝార్ఖండ్), హిమాన్స్‌కుమార్ తృతీయ స్థానం (ఉత్తరాఖండ్).
- మహిళా విభాగంలో: మహిమా చౌదరి ప్రథమస్థానం (రాజస్థాన్) ఆర్తి ద్వితీయస్థానం (హర్యానా), కోమల్‌పాల్ తృతీయస్థానం (మధ్యప్రదేశ్).
- 1500 పురుషుల మీటర్ల పరుగు పందెంలో..: ప్రబోద్‌సింగ్ ప్రథమస్థానం (పంజాబ్), వికాస్ ద్వితీయ (హర్యానా), ఆకాష్ బాటి తృతీయ (ఉత్తరప్రదేశ్).
- మహిళా విభాగం 100 మీటర్ల హార్డిల్స్‌లో..: ప్రంజాలి ర్యాలీపాటి ప్రథమ స్థానం (మహారాష్ట్ర), అక్షిదాస్ ద్వితీయస్థానం (తమిళనాడు), శ్రీయారాజేష్ తృతీయస్థానం (కర్ణాటక).
- పురుషుల పురుషుల పురుషుల 110 మీటర్ల హార్డిల్స్‌లో..: ఎం. క్రిషిక్ ప్రథమస్థానం (ఐఓసీఎల్), రాహిల్ షాకిర్ వీటీ ద్వితీయస్థానం(కేరళ), రతిష్ దుసిపా తృతీయ (రిలయన్స్)
- పురుషుల 400 మీటర్ల పరుగుపందెంలో..: తరణ్‌దీప్‌సింగ్ ప్రథమస్థానం (పోలీసు స్పోర్ట్స్ సెంటర్), సీటుమిశ్రా ద్వితీయ (బీహార్), అంకుల్ తృతీయ (ఎన్‌సీవోఈ త్రివేండ్రం).
- పురుషుల డిస్కస్‌త్రోలో..: ఉజ్వాల్ ప్రథమ స్థానం (జేఎస్‌డబ్ల్యూ), నాగేంద్ర అన్నప్ప ద్వితీయ (కర్ణాటక), రితిక్ తృతీయ (ఎన్‌సీవోఈ పాటియాల).
- పురుషుల షాట్‌పుట్‌లో..: అతుల్ ప్రథమస్థానం (రిలయన్స్), అనురాగ్‌సింగ్ ద్వితీయ (రైల్వేస్ స్పోర్ట్స్), నిఖిలేష్ తృతీయ (హరియాణా).
- పురుషుల డెకాథ్లాన్‌లో: కుశాల్ కుమార్ ప్రథమస్థానం (మహారాష్ట్ర), అభిజిత్ గోస్లే ద్వితీయస్థానం (ఎయిర్‌ఫోర్స్), ఎస్.హరిష్ తృతీయస్థానం (తమిళనాడు).
- మహిళల 400 మీటర్ల పరుగు పందెంలో..: ఆయూసి ప్రథమస్థానం (ఉత్తర ప్రదేశ్), ప్రియా ద్వితీయస్థానం (కర్ణాటక), సంద్రబోల్‌సబు తృతీయస్థానం (ఎన్‌సీవోఈ త్రివేండ్రం).
- పురుషుల హైజంప్‌లో.. : శివ భగవాన్ ప్రథమ స్థానంలో (హర్యాన), సుదీప్ ద్వితీయస్థానం కర్ణాటక), ఎం.డి.అలీ తృతీయస్థాయి (వెస్ట్‌బెంగాల్).
- పురుషుల లాంగ్‌జంప్‌లో..: అనురాగ్ సీవీ ప్రథమస్థానం (కేరళ), షారోన్‌దుష్ ద్వితీయస్థానం (తమిళనాడు), ఆర్యన్ చౌదరి తృతీయ స్థానం (ఉత్తరప్రదేశ్).
- మహిళల పోల్ వాల్ట్‌లో..: వి.కార్తీక ప్రథమస్థానం (తమిళనాడు), నిఖాఎల్‌దో ద్వితీయస్థానం (ఎన్‌సీవోఈ త్రివేండ్రం), విజయ్‌కుమార్ తృతీయస్థానం (తమిళనాడు).



పోల్‌వాల్ట్‌లో పోటీ పడుతున్న అథ్లెట్లు



అథ్లెట్ల స్కోర్‌ను రికార్డు చేయడానికి అమర్చిన అత్యాధునిక టీఎస్ఆర్ ఫొటో ఫినిషింగ్ కెమెరా

నేటితో ముగియనున్న అథ్లెటిక్స్ పోటీలు

హనుమకొండ, అక్టోబర్ 17 (ఆంధ్రజ్యోతి): హనుమకొండ జేఎన్ఎస్ స్టేడియంలో జరుగుతున్న ఐదో జాతీయ అథ్లెటిక్స్ ఓపెన్ అండర్-23 పోటీలు శనివారంతో ముగియనున్నాయి. చివరి రోజు 23 అంశాల్లో పోటీలు జరగనుండగా, 16 అంశాల్లో విజేతలెవరో వెల్లడిస్తారు. శుక్రవారం సెమీఫైనల్స్‌లో నెగ్గి ఫైనల్స్‌కు చేరుకున్న అథ్లెట్లంతా పతకాల వేట సాగించనున్నారు. ఫైనల్స్ మధ్యాహ్నం 2.30 గంటలకు ప్రారంభం కానున్నాయి. జావెలిన్‌త్రో (800 జీఎం), ట్రిపుల్ జంప్ (11మీటర్లు), 400 హర్డిల్స్, జావెలిన్‌త్రో (600జీఎం), త్రిపుల్ జంప్ (13మీటర్స్) 200 మీటర్లు, 800 మీటర్లు, 3000 మీటర్లలో స్త్రీ, పురుషులకు ఈ పోటీలు జరుగుతాయి. ఫైనల్స్ కావడంతో పోటీలు రసవత్తరంగా సాగనున్నాయి. శనివారం ఉదయం జరిగే కార్యక్రమంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొని అథ్లెట్లకు మెడల్స్‌ను ప్రదానం చేస్తారు.



పోటీల వివరాలను ఎప్పటికప్పుడు తెలియచేసేందుకు ఏర్పాటు చేసిన అనౌన్సింగ్ వ్యవస్థ

అథ్లెటిక్స్ పోటీల్లో అత్యాధునిక సాంకేతికత

- అత్యంత కచ్చితత్వంతో స్కోర్ రికార్డు
- టీఎస్ఆర్ ఫొటో ఫినిషింగ్ కెమెరాల వినియోగం
- ప్రత్యక్ష ప్రసారానికి ప్రత్యేక వ్యవస్థ
- స్కోర్ మానిటరింగ్‌కు ఎల్ఈడీ స్క్రీన్లు

హనుమకొండ, అక్టోబర్ 17 (ఆంధ్రజ్యోతి): హనుమకొండలోని జేఎన్ఎస్ గ్రౌండ్‌లో జరుగుతున్న ఐదో జాతీయ ఓపెన్ అండర్-23 పోటీల్లో అథ్లెట్ల స్కోర్‌ను అత్యంత కచ్చితంగా నమోదు చేయడానికి, వారి కదలికలను ఎప్పటికప్పుడు రికార్డు చేయడానికి అత్యాధునిక టెక్నాలజీని వినియోగిస్తున్నారు. ఒలింపిక్స్ తరహాలో అథ్లెటిక్స్ పాల్గొంటున్న ప్రతీ ఈవెంట్‌ను హైడన్సీ కెమెరాలతో రికార్డు చేస్తున్నారు. రన్నింగ్, రేస్‌వాక్, హైజంప్, లాంగ్ జంప్, షాట్‌పుట్, హర్డిల్స్, పోల్‌వార్ట్ తో సహా 21ఈవెంట్లలో పాల్గొంటున్న అథ్లెట్ల స్కోర్‌ను రికార్డు చేయడానికి టైమ్ స్కోరింగ్ రికార్డు (టీఎస్ఆర్) ఫొటో ఫినిషింగ్ కెమెరాను వినియోగిస్తున్నారు. దీనితో పాటు ఆటల పోటీలను ప్రత్యక్ష ప్రసారం చేయడానికి ట్రాక్ చుట్టూరా 12 కెమెరాలను, 2 డ్రోన్ కెమెరాలను అమర్చారు. మూడు రోజుల పాటు జరిగే ఈ పోటీలకుగాను ఇవి అత్యంత ఖరీదైన పరికరాలు. ఇండియన్ అథ్లెటిక్స్ అసోసియేషన్ వీటిని ఉచితంగా సమకూర్చకపోవడంతో నిర్వాహకులే వీటిని రూ.8లక్షల నుంచి రూ.10లక్షలకు అద్దెకు తీసుకువచ్చామని రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సారంగపాణి తెలిపారు. వీటితో పాటు అథ్లెట్లు తమ స్కోర్‌తోపాటు తోటి క్రీడాకారుల స్కోర్‌ను తెలుసుకునేందుకు వీలుగా స్టేడియంలో 12 ఎల్ఈడీ స్క్రీన్లను కూడా అమర్చారు. క్రీడా పోటీలను తిలకించేందుకు వచ్చిన క్రీడాభిమానులు, ప్రజలు పోటీలను వీక్షించేందుకు వీలుగా స్టేడియం ఆవరణలో అతిపెద్ద ఎల్ఈడీ స్క్రీన్‌ను కూడా ఏర్పాటు చేశారు. అథ్లెట్ల ఆట తీరును విశ్లేషించేందుకు, వారు సాధించిన స్కోర్‌ను ప్రకటించేందుకు, క్రీడా పోటీల ఫలితాలను వెంటనే ప్రకటించేందుకు ప్రత్యేకంగా మైక్ సిస్టమ్‌ను అమర్చారు. అథ్లెట్ల స్కోర్‌ను రికార్డు చేయడానికి స్టేడియం ఆవరణలో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన టెంట్‌లో ఐదుకుపైగా కంప్యూటర్లను, వీటితోపాటు క్రీడల ప్రత్యక్ష ప్రసారానికి మరో కెమెరాను, దానికి అనుసంధానంగా కంప్యూటర్‌ను కూడా ఏర్పాటు చేశారు. పోటీల్లో స్వర్ణ, రజిత, కాంస్య పతకాలను గెలుచుకున్న అథ్లెట్లు, అలాగే కొత్త రికార్డులను నమోదు చేసిన క్రీడాకారులను విజేతలుగా ప్రకటించే ముందు వారు స్టెరాయిడ్స్ వాడింది లేనిది నిర్ధారించడానికి డోపింగ్ టెస్ట్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. రికార్డులు బ్రేక్ చేసిన అథ్లెట్ల స్కోర్‌ను ప్రకటించే ముందు, అంతకుముందు నెలకొన్న నేషనల్ రికార్డులను క్షణాల మీదే తెలుసుకునేందుకు వాటితో కొత్త రికార్డులను పోల్చుతూ విశ్లేషించేందుకు అవసరమైన డాటాను అందుబాటులో ఉంచారు. ఇందుకోసం ప్రత్యేకంగా కంప్యూటర్ల వ్యవస్థను ఏర్పాటు చేశారు. అథ్లెటిక్స్‌ల కదలికలను ఎప్పటికప్పుడు గమనించేందుకు, పోటీలను నిరంతరం పరిశీలించేందుకు స్టేడియం చుట్టూరా సీసీ కెమెరాలను అమర్చారు.

సమాజ హిత రచయిత పేర్వారం

ఘనంగా జగన్నాథం స్మారక పురస్కారాలు ప్రదానం

హనుమకొండ కల్చరల్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): సమాజ చైతన్యాన్ని కాంక్షించి సమాజంలో అనేక రుగ్మతలపై సాహిత్యంలోని వివిధ ప్రక్రియల్లో రచనలు చేసిన గొప్ప మానవతావాది ఆచార్య పేర్వారం జగన్నాథం అని కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డాక్టర్ అంపశయ్య నవీన్ అన్నారు. పీఆర్ రెడ్డి భవన్‌లో పేర్వారం జగన్నాథం ఫౌండేషన్ కన్వీనర్ ఆచార్య బన్న అయిలయ్య అధ్యక్షతన జరిగిన పేర్వారం జగన్నాథం 91వ జయంతి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. ముందుగా పేర్వారం జగన్నాథం స్మారక పురస్కారాలు అందజేశారు. 2023 సంవత్సరానికి డాక్టర్ లింగంపల్లి రామచంద్రకు, 2024కు డాక్టర్ పెద్ది వెంకటయ్యకు, 2025కు గాను పొట్లపల్లి శ్రీనివాసరావులకు శాలువా, సైటేషన్, పూలమాలతో పాటు ఒక్కొక్కరికి రూ.5వేల నగదు బహుమతి అందించి ఘనంగా సత్కరించారు. అనంతరం అంపశయ్య నవీన్ మాట్లాడుతూ.. సంస్కారవంతమైనహృదయం నుంచే అద్భుతమైనసాహిత్యం ఉద్భవిస్తుందని అన్నారు. కవులు, రచయితలు సాహిత్య సమా వేశాలు నిర్వహించుకోవడానికి కాళోజీ కళాక్షేత్రంలో మినీ హాల్ నిర్మించి కాళోజీ ఫౌండేషన్‌కు అప్పగించాలని ప్రభుత్వాన్ని కోరారు. గౌరవ అతిథిగా హాజరైన ఈవీ శ్రీనివాసరావు మాట్లాడుతూ.. నేటి అత్యాధునిక సమాజంలో విలువలతో కూడిన జీవితాన్ని మానవతాకాంక్షను ప్రతిబింబించే విధంగా సాహిత్యాన్ని సృజించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విఆర్.విద్యార్థి, పేర్వారం శంకర్‌రావు, శ్రీనాథ్, లంకా శివరామ ప్రసాద్, గట్టు రాధిక, నిధి, అన్నాల శ్రీనివాస్, డాక్టర్ ఆగపాటి రాజ్‌కుమార్, తదితర కవులు, రచయితలు పాల్గొన్నారు.



పురస్కారాలు అందుకుంటున్న ప్రముఖులు

చెత్త శుభ్రం చేస్తే ఎగ్జామ్‌లో పాస్

- కేయూ సోషియాలజీ విభాగంలో వింత ఘటన
- సెమినార్ పెట్టకుండానే మార్కులు వేసిన ప్రొఫెసర్
- విద్యా ప్రమాణాలను దిగజార్చడమే అంటున్న విద్యావేత్తలు

కేయూ క్యాంపస్ అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): కాకతీయయూనివర్సిటీ క్యాంపస్‌లోని సోషియాలజీ విభాగంలో వింత ఘటన చోటుచేసుకుంది. సెమినార్‌కు బదులు డిపార్టుమెంట్‌లో చెత్త శుభ్రం చేయించి మార్కులు వేసి పాస్ చేయడం వివాదాస్పదంగా మారింది. యూనివర్సిటీ నిబంధనలు, సిలబస్‌కు విరుద్ధంగా విద్యా ప్రమాణాలను దిగజార్చేలా ఓ డిపార్టుమెంట్ హెడ్ వ్యవరించడం చర్చనీయాంశమైంది. సోషియాలజీ పీజీ కోర్సులో నాలుగు సెమిస్టర్లలో ఇంటర్నల్స్ నిర్వహించాల్సి ఉంటుంది. మూడో, నాలుగో సెమిస్టర్లలో మాత్రం ఇంటర్నల్స్‌తోపాటు సెమినార్ కూడా ప్రత్యేకంగా నిర్వహించాల్సి ఉంటుంది. సెమినార్‌లో విద్యార్థి ఏదైనా టాపిక్ ఎంచుకుని మాట్లాడాల్సి ఉంటుంది. అయితే కేయూ సోషియాలజీ విభాగంలో 2023-24 బ్యాచ్ విద్యార్థులకు మూడో సెమిస్టర్‌లో సెమినార్ నిర్వహించినప్పటికీ నాలుగో సెమిస్టర్‌లో సెమినార్ నిర్వహించకుండానే మార్కులు వేశారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ బ్యాచ్ విద్యార్థులకు నాలుగో సెమిస్టర్ ఎగ్జామ్ అయిపోగానే చివరి రోజు ఇంటర్నల్స్ నిర్వహించి పంపినట్లు తెలిసింది. సెమినార్ మాత్రం నిర్వహించలేదు. ఇటీవల నాలుగో సెమిస్టర్ పేపర్ వాల్యూవేషన్ అయిపోయాక ఎగ్జామ్ రిజల్ట్ ఇచ్చేందుకు వర్సిటీ ఎగ్జామ్ బ్రాంచ్ అధికారులు సిద్ధమవగా.. అప్పటికీ ఇంకా సదరు డిపార్టుమెంట్ నుంచి ఇంటర్నల్, సెమినార్ మార్కులు రాలేదని గుర్తించారు. దీంతో వెంటనే ఆ డిపార్టుమెంట్ హెడ్‌కు ఫోన్ చేసి అడగగా.. మరుసటి రోజే విద్యార్థుల ఇంటర్నల్, సెమినార్ మార్కుల జాబితాను తీసుకెళ్లి ఎగ్జామ్ బ్రాంచ్‌లో సమర్పించినట్లు తెలిసింది. దీంతో వర్సిటీ పరీక్షల నియంత్రణాధికారులు ఆ మార్కులు కలిసి రిజల్ట్స్ ఇచ్చేశారు. అయితే ఈ రిజల్ట్స్‌పై విద్యార్థి సంఘాల నాయకులు ఆరా తీయగా.. సెమినార్ నిర్వహించకుండానే మార్కులు వేసి ఫలితాలు ఇచ్చినట్లు తెలిసింది. ఈ డిపార్టుమెంట్‌లో విద్యార్థులతో చెత్తాచెదారం శుభ్రం చేయించి 'ఇదే మీకు సెమినార్' అని సదరు హెచ్ఓడీ చెప్పడం గమనార్హం. ఇందుకు సంబంధించి పీజీ పూర్తి చేసినవిద్యార్థుల నుంచిరికార్డు ఆధారాలు సేకరించినసదరు నాయకులు.. ఆందోళనలకు సిద్ధమవుతున్నారు. విద్యా ప్రమాణాలు దెబ్బతీసే ఇలాంటి అధ్యాపకులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

'ఢీ'సీసీ..!

(5వ పేజీ తరువాయి)

36మందికి పైగా పోటీ పడ్డారు. దరఖాస్తు చేసుకున్న వారిలో 90శాతం మంది ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావుతో పాటు ఎన్నికల ముందే కాంగ్రెస్‌లో చేరినవారే. దీంతో వీరు పోటీకి అనర్హులు కావటం కాంగ్రెస్‌లో చర్చనీయాంశంగా మారింది.

హనుమకొండలో ఢీ అంటే ఢీ

ఉమ్మడి వరంగల్‌కు కేంద్రంగా ఉన్న హనుమకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవికి పోటాపోటీ నెలకొంది. డీసీసీ ప్రెసిడెంట్ పదవి ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డికి ఇవ్వకుంటే తనకే ఇవ్వాలని అధిష్ఠానంపై కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి ఒత్తిడి తెస్తున్నారని తెలుస్తోంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో అధిష్ఠానం ఆదేశాలను పోటీ నుంచి తప్పుకున్నానని, 15ఏళ్లకు పైగా స్థానికంగా ఉంటూ పార్టీ శ్రేణులతో కలిసిపోతున్న తనకు డీసీసీ అధ్యక్ష పదవి ఇవ్వాలని ఇనుగాల తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం.అలాగే దొమ్మాటి సాంబయ్య, జంగా రాఘవరెడ్డి, నమిండ్ల శ్రీనివాస్, మార్క విజయ్‌కుమార్‌తో పాటు పింగిళి వెంకటరాంనర్సింహరెడ్డి, తోట వెంకన్న, రవీందర్‌యాదవ్, బంక సరళ తదితరుల పేర్లు తెర పైకి వస్తున్నాయి. అయితే హనుమకొండ జిల్లాలో ఎమ్మెల్యేలు ఓసీ, ఎస్సీ సామాజిక వర్గం నుంచి ఉండటంతో పాటు జడ్పీ చైర్మన్ పదవి ఎస్సీ మహిళకు రిజర్వుడు అయింది. అంతేకాకుండా నామినేటెడ్ పదవుల్లో కూడా బీసీలకు ప్రాధాన్యత దక్కలేదు. దీంతో డీసీసీ అధ్యక్ష పదవైనా బీసీలకు ఇవ్వాలని కాంగ్రెస్ నేత మార్క విజయ్‌కుమార్ అధిష్ఠానాన్ని కోరుతున్నారు. 30ఏళ్లుగా రెడ్డి సామాజికవర్గం చేతిలోనే అధ్యక్ష పదవి ఉందనే వాదనను వినిపిస్తున్నారు. దీంతో సామాజిక సమీకరణలో హనుమకొండ జిల్లా అధ్యక్ష పదవి ఎవరికి దక్కుతుందో అనే చర్చ జరుగుతోంది.

నేతల నజర్

కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండటంతో జిల్లా అధ్యక్ష పదవికి డిమాండ్ పెరిగింది. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు అసెంబ్లీ ఎన్నికల్లో డీసీసీ అధ్యక్షులు కీలక పాత్ర పోషించే అవకాశం ఉంది. దీంతో డీసీసీ పీఠంపై పలువురు కీలక నేతలు కన్నేశారనే చర్చ జరుగుతోంది. ప్రధానంగా వరగంల్ జిల్లా అధ్యక్ష పదవి కోసం కీలక నేతలు తమ అనుచరులకు ఇప్పించుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రస్తుత అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణకు మరోసారి అవకాశం రాకుంటే ఆమె భర్త వరద రాజేశ్వర్‌రావును పోటీలో దిగుతారనే ప్రచారం ఉంది. మంత్రి కొండా సురేఖ, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి తన అనుచరులకు డీసీసీ పదవి ఇప్పించుకునే ప్రయత్నంలో ఉన్నారని సమాచారం. వరంగల్ తూర్పు నియోజకవర్గం నుంచి కార్పొరేటర్ పోశాల పద్మ, మీసాల ప్రకాష్, గోపాల నవీన్‌రాజుతో పాటు మరో నలుగురైదుగురు నేతలు బరిలో దిగుతున్నారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాదవరెడ్డి తన అనుచరులతో కూడా దరఖాస్తు చేయించారు. మొత్తంగా వరంగల్ డీసీసీ అధ్యక్ష పదవికి గట్టి పోటీ నెలకొంది.

- జనగామ జిల్లా అధ్యక్ష పదవిపై టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీరెడ్డి నజర్ వేశారు. మొదటి నుంచి జడ్పీ చైర్మన్, లేదంటే డీసీసీ అధ్యక్ష పదవి కావాలనే ఆలోచనతో ఝాన్సీరెడ్డి ఉన్నారు. ఇటీవల టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్‌ను సైతం ఝాన్సీరెడ్డి కలిసినట్లుగా ప్రచారం ఉంది. అయితే ప్రస్తుత అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డికి మరోసారి అవకాశం రాకుంటే కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డి బరిలో నిలిచే అవకాశం ఉందనే ఊహాగానాలు వినబడుతున్నాయి. ఇప్పటికే ప్రశాంత్‌రెడ్డి డీసీసీ అధ్యక్ష పదవి కోసం ఏఐసీసీ పరిశీలకుడికి దరఖాస్తు చేసుకున్నారు. వీరిద్దరే కాకుండా మరో నలుగురైదుగురు డీసీసీ అధ్యక్ష పదవి కోసం ప్రయత్నాలు చేస్తుండటంతో పాలిటిక్స్ హీటెక్కుతున్నాయి.
- ములుగు జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవిపై ఉత్కంఠ నెలకొంది. ప్రస్తుత అధ్యక్షుడు పైడాకుల అశోక్‌నే మరోసారి కొనసాగించాలని మంత్రి సీతక్క భావించినట్లుగా ప్రచారం జరిగింది. అయితే మూడోసారి నో చాన్స్ అనే నిబంధన తెరపైకి రావటంతో ఎవరికి డీసీసీ పదవి దక్కుతుందనే ఉత్కంఠ నెలకొంది. ఆరుగురు డీసీసీ అధ్యక్ష పదవికి దరఖాస్తు చేసుకోగా, మాజీ మార్కెట్ చైర్మన్ గొల్లపల్లి రాజేందర్ పేరు తెరపైకి వస్తోంది. పార్టీలో సీనియర్ నేత కావటంతో మంత్రి గొల్లపల్లి వైపే మొగ్గు చూపిస్తోందని తెలుస్తోంది. అయితే ఏటూరునాగారం మాజీ సర్పంచ్ వెంకన్న కూడా బరిలో ఉండటంతో పాటు మల్లారెడ్డి కూడా అధ్యక్ష పదవికి దరఖాస్తు చేయటంతో ములుగు డీసీసీ అధ్యక్ష పదవి ఎవరికి దక్కుతుందనే చర్చ పార్టీలో జోరుగా జరుగుతోంది.
- భూపాలపల్లి జిల్లా అధ్యక్ష పదవికి గాజర్ల అశోక్ పేరు ప్రముఖంగా వినిపించింది. ఏఐసీసీ పరిశీలకుడికి దరఖాస్తు కూడా చేసుకున్నారు. అయితే పార్టీలో ఐదేళ్ల నిబంధన తెరపైకి రావటంతో అశోక్ ఆశలపై నీళ్లు చల్లాయనే చర్చ నెలకొంది. అశోక్‌తో పాటు అప్పం కిషన్ కూడా డీసీసీ ప్రెసిడెంట్ పదవిపై కన్నేసినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. భూపాలపల్లి జిల్లాఅధ్యక్ష పదవికి భారీగా దరఖాస్తులు రాగా, ఐదేళ్ల పార్టీ సభ్యత్వం నిబంధనతో 90శాతం దరఖాస్తులు కొట్టుడుపోయినట్టేననే చర్చ నెలకొంది. చల్లూరు మధుతో పాటు మరికొంతమంది సీనియర్ నేతలు డీసీసీ ప్రెసిడెంట్ పదవి కోసం ప్రయత్నాలు చేస్తున్నారు.
- మహబూబాబాద్ జిల్లా అధ్యక్ష పదవికి కూడా పోటాపోటీ నెలకొంది. అయితే ప్రస్తుత అధ్యక్షుడు భరత్‌చంద్రారెడ్డికి మరోసారి అవకాశం లేకుంటే వెన్నం శ్రీకాంత్‌రెడ్డి పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. అలాగే బీసీ నేత అంజయ్యతోపాటు పలువురు సీనియర్ నేతలు డీసీసీ అధ్యక్ష పదవి కోసం ప్రయత్నాలు చేస్తున్నారు.

గుండెపోటు నుంచి ప్రాణాలను కాపాడుకోవాలి

కేయూ వీసీ ప్రొఫెసర్ కర్నాటి ప్రతాప్‌రెడ్డి

కేయూ క్యాంపస్ అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): సీపీఆర్ అవగాహనతో గుండెపోటు నుంచి ప్రాణాలను కాపాడుకోవాలని కేయూ వీసీ ప్రొఫెసర్ కర్నాటి ప్రతాప్‌రెడ్డి ఉద్బోధించారు. శుక్రవారం కేయూ సెనెట్ హాల్‌లో ఆరోగ్య కేంద్ర మెంబర్ ఇన్‌చార్జి ప్రసాద్ అధ్యక్షతన సీపీఆర్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ గుండె వైద్య నిపుణుడు ఆర్.శ్రీనివాస్ సీపీఆర్ విధానాన్ని ప్రయోగాత్మకంగా వివరించారు. సీపీఆర్‌పై అవగాహన పెంచుకోవాలని చెప్పారు. అక్టోబరు 23న ఆదివారం హనుమకొండలో నిర్వహించనున్న వరంగల్ ట్రినిటీ హాఫ్ మారథాన్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కేయూ పాలక మండలి సభ్యులు ప్రొఫెసర్ బి.సురేశ్‌లాల్, ప్రొఫెసర్ వడ్డె రవీందర్, శ్రీరామోజు నరసింహాచారి తదితరులు పాల్గొన్నారు.



పీడీఎస్‌యూ ఆహ్వాన సంఘం సమావేశంలో అభివాదం చేస్తున్ననాయకులు

పీడీఎస్‌యూ రాష్ట్ర మహాసభల ఆహ్వాన సంఘం ఏర్పాటు

కేయూ క్యాంపస్ అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): డిసెంబరు 10, 11, 12 తేదీల్లో వరంగల్‌లో జరిగే పీడీఎస్‌యూ రాష్ట్ర 23వ మహాసభల ఆహ్వాన సంఘం సమావేశం శుక్రవారం కేయూ ఫార్మసీ కళాశాలలో జరిగింది. పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్‌వీ శ్రీకాంత్ అధ్యక్షతన జరిగిన సదస్సులో టీపీటీఎఫ్ పూర్వ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మైసా శ్రీనివాస్, టీపీఎఫ్‌రాష్ట్ర నేత రమలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆహ్వాన సంఘాన్ని ప్రకటించారు. గౌరవ అధ్యక్షుడిగా జీవన్‌కుమార్, అధ్యక్షులు కాత్యాయని, ప్రధాన కార్యదర్శిగా మైసా శ్రీనివాస్, కోశాధికారిగా బోడపల్లి అజయ్‌కుమార్‌లను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో ఎం.శ్రీనివాస్, బోగేశ్వర్, రాంబ్రహ్మం, పి.మహేశ్, పి.నాగరాజు, గుర్రం అజయ్, మర్రి మహేశ్, డి.శ్రీకాంత్, మంద నవీన్, డి.ప్రణయ్ కుమార్, కె.రాణాప్రతాప్, దీపాలక్ష్మి,తీగల శ్యాం, ఆసీఫ్, జి.గౌతమ్, రాజేశ్, సన్నీ, అనిల్, రాజేశ్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

అవినీతి అధికారులను డిస్మిస్ చేయాలి

వడ్డెపల్లి, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): మత్స్య శాఖలో అవినీతికి పాల్పడిన అధికారులను సర్వీస్ నుంచి శాశ్వతంగా తొలగించాలని ముదిరాజ్ ఎంప్లాయీస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (మెపా) హనుమకొండ జిల్లా అధ్యక్షుడు పులి రాజేష్ ముదిరాజ్, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోనెల వీరేందర్ ముదిరాజ్ డిమాండ్ చేశారు. శుక్రవారం హనుమకొండ 56వ డివిజన్ గోపాల్‌పూర్ జవహర్ కాలనీలోని మెపా కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడారు. మత్స్య శాఖ జిల్లా అధికారి నాగమణి, ఫీల్డు ఆఫీసర్ హరీష్ నర్సంపేట మండలం మాదన్నపేట సొసైటీలోకి నూతన సభ్యుల ప్రవేశానికి లంచం డిమాండ్ చేశారన్నారు. శుక్రవారం మత్స్యశాఖ కార్యాలయంలో రూ. 75 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారని పేర్కొన్నారు. వారిద్దరిని సర్వీస్ నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు.

ఎంపీడీవోను కలిసిన మాజీ ప్రజాప్రతినిధులు

హసన్‌పర్తి, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): మండల ఎంపీడీవోగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సుమనవాణిని శుక్రవారం పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీడీవోను కలిసిన వారిలో మాజీ ఎంపీపీ కేతపాక సునితరాజు, బీఆర్ఎస్ నాయకులు బండి రజనీకుమార్, సంగాల విక్టర్‌బాబు, మల్లారెడ్డి, తదితరులున్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలని ధర్నా



ధర్నా చేస్తున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు

వరంగల్ మెడికల్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): కేఎంసీ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ఐదు నెలల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.యాదనాయక్ డిమాండ్ చేశారు. పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం కేఎంసీ ఆవరణలోని సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి ఎదుట తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో కాంట్రాక్టు ఉద్యోగులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా యాదనాయక్ మాట్లాడుతూ.. కాంట్రాక్టు పద్ధతిలో ఐదేళ్లుగా పనిచేస్తున్న నర్సింగ్ ఆఫీసర్స్, ల్యాబ్ టెక్నీషియన్లు, ఫార్మసీ ఆఫీసర్లు, ఆపరేషన్ థియేటర్ అసిస్టెంట్లు, పీఆర్‌ఓలు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, ఇతర సిబ్బందికి ఆరు నెలలుగా వేతనాలు అందకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు శోభ, సంధ్య, భానురేఖ, రాజు, అనిత, అమన్, రమాదేవి, అనిల్, రాజ్‌కుమార్, దేవిక, హిమబిందు, రాము, రత్నకుమారి, ప్రసాద్, రజిత, లేఖన, రమా, శిరీష, హరిత, ప్రభ తదితరులు పాల్గొన్నారు.

సీజేఐపై దాడిచేసిన వ్యక్తిపై దేశద్రోహం కేసు పెట్టాలి

రాంనగర్, అక్టోబర్ 17 (ఆంధ్రజ్యోతి): సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి బీఆర్ గవాయ్‌పై దాడిచేసిన రాకేశ్ కిషోర్‌పై దేశద్రోహం కేసు నమోదు చేయాలని ఎమ్మార్పీఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు గద్దల సుకుమార్ మాదిగ డిమాండ్ చేశారు. సీజేఐ పై దాడిని నిరసిస్తూ పద్మశ్రీ మంద కృష్ణ ఆదేశాల మేరకు శనివారం హనుమకొండ తహసీల్దార్ ఎదుట ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహసీల్దార్ రంజిత్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ హనుమకొండ మండల అధ్యక్షుడు బొక్క రాజేశ్, నాయకులు రాజేందర్, రాము, నవీన్, కార్తీక్, ప్రభాకర్, ప్రకాశ్, కిరణ్, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

చిల్డ్రన్స్ పార్కులో చిలిపి పనులు

- ఇబ్బందులు వాకర్స్, చిన్నారులు
- బహిరంగానే అసభ్యకర పనులు



చిల్డ్రన్స్ పార్కులో ఓ జంట అసభ్య ప్రవర్తన

హనుమకొండ టౌన్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): హనుమకొండ చిల్డ్రన్స్ పార్కు పేరు వింటేనే చిన్న పిల్లల ఆటలు నవ్వులతో, వాకర్స్ కదలికలు, తల్లిదండ్రుల మాటలు మధురంగా వినిపించేవి. కానీ పరిస్థితి పూర్తిగా మారిపోయింది. వాకర్స్ ఇష్టమైన ప్రదేశం హనుమకొండలోని చిల్డ్రన్స్ పార్కు ప్రేమ జంటలకు సీక్రెట్ స్పాట్‌గా మారిపోయిందని స్థానికులు చెబుతున్నారు.

కొన్ని నెలలుగా పార్కులోని చెట్లనీడల్లో, మూలల్లో, గోడల వెనకాలో కొంతమంది యువ జంటలు కూర్చొని అసభ్యకరంగా ప్రవర్తించడం మొదలుపెట్టారు. బహిరంగంగానే చేతులు పట్టుకోవడం, కౌగిలించుకోవడం, ఫొటోలు, వీడియోలు తీసుకోవడం బహిరంగంగానే జరుగుతుండడంతో వారిని చూసిన వాకర్స్, చిన్నారులు ఇబ్బందులు పడుతున్నారు. పార్కులో సీసీ కెమెరాలు లేకపోవడం, సెక్యూరిటీ సిబ్బంది లేకపోవడంతో సాయంత్రం సమయంలో కొంతమంది జంటలతో వచ్చి అసభ్యకరంగా వ్యవహరిస్తున్నారని చెబుతున్నారు. ఇప్పటికైనా చిల్డ్రన్స్ పార్కులో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి పార్కులో అసాంఘిక కార్యక్రమాలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

బీసీ బంద్‌ను విజయవంతం చేయాలి..

వివిధ పార్టీలు, సంఘాలు, ప్రజాసంఘాల పిలుపు

హనుమకొండ చౌరస్తా, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): బీసీ రిజర్వేషన్ల బిల్లుకు మద్దతుగా శనివారం నిర్వహించ తలపెట్టిన బంద్‌ను విజయవంతం చేయాలని వామపక్ష పార్టీల నాయకులు పిలుపునిచ్చారు. శుక్రవారం హనుమకొండ రాంనగర్‌లోని సీపీఎం కార్యాలయంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఎం.చుక్కయ్య అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సీపీఎం జిల్లా కార్యదర్శ ప్రభాకర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని శనివారం నిర్వహించ తలపెట్టిన బంద్‌కు అన్ని రాజకీయ పార్టీలు మద్దతు తెలిపాయన్నారు.

- కేయూ క్యాంపస్: బీసీ బంద్‌లో పాల్గొని సక్సెస్ చేయాలని కేయూ బీసీ టీచర్స్ అసోషియేషన్ నేతలు పిలుపునిచ్చారు. శుక్రవారం కేయూ దూరవిద్యకేంద్రంలోని పూలే విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేసి బీసీ బంద్‌ను సక్సెస్ చేయాలని కోరారు. ఈ సందర్భంగా డాక్టర్ తిరుణహరి శేషు మాట్లాడుతూ.. 42శాతం బీసీ రిజర్వేషన్ సాధనకు అన్ని రాజకీయ పార్టీలు, ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థలు పాల్గొనాలని కోరారు. కాగా, బీసీ బంద్‌ను పురస్కరించుకుని కేయూ బీసీ విద్యార్థి సంఘం నేతృత్వంలో తెలంగాణ బంద్‌ఫర్ జస్టిస్ పోస్టర్‌ను శుక్రవారం కేయూలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు అరెగంటి నాగరాజుగౌడ్ బంద్‌ను సక్సెస్ చేయాలని డిమాండ్ చేశారు.
- హనుమకొండ సిటీ: బీసీ జేఏసీ ఆధ్వర్యంలో శనివారం తలపెట్టిన బీసీ బంద్‌కు సంబంధించిన పోస్టర్‌ను ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి ఆవిష్కరించారు. శుక్రవారం హనుమకొండ బాలసముద్రంలోని ప్రజాభవన్‌లో ఉమ్మడి జిల్లా బీసీ జేఏసీ చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్‌గౌడ్ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి తడుక సుమన్ గౌడ్, గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బొనగాని యాదగిరి గౌడ్, వైస్ చైర్మన్లు దాడి మల్లయ్య, రాజగోపాల్, శోభారాణి, యుగేంధర్, రమేశ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.
- హనుమకొండ కలెక్టరేట్: బీసీ బంద్‌ను విజయవంతం చేయాలని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన అశోక్ ముదిరాజ్ పిలుపునిచ్చారు. హనుమకొండ హంటర్‌రోడ్‌లోని శాసన మండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాశ్ నివాసంలో ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అశోక్ మాట్లాడారు. బంద్‌లో సబ్బండ వర్గాలు శాంతియుతంగా పాల్గొని విజయవంతం చేయాలన్నారు. అలాగే రాష్ట్రంలో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ శనివారం తలపెట్టిన బంద్‌ను విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, బీసీ జేఏసీ ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్‌గౌడ్ పిలుపునిచ్చారు. హనుమకొండ బాలసముద్రంలోని సీపీఐ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో బంద్‌కు సంబంధించిన పోస్టర్లు ఆవిష్కరించారు.
- వడ్డెపల్లి: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించడానికి శనివారం బీసీ జేఏసీ ఇచ్చిన బంద్‌ను జయప్రదం చేయాలని తెలంగాణ ప్రజా ఫ్రంట్ (టీపీఎఫ్) హనుమకొండ, వరంగల్ జిల్లాల అధ్యక్షుడు జనగాం కుమారస్వామి, రాష్ట్ర నాయకురాలు బి. రమాదేవి, భారత్ బచావో రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం. వెంగల్‌రెడ్డి, పౌర హక్కుల సంఘం ప్రతినిధులు రమేష్ చందర్, జయంత్, పాణి పిలుపునిచ్చారు. బీసీల బంద్‌కు సంపూర్ణ మద్దతును ప్రకటిస్తున్నట్లు జాతీయ మాల మహానాడు వరంగల్ పశ్చిమ నియోజక వర్గ ఇన్‌చార్జి పనికల శ్రీనివాస్, హనుమకొండ జిల్లా యూత్ అధ్యక్షుడు గరిగే అనిల్‌కుమార్ తెలిపారు.

బీసీల బంద్‌ను జయప్రదం చేయాలని, బంద్‌కు సంపూర్ణ మద్దతును ప్రకటిస్తున్నట్లు సీపీఎం హనుమకొండ మండల పశ్చిమ కమిటీ కార్యదర్శి వాంకుడోత్ వీరన్న, జిల్లా నాయకులు రాజు, సమ్మయ్య తెలిపారు. బీసీల బంద్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ వరంగల్ ఉమ్మడి జిల్లా చైర్మన్ డాక్టర్ చందా మల్లయ్య తెలిపారు.

- హసన్‌పర్తి: బీసీ బంద్‌కు దళిత బహుజన ఫ్రంట్ (డీబీఎఫ్) సంపూర్ణ మద్దతు ప్రకటిస్తోందని ఆపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రౌతు రమేష్ కుమార్ అన్నారు. శుక్రవారం మండలం కేంద్రంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు చుంచు రాజేందర్‌తో కలిసి మాట్లాడారు. బంద్‌కు రాష్ట్రంలోని విద్యా సంస్థలు, వ్యాపార వర్గాలతో పాటు అన్ని వర్గాల ప్రజలు సహకరించి బంద్‌ను విజయవంతం చేయాలని కోరారు. కాగా, బీసీ బంద్‌కు తమ మద్దతు ప్రకటిస్తున్నట్లు వారాల కుల సంఘం వరంగల్ జోనల్ అధ్యక్ష, కార్యదర్శులు గుండమీది రవీందర్, కందుకూరి సంజీవ్ తెలిపారు. శుక్రవారం గ్రామ అధ్యక్షుడు పావుశెట్టి రాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.
- వరంగల్ లీగల్: బీసీ రిజర్వేషన్ల కోసం శనివారం తలపెట్టిన రాష్ట్ర బంద్‌ను విజయవంతం చేయాలని వరంగల్, హనుమకొండ బార్ అసోసియేషన్ల అధ్యక్షులు వలుస సుధీర్, పులి సత్యనారాయణలు పిలుపు నిచ్చారు. బీసీ రాష్ట్ర ఐక్య కార్యాచరణ పిలుపు మేరకు శుక్రవారం న్యాయవాదులు కోర్టు ప్రధాన గేటు ముందు రాష్ట్ర బంద్‌కు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా రాష్ట్ర బంద్ పోస్టర్‌ను న్యాయవాదులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ.. శనివారం కోర్టు ముందు బంద్‌కు మద్దతుగా ఒక రోజు ధర్నా చేస్తామని, అమరవీరుల స్థూపం నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ ఉంటుందని న్యాయవాద ప్రతినిధులు పేర్కొన్నారు.



సీపీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన వామపక్ష పార్టీల సమావేశంలో అభివాదం చేస్తున్న నాయకులు



పోస్టర్‌ను ఆవిష్కరించిన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న పల్లెబోయిన అశోక్



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న బీసీ విద్యార్థి సంఘాల నేతలు



రాష్ట్ర బంద్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న వరంగల్, హనుమకొండ జిల్లాల న్యాయవాదులు

రాజేశ్ కిశోర్‌పై దేశద్రోహం కేసు నమోదు చేయాలి

ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు ఆరెపల్లి పవన్ మాదిగ

హసన్‌పర్తి, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): సీజేఐపై దాడికి యత్నించిన లాయర్ రాజేష్ కిశోర్‌పై దేశ ద్రోహం కేసు నమోదు చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు ఆరెపల్లి పవన్ మాదిగ డిమాండ్ చేశారు. శుక్రవారం ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా కేంద్ర ప్రభుత్వం కఠిన చట్టాలను తేవాలన్నారు. అనంతరం వినతిపత్రాన్ని తహసీల్దారు చల్ల ప్రసాద్‌కు అందజేశారు. కార్యక్రమంలో నాయకుడు రాజారపు భిక్షపతి, నద్దునూరి ఆనందం, మేకల రమేష్, తాళ్ల రమేష్, ప్రవీణ్, కుమారస్వామి, శేఖర్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.



హసన్‌పర్తి తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

సీజేఐ గవాయ్‌పై దాడికి యత్నంపై నిరసన

కాజీపేట (ఆంధ్రజ్యోతి) : సీజేఐ గవాయ్‌పై దాడిని నిరసిస్తూ శుక్రవారం కాజీపేట తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. నిందితుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కాజీపేట ఇన్‌చార్జి తిప్పారపు మల్లేశ్ మాదిగ, ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు తిప్పారపు సురేందర్ మాదిగ, ఎంఆర్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు గద్దల సుకుమార్ మాట్లాడారు. దళితుల అత్యున్నత స్థానంలో ఉండటాన్ని అగ్రవర్ణాలు ఓర్చుకోవడం లేదన్నారు. లాయర్ రాజేశ్ కిశోర్‌ను శిక్షించాలని కోరుతూ తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం ఇచ్చారు. ధర్నాలో ఎమ్మార్పీఎస్ నాయకులు అక్కనకుంట వెంకటస్వామి, మంద స్వరాజ్, శ్రీనివాస్, జేరుపోతుల సారంగపాణి, వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కేయూ వీసీ ప్రొఫెసర్ ప్రతాప్‌రెడ్డి, ఇస్తారీ, నారాయణ తదితరులు

యువతను సన్మార్గంలో నడిపేందుకు ఎన్ఎస్ఎస్ దోహదం

కేయూ క్యాంపస్ అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): యువతను సన్మార్గంలో నడిపేందుకు ఎన్ఎస్ఎస్ దోహదం చేస్తుందని కేయూ వీసీ ప్రొఫెసర్ కర్నాటి ప్రతాప్‌రెడ్డి ఉద్బోధించారు. శుక్రవారం కేయూ సెనెట్ హాల్‌లో కేయూ ఎన్ఎస్ఎస్ సమన్వయధికారి ప్రొఫెసర్ ఈసం నారాయణ అధ్యక్షతన ఉమ్మడి వరంగల్ జిల్లా ఎన్ఎస్ఎస్ పీవోల సమావేశంలో జరిగింది. ఈ సందర్భంగా వీసీ ప్రతాప్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు పాఠ్యాంశాలతో పాటు ఇతర సాంస్కృతిక కార్యక్రమాలపై దృష్టి సారించాలని చెప్పారు. కేయూ స్టూడెంట్స్ ఆఫైర్స్ డీన్ ప్రొఫెసర్ మామిడాల ఇస్తారీ మాట్లాడుతూ.. విద్యార్థులను దేశభవిష్యత్‌కు ఉపయోగపడేలా తీర్చిదిద్దడంతో ఎన్ఎస్ఎస్ పీవో పాత్ర కీలకమన్నారు. మై భరత్ పోర్టల్ డిప్యూటీ డైరెక్టర్ సీహెచ్ అన్వేశ్ మాట్లాడుతూ.. యూత్ ఫెస్టివల్, యువ ఆపద, యూత్ పార్లమెంట్ కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. సభకు అధ్యక్షత వహించిన ప్రొఫెసర్ ఈసం నారాయణ మాట్లాడుతూ.. కేయూ పరిధిలో 356 ఎన్ఎస్ఎస్ యూనిట్లు ఉన్నాయని, ఏటేటా సమాజహిత కార్యక్రమాలను సక్సెస్‌ఫుల్‌గా నిర్వహిస్తున్నామని చెప్పారు. మైభరత్ పోర్టల్‌లో విద్యార్థులు తమ వివరాలను నమోదుచేసుకోవాలని కోరారు.

వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్‌కు కేయూ ఇంజనీరింగ్ కళాశాల ఎంపికైనట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో డాక్టర్ టి.రాధిక, డాక్టర్ రాంబాబు, జంబు, అనిల్, ప్రసన్నకుమార్, ఉమ్మడి వరంగల్‌జిల్లాలోని పలువురు ఎన్ఎస్ఎస్ పీవోలు, అధికారులు పాల్గొన్నారు.

కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలి

ధర్మసాగర్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): భూ కబ్జాను ఆరికట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని మాజీ ఉప సర్పంచ్ రావుల వెంకట్‌రెడ్డి కోరారు. తన ఇంటి స్థలాన్ని ఆక్రమించుకునేందుకు బెదిరిస్తున్నారని ఆరోపించారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన కుటుంబ సభ్యులతో కలిసి మాట్లాడారు. ధర్మసాగర్‌లో ప్రధాన రోడ్డు వద్ద తనకు వారసత్వంగా వచ్చిన ఇంటి స్థలంలో తమ తండ్రి భుజంగారెడ్డి 1969లో గ్రామపంచాయతీ నుంచి అనుమతి తీసుకొని ఆరు గుంటల స్థలంలో పెంకుటిల్లును నిర్మించారన్నారు. తన తండ్రి 2019లో మృతి చెందినట్లు పేర్కొన్నారు. కొద్ది సంవత్సరాల పాటు మడికొండలో అద్దెకు ఉంటున్నట్లు తెలిపారు. తనకు ఇటీవల ఇందిరమ్మ ఇల్లు మంజూరైనట్లు పేర్కొన్నారు. అయితే తమ స్థలాన్ని ఇదే గ్రామానికి చెందిన రావుల సుధీర్‌రెడ్డి, రావుల నీరజ్‌రెడ్డి ఆక్రమించుకునేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. తన ఇంటి నిర్మాణం పనులను ఆపడానికి కోర్టులో తప్పుడు కేసు వేశారన్నారు. ఇంటి నిర్మాణం చేపడుతున్న ప్రతిసారి గుర్తు తెలియని వ్యక్తులతో ఫోన్ చేయించి బెదిరింపులకు పాల్పడుతున్నారని వాపోయాడు. ఈ విషయంపై గ్రామస్థులు వెంకట్‌రెడ్డికి అండగా నిలిచారు. ఉపసర్పంచ్‌గా పని చేసిన తనకే ఈ లాంటి పరిస్థితి ఎదురైతే ఇక సామాన్యుడి పరిస్థితి ఏంటని వెంకట్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. తనకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో రావుల నారాయణరెడ్డి, పెద్ద వెంకట్‌రెడ్డి అన్నారెడ్డి, అనిల్ రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ఆశోక్‌రెడ్డి, విజేందర్‌రెడ్డి, జితేందర్‌రెడ్డి, అనిల్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, గ్రామస్థులు ప్రభుదాస్, ప్రేమ్‌రాజు, మాచర్ల రవీందర్, భరత్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రోగ్రెస్ హైస్కూల్ విద్యార్థులకు సర్టిఫికెట్ల ప్రదానం



విద్యార్థులు సర్టిఫికెట్లు ప్రదానం చేస్తున్న పాఠశాల చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి

హనుమకొండ చౌరస్తా, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): హనుమకొండలోని మాదిరెడ్డికుంట ప్రోగ్రెస్ హైస్కూల్ విద్యార్థులు తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు సంపాదించారు. ఈ మేరకు శుక్రవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ చైర్మన్ చింతకుంట్ల వెంకటాచారి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రోగ్రెస్ స్కూల్‌కు చెందిన విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభతో తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు సాధించడం అభినందనీయమన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసే స్ఫూర్తిదాయ వేదిక ప్రోగ్రెస్ స్కూల్‌కు ఉందన్నారు. పాఠశాల చైర్మన్ మల్లాడి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. తమ పాఠశాల ఏడుగురు విద్యార్థులు తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ చోటు సాధించి పాఠశాల గౌరవాన్ని పెంచారని కొనియాడారు. తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో తమ పాఠశాలకు చెందిన సుదీక్ష, అబోగ్, అఖిల్, కాంక్షిత్, అబిజ్ఞ, నందన, అత్యుతానంద్‌లకు సర్టిఫికట్లు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ మల్లాది ఆశీశ్‌రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి సదా మీ సేవలో...

దమ్మున్న వార్తలతో అశేష ప్రజాదరణ చూరగొన్న ఆంధ్రజ్యోతికి చందాదారులుగా చేరాలనుకుంటున్నారా !

పత్రికా పంపిణీలో మీరు ఏమైనా అసౌకర్యం ఎదుర్కొంటున్న యెడల నిస్సంకోచంగా మాకు ఫోన్ చేసి చెప్పవచ్చును. మా సిబ్బంది సదా మీ సేవకు సిద్ధంగా వుంటారు.

సంప్రదించగలరు : హన్మకొండ

Hanamkonda ACO - 9985410935,
Hasanparthy SR - 9059882000,
Hanamkonda - 9704361601
Parkal SR- 7396327489,
Kazipet SR - 8519926489 ACM - 9985411664

స్కూల్ బ్యాగ్‌లో 5 కిలోల హ్యాష్ ఆయిల్

- ఘట్‌కేసర్ రైల్వేస్టేషన్‌లో పోలీసులకు పట్టుబడ్డ 17 ఏళ్ల బాలుడు
- వైజాగ్ నుంచి రైలులో హైదరాబాద్‌కు రాక
- దొరికిన సరుకు విలువ రూ.1.15 కోట్లు

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): పోలీసుల కళ్లుగప్పి మాదక ద్రవ్యాల రవాణా చేసేందుకు అక్రమార్కులు మైనర్లను వాడేస్తున్నారు. మాయమాటలు చెప్పి డబ్బు ఎర వేసి పిల్లలతో తప్పుడు పనులు చేయిస్తున్నారు. ఇలా స్కూల్ బ్యాగులో రూ.1.15 కోట్ల విలువైన 5.10 కిలోల హ్యాష్ ఆయిల్(గంజాయి నుంచి తయారైన ద్రవం) పెట్టుకుని వైజాగ్ నుంచి రైలులో హైదరాబాద్‌కు వచ్చిన ఓ 17 ఏళ్ల బాలుడు పోలీసులకు చిక్కాడు. ఘట్‌కేసర్ రైల్వేస్టేషన్‌లో జరిగిన ఈ ఘటనకు సంబంధించిన వివరాలను నేరేడ్‌మెట్ కమిషనరేట్‌లో శుక్రవారం సీపీ సుధీర్ బాబు మీడియాకు వెల్లడించారు. ఒడిషా చిత్రకొండప్రాంతానికి చెందిన దేబేంద్ర జోడియా అలియాస్ శ్రీను.. గంజాయి నుంచి హ్యాష్ ఆయిల్ తీసి దానిని తెలుగు రాష్ట్రాల్లో పెడ్లర్లకు సరఫరా చేస్తుంటాడు. పోలీసులకు చిక్కకుండా గంజాయి, హ్యాష్ ఆయిల్ రవాణా చేసేందుకు దేబేంద్ర మైనర్లను వాడుతుంటాడు. పెద్ద మొత్తంలో డబ్బు ఆశ చూపి మైనర్లతో తన పని చేయించుకుంటుంటాడు. ఏపీలోని అల్లూరి సీతారామరాజు జిల్లాకు చెందిన ఓ మైనర్ బాలుడు (17) కూడా దేబేంద్ర మాయలో పడ్డాడు. ఆరో తరగతి దాకా చదివి ప్రస్తుతం తల్లిదండ్రులతో కలిసి వ్యవసాయ పనులు చేసుకుంటున్న ఆ బాలుడితో పరిచయం పెంచుకున్న దేబేంద్ర అతడిని డ్రగ్స్ సరఫరా నెట్‌వర్క్‌లో చేర్చుకున్నాడు. చిన్నచిన్న ప్యాకెట్లలో హ్యాష్ ఆయిల్ ఇచ్చి వైజాగ్, విజయవాడ వంటి ప్రాంతాలకు పంపించేవాడు. ఇదే క్రమంలో హైదరాబాద్‌కు 5.10 కిలోల హ్యాష్ ఆయిల్‌ను ఆ బాలుడితో పంపాడు. ఓ స్కూల్ బ్యాగులో హ్యాష్ ఆయిల్ ప్యాకెట్లు పెట్టుకుని వైజాగ్‌లో రైలు ఎక్కిన బాలుడు పలు రైళ్లు మారి బుధవారం ఉదయం ఘట్‌కేసర్ రైల్వే స్టేషన్‌లో దిగాడు. సరుకు తీసుకొనే వ్యక్తి కోసం ఎదురుచూస్తున్నాడు. దీనిపై సమాచారం అందుకున్న మల్కాజిగిరి ఎస్‌ఓటీ పోలీసులు.. బాలుడిని అదుపులోకి తీసుకుని, 5.10 కిలోల హాష్ ఆయిల్, మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. ఆ బాలుడు హ్యాష్‌ఆయిల్‌తో హైదరాబాద్ రావడం ఇదే తొలిసారి. కాగా, డ్రగ్స్ సరఫరా చేస్తూ మైనర్లు పట్టుబడితే కఠిన శిక్షలుండవని, వారిని సులభంగా బయటకు తేవచ్చనే ఆలోచనతో డ్రగ్స్ ముఠాలు పిల్లలను వాడుతున్నాయని సీపీ సుధీర్ బాబు పేర్కొన్నారు. కానీ, డ్రగ్స్ సరఫరా చేస్తున్న మైనర్లకూ కఠిన శిక్షలు పడుతున్నాయని సీపీ హెచ్చరించారు. ప్రస్తుత కేసుకు సంబంధించి ప్రధాన నిందితుడు దేబేంద్రను త్వరలోనే అరెస్టు చేస్తామని ప్రకటించారు.



పోలీసులు స్వాధీనం చేసుకున్న బ్యాగు, హ్యాష్ ఆయిల్ ప్యాకెట్లు

పారిస్‌లో తెలంగాణ శాసన బృందం

- భారత రాయబార కార్యాలయ సందర్శన

హైదరాబాద్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): కామన్‌వెల్త్ పార్లమెంటరీ కాన్ఫరెన్సు (సీడబ్ల్యూసీ) స్టడీటూర్‌లో భాగంగా ఫ్రాన్స్‌లో పర్యటిస్తున్న తెలంగాణ శాసన బృందం.. శుక్రవారం ఆ దేశ రాజధాని పారిస్‌లోని భారత రాయబార కార్యాలయాన్ని సందర్శించింది. చీఫ్ అంబాసిడర్ సంజీవ్ సింఘాలాతో స్పీకర్ ప్రసాద్‌కుమార్, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్, అసెంబ్లీ కార్యదర్శి నరసింహాచార్యులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ప్రసాద్‌కుమార్, గుత్తా సుఖేందర్‌రెడ్డిలు మాట్లాడుతూ.. భారత్‌లో తెలంగాణ వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రమని అన్నారు. తెలంగాణ రైజింగ్ మోటోతో రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందని, ముఖ్యంగా పారిశ్రామిక అభివృద్ధిని ప్రోత్సహిస్తూ పెట్టుబడులను ఆకర్షిస్తోందని తెలిపారు.

తెలంగాణ ప్రభుత్వము
పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ
సూపరింటెండింగ్ ఇంజనీర్ కార్యాలయం, PR సర్కిల్, సూర్యాపేట
'ఇ' ప్రొక్యూర్మెంట్ టెండరు ప్రకటన
e-Proc. NIT No.PR/SRPT/203 to 214/2025-26 తేది:17.10.2025
సూర్యాపేట జిల్లాలో తిరుమలగిరి (మం)లో సిద్ది సముద్రం మీదుగా వెలిసల నుండి మొండిచింతల వరకు రోడ్ నిర్మాణం, పనుల సంఖ్య (14) మరియు ఇతర పనులు. మొత్తం అంచనావ్యయం: రూ.2599.33 లక్షలు. టెండరు డౌన్‌లోడ్ ప్రారంభ మరియు ముగింపు తేది: 21.10.2025 నుండి 20.11.2025 వరకు. ప్రతీ NIT/ బిడ్ ప్రచురణ తేదీ నుండి (7) స్పష్టమైన రోజుల వరకు అందుబాటులో ఉంటాయి. తదుపరి వివరాలు ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్‌ప్లేస్ అనగా www.eprocurement.telangana.gov.inలో లభిస్తాయి.
సం/- సూపరింటెండింగ్ ఇంజనీర్, PR సర్కిల్, సూర్యాపేట.
DIPR RO.No.9384-PP/CL/ADVT/1/2025-26, Dt: 17.10.2025

పౌరులు కోరే న్యాయానికి అన్యాయం చేయొద్దు

- శిక్షణ పూర్తయిన ఐపీఎస్‌లు రోల్‌మోడల్‌గా నిలవాలి
- 77వ బ్యాచ్ ఐపీఎస్‌ల పరేడ్‌లో బీఎస్‌ఎఫ్ డీజీ చౌదరి

హైదరాబాద్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): శిక్షణ పూర్తి చేసుకున్న ఐపీఎస్ అధికారులు కేవలం సాంకేతికత మీదే ఆధారపడకుండా క్షేత్రస్థాయి పరిస్థితులను బట్టి నిర్ణయాలు తీసుకోవాలని బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ (బీఎస్‌ఎఫ్) డీజీ దల్జీత్ సింగ్ చౌదరి సూచించారు. సర్దార్ వల్లభాయ్ నేషనల్ పోలీసు అకాడమీలో శుక్రవారం జరిగిన 77వ బ్యాచ్ ఐపీఎస్ అధికారుల పాసింగ్ అవుట్ పరేడ్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఐపీఎస్ అధికారులు విధి నిర్వహణలో ప్రజల పట్ల ధనవంతులు, పేదలు అనే తారతమ్యత చూపకూడదన్నారు. పౌరులు ఆశించిన న్యాయానికి అన్యాయం మాత్రం చేయవద్దని సూచించారు. సవాల్ సైబర్ నేరాలు, మత్తుమందుల విషయంలో కఠినంగా వ్యవహరించాలని మార్గనిర్దేశం చేశారు. ఉగ్రవాదం సరిహద్దు సమస్య కాదని, దేశంలో చాపకింద నీరులా దాగిన టెర్రరిస్టుల మూలాల్ని గుర్తించి వారిపై కఠినంగా వ్యవహరించాలని సూచించారు. ఒకో ఐపీఎస్ అధికారి భావితరాలకు రోల్‌మోడల్‌గా నిలవాలని ఆయన సూచించారు. 77వ బ్యాచ్‌లో 174 మంది ఐపీఎస్ అధికారులు, మరో 16 మంది వివిధ దేశాల పోలీసు అధికారులు శిక్షణ పొందారు. ఐపీఎస్ అభ్యర్థుల దీక్షాంత్ పరేడ్ అనంతరం అకాడమీ డైరెక్టర్ అమిత్‌గార్గ్ వారి చేత ప్రతిజ్ఞ చేయించారు. పరేడ్ కమాండర్‌గా తమిళనాడు కేడర్ అధికారి అంజిత్ ఏ. నాయర్ వ్యవహరించారు.

లండన్‌లో మీ అబ్బాయికి యాక్సిడెంట్.. చికిత్సకు వెంటనే డబ్బు పంపండి!

- వైద్యులమంటూ వృద్ధురాలికి సైబర్ నేరగాళ్ల ఫోన్
- నమ్మి రూ.35లక్షలు పంపిన తల్లి

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): "లండన్‌లో మీ అబ్బాయికి యాక్సిడెంట్ అయింది. ఆస్పత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నాం. డబ్బు పంపించండి" అని చెప్పి హైదరాబాద్‌లో ఉంటున్న వృద్ధురాలికి వాట్సాప్ కాల్ చేసిన సైబర్ నేరగాళ్లు ఆమె దగ్గర నుంచి రూ.35.23లక్షలు కొల్లగొట్టారు. హైదరాబాద్‌కు చెందిన 61 ఏళ్ల వృద్ధురాలికి ఇటీవల వాట్సాప్ కాల్ వచ్చింది. తన పేరు డాక్టర్ స్టీవ్ రోడ్రిగ్స్‌గా పరిచయం చేసుకున్న ఓ వ్యక్తి.. తాను లండన్ సౌత్ మాంచెస్టర్ జనరల్ హాస్పిటల్‌లో యూరాలజిస్టుగా పనిచేస్తున్నట్లు తెలిపాడు. "మీ అబ్బాయికి లండన్ ఎయిర్‌పోర్టులో యాక్సిడెంట్ అయింది. తలకు తీవ్ర గాయాలయ్యాయి. అతని సామాన్లు మిస్సవడంతో ఐడెంటిటీ దొరకలేదు. ఐడెంటిటీ లేకుండా అతన్ని ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందించాలంటే బాగా డబ్బులు ఖర్చు చేయాల్సి ఉంటుంది. లేదంటే ప్రాణాలకే ప్రమాదం" అని హెచ్చరించాడు. దీంతో ఆ తల్లి తన కుమారుడి ట్రీట్‌మెంట్ కోసం విడతలవారిగా రూ.35.23 లక్షలు బదిలీ చేసింది. ఆ తర్వాత తన కొడుకు ఆరోగ్య పరిస్థితి ఏంటో చెప్పాలని, ఫొటోలు, వీడియోలు పంపాలని కోరింది. అవతలి వ్యక్తులు స్పందించలేదు. అనుమానం వచ్చిన ఆమె.. తన కొడుకు మొబైల్‌కు కాల్ చేసింది. వెంటనే లిఫ్ట్ చేసిన కుమారుడు.. తాను బాగానే ఉన్నానని, యాక్సిడెంట్ జరగలేదని చెప్పాడు. అతని మాటలతో కంగుతిన్న తల్లి, శుక్రవారం సిటీ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసింది.

ఆ రూ.26 కోట్లు తిరిగి చెల్లించాల్సిందే!

- మోహన్‌బాబు యూనివర్సిటీపై పెరుగుతున్న ఒత్తిడి
- ముగిసిన హైకోర్టు స్టే గడువు.. ప్రభుత్వ పరిధిలో గుర్తింపు రద్దు

అమరావతి, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): విద్యార్థుల నుంచి భారీగా అదనపు ఫీజులు వసూలు చేసిన మోహన్‌బాబు యూనివర్సిటీపై ఒత్తిడి పెరుగుతోంది. అదనంగా వసూలు చేసిన రూ.26.17 కోట్లను 15 రోజుల్లో చెల్లించాలని ఉన్నత విద్య నియంత్రణ, పర్యవేక్షణ కమిషన్ గత నెలలో ఉత్తర్వులు జారీచేసిన విషయం తెలిసిందే. దానిపై యూనివర్సిటీ హైకోర్టును ఆశ్రయించగా.. మూడు అంశాలపై న్యాయస్థానం గత నెల 26న మధ్యంతర స్టే ఇచ్చింది. రూ.26.17 కోట్లు తిరిగి చెల్లింపు, యూనివర్సిటీ గుర్తింపు ఉపసంహరణకు చర్యలు, వర్సిటీ బాధ్యతలను శ్రీవెంకటేశ్వర యూనివర్సిటీకి అప్పగించాలనే అంశాలపై 3 వారాల పాటు స్టే విధించింది. అయితే ఆ గడువు తాజాగా ముగిసింది. దీంతో స్టే తొలగిపోయినట్లేనని కమిషన్ వర్గాలు భావిస్తున్నాయి. మరోవైపు అదనపు ఫీజులను తిరిగి చెల్లిస్తామని గతంలో వర్సిటీ యాజమాన్యం చెప్పడంతో అవి ఎప్పుడు కడతారో చెప్పాలని కమిషన్... వర్సిటీని కోరింది. ఈ క్రమంలో మధ్యంతర స్టే గడువు కూడా ముగియడంతో ఇప్పుడు రూ.26.17 కోట్లను తిరిగి చెల్లించక తప్పని పరిస్థితి మోహన్‌బాబు యూనివర్సిటీకి వచ్చింది. అయితే అదనపు ఫీజులు తిరిగి చెల్లించడమే కాకుండా వర్సిటీ గుర్తింపునే ఉపసంహరించుకునేలా చర్యలు తీసుకోవాలని కమిషన్ ప్రభుత్వానికి సిఫారసు చేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు దానిపైనా మధ్యంతర స్టే గడువు ముగియడంతో.. ఈ అంశం ఇప్పుడు ప్రభుత్వ పరిధిలోకి వెళ్లింది.

బంగారం @ రూ.1.35 లక్షలు

ఆల్‌టైం రికార్డు స్థాయికి పసిడి.. ఒక్కరోజులోనే రూ.3,200 పెరుగుదల

- ధన త్రయోదశి నేపథ్యంలో ఒక్కసారిగా పెరిగిన డిమాండ్
- స్వల్పంగా తగ్గిన వెండి ధర
- 10 నిమిషాల్లో ఇంటి వద్దకే బంగారం!
- సేవలను ప్రారంభించిన స్విగ్గీ ఇన్‌స్టామార్ట్, బ్లింకిట్ తదితర క్విక్ కామర్స్ సంస్థలు



న్యూఢిల్లీ, అక్టోబరు 17: ధన త్రయోదశి నేపథ్యంలో బంగారం ధర ఒక్కసారిగా భగ్గుమంది. ఢిల్లీ మార్కెట్లో 10 గ్రాముల మేలిమి (99.9 శాతం స్వచ్ఛత) బంగారం ధర శుక్రవారం ఒక్కరోజే రూ.3,200 పెరిగి.. సరికొత్త జీవితకాల గరిష్ఠ స్థాయి రూ.1,34,800కి చేరింది. 99.5 శాతం స్వచ్ఛత పసిడి కూడా ఆల్ టైమ్ రికార్డు స్థాయి రూ.1,34,200కు ఎగబాకింది. అంతర్జాతీయ మార్కెట్లో ధరలు భారీగా పెరగడంతోపాటు దేశీయంగా జ్యువెలర్లు, రిటైలర్ల నుంచి డిమాండ్ కూడా దీనికి కారణమని ఆలిండియా సరాఫా అసోసియేషన్ పేర్కొంది. మరోవైపు వెండి మాత్రం కిలోకు రూ.7,000 తగ్గి రూ.1,77,000కు దిగివచ్చింది. కాగా, వచ్చే ఏడాది దీపావళి నాటికి 10 గ్రాముల పసిడి రూ.1.50 లక్షల స్థాయికి చేరుకోవచ్చని యాక్సిస్ సెక్యూరిటీస్ తాజా నివేదికలో అంచనా వేసింది. మరోవైపు అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ (31.10 గ్రాములు) బంగారం ధర తొలిసారిగా 4,300 డాలర్ల స్థాయిని దాటింది. ఈ వారంలోనే 8 శాతానికిపైగా పెరగడం గమనార్హం. అమెరికా-చైనా మధ్య మళ్లీ మొదలైన వాణిజ్య యుద్ధం, యూఎస్ షట్‌డౌన్ వంటి ప్రతికూలతలకుతోడు అమెరికా ఫెడరల్ రిజర్వ్ ప్రామాణిక వడ్డీ రేట్లను మరింత తగ్గించవచ్చన్న అంచనాలు బులియన్ మార్కెట్లో డిమాండ్ పెంచినట్టు విశ్లేషకులు పేర్కొన్నారు.

భారత బంగారం నిల్వలు రూ.8.80 లక్షల కోట్లకు..

భారత ప్రభుత్వ పసిడి నిల్వల విలువ తొలిసారిగా 100 బిలియన్ డాలర్లు (రూ.8.80 లక్షల కోట్లు) దాటింది. బంగారం ధరలు శరవేగంగా దూసుకెళ్తుండటంతో విలువ పెరిగింది. రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ) శుక్రవారం విడుదల చేసిన డేటా ప్రకారం.. ఈ నెల 10తో ముగిసిన వారంలో విదేశీ మారకం (ఫారెక్స్) నిల్వల మొత్తం విలువ 218 కోట్ల డాలర్లు తగ్గి 69,778.4 కోట్ల డాలర్లకు పరిమితమైంది. అయితే, అందులోని బంగారం నిల్వల విలువ మాత్రం 359.5 కోట్ల డాలర్లు పెరిగి 10,236.5 కోట్ల డాలర్లకు చేరింది. మొత్తం ఫారెక్స్ నిల్వల్లో బంగారం వాటా 14.7 శాతానికి పెరిగింది. ఈ ఏడాది ఆర్‌బీఐ బంగారం కొనుగోళ్లను గణనీయంగా తగ్గించినా, ధరలు భారీగా పెరగడంతో విలువ అనూహ్యంగా పెరిగింది. 2024లో మొదటి 9 నెలల్లో (జనవరి-సెప్టెంబరు) 50 టన్నుల బంగారం కొనుగోలు చేసిన ఆర్‌బీఐ.. ఈ ఏడాదిలో అదే కాలంలో కేవలం 4 టన్నులే కొనుగోలు చేసింది.

10 నిమిషాల్లో హోం డెలివరీ

శనివారం ధన త్రయోదశి నేపథ్యంలో ఇంటి నుంచే బంగారం కొనుగోలు చేసే అవకాశం వచ్చింది. క్విక్ కామర్స్ సేవల సంస్థ 'బ్లింకిట్' ద్వారా ఎంఎంటీసీ-పీఏఎంపీ సంస్థ 24 క్యారెట్ల బంగారం, వెండి నాణేలను అందుబాటులోకి తెచ్చింది. 1 గ్రాము, అరగ్రాము బంగారు నాణాలు, 10 గ్రాముల వెండి నాణాలను విక్రయిస్తున్నారు. బ్లింకిట్‌తో పాటు జెప్టో, స్విగ్గీ ఇన్‌స్టా మార్ట్, బిగ్ బాస్కెట్ సైతం ధన త్రయోదశి, దీపావళి సందర్భంగా 10 నుంచి 30 నిమిషాల్లో ఇంటి వద్దకే బంగారం, వెండి డెలివరీ సేవలను ప్రారంభించాయి.

11 మంది బాలురపై లైంగిక దాడి!

- సైదాబాద్ హోం అకృత్యాలు
- స్టాఫ్‌గార్డ్ పై ఐదు పోక్సో కేసులు
- బాధితుల సంఖ్య పెరిగే అవకాశం

సైదాబాద్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్‌లోని సైదాబాద్ జువెనైల్ హోంలో స్టాఫ్ గార్డ్ రహమాన్ అకృత్యాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. ఇప్పటికే రెండు పోక్సో కేసులు నమోదైన గార్డుపై, తాజాగా మరో ముగ్గురు బాలురపై లైంగిక దాడి ఫిర్యాదులు రావడంతో పోలీసులు మొత్తం ఐదు పోక్సో కేసులు నమోదు చేశారు. కొన్ని నెలలుగా నిందితుడు రహమాన్ 11 మందికి పైగా బాలలను బెదిరించి లైంగిక దాడికి పాల్పడినట్లు అధికారులు తెలిపారు. పోలీసులు హోంలోని సీసీ కెమెరాల ఫుటేజీలను స్వాధీనం చేసుకుని, బాలలతో మాట్లాడి కీలక వివరాలు సేకరించారు. విచారణలో రహమాన్ అకృత్యాలు తెలుసుకుని పోలీసులు సైతం చలించిపోతున్నారు. ప్రస్తుతం దర్యాప్తులో మరో ఆరుగురు బాలురపై కూడా దాడి జరిగినట్లు నిర్ధారణ అయింది. పోలీసులు ఈ విషయంపై మరింత లోతుగా విచారణ చేస్తున్నారు. బాధితులు ఇంకా ఎవరైనా ఉన్నారా అనే కోణంలో, హోం నుంచి ఇప్పటికే విడుదలైన బాలలను కూడా పిలిపించి సమాచారం సేకరిస్తున్నారు. విచారణ పూర్తయితే బాధితుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని భావిస్తున్నారు. ప్రస్తుతం చంచల్‌గూడ జైలులో రిమాండ్‌లో ఉన్న నిందితుడు రహమాన్‌ను కస్టడీకి తీసుకుని విచారణ చేసేందుకు పోలీసులు కోర్టును ఆశ్రయించారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని ఇద్దరు కూలీల మృతి

- డివైడర్ మధ్య మొక్కలు తొలగిస్తుండగా ఘటన



రాజమల్లు, సాయిలు (ఫైల్)

ములుగు, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): రోడ్డు డివైడర్‌పై ఉన్న మొక్కలను తొలగిస్తున్న ఇద్దరు కూలీలను ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో వారు అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ఘటన సిద్దిపేట జిల్లాలోని ములుగు తహసీల్దార్ కార్యాలయం వద్ద రాజీవ్ రహదారిపై శుక్రవారం జరిగింది. ములుగు మండలం కమలాబాద్‌కు చెందిన బోయిన సాయిలు (44), మర్కూక్ మండలం పాములపర్తికి చెందిన లెంకల రాజమల్లు (45) అనే రైతులు వ్యవసాయ పనులు లేని రోజుల్లో కూలి పనికి వెళ్తుంటారు. శుక్రవారం రాజీవ్ రహదారి మధ్యలో ఉన్న డివైడర్లపై పిచ్చిమొక్కలు తొలగించే పనులకు వచ్చారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద పని చేస్తుండగా, గోదావరిఖని డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు హైదరాబాద్ నుంచి గోదావరిఖని వెళ్తూ వీరిని ఢీకొట్టింది. దీంతో ఇద్దరూ అక్కడికక్కడే మృతి చెందారు. పోలీసులు.. ఆర్టీసీ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

నీటి సంపులో పడి మూడేళ్ల బాలుడి మృతి

- నానక్‌రాంగూడ ప్రభుత్వ పాఠశాలలో ఘటన, కేసు నమోదు



రోదిస్తున్న బాలుడి తల్లి, బంధువులు

రాయదుర్గం, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): పాఠశాలలోని నీటి సంపులో పడి ఓ మూడేళ్ల బాలుడు మృతి చెందాడు. ఈ హృదయ విదారక ఘటన హైదరాబాద్ నానక్‌రాంగూడలోని ప్రభుత్వ పాఠశాలలో జరిగింది. వికారాబాద్ జిల్లాకు చెందిన పరమేశ్వర్ తన భార్య ఇద్దరు కుమారులతో 8 నెలల క్రితం నగరానికి వచ్చి టీఎన్‌జీవో కాలనీలో నివాసముంటూ స్విగ్గీ డెలవరీ బాయ్‌గా పనిచేస్తున్నాడు. ఇద్దరు పిల్లలను నానక్‌రాంగూడలోని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాడు. పెద్ద కుమారుడు ఒకటో తరగతి చదువుతుండగా చిన్న కుమారుడు నిఖిల్ తేజ్ (3) పాఠశాల పక్కనున్న అంగన్‌వాడీలో చదువుతున్నాడు. బాలుడు శుక్రవారం మధ్యాహ్నం ఆడుకుంటూ పాఠశాల ఆవరణలో మంచినీటి కోసం తవ్విన సంపులో పడిపోయాడు. గమనించని వాచ్‌మెన్ ఆ సంపుపై మూతవేసి వెళ్లిపోయాడు. సాయంత్రం 3.30 గంటల కల్లా ఇంటికి చేరాల్సిన పిల్లలు ఇంకా రాలేదు. అంతలోనే తమ్ముడు కనిపించలేదని పెద్దబ్బాయి తల్లిదండ్రులకు తెలియజేశాడు. దీంతో బాలుడి తల్లిదండ్రులు, తెలిసిన వారు పాఠశాలకు వచ్చి వెతికినా ఆచూకీ లభించలేదు. అక్కడే ఉన్న ఆయాను అడగగా అక్కడ ఎవరూ లేరని, అందరూ వెళ్లిపోయారని చెప్పింది. అనుమానం వచ్చి నీటిసంపు మూత తెరిచి చూడగా బాలుడు నీటిపై తేలుతూ కనిపించాడు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని బాలుడి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గచ్చిబౌలి ఎస్సై పరమేశ్వరి తెలిపారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులు బాధ్యులపై చర్యలు తీసుకుని ఇలాంటి ఘటనలు పునరావృత్తం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ డీజీగా రవి గుప్తా

హైదరాబాద్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ (సీజీజీ) ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్, డైరెక్టర్ జనరల్‌గా ఐపీఎస్ రవి గుప్తాను ప్రభుత్వం నియమించింది. ఆయన రెండేళ్ల కాలానికి ఈ బాధ్యతలను నిర్వహిస్తారు. ఈ నియామకానికి సంబంధించిన ఉత్తర్వులను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణా రావు శుక్రవారం జారీ చేశారు. రవి గుప్తా సర్వీసు ఈ ఏడాది చివరి వరకు ఉన్నప్పటికీ, ప్రభుత్వం ఆయన వాలంటరీ రిటైర్మెంట్‌ను మూడు నెలల ముందుగానే ఆమోదించింది. ఇప్పటికే సీజీజీలో కొనసాగుతున్న ఆయనకు, నేటి నుంచి పూర్తి స్థాయి డైరెక్టర్ జనరల్ బాధ్యతలను ప్రభుత్వం అప్పగించింది.

సొసైటీలో సభ్యత్వానికి రూ.80 వేలు డిమాండ్!

- రూ.70 వేలు తీసుకుంటుండగా దొరికిన మత్స్యశాఖాధికారి, మరో ఫీల్డ్ ఆఫీసర్
- పరిగిలో ఇద్దరు అటవీశాఖ అధికారులు కూడా..
- పండ్ల తరలింపు పర్మిట్ కోసం రూ.40 వేల లంచం



పట్టుబడిన అధికారులు నాగమణి, హరీశ్, మొయినొద్దీన్, డ్రైవర్

వరంగల్ సిటీ/పరిగి, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు విస్తృతంగా దాడులు చేస్తున్నా లంచగొండి అధికారుల తీరు మారట్లేదు.. తాజాగా ఒకేరోజు నలుగురు పట్టుబడ్డారు. వీరిలో మత్స్యశాఖాధికారి, ఆ శాఖ ఫీల్డ్ ఆఫీసర్, అటవీశాఖ సెక్షన్ ఆఫీసర్లు ఇద్దరున్నారు. వరంగల్ జిల్లా మత్స్యశాఖ అధికారి నాగమణి, ఫీల్డ్ ఆఫీసర్ హరీశ్‌తో కలిసి రూ.70 వేలు లంచం తీసుకుంటుండగా అధికారులు వల పన్ని పట్టుకున్నారు. నర్సంపేట మండలం మాదన్నపేట గ్రామ మత్స్య సహకార సొసైటీలో కొత్త సభ్యులను తీసుకునేందుకు సొసైటీ అధ్యక్షుడు గడ్డం నర్సయ్యను మత్స్యశాఖ అధికారి నాగమణి, ఫీల్డ్ ఆఫీసర్ హరీశ్ రూ.80 వేలు డిమాండ్ చేశారు. దీంతో బాధితులు రూ.70 వేలు ఇచ్చేందుకు అంగీకరించి ఏసీబీని ఆశ్రయించారు. ఈ నేపథ్యంలోనే శుక్రవారం మత్స్యశాఖ కార్యాలయంలో నాగమణి సూచనల మేరకు హరీశ్ రూ.70 వేలు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా వారిని పట్టుకున్నారు. ఇటు వికారాబాద్ జిల్లా పరిగిలోని అటవీ శాఖ కార్యాలయంలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లుగా పనిచేస్తున్న మొయినొద్దీన్, సాయికుమార్ కూడా లంచం కేసులో బుక్కయ్యారు. కులకచర్ల మండలం కుసుమసముంద్రం గ్రామానికి చెందిన గోపాల్ కులకచర్ల సెక్షన్ పరిధిలోని అడవుల్లోని సీతాఫలాలను రూ.18 లక్షలకు టెండర్ ద్వారా దక్కించుకున్నారు. అయితే సీతాఫలాల తరలింపు పర్మిట్ల కోసం పరిగి సెక్షన్ అధికారులైన మొయినొద్దీన్, సాయికుమార్‌లను ఆశ్రయించారు. వారు రూ.50 వేలు డిమాండ్ చేయగా.. గోపాల్ రూ.40 వేలు ఇచ్చేందుకు ఒప్పుకొని ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. ఈనేపథ్యంలోనే బాధితుడు రూ.40 వేలను కారు డ్రైవర్ బాలకృష్ణకు ఇస్తుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఇద్దరు అధికారులతో పాటు ఆ కారు డ్రైవర్‌పై కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకున్నామని ఏసీబీ అధికారులు తెలిపారు. అధికారులు ఎవరైనా లంచం అడిగితే ఏసీబీ టోల్‌ఫ్రీ నంబర్ 1064ను సంప్రదించాలని సూచించారు.

OFFICE OF THE PRINCIPAL
UNIVERSITY COLLEGE FOR WOMEN
KAKATIYA UNIVERSITY
SUBEDARI, WARANGAL-506 001

SPOT ADMISSION (MBA & MCA)-TGICET-2025

As per the guidelines issued by the convener, TGICET-2025, few leftover vacancies are available for MBA & MCA for the academic year 2025-2026 at University College For Women, Subedari, Kakatiya University, Hanamkonda, Warangal-506001. Interested candidates may attend the spot admission along with all Original Certificates from 17/10/2025 to 21/10/2025 at this college. Admissions will be made as per the guidelines of the Convener, TGICET-2025. For further details log on to https://tgicet.nic.in

No.426/UCW/KU/2025, DATED 17-10-2025.
DIPR R.O.No.9431-PP/CL/ADVT/1/2025-26, Dt.17.10.2025 — Sd/- PRINCIPAL

Government of India
Ministry of Agriculture and Farmers Welfare
(Department of Agriculture Cooperation & Farmers Welfare)
Southern Region Farm Machinery Training and Testing Institute
Tractor Nagar, Garladinne - 515 731, District: Anantapur (A.P.)
[An ISO 9001:2015 Certified Institute]
Web:http://srfmtti.dacnet.nic.in E-mail:fmti-sr@nic.in, Phone No:08551-286441

F.No.-14-2016- Engg.Store — SEALED TENDER INVITATION — Date:18.10.2025

The Souther Region Farm Machinery Training & Testing Institute, Anantapur invites sealed tenders from eligible Registered Vehicle Scrapping Facility (RVSF) for disposal of condemned vehicle **(17 Tractors, 01 Bulldozer, 01 Fork Lifter)** on as is where is basis. For more details visit our website:http://srfmtti.dacnet.nic.in, Further updates, if any, shall be notified on this website only.

-/ sd Director

జాతీయ బుద్ధిమాంద్యుల (దివ్యాంగ్‌జన్) సాధికారిక సంస్థ
(దివ్యాంగుల (దివ్యాంగ్‌జన్) సాధికారత శాఖ)
భారత ప్రభుత్వం, సామాజిక న్యాయం & సాధికారత మంత్రిత్వ శాఖ
ISO 9001: 2015 సంస్థ
మనోవికాస్ నగర్, సికింద్రాబాద్-500009, తెలంగాణ
టెలి నం.:091-40-27751741-745; ఫ్యాక్స్ నం.091- 040-27750198; వెబ్‌సైట్: www.niepid.nic.in

ఎంప్లాయిమెంట్ నోటీస్ నం.03/2025

సికింద్రాబాద్, NIEPID వద్ద "AYUSH సెంటర్ ఫర్ రీసెర్చ్ ఇన్ న్యూరోడైవర్సిటీ ఆఫ్ NIEPID" ప్రాజెక్టు కొరకు కాంట్రాక్టు ప్రాతిపదికన భర్తీ చేయనున్న ఆయుర్వేద ఫిజీషియన్, హోమియోపతి ఫిజీషియన్, యునాని ఫిజీషియన్, యోగా & నేచురోపతి థెరపిస్ట్, సిద్ధ ప్రాక్టీషనర్, ఫార్మసిస్ట్ (AYUSH), పంచకర్మ టెక్నీషియన్, టెక్నీషియన్లు మరియు థెరపిస్టులు, అసిస్టెంట్ రీసెర్చ్ ఆఫీసర్ వంటి వివిధ ఉద్యోగాలకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులను సంస్థ ఆహ్వానిస్తోంది.
పైన పేర్కొన్న కాంట్రాక్టు ఉద్యోగాల విద్యా అర్హతలు, అనుభవం, ఏకీకృత వేతనం, వివిధ ఉద్యోగాలకు నిర్ణీత వయస్సు, నియమ నిబంధనలకు సంబంధించిన పూర్తి వివరాలు మరియు దరఖాస్తు ఫారమ్‌లను డౌన్‌లోడ్ చేసుకోవడానికి, సంస్థ వెబ్‌సైట్ **www.niepid.nic.in** ను దర్శించవచ్చును. దరఖాస్తుల దాఖలుకు ఆఖరి తేదీ: **07.11.2025.** ప్రకటించబడిన ఉద్యోగాలు / ఉద్యోగాల సంఖ్య మారవచ్చు మరియు పైన పేర్కొన్న ప్రకటనలో ఏవైనా మార్పులు/సవరణలు సంస్థ వెబ్‌సైట్‌లో మాత్రమే ఇవ్వబడతాయి.

డైరెక్టర్

Telangana State Co-operative Apex Bank Ltd.
(State Govt. Partnered Scheduled Bank)
TGCAB APEX BANK — International Year of Cooperatives 2025
Troop Bazar, Hyderabad - 500 001, https://tgcab.bank.in
HRM Dept. : Ph: 040-24685559 : Email: hrd-policies@tscab.org

RECRUITMENT NOTIFICATION

Applications are invited for appointment to the post of **Staff Assistant** for filling up of the vacancies in the following **DCCBs** by direct recruitment, through IBPS:

S.No.	Name of the DCCB	Vacancies for the post of Staff Assistant	Websites of the DCCB
1	Hyderabad	32	https://hyderabaddccb.in
2	Karimnagar	43	https://karimnagardccb.org
3	Khammam	99	https://khammamdccb.in
4	Mahabubnagar	9	https://dccbmbnr.org
5	Medak	21	https://medakdccb.in
6	Warangal	21	https://warangaldccb.in

1. Online Registration of Application : From 18.10.2025 to 06.11.2025
2. Acceptance of fees Online : From 18.10.2025 to 06.11.2025
3. Tentative date of online examination : December, 2025

For detailed notification containing full details such as qualification, age, vacancies as per rule of reservation, payment of fee, examination methodology, on-line registration of application, etc., please visit the websites mentioned above and also TGCAB's Website viz., **https://tgcab.bank.in** from 18.10.2025 onwards.

The candidates are advised to take a print out of the complete notification and read carefully before making fee remittance and registration of application on-line.

Dated : 18.10.2025 — Sd/- MANAGING DIRECTOR

TELANGANA POWER GENERATION CORPORATION LIMITED
VIDYUT SOUDHA:: HYDERABAD-82

T.No. e-27/CEG/SEG/II/E2/A5/KTPS - V & VI/TGGENCO/2025-26
KTPS-V&VI - Supply, Installation and commissioning of 01 no. 416HP or above crawler Dozer including coal blade with tilt cylinder assembly for coal Handling Plant at Kothagudem Thermal Power Station Stages - V&VI Paloncha, Bhadradri Kothagudem Dist. Value of the works **Rs. 2,52,14,723/-** Scheduled Open & Closing Date: **16.10.2025 at 18.00 Hrs. & 17.11.2025 at 10:30 Hrs.**

T.No. e-26/CEG/SEG/II/E2/A5/KTPS - V & VI/TGGENCO/2025-26
KTPS-V&VI - Procurement of Rothe Erde make or its equivalent Slew Central Bearing No. 121.40.3267.000.41.1502 for old Stacker/Reclaimer of Coal Handling Plant at Kothagudem Thermal Power Station Stages - V&VI Paloncha, Bhadradri Kothagudem Dist. Value of the works **Rs. 65,00,000/-** Scheduled Open & Closing Date: **21.10.2025 at 18.00 Hrs. & 11.11.2025 at 10:30 Hrs.**

T.No. e-03/CE (C&C)/SE/(C&C)/DE(C)/A2/TGGENCO/2025-26
KTPS-V&VI & YTPS - Supply of 56,500 KL of Heavy Furnace Oil (HFO) to various Thermal Power Station by road mode on delivered basis for the year 2025-26 - Scheduled Open & Closing Date: **16.10.2025 at 19.00 Hrs. & 10.11.2025 at 15:00 Hrs.**

T.No. e-257/CE/O&M/KTPS-V&VI/EM&MRT-VI/TGGENCO/2025-26
KTPS-VI - Numerical Protection Relays for HT feeders and Motors for MRT at Kothagudem Thermal Power Station Stage-VI Paloncha, Bhadradri Kothagudem Dist. Value of the works **Rs. 28,00,000/-** Scheduled Open & Closing Date: **18.10.2025 at 19.00 Hrs. & 06.11.2025 at 15:30 Hrs.**

T.No. e-21/CE/Civil/Thermal/TGGENCO/2025-26
BTPS-VII - Detailed engineering including Designs & Drawings, Procurement, Supply, Installation, Tesing and Commissioning of 2 MLD capacity water treatment plant including Civil construction works for providing drinking water facility to Township at Bhadradri Thermal Power Station, Manuguru, Bhadradri Kothagudem Dist - Scheduled Open & Closing Date: **15.10.2025 at 17.00 Hrs. & 12.11.2025 at 17:00 Hrs.**

T.No. e-198/CE/O&M/KTPS-VII/P11/CAM/TGGENCO/2025-26
KTPS-VII - Supply of Ash Slurry Pumps at Kothagudem Thermal Power Station Stage-VII, Paloncha, Bhadradri Kothagudem Dist. Value of the works **Rs. 21,84,800/-** Scheduled Open & Closing Date: **10.10.2025 at 18.30 Hrs. & 31.10.2025 at 15:30 Hrs.**

T.No. e-22/CE/Civil/Thermal/TGGENCO/2025-26
KTPS-VII - Supply & Installation of Multi - Tier Shelving system with partitions of Godrej or any Standard make in Storage Shed No.1 at Kothagudem Thermal Power Station, Stage-VII, Paloncha, Bhadradri Kothagudem Dist. - Scheduled Open & Closing Date: **17.10.2025 at 17.00 Hrs. & 31.10.2025 at 17:00 Hrs.**

DIPR RO No.9428-PP/CL/ADVT/1/2025-26, Dt.17.10.2025



వంటిల్లు

పండుగ రోజున పసందుగా..!

ఇంటిల్లిపాదీ ఇష్టపడే పండుగ దీపావళి. అలాంటి పండుగ రోజున పిల్లలు, బంధుమిత్రులందరితో కలిసి ఆనందంగా ఆస్వాదించేందుకే ఈ రుచులు...

రవ్వ చెక్కలు

కావాల్సిన పదార్థాలు

• బొంబాయి రవ్వ - ఒక కప్పు, బియ్యప్పిండి - పావు కప్పు, పెసరపప్పు- రెండు చెంచాలు, సగ్గుబియ్యం- రెండు చెంచాలు, నువ్వులు- రెండు చెంచాలు, నీళ్లు- ఒకటిన్నర కప్పులు, ఉప్పు- అర చెంచా, కారం- ముప్పావు చెంచా, పసుపు- పావు చెంచా, వెన్న- ఒక చెంచా, జీలకర్ర- ఒక చెంచా, కరివేపాకు- కొద్దిగా, నూనె- డీప్ ఫ్రైకి సరిపడేంత.

తయారీ విధానం

• పెసరపప్పు, సగ్గుబియ్యాన్ని విడివిడిగా గిన్నెల్లోకి తీసుకొని, నిండా నీళ్లు పోసి అరగంట సేపు నానబెట్టాలి.

• స్టవ్ మీద వెడల్పాటి గిన్నె పెట్టి అందులో నీళ్లు పోయాలి. ఆపైన ఉప్పు, కారం, పసుపు, వెన్న, జీలకర్ర వేసి నీళ్లను బాగా మరిగించాలి. తరువాత అందులో ఒక చేత్తో బొంబాయిరవ్వ పోస్తూ మరో చేత్తో పట్టుకున్న గరిటెతో నీళ్లను కదుపుతూ ఉండాలి. రవ్వ మెత్తగా ఉడికి దగ్గరకు వచ్చాక స్టవ్ మీద నుంచి దించి మూతపెట్టి చల్లారనివ్వాలి. తరువాత అందులో బియ్యప్పిండి, నానబెట్టిన పెసరపప్పు-సగ్గుబియ్యం, నువ్వులు, కరివేపాకు తరుగు వేసి చేత్తో బాగా కలిపి ముద్దలా చేయాలి. దీనిమీద మూతపెట్టి పది నిమిషాలు నాననివ్వాలి. తరువాత పిండిని కొద్దికొద్దిగా తీసుకుంటూ చిన్న ఉండల మాదిరి చేయాలి. ఒక ప్లాస్టిక్ కవర్ మీద కొద్దిగా నూనె రాసి ఈ ఉండలను పరిచి వాటి మీద మరో ప్లాస్టిక్ కవర్‌తో కప్పాలి. స్టీల్ బాక్స్ లేదా డబ్బాతో ఈ ఉండల మీద నొక్కితే బిళ్లల మాదిరి తయారవుతాయి. స్టవ్ మీద మూకుడు పెట్టి సగానికిపైగా నూనె పోసి వేడిచేయాలి. అందులో ముందుగా చేసి పెట్టుకున్న బిళ్లలు వేసి, రెండు వైపులా ఎర్రగా వేయించి పళ్లెంలోకి తీయాలి. ఈ రవ్వ చెక్కలు కరకరలాడుతూ తినడానికి రుచిగా ఉంటాయి.

బక్‌లావా

కావాల్సిన పదార్థాలు

• మైదా పిండి- రెండు కప్పులు, నూనె- మూడు చెంచాలు, ఉప్పు- అర చెంచా, వెనిగర్- రెండు చెంచాలు, జీడిపప్పు- అర కప్పు, పిస్తా- అర కప్పు, బాదం- అర కప్పు, కరిగిన నెయ్యి- అర కప్పు, పంచదార- ఒక కప్పు, లవంగాలు- రెండు, రోజ్ ఎసెన్స్- ఆరు చుక్కలు

తయారీ విధానం

• బ్లెండర్‌లో జీడిపప్పు, పిస్తా, బాదం పప్పులను విడివిడిగా వేసి కచ్చాపచ్చాగా పొడి చేయాలి. వాటన్నింటినీ ఒక గిన్నెలో వేసి కలిపి పెట్టుకోవాలి.

• ఒక గిన్నెలో మైదా పిండి, నూనె, ఉప్పు, వెనిగర్ వేసి బాగా కలపాలి. ఆపైన అర కప్పు నీళ్లను కొద్దికొద్దిగా చిలకరిస్తూ, మెత్తని ముద్దలా చేయాలి. దీని మీద మూతపెట్టి అర గంటసేపు నాననివ్వాలి. తరువాత పిండిని చిన్న ఉండలుగా చేయాలి. చపాతీ పీట మీద ఒక్కో ఉండ పెట్టి, పొడి పిండి చల్లుతూ పలుచని చపాతీలు తయారు చేయాలి. వెడల్పాటి గిన్నెను తీసుకుని లోపల నెయ్యి రాయాలి. ఆపైన చపాతీని పరచాలి. దీనిమీద కూడా నెయ్యిరాసి మరో చపాతీ పరచాలి. ఇలా నెయ్యి రాసుకుంటూ మరో మూడు చపాతీలు పరచాలి. పైన ఉన్న చపాతీ మీద నెయ్యి రాసి డ్రై ఫ్రూట్స్ పొడి మొత్తం సమంగా పరచాలి. దీనిమీద మరో చపాతీ పెట్టి దానిమీద కూడా నెయ్యి రాయాలి. ఇలా మరో నాలుగు చపాతీలను నెయ్యి రాసుకుంటూ పరచాలి. చివరగా పెట్టిన చపాతీ మీద కూడా నెయ్యి రాయాలి. ఈ గిన్నెను ఫ్రిజ్‌లో పది నిమిషాలు ఉంచాలి. తరువాత గిన్నెను బయటికి తీసి చాకుతో ఆ చపాతీలను గిన్నెలోనే ముక్కలుగా కోయాలి. ప్రతి ముక్క మీద ఒక చెంచా నెయ్యి వేయాలి. అవెన్ లేదా ఎయిర్ ఫ్రయర్‌ను 180 డిగ్రీల వద్ద పది నిమిషాలపాటు ప్రీహీట్ చేయాలి. తరువాత అందులో చపాతీల గిన్నెను ఉంచి అర గంట సేపు బేక్ చేయాలి.



• స్టవ్ మీద మందపాటి గిన్నెను పెట్టి అందులో పంచదార, లవంగాలు, రోజ్ ఎసెన్స్ వేసి ముప్పావు కప్పు నీళ్లు పోసి మరిగించాలి. పంచదార కరిగి గులాబ్‌జామ్ పాకంలా తయారైన తరువాత స్టవ్ మీద నుంచి దించాలి. అవెన్ లేదా ఎయిర్ ఫ్రయర్‌నుంచి గిన్నెను బయటికి తీసి ఎర్రగా బేక్ అయిన బక్‌లావాల మీద వేడి వేడి పంచదార పాకం పోయాలి. ఈ గిన్నె మీద మూతపెట్టి చల్లారనివ్వాలి. తరువాత ఒక్కో బక్‌లావాను పళ్లెంలోకి తీసి సర్వ్ చేసుకోవాలి.

కునాఫా

కావాల్సిన పదార్థాలు

• పేనీలు- పావు కేజీ, వెన్న- 80 గ్రాములు, ఆరెంజ్ ఫుడ్ కలర్- చిటికెడు, పాలు- ఒక కప్పు, కార్న్‌ఫ్లోర్- ఒక చెంచా, ఛీజ్- ఒక క్యూబ్, కేసర్ ఎసెన్స్- అర చెంచా, రోజ్ ఎసెన్స్- అర చెంచా, నెయ్యి- రెండు చెంచాలు, పంచదార- అర కప్పు, నిమ్మరసం- ఒక చెంచా, పిస్తా పలుకులు- అర కప్పు

తయారీ విధానం

• వెన్నను కరిగించి అందులో ఆరెంజ్ ఫుడ్ కలర్ కలపాలి. పేనీలను గిన్నెలోకి తీసుకుని చేత్తో చిదిమి పొడిలా చేయాలి. ఇందులో కరిగించి పెట్టుకున్న వెన్న వేసి కలపాలి. చిన్న గిన్నెలో కార్న్‌ఫ్లోర్ వేసి అందులో నాలుగు చెంచాల పాలు చిలకరించి బాగా కలపాలి. స్టవ్ మీద మందపాటి గిన్నె పెట్టి అందులో పాలు పోసి, రెండున్నర చెంచాల పంచదార వేసి మరిగించాలి. పాలు మరుగుతుండగా కార్న్‌ఫ్లోర్ మిశ్రమం వేసి కలపాలి. చిన్న మంట మీద అయిదు నిమిషాలపాటు కలుపుతూనే ఉండాలి. ఈ మిశ్రమం చిక్కబడిన తరువాత ఛీజ్ తురుం వేసి కలపాలి. ఛీజ్ కరిగిన వెంటనే కేసర్ ఎసెన్స్, రోజ్ ఎసెన్స్ వేసి కలిపి స్టవ్ మీద నుంచి దించాలి. ఒక గిన్నెను తీసుకుని లోపల కొద్దిగా నెయ్యి రాయాలి. తరువాత పేనీల పొడిలో సగ భాగాన్ని వేసి సమంగా పరచాలి. దీనిమీద పాలు-కార్న్‌ఫ్లోర్ మిశ్రమాన్ని, ఆపైన మిగిలిన పేనీల పొడిని పరచాలి. స్టవ్ మీద మందపాటి గిన్నె పెట్టి, అందులో చిన్న స్టాండ్ ఉంచి పది నిమిషాలు వేడి చేయాలి. తరువాత అందులో పేనీల పొడి పరిచిన గిన్నెను ఉంచి మూత పెట్టి చిన్న మంట మీద అరగంటసేపు ఉంచాలి. తరువాత స్టవ్ మీద నుంచి దించి కునాఫాను కొద్దిగా చల్లారనివ్వాలి.



• స్టవ్ మీద గిన్నె పెట్టి పంచదార వేసి అర కప్పు నీళ్లు పోసి కరిగించాలి. తరువాత నిమ్మరసం కలపాలి. పాకం జిగురుగా మారిన తరవాత కొద్దిగా ఆరెంజ్ కలర్, కేసర్ ఎసెన్స్ కలిపి స్టవ్ మీద నుంచి దించాలి. ఈ పాకాన్ని కునాఫా మీద పోసి మూతపెట్టి అరగంటసేపు ఉంచాలి. తరువాత దీనిమీద పిస్తా పలుకులు చల్లి సర్వ్ చేసుకోవాలి. తియ్యని కునాఫాని పిల్లలు ఇష్టంగా తింటారు.

వార్తల్లో వ్యక్తి

ఆహార ఉత్పత్తులపై ఓఆర్ఎస్ అక్షరాల నిషేధం కోసం హైదరాబాద్‌కు చెందిన పిల్లల వైద్యురాలు, డాక్టర్ శివరంజని సంతోష్ 8 ఏళ్ల న్యాయ పోరాటం చేసి, అంతిమంగా గెలుపొందారు. ఆ పోరాట ప్రయాణం ఆమె మాటల్లోనే...



వైద్యురాలి విజయం

'ఇది నా ఒక్కదాని విజయం కాదు. వైద్యులు, న్యాయవాదులు, తల్లులు... ఇలా ఎంతో మంది సమష్టి కృషి వల్లే ఈ విజయం సాధ్యపడింది. ప్రతి వంద మరణాల్లో 13 మరణాలు డయారియాతో ముడిపడి ఉంటున్నాయి. డయేరియా ఫలితంగా తలెత్తే డీహైడ్రేషన్ వల్లే ఇలాంటి ముప్పు వాటిల్లుతూ ఉంటుంది. ఆ ముప్పు నుంచి తప్పించుకోవడం కోసం ఓఆర్ఎస్ అనే అద్భుత ఔషధాన్ని ఆశ్రయిస్తూ ఉంటాం. 20వ శతాబ్దపు అద్భుత ఔషధంగా వైద్యులు ఓఆర్ఎస్‌ను పరిగణిస్తూ ఉంటారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రామాణిక ఓఆర్ఎస్ ద్రావణాన్ని సూచించింది. దాంతో మాత్రమే పిల్లలు డయేరియా నష్టం నుంచి పూర్తిగా కోలుకోగలుగుతారు. కానీ కొన్ని కంపెనీలు ఓఆర్ఎస్ పేరుతో అధిక చక్కెరలు కలిపిన పానీయాలను ఆకట్టుకునే ప్యాకెట్లలో విక్రయించడం మొదలుపెట్టాయి. ఫార్మసీలు, ఆస్పత్రులు, బడులు, ఔషధ దుకాణాలు.. ఇలా అన్ని చోట్లా నకిలీ ఓఆర్ఎస్‌లు విస్తృతంగా అందుబాటులో ఉండడంతో, సాధారణ ప్రజలు వీటినే అసలైన ఓఆర్ఎస్‌లుగా భ్రమపడుతూ కొనుగోలు చేసి వాడుకుంటున్నారు.

అలుపెరగని పోరాటంతో...

అసలైన ఓఆర్ఎస్‌లో వంద మిల్లీలీటర్లకు 1.3 మిల్లీగ్రాముల చక్కెర మాత్రమే ఉంటుంది. కానీ ఇదే పరిమాణంలోని ఇతరత్రా ఓఆర్ఎస్‌లలో ఏకంగా 12 గ్రాముల చక్కెర ఉంటోంది. ఫలితంగా అప్పటికే డయారియాతో నీరసించిపోయిన పిల్లలు ఈ పానీయాలతో మరింత డీహైడ్రేషన్‌కు లోనై ప్రాణాలు పోయే పరిస్థితి తలెత్తుతోంది. ఇలాంటి పానీయాలతో పిల్లలు చనిపోయినప్పటికీ, డయేరియా వల్ల చనిపోయారనే భావిస్తారు తప్ప నకిలీ ఓఆర్ఎస్‌ల వల్ల చనిపోయారని ఎవరూ గ్రహించలేకపోతూ ఉంటారు. ఇలాంటి సందర్భాలను ప్రత్యక్షంగా చూశాను కాబట్టే 2018 నుంచి అవగాహన కార్యక్రమాలు మొదలుపెట్టాను. ఆ తర్వాత 2021లో సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్‌కు ఉత్తరం రాశాను. వాళ్లు వెంటనే స్పందించి, మార్కెట్లో దొరుకుతున్న నకిలీ ఓఆర్ఎస్ పానీయాలకు తాము అనుమతి ఇవ్వలేదనీ, ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియాను సంప్రతించాలని సమాధానమిచ్చారు. వాళ్లకు, ఆరోగ్య మంత్రికీ పదే పదే ఉత్తరాలు రాసిన తర్వాత చివరకు వాళ్లు 2012, ఏప్రిల్ 8న... ఏ ఆహారపదార్థం, ఏ పానీయం మీదా పేరుకు ముందు లేదా వెనక... ఓఆర్ఎస్ అనే అక్షరాలను వాడకూడదని ఆదేశాలు జారీ అయ్యాయి. కానీ కంపెనీల ఒత్తిడి మేరకు ఆ ఆదేశాన్ని ఉపసంహరించుకుని, 'ఇది ఓఆర్ఎస్ కాదు' అనే సూచనను ముద్రించి విక్రయించుకోవచ్చని తిరిగి ఆదేశాలను సరిదిద్దడం జరిగింది. దాంతో 2022లో కోర్టులో పిల్ వేశాను. ఆ తర్వాత 2024, ఫిబ్రవరి 24న, ఏ కంపెనీ అయినా డిస్‌క్లెయిమర్‌తో పాటు ఓఆర్ఎస్ అని ముద్రించి ఉత్పత్తులను విక్రయించుకోవచ్చనే ఆదేశాలొచ్చాయి. ఈ పరిస్థితి నన్నెంతో బాధపెట్టింది. దాంతో నా ఆవేదనను వ్యక్తం చేస్తూ భావోద్వేగపూరితమైన వీడియోను విడుదల చేశాను. దానికి మంచి స్పందన వచ్చింది. చివరకు ఈ ఏడాది జూన్‌లో మళ్లీ ఆరోగ్య మంత్రికి ఉత్తరం రాసి, ప్రధానికి ఒక కాపీ పంపించాను. ఈసారి వీడియో క్లిప్పింగ్స్, ఉదంతాలకు సంబంధించిన అన్ని రకాల రుజువులను కూడా జత చేశాను. అయితే ఆ ఉత్తరమే వాళ్లను కదిలించిందో, నా భావోద్వేగ వీడియో ఆలోచింపచేసిందో తెలియదు కానీ, అక్టోబరు 15న మునుపటి ఆదేశాలను రద్దు చేస్తూ... ఎలాంటి పదార్థం, పానీయం ప్యాక్‌ల మీద ఓఆర్ఎస్‌ల అక్షరాలను ముద్రించడానికి వీల్లేదంటూ ఆదేశాలు వచ్చేశాయి. ఈ పోరాటంలో నేను ఎన్నో బెదిరింపులు, అవహేళనలను ఎదుర్కొన్నాను. కానీ కుటుంబసభ్యులు, సాటి వైద్యులు, యువత, మీడియా ప్రతినిధుల ప్రోత్సాహంతో పట్టుదలగా పోరాడి, అంతిమంగా విజయం సాధించగలిగాను."

• గోగుమళ్ల కవిత

చిత్రజ్యోతి
★ SINCE 1965 ★

పంచాయతీ సెక్రటరీ



వింటేజ్ కపుల్ శివాజీ, లయ మరోసారి కలసి నటిస్తున్న చిత్రం నిర్మాణదశలో ఉంది. ఈటీవీ విన్‌తో కలసి శివాజీ నిర్మిస్తున్న ఈ చిత్రంలో ఆయన పంచాయతీ సెక్రటరీ శ్రీరామ్‌గా నటిస్తున్నారు. దీపావళి పండగ సందర్భంగా ఈ చిత్రం నుంచి శివాజీ లుక్ విడుదల చేశారు. తన కుటుంబంతో కలసి దీపావళి పండగ సెలబ్రేట్ చేసుకోవడానికి పటాసులు తీసుకెళుతున్న లుక్ అది. అన్యాయాన్ని సహించని వ్యక్తిగా, నిజాయతీపరుడిగా శివాజీ ఇందులో నటిస్తున్నారు. భార్యాబిడ్డలే అతని ప్రపంచం, వాళ్ల కోసం ప్రాణాలు ఇవ్వడానికైనా వెనుకాడని వ్యక్తి పాత్రలో శివాజీ అభినయం ఆసక్తికరంగా ఉంటుందని దర్శకుడు సుధీర్ శ్రీరామ్ చెప్పారు. చిత్రం టైటిల్, ఇతర విశేషాలు త్వరలో వెల్లడిస్తామన్నారు. అలీ, ధనరాజ్, ప్రిన్స్, జబర్దస్త్ ఇమ్మాన్యుయేల్ తదితరులు ఈ చిత్రంలో నటిస్తున్నారు.

వంద శాతం హిట్ కొడతాం

సుధీర్ బాబు



సుధీర్ బాబు ప్రధాన పాత్రధారునిగా దర్శక ద్వయం వెంకటేశ్ కల్యాణ్, అభిషేక్ జైస్వాల్ తెరకెక్కిస్తోన్న చిత్రం 'జటాధర'. ఈ సినిమా ద్వారా బాలీవుడ్ నటి సోనాక్షి సిన్హా తెలుగు తెరకు పరిచయం అవుతున్నారు. జీ స్టూడియోస్, ప్రేరణ ఆరోరా సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఇప్పటికే మేకర్స్ రిలీజ్ చేసిన టీజర్‌కు మంచి స్పందన లభిస్తోంది. తాజాగా ప్రిన్స్ మహేశ్‌బాబు సోషల్ మీడియా వేదికగా ట్రైలర్ రిలీజ్ చేశారు. ట్రైలర్‌లో భూత పిశాచాలు, శాపగ్రస్త ఆలయాలు, ఆధ్యాత్మిక యుద్ధాలను కళ్లు తిప్పుకోలేని విధంగా చూపించారు. సుధీర్ బాబు నేలపై ఉన్న రక్తం తాగుతూ తపస్సులోకి వెళ్లే సన్నివేశం ఒళ్లు జలదరింపజేస్తుంది. భయానక సన్నివేశాలతో పాటు భారతీయ పురాణ వైభవాన్ని కూడా అద్భుతంగా తెరకెక్కించారు. అనంతరం నిర్వహించిన వేడుకలో హీరో సుధీర్ బాబు మాట్లాడుతూ 'ఈ సినిమాలో అద్భుతమైన కథ ఉంది. అంతకు మించిన భావోద్వేగాలుంటాయి. ధన పిశాచి పాత్రలో సోనాక్షి సిన్హా అదరగొట్టారు. ప్రేక్షకుల డబ్బులకు విలువ ఇచ్చినప్పుడు సినిమా వంద శాతం విజయం సాధిస్తుంది. 'జటాధర' కూడా వంద శాతం హిట్ కొడుతుంది. నవంబరు 7న కుటుంబ సభ్యులందర్నీ సినిమాకు తీసుకెళ్లండి' అని అన్నారు. నటి శిల్పా శిరోద్కర్ మాట్లాడుతూ 'చాలా రోజుల తర్వాత 'జటాధర'తో తెలుగులో నటించడం చాలా ఆనందంగా ఉంది' అని అన్నారు.

సందేశాత్మకం

జాతీయ అవార్డు గ్రహీత నరసింహ నంది దర్శకత్వం వహిస్తున్న చిత్రం 'ప్రభుత్వ సారాయి దుకాణం'. డైవ నరేశ్ గౌడ, పరిగి స్రవంతి మల్లిక్ నిర్మిస్తున్నారు. చిత్రబృందం ఇటీవలే టీజర్ విడుదల కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా నిర్మాతలు మాట్లాడుతూ 'మా సినిమా ప్రచార చిత్రాలకు చక్కని స్పందన వచ్చింది. కథానుసారం తెలంగాణ యాసలో కొన్ని పాత్రలు పలికిన సంభాషణలను కొందరు విమర్శించారు, కానీ సినిమా ఎవరినీ కించపరిచేలా ఉండదు. సందేశాత్మకంగా ఉంటుంది' అని చెప్పారు. త్వరలో ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నామని దర్శకుడు తెలిపారు.



విజయం సాధించాం

సిద్ధు జొన్నలగడ్డ



"తెలుసు కదా' సినిమా చేయాలని అనుకున్నప్పుడు నా మనసులో ఒక భయం ఉండేది. ఆ భయం యాక్టర్‌గా కాదు రైటర్‌గా. ప్రతీ సన్నివేశంలో పంచులు లేకుండా ప్రేక్షకుల్ని మెప్పించగలమా అనే సందేహం ఉండేది. ఈ రోజు ఆ భయం పోయింది. థియేటర్ల ఎదుట హౌస్‌ఫుల్ బోర్డులు చూస్తుంటే మేము విజయం సాధించామనే ఆనందం కలిగింది. సినిమాకు అన్ని చోట్ల నుంచి అద్భుతమైన స్పందన వస్తోంది. ఆదరించిన ప్రేక్షకులకు కృతజ్ఞతలు' అని అన్నారు హీరో సిద్ధు జొన్నలగడ్డ. ఆయన కథానాయకుడిగా నీరజ కోన తెరకెక్కించిన చిత్రం 'తెలుసు కదా'. రాశీ ఖన్నా, శ్రీనిధి శెట్టి హీరోయిన్లు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బేనర్‌పై టీజీ విశ్వప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మించారు. ఈ సినిమా శుక్రవారం విడుదలైంది. ఈ సందర్భంగా చిత్రబృందం ప్రెస్ మీట్ నిర్వహించింది. చిత్ర దర్శకురాలు నీరజ కోన మాట్లాడుతూ 'సినిమాకు వస్తున్న స్పందనను చూస్తుంటే చాలా ఎమోషనల్‌గా ఉంది. చిత్ర కథలో మేము కనెక్ట్ అయిన పాయింట్‌తో ప్రేక్షకులు కూడా అంతే అద్భుతంగా కనెక్ట్ అయ్యారు. మా నిర్మాతలు విశ్వ గారు, కృతి గారు, హీరో సిద్ధు, హీరోయిన్లు రాశీ ఖన్నా, శ్రీనిధి శెట్టి, చిత్ర బృందం మొత్తానికి కృతజ్ఞతలు' అని అన్నారు. నటుడు వైవా హర్ష మాట్లాడుతూ 'మా చిత్రాన్ని విజయవంతం చేసిన ప్రేక్షకులకు కృతజ్ఞతలు' అని చెప్పారు.



అనుబంధాలను ఆవిష్కరించే చిత్రం

'నేను నటించే సినిమాలు చాలా బావుంటాయి అనే ఇమేజ్‌ను ప్రేక్షకుల దగ్గర తెచ్చుకోవాలనేదే నా ప్రయత్నం. అది 'కె-ర్యాంప్' చిత్రంతో పూర్తిగా నెరవేరుతుందనే నమ్మకం ఉంది. కుటుంబ అనుబంధాలను తెరపై గొప్పగా ఆవిష్కరించే చిత్రమిది' అని కిరణ్ అబ్బవరం అన్నారు. ఆయన కథానాయకుడిగా జైన్స్ నాని దర్శకత్వం వహించిన చిత్రం 'కె-ర్యాంప్'. రాజేశ్ దండా, శివ బొమ్మక్ నిర్మించారు. నేడు ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకొస్తోంది. ఈ సందర్భంగా శుక్రవారం చిత్రబృందం మీడియాతో ముచ్చటించింది. జైన్స్ నాని మాట్లాడుతూ 'మా సినిమాపై ప్రేక్షకుల్లో ఇప్పటికే ప్రచార చిత్రాలతో మంచి ఆసక్తి ఏర్పడింది. ఈ సినిమాలో డైలాగ్స్ ప్రేక్షకులకు బాగా నచ్చాయి. వాటిని ప్రేక్షకులు చెబుతుంటే చాలా సంతోషంగా అనిపించింది. ప్రథమార్ధంలో ప్రేమకథ, ద్వితీయార్ధంలో కుటుంబ అనుబంధాలు, భావోద్వేగాలు ప్రేక్షకులను అమితంగా ఆకట్టుకుంటాయి' అని చెప్పారు.





రిలయన్స్ లాభం రూ.18,165 కోట్లు

అన్ని విభాగాల్లోనూ బలమైన వృద్ధి ● 1,000 నగరాలకు క్విక్ కామర్స్

న్యూఢిల్లీ: ప్రస్తుత ఆర్థిక సంవత్సరం జూలై-సెప్టెంబరు త్రైమాసికం (క్యూ2)లో కార్పొరేట్ దిగ్గజం రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (ఆర్ఐఎల్) కన్సాలిడేటెడ్ నికర లాభం 9.6% పెరిగి రూ.18,165 కోట్లకు చేరింది. గత ఏడాది ఇదే కాలంలో లాభం రూ.16,563 కోట్లుగా ఉంది. సమీక్షా కాలంలో మొత్తం రెవెన్యూ 9.9 శాతం పెరుగుదలతో రూ.2,83,548 కోట్లుగా నమోదైంది. రిటైల్, టెలికాం వ్యాపారాలు బలమైన వృద్ధిని నమోదు చేయడంతో పాటు కంపెనీకి అత్యంత కీలకమైన ఆయిల్, కెమికల్ రంగాలు రికవరీ సాధించడం ఈ వృద్ధికి ప్రధానంగా దోహదపడినట్టు ఆర్ఐఎల్ తెలిపింది. అయితే ఇన్వెంటరీ నష్టాలు మొత్తం ఆదాయాలను ప్రభావితం చేశాయని, జూన్ త్రైమాసికానికి ప్రకటించిన రూ.26,994 కోట్లతో పోల్చితే లాభం 33% తగ్గిందని వివరించింది. టెలికాం విభాగంలో కొత్త కస్టమర్ల జోడింపు, ఒక్కో వినియోగదారునిపై పుంజుకున్న ఆదాయం, వైర్‌లెస్ బ్రాడ్‌బ్యాండ్ సర్వీసులు ప్రపంచంలోనే అతిపెద్ద సేవగా మారడం.. టెలికాం సర్వీసుల విభాగంలో ఆదాయం 13% పెరగడానికి దోహదపడ్డాయి. ఈ ఏడాది జూన్ 30 నాటికి కంపెనీ రుణ భారం రూ.3.38 లక్షల కోట్లుండగా సెప్టెంబరు 30వ తేదీ నాటికి రూ.3.48 లక్షల కోట్లకు పెరిగింది.



"ఓ2సీ, జియో, రిటైల్ వ్యాపార విభాగాలు అందించిన వాటాతో రెండో త్రైమాసికంలో రిలయన్స్ అద్భుతమైన పనితీరు ప్రదర్శించింది. డిజిటల్ సర్వీసుల వ్యాపారం కొత్త చందాదారులను చేర్చుకుంటూ పాజిటివ్ ధోరణిని ముందుకు నడిపిస్తోంది. ఇటీవల ప్రకటించిన జీఎస్‌టీ సంస్కరణలు వినియోగ వృద్ధికి ఊతంగా నిలిచాయి. ఇవన్నీ కలిసి మా ఆదాయం, ఎబిటా శక్తివంతంగా ఉండేందుకు దోహదపడుతున్నాయి."

- ముకేశ్ అంబానీ, చైర్మన్, ఆర్ఐఎల్

ఆయిల్ వ్యాపారాల్లో వృద్ధి

జామ్‌నగర్‌లోని రెండు రిఫైనరీలు, పెట్రో కెమికల్ ప్లాంట్లు మెరుగైన పనితీరు ప్రదర్శిస్తున్నాయి. క్యూ2లో స్థూల లాభం (ఎబిటా) 21% వృద్ధితో రూ.15,008 కోట్లకు చేరింది. త్రైమాసిక రిఫైనింగ్ సామర్థ్యం 2.08 కోట్ల టన్నులుగా ఉంది. ఒక త్రైమాసికంలో అత్యధిక సామర్థ్యం ఇదే. అయితే క్రూడాయిల్ ధరలు భారీగా తగ్గడం వల్ల నిల్వ చేసిన ఇన్వెంటరీ విలువ గణనీయంగా పడిపోయింది. ఫలితంగా ఇన్వెంటరీ నష్టం రెట్టింపై రూ.8,421 కోట్లకు చేరింది.

రూ.10,000 కోట్లకు ఆర్‌సీపీఎల్ ఆదాయం!

రిలయన్స్ గ్రూప్‌నకు చెందిన వినియోగ వస్తువుల విభాగం రిలయన్స్ కన్స్యూమర్ ప్రోడక్ట్స్ (ఆర్‌సీపీఎల్) స్థూల ఆదాయం ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ప్రథమార్థంలో రూ.9,850 కోట్లకు చేరింది. డిసెంబరు త్రైమాసికంలో ఈ విభాగం ఆదాయం రూ.5,400 కోట్లుందని కంపెనీ సీఎఫ్ఓ వి.శ్రీకాంత్ అన్నారు.

జియో ప్లాట్‌ఫామ్స్ లాభం 13% అప్

టెలికాం, డిజిటల్ వ్యాపారాల అనుబంధ విభాగం జియో ప్లాట్‌ఫామ్స్ లాభం క్యూ2లో 13% పెరిగి రూ.7,379 కోట్లకు చేరింది. ఈ వ్యాపారానికి కీలకమైన నాలుగు విభాగాల్లోనూ.. డేటా మినిట్ వినియోగం, డేటా వినియోగం, ఒక్కో వినియోగదారునిపై సగటు ఆదాయం (ఆర్పు), మొత్తం చందాదారుల సంఖ్యలో వృద్ధి నమోదైంది. క్యూ1తో పోల్చితే క్యూ2లో ఆర్పు రూ.208.8 నుంచి రూ.211.4కి పెరిగింది. వైర్‌లెస్ బ్రాడ్‌బ్యాండ్ సర్వీస్ జియో ఎయిర్ ఫైబర్ చందాదారుల సంఖ్య 95 లక్షలకి చేరింది. ప్రపంచంలో ఏ ఇతర ఆపరేటర్ల చందాదారుల కన్నా ఇది అధికం. కాగా రిలయన్స్ రిటైల్ వెంచర్స్ లిమిటెడ్ లాభం వార్షిక ప్రాతిపదికన 22% వృద్ధితో రూ.3,457 కోట్లకు చేరింది. మీడియా, ఎంటర్‌టైన్‌మెంట్ విభాగంలోని జియో స్టార్ రూ.7,232 కోట్ల ఆదాయంపై రూ.1,322 కోట్ల నికరలాభం ప్రకటించింది.

క్విక్ కామర్స్ జోరు

రిలయన్స్ క్విక్ హైపర్-లోకల్ కామర్స్ 1,000 నగరాలకు విస్తరించగా.. 5,000 పిన్‌కోడ్ ప్రాంతాలకు కార్యకలాపాలు విస్తరించాయి. ఈ విభాగంలో పోటీదారులందరినీ పక్కకు నెట్టి రిలయన్స్ అగ్రస్థానంలో నిలిచింది. 10 నగరాల్లో ఆర్డర్ చేసిన 30 నిమిషాల్లోగా డెలివరీ ఇస్తామన్న హామీతో ఈ క్విక్ హైపర్ లోకల్ డెలివరీలను ఎలక్ట్రానిక్స్, విడిభాగాలకు కూడా విస్తరించారు. కాగా జియోమార్ట్ 58 లక్షల మంది కొత్త కస్టమర్లను చేర్చుకుంది.

2027 మార్చి నాటికి రూ.3,232 కోట్ల పెట్టుబడులు

హైదరాబాద్ ప్లాంట్ ఉత్పత్తి సామర్థ్యం పెంపు

తోషిబా ఎనర్జీ సిస్టమ్స్

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): జపాన్ కేంద్రంగా ఉన్న తోషిబా ఎనర్జీ సిస్టమ్స్ అండ్ సొల్యూషన్స్ కార్పొరేషన్ (టీఈఎస్ఎస్‌సీ) భారీ ఎత్తున విస్తరణ చేపడుతోంది. ఇందులో భాగంగా 2026-27 ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి రూ.3,232 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు వెల్లడించింది. ఈ పెట్టుబడులతో 2030 నాటికి జపాన్‌లోని హమకవసాకి, భారత్‌లోని హైదరాబాద్ ప్లాంట్ల విద్యుత్ సరఫరా, పంపిణీ పరికరాల ఉత్పత్తి సామర్థ్యం 2023-24 ఆర్థిక సంవత్సరంతో పోల్చితే రెండింతలు పెరగనుందని తోషిబా వెల్లడించింది. అంతర్జాతీయంగా పెరుగుతున్న వ్యాపార అవకాశాలను దృష్టిలో ఉంచుకుని ఈ పెట్టుబడులు పెడుతున్నట్లు టీఈఎస్ఎస్‌సీ తెలిపింది. మరోవైపు భారత్‌తో పాటు చుట్టుపక్కల దేశాల్లోని విద్యుత్ సరఫరా, పంపిణీ వ్యాపారం కోసం హైదరాబాద్‌లో తోషిబా ట్రాన్స్‌మిషన్ అండ్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ (టీటీడీఐ) పేరుతో ప్రత్యేక యూనిట్‌ను టీఈఎస్ఎస్‌సీ నిర్వహిస్తోంది.

ఫారం గేటు అమ్మకం ధరలు (నెక్ 100 గుడ్లు)



18వ తేదీ			
హైదరాబాద్	530	విజయవాడ	560
వరంగల్	532	గోదావరి	550
చిత్తూరు	573	విశాఖపట్నం	545
		దజను గుడ్లు రూ. 72	

ఫామ్‌గేట్ ధర — వెన్‌కాబ్ బ్రాయిలర్ చికెన్



హైదరాబాద్	110	విజయవాడ	124
వరంగల్	110	గుంటూరు	121
కరీంనగర్	110	ఒంగోలు	121
మహబూబ్‌నగర్	110	చిత్తూరు	107
కర్నూలు	110	నెల్లూరు	112
విశాఖపట్నం	129	అనంతపురం	112
గోదావరి	124		



బంగారం ధరలు (10 గ్రాములకు రూ.లలో)

	24 క్యారెట్లు	22 క్యారెట్లు	కేజీ వెండి
హైదరాబాద్	1,32,770 ▲	1,21,700 ▲	2,03,000 ▼
విజయవాడ	1,33,000 ▲	1,27,000 ▲	1,73,150 ▼
విశాఖపట్నం	1,33,410 ▲	1,18,650 ▲	2,03,000 ▼
రాజమండ్రి	1,33,760 ▲	1,21,700 ▲	1,89,000 ▼
ప్రొద్దుటూరు	1,32,500 ▲	1,21,900 ▲	1,81,000 ▲
ముంబై	1,29,584 ▲	1,18,699 ▲	1,69,230 ▲

బీ న్యూలో దీపావళి ఆఫర్లు



హైదరాబాద్: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో 150కి పైగా స్టోర్లను నిర్వహిస్తున్న బీ న్యూ మొబైల్స్ అండ్ ఎలక్ట్రానిక్స్ దీపావళి సందర్భంగా ప్రత్యేక ఆఫర్లను ప్రకటించింది. ప్రతి పండగకు వినియోగదారులకు మరింత ఆనందాన్ని పంచాలన్న లక్ష్యంతో ఈ ప్రత్యేక ఆఫర్లను తీసుకువచ్చినట్లు సంస్థ సీఎండీ వైడీ బాలాజీ చౌదరి, సీఈఓ వై సాయి నిఖిలేష్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వై సాయి నితేష్ తెలిపారు. దీపావళి ప్రత్యేక ఆఫర్లలో భాగంగా మొబైల్, స్మార్ట్ టీవీని కేవలం రూ.14,911కు, మొబైల్‌తో పాటు కూలర్‌ను రూ.12,911కు అందించనున్నట్లు తెలిపారు. టీవీ కొనుగోలుపై రూ.10,000 వరకు ఇన్‌స్టంట్ క్యాష్‌బ్యాక్, బజాజ్ కార్డ్‌తో రూ.5,000 వరకు క్యాష్‌బ్యాక్, ఎస్‌బీఐ కార్డ్‌పై 10 శాతం ఇన్‌స్టంట్ క్యాష్‌బ్యాక్, యాక్సెసరీస్‌పై 85% వరకు డిస్కౌంట్‌ను అందిస్తున్నట్లు చెప్పారు.

- అమెరికా సంస్థ సివికా ఇంక్‌తో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింతగా విస్తరించినట్లు బయోకాన్ లిమిటెడ్ ప్రకటించింది. అమెరికాలోని రోగులకు నాణ్యమైన, అందుబాటు ధరల్లో గ్లార్‌జైన్ ఇన్సులిన్‌ను అందుబాటులో ఉంచాలన్న ఆలోచనతో అనుబంధ సంస్థ బయోకాన్ బయోలాజిక్స్ లిమిటెడ్ (బీబీఎల్).. సివికాతో తన భాగస్వామ్యాన్ని విస్తరించిందని తెలిపింది.
- అర్థ ఇండియా వెంచర్స్.. రూ.500 కోట్లతో అర్థ వెంచర్ ఫండ్ (ఏవీఎఫ్)-2ను ప్రారంభించినట్లు ప్రకటించింది. ఇందులో భాగంగా తొలి దశలో ఇప్పటికే రూ.250 కోట్లు సేకరించినట్లు వెల్లడించింది. ఏవీఎఫ్-2.. ప్రీమియం కంజంప్షన్, ఫిన్‌టెక్ ఇన్‌ఫ్రా, అప్లైడ్ ఏఐ, డీప్ టెక్ వంటి 4 థీమ్‌లతో కూడిన 36 సీడ్ స్టేజ్ స్టార్టప్స్‌లో పెట్టుబడులు పెట్టనుంది.

మేఘా ఇంజనీరింగ్‌కు కువైట్ నుంచి భారీ ఆర్డర్

ఆర్డర్ విలువ రూ.1,986 కోట్లు

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): హైదరాబాద్ కేంద్రంగా ఉన్న మేఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ (ఎంఈఐఎల్)కు మరో భారీ ఆర్డర్ లభించింది. కువైట్ ఆయిల్ కంపెనీ (కేఓసీ) నుంచి 22.55 కోట్ల డాలర్ల (సుమారు రూ.1,986 కోట్లు) ఆర్డర్‌ను దక్కించుకున్నట్లు వెల్లడించింది. ఆర్డర్‌లో భాగంగా కువైట్ పశ్చిమ ప్రాంతంలోని చమురు క్షేత్రాల వద్ద గ్యాస్ స్వీటెనింగ్, సల్ఫర్ రికవరీ యూనిట్ (ఎస్‌జీఎస్ఎఫ్) ఏర్పాటు చేయాల్సి ఉంటుందని ఎంఈఐఎల్ తెలిపింది. బిల్డ్-ఓన్-ఆపరేట్ (బీఓఓ) పద్ధతిలో ఈ ఆర్డర్ దక్కించుకున్నట్లు పేర్కొంది. ఈ ప్రాజెక్టును 790 రోజుల్లో పూర్తి చేసి, ఐదేళ్ల పాటు నిర్వహణ, సంరక్షణ చేపట్టాల్సి ఉంటుందని ఎంఈఐఎల్ డైరెక్టర్ పి.దొరయ్య తెలిపారు. కాగా ఈ ఆర్డర్ ద్వారా పశ్చిమాసియాలోని చమురు, గ్యాస్ రంగంలో తన వ్యాపారాన్ని ఎంఈఐఎల్ మరింత పటిష్ఠ పరుచుకున్నట్టయింది. ఎంఈఐఎల్ ఇప్పటికే రాజస్థాన్, మంగోలియాలోని రిఫైనరీల కోసం ఇలాంటి ప్రాజెక్టులను నిర్మిస్తోంది.

యూకో బ్యాంక్‌లాభం రూ.620 కోట్లు



హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): ప్రభుత్వ రంగంలోని యూకో బ్యాంక్.. సెప్టెంబరుతో ముగిసిన ద్వితీయ త్రైమాసికంలో రూ.620 కోట్ల నికర లాభాన్ని ప్రకటించింది. గత ఏడాది ఇదే కాలంతో పోల్చితే లాభం 2.82 శాతం వృద్ధి చెందింది. సమీక్షా త్రైమాసికంలో బ్యాంక్ మొత్తం వ్యాపారం 13.23 శాతం వృద్ధితో రూ.4,73,704 కోట్ల నుంచి రూ.5,36,398 కోట్లకు పెరిగిందని యూకో బ్యాంక్ ఎండీ, సీఈఓ అశ్వనీ కుమార్ తెలిపారు. మొత్తం డిపాజిట్లు కూడా 10.85 శాతం పెరిగి రూ.2,75,777 కోట్ల నుంచి రూ.3,05,697 కోట్లకు చేరుకున్నాయి. కాగా నికర వడ్డీ ఆదాయం (ఎన్ఐఐ) రూ.2,533 కోట్లు, నికర వడ్డీ మార్జిన్ 3.08 శాతంగా ఉన్నట్లు బ్యాంక్ పేర్కొంది. మరోవైపు స్థూల మొండి బకాయిలు (ఎన్‌పీఏ) 3.18 శాతం నుంచి 2.56 శాతానికి, నికర ఎన్‌పీఏలు 0.73 శాతం నుంచి 0.43 శాతానికి తగ్గినట్లు తెలిపింది. ప్రొవిజన్ కవరేజీ నిష్పత్తి 96.99 శాతంగా ఉందని పేర్కొంది.

దివాలీ ధమాకా!

- ఏడాది గరిష్ఠానికి నిఫ్టీ
- 25,700 ఎగువకు సూచీ

సెన్సెక్స్ 485 పాయింట్లు అప్

ముంబై: భారత స్టాక్ మార్కెట్ దీపావళికి ముందే పండగ చేసుకుంటోంది. ప్రామాణిక ఈక్విటీ సూచీలు వరుసగా మూడో రోజూ ర్యాలీ తీశాయి. బ్యాంకింగ్ దిగ్గజాలు, రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లలో కొనుగోళ్లతో పాటు దేశీయ, విదేశీ సంస్థాగత పెట్టుబడుల దన్నుతో సెన్సెక్స్ శుక్రవారం ఒక దశలో 704.58 పాయింట్లు ఎగబాకి 84,172.24 వద్ద ఇంట్రాడే గరిష్ఠాన్ని నమోదు చేసింది. చివరికి 484.53 పాయింట్ల లాభంతో 83,952.19 వద్ద స్థిరపడింది. ఈ జూన్ 27 తర్వాత సూచీకిదే గరిష్ఠ ముగింపు స్థాయి. ఇక నిఫ్టీ 124.55 పాయింట్ల వృద్ధితో సరికొత్త ఏడాది గరిష్ఠ స్థాయి 25,709.85 వద్ద ముగిసింది. బీఎస్ఈ నమోదిత కంపెనీల మొత్తం మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.466.92 లక్షల కోట్లు (5.31 లక్షల కోట్ల డాలర్లు)గా నమోదైంది.

మిడ్‌వెస్ట్ ఐపీఓ బంపర్ హిట్: తెలంగాణకు చెందిన గ్రానైట్ కంపెనీ మిడ్‌వెస్ట్ లిమిటెడ్ రూ.451 కోట్ల ఐపీఓకు భారీ స్పందన లభించింది. శుక్రవారంతో ముగిసిన ఈ పబ్లిక్ ఇష్యూ ఏకంగా 87.89 రెట్ల స్పందన లభించింది. ఎన్ఎస్ఈ డేటా ప్రకారం.. ఐపీఓలో భాగంగా కంపెనీ 31,17,460 (31.17 లక్షల) షేర్లను విక్రయానికి పెట్టగా.. ఇన్వెస్టర్ల నుంచి ఏకంగా 27,39,83,178 (27.40 కోట్లు) షేర్ల కొనుగోలుకు బిడ్లు దాఖలయ్యాయి. సంస్థాగతేతర ఇన్వెస్టర్ల కోసం కేటాయించిన షేర్లకు ఏకంగా 168.07 రెట్ల సబ్‌స్క్రిప్షన్ లభించగా.. అర్హులైన సంస్థాగత కొనుగోలుదారుల (క్యూఐబీ) నుంచి 139.87 రెట్ల బిడ్లు వచ్చాయి. రిటైల్ పెట్టుబడిదారుల నుంచి 24.26 రెట్ల బిడ్లు లభించాయి.

స్పోర్ట్స్

ఆ ఇద్దరి ఆట చూడాలని..

ఆస్ట్రేలియాలో రో-కో క్రేజ్



హాట్‌కేకుల్లా టిక్కెట్ల అమ్మకాలు

జోరుగా టీమిండియా ప్రాక్టీస్

పెర్త్: భారత క్రికెట్ వెటరన్ స్టార్ ప్లేయర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలకిదే చివరి ఆస్ట్రేలియా పర్యటనగా అంతా భావిస్తున్నారు. ఈనేపథ్యంలో 19 నుంచి టీమిండియా ఆడే మూడు వన్డేల సిరీస్‌పై అక్కడి ఫ్యాన్స్ అమితాసక్తిని చూపిస్తున్నారు. ఇద్దరు దిగ్గజ ఆటగాళ్ల బ్యాటింగ్ నైపుణ్యాలను ప్రత్యక్షంగా తిలకించాలనే ఉద్దేశంతో టిక్కెట్ల కోసం పోటీపడుతున్నారు. దీంతో ఇప్పటికే ఈ సిరీస్‌కు సంబంధించి లక్షా 75 వేల టిక్కెట్లు అమ్ముడుపోయినట్టు సమాచారం. మరోవైపు ఈ మూడు వన్డేల సిరీస్ కోసం జరిగిన ఫొటో సెషన్‌లో ఆసీస్ నుంచి హెడ్, స్టార్క్ భారత్ నుంచి ధ్రువ్ జురెల్, నితీశ్ కుమార్ పాల్గొన్నారు. ఇక రెండో రోజు శుక్రవారం కూడా భారత ఆటగాళ్లు నెట్స్‌లో చెమటోడ్చారు. ప్రాక్టీస్‌లో భాగంగా వారంతా ఫీల్డింగ్ డ్రిల్స్‌పై దృష్టి సారించారు. రన్నింగ్‌తో పాటు క్యాచ్‌లను సాధన చేశారు. ఇదిలావుండగా.. జట్టులో అపార అనుభవజ్ఞులైన విరాట్, రోహిత్ ఉండడం కొత్త కెప్టెన్ గిల్‌కు ఎంతగానో ఉపయోగపడుతుందని స్పిన్నర్ అక్షర్ పటేల్ అభిప్రాయపడ్డాడు. వారి సూచనలు, సలహాలతో తను నాయకత్వంలో మరింతగా రాటుదేలుతాడని ఆశించాడు. అలాగే డ్రెస్సింగ్ రూమ్‌లో యువ ఆటగాళ్లు కూడా వారి నుంచి చాలా నేర్చుకోవచ్చని తెలిపాడు.



వాళ్లు వరల్డ్‌కప్ ఆడతారు: హెడ్

వన్డే ఫార్మాట్‌లో రోహిత్, కోహ్లీ అద్భుత ఆటగాళ్లని ఆసీస్ ఓపెనర్ ట్రావిస్ హెడ్ కొనియాడాడు. ఈ ఇద్దరిలో విరాట్ అత్యుత్తమమైతే.. రోహిత్ కూడా అతడికి సమీపంలోనే ఉన్నట్టు చెప్పాడు. 'ఓపెనర్‌గా రోహిత్ తనదైన ముద్ర వేశాడు. అయితే ఆ ఇద్దరూ ఏదో ఒక దశలో ఆట నుంచి తప్పుకోవాల్సిందే. కానీ 2027 వన్డే వరల్డ్‌కప్ ఆడాలనే ప్రయత్నంలో వారున్నారు. నేను కూడా ఆ ఇద్దరు మెగా టోర్నీలో ఆడతారనే ఆశిస్తున్నా' అని హెడ్ తెలిపాడు.

గ్రీన్ స్థానంలో లబుషేన్



భారత్‌తో వన్డే సిరీస్‌కు ఆస్ట్రేలియా జట్టులో లబుషేన్‌కు చోటు కల్పించారు. ఆల్‌రౌండర్ కామెరూన్ గ్రీన్ గాయపడడంతో అతడికి బదులు లబుషేన్‌ను తీసుకున్నారు. భారత్-ఆసీస్ నడుమ మూడు వన్డేల సిరీస్‌లోని తొలి మ్యాచ్ ఆదివారం ఇక్కడ జరగనుంది.

పాయింట్ల వెల్లువ.. పట్నా విజయ గీతిక

న్యూఢిల్లీ: పట్నా పైరేట్స్-బెంగాల్ వారియర్స్ జట్ల నడుమ శుక్రవారం జరిగిన ప్రొ.కబడ్డీ లీగ్ మ్యాచ్‌లో పాయింట్లు వెల్లువెత్తాయి. ఇరు జట్లు కలిపి 100 పాయింట్లు స్కోరు చేశాయి. కానీ..నువ్వా, నేనా అనేలా సాగిన పోరులో చివరకు పట్నా 51-49తో బెంగాల్‌పై విజయం సాధించింది. ఈ సీజన్‌లో ఇప్పటివరకు అత్యధిక పాయింట్లు నమోదైన మ్యాచ్ ఇదే కావడం విశేషం. పట్నా రైడర్ అయాన్, బెంగాల్ రైడర్ దేవంక్ చెరో 25 పాయింట్లకుపైగా చేశారు. మరో మ్యాచ్‌లో దబాంగ్ ఢిల్లీ 37-31తో తమిళ్ తలైవాస్‌ను ఓడించింది.

సుల్తాన్ కప్ ఫైనల్లో భారత్

జోహార్ బ్రహ్రు (మలేషియా): సుల్తాన్ ఆఫ్ జోహార్ కప్ జూనియర్ పురుషుల హాకీ టోర్నమెంట్‌లో భారత్ ఎనిమిదో సారి ఫైనల్ చేరి రికార్డు సృష్టించింది. శుక్రవారం జరిగిన గ్రూప్ దశ ఆఖరి మ్యాచ్‌లో భారత్ 2-1తో ఆతిథ్య మలేసియాను ఓడించి ఫైనల్ బెర్త్ ఖాయం చేసుకుంది. భారత్ తరఫున గుర్‌జోత్ సింగ్ (22వ నిమిషం), సౌరభ్ ఆనంద్ (48వ ని.)లో గోల్స్ చేయగా, మలేషియా నుంచి నవీనీష్ (43వ ని.) గోల్ కొట్టాడు. శనివారం జరిగే ఫైనల్లో ఆస్ట్రేలియాతో భారత్ అమీతుమీ తేల్చుకోనుంది.

సెమీస్‌లో సాత్విక్ జోడీ

డెన్మార్క్ ఓపెన్‌లో లక్ష్యసేన్ పరాజయం

ఒడెన్స్: డెన్మార్క్ ఓపెన్ సూపర్ 750 బ్యాడ్మింటన్ టోర్నీలో భారత జంట సాత్విక్ సాయిరాజ్/చిరాగ్ షెట్టి సెమీఫైనల్లో అడుగుపెట్టింది. శుక్రవారం ఉత్కంఠగా జరిగిన క్వార్టర్‌ఫైనల్లో ఆరో సీడ్ సాత్విక్/చిరాగ్ ద్వయం 21-15, 18-21, 21-16తో అన్‌సీడెడ్ ఇండోనేసియా జోడీ మహ్మద్ రియాన్/రహమత్ హిదాయత్‌పై నెగ్గింది. పురుషుల సింగిల్స్‌లో భారత షట్లర్ లక్ష్యసేన్ పోరాటం క్వార్టర్‌ఫైనల్‌కే పరిమితమైంది. లక్ష్యసేన్ 9-21, 14-21తో ఏడో సీడ్ అలెక్స్ లానీర్ (ఫ్రాన్స్) చేతిలో ఓడాడు.

లాంగ్‌జంప్‌లో అనురాగ్ కొత్త రికార్డు

వరంగల్ స్పోర్ట్స్ (ఆంధ్రజ్యోతి): జాతీయ ఓపెన్ అండర్-23 అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌లో సీవీ అనురాగ్ (కేరళ- 8.06మీ.) స్వర్ణం సాధించడంతో పాటు తన పాత రికార్డు (7.87 మీ)ను తిరగరాశాడు. పురుషుల 400 మీటర్ల రేసులో తరుణ్‌దీప్ సింగ్ (పోలీస్ స్పోర్ట్స్), 1500 మీటర్లలో ప్రభ్‌జోత్ సింగ్ (పంజాబ్), 110 మీటర్ల హర్డిల్స్‌లో క్రిషిక్ (ఐఓసీఎల్), డిస్కస్ త్రోలో ఉజ్వల్ (జేఎస్‌డబ్ల్యూ), షాట్‌పుట్‌లో అతుల్ (రిలయన్స్), హైజంప్‌లో శివ్ భగవాన్, పురుషుల 20 కిలో మీటర్ల రేస్ వాక్‌లో సచిన్ (ఉత్తరాఖండ్), మహిళల్లో మహిమా చౌధురి, మహిళల 400 మీటర్ల పరుగులో ఆయుషి (ఉత్తరప్రదేశ్), పోల్‌వాల్ట్‌లో కార్తిక (తమిళనాడు) బంగారు పతకాలు దక్కించుకున్నారు.

17 ఏళ్ల తర్వాత..

మహిళల సింగిల్స్‌లో భారత్‌కు పతకం

సెమీస్ చేరికతో తన్వీకి కాంస్యం ఖరారు



వరల్డ్ జూనియర్ బ్యాడ్మింటన్

గువాహటి: బీడబ్ల్యూఎఫ్ ప్రపంచ జూనియర్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్స్‌లో తన్వీ శర్మ సెమీఫైనల్‌కు దూసుకెళ్లింది. తద్వారా కనీసం కాంస్య పతకాన్ని ఖరారు చేసుకుంది. దాంతో ఈ చాంపియన్‌షిప్స్‌లో 17 ఏళ్ల తర్వాత పతకం సాధించిన భారత మహిళా షట్లర్‌గా తన్వీ రికార్డు నెలకొల్పింది. ఈ టోర్నీలో చివరిసారిగా 2008లో సైనా నెహ్వాల్ స్వర్ణ పతకం నెగ్గిది. ఇక.. శుక్రవారం జరిగిన బాలికల సింగిల్స్ క్వార్టర్ ఫైనల్లో తన్వీ శర్మ తొలి గేమ్ కోల్పోయినా వెనుకంజ వేయలేదు. పట్టువదలని పోరాటంతో 13-15, 15-9, 15-10తో సాకి మట్సుమోటో (జపాన్)పై నెగ్గింది. సెమీఫైనల్లో లి సి యా (చైనా)తో తన్వీ అమీతుమీ తేల్చుకోనుంది. అయితే మరో క్వార్టర్ ఫైనల్లో ఎనిమిదో సీడ్ ఉన్నతి హుడా 12-15, 13-15తో రెండో సీడ్ అన్యపత్ (థాయ్‌లాండ్) చేతిలో ఓటమి చవిచూసింది. బాలుర సింగిల్స్ రౌండ్-8 పోరులో జ్ఞాన దత్తు 11-15, 13-15తో మూడో సీడ్ యాంగ్ మింగ్ (చైనా) చేతిలో పోరాడి ఓడాడు. మిక్స్‌డ్ డబుల్స్‌లో భవ్య/విశాఖ టోపో 9-15, 7-15 హంగ్ బింగ్/చౌ యున్ (తైపీ) చేతిలో క్వార్టర్‌ఫైనల్ పరాజయంతో టోర్నమెంట్ నుంచి నిష్క్రమించారు.

నేటి మ్యాచ్ — మ.3 నుంచి స్టార్ నెట్‌వర్క్‌లో

న్యూజిలాండ్ x పాకిస్తాన్

సఫారీల దూకుడు

- వరుసగా నాలుగో విజయం
- చిత్తుగా ఓడిన శ్రీలంక
- మహిళల వన్డే వరల్డ్‌కప్



సంక్షిప్త స్కోర్లు

శ్రీలంక: 20 ఓవర్లలో 105/7 (విష్మి 34; ఎంలబా 3/30, క్లాస్ 2/18).

దక్షిణాఫ్రికా: 14.5 ఓవర్లలో వికెట్ నష్టపోకుండా 125 (వోల్వార్ట్ 60 నాటౌట్, బ్రిట్స్ 55 నాటౌట్).

కొలంబో: తమ ఆరంభ మ్యాచ్‌లో ఘోర పరాభవం తర్వాత దక్షిణాఫ్రికా మహిళల జట్టు అదరగొడుతోంది. శుక్రవారం శ్రీలంకతో జరిగిన వన్డేలో డక్‌వర్త్ లూయిస్ పద్ధతిన సఫారీలు పది వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించారు. మహిళల వన్డే వరల్డ్‌కప్‌లో వారికిది వరుసగా నాలుగో గెలుపు కాగా, పట్టికలో ఈ జట్టు 8 పాయింట్లతో రెండో స్థానంలో నిలిచింది. ఇక తమ ఛేదనను ఓపెనర్లు వోల్వార్ట్ (60 నాటౌట్), బ్రిట్స్ (55 నాటౌట్) ఇద్దరే ముగించడం విశేషం. అయితే దాదాపు ఐదు గంటల పాటు వర్షంతో ఆగిన ఈ మ్యాచ్‌ను చివరకు 20 ఓవర్లకు కుదించారు. దీంతో నిర్ణీత ఓవర్లలో శ్రీలంక 7 వికెట్లను కోల్పోయి 105 పరుగులు సాధించింది. ఓపెనర్ విష్మి (34) టాప్ స్కోరర్. స్పిన్నర్ ఎంలబాకు మూడు, పేసర్ క్లాస్‌కు రెండు వికెట్లు దక్కాయి. లంక 12 ఓవర్లలో 46/2 స్కోరుతో ఉన్న సమయంలో భారీ వర్షంతో బ్రేక్ ఏర్పడింది. ఆ తర్వాత మిగిలిన 8 ఓవర్లలో వేగంగా ఆడి 59 పరుగులు చేసి ఐదు వికెట్లను కోల్పోయింది. అనంతరం సఫారీలకు 121 పరుగుల టార్గెట్‌ను నిర్దేశించగా, 14.5 ఓవర్లలో వికెట్ కోల్పోకుండా 125 పరుగులు చేసి గెలిచింది. ఓపెనర్లు వోల్వార్ట్, బ్రిట్స్ లంక బౌలర్లను సునాయాసంగా ఎదుర్కొంటూ లక్ష్యం వైపు కదిలారు. చక్కటి సమన్వయంతో ఆడిన ఈ జోడీ 13వ ఓవర్‌లో చెరో రెండు ఫోర్లు బాదడంతో 18 పరుగులు వచ్చాయి. అలాగే 41 బంతుల్లో వోల్వార్ట్ హాఫ్ సెంచరీ చేయగా.. చివర్లో 4,6తో మ్యాచ్‌ను ముగించిన బ్రిట్స్ సైతం 42 బంతుల్లో 55 పరుగులతో అజేయంగా నిలిచింది.

శతక్కొట్టిన తన్మయ్

హైదరాబాద్ 400/7 ● ఢిల్లీతో రంజీట్రోఫీ

హైదరాబాద్: ఓపెనర్ తన్మయ్ అగర్వాల్ (137) శతకంతో చెలరేగడంతో ఢిల్లీతో రంజీ మ్యాచ్‌లో హైదరాబాద్ మొదటి ఇన్నింగ్స్‌లో ఏడు వికెట్లకు 400 పరుగులు చేసింది. ఓవర్‌నైట్ 77/1 స్కోరుతో శుక్రవారం, తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన ఆతిథ్య జట్టులో తన్మయ్ శతకంతోపాటు, అనికేత్ రెడ్డి (87), వరుణ్ గౌడ్ (57) అర్ధ శతకాలు సాధించారు. మూడోరోజు ఆఖరికి రాహుల్ రాదేష్ (41 బ్యాటింగ్) క్రీజులో ఉన్నాడు. కెప్టెన్ తిలక్ వర్మ డకౌటయ్యాడు. కెప్టెన్ ఆయుష్ బదోని (5/69) ఐదు వికెట్లతో కెరీర్‌లో అత్యుత్తమ బౌలింగ్ ప్రదర్శన చేశాడు. ఢిల్లీ మొదటి ఇన్నింగ్స్ స్కోరుకు హైదరాబాద్ 129 పరుగుల దూరంలో ఉంది. పర్యాటక జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 529/4 స్కోరుతో డిక్లేర్ చేసిన సంగతి తెలిసిందే.

షూటింగ్‌లో జొరావర్‌కు కాంస్యం

ఏథెన్స్: జొరావర్ సింగ్ సంధు ఐఎస్ఎస్ఎఫ్ షూటింగ్ ప్రపంచ చాంపియన్‌షిప్ ట్రాప్ఈవెంట్‌లో కాంస్యం సాధించాడు. 48 ఏళ్ల జొరావర్ ఫైనల్లో 31 పాయింట్లతో మూడోస్థానంలో నిలిచాడు. జాసిప్ గ్లాస్నోవిక్ (క్రొయేషియా)కు స్వర్ణం, ఆండ్రెస్ గార్సియా (స్పెయిన్)కు రజతం దక్కాయి.

కాలింగ్‌వుడ్ కనిపించుటలేదు



లండన్: అవును..ఇంగ్లండ్ మాజీ కెప్టెన్, ప్రస్తుత ఆ దేశ జట్టు సహాయ కోచ్ పాల్ కాలింగ్‌వుడ్ కనిపించడంలేదు. గత మే నుంచి అతడు మిస్సవడం ఇంగ్లండ్ క్రికెట్ వర్గాల్లో చర్చనీయాంశమైంది. 2005 యాషెస్ సిరీస్ గెలిచిన ఇంగ్లండ్ జట్టు సభ్యులు ఇటీవల ఇక్కడ సమావేశమయ్యారు. ముఖ్యమైన ఈ భేటీకి కూడా కాలింగ్‌వుడ్ హాజరు కాలేదు. హామిల్టన్‌లో న్యూజిలాండ్‌తో జరిగిన మూడో టెస్ట్ సందర్భంగా చివరిసారి కాలింగ్‌వుడ్ కనిపించాడు. వ్యక్తిగత కారణమని చెప్పి ఆ టెస్ట్ మ్యాచ్ సందర్భంగా జట్టును వీడిన పాల్ జాడ అప్పటినుంచి కానరాలేదు. భారత్‌తో ఇటీవల జరిగిన ఐదు టెస్టుల సిరీస్‌కూ అతడు హాజరు కాలేదు. అయితే కాలింగ్‌వుడ్ గతంలో పలు సెక్స్ కుంభ కోణాలు, పన్ను ఎగవేత ఆరోపణలు ఎదుర్కొన్నాడు. అంతేకాదు ఓ సంస్థలో పెట్టుబడిపెట్టి భారీగా నష్టపోయాడట. వీటన్నింటికీ, పాల్ కనిపించకపోవడానికి లింకు ఉందన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.

నేడు సింగరేణి కార్మికులకు దీపావళి బోనస్

» ఒక్కో కార్మికుడి ఖాతాలో రూ.1.03 లక్షలు జమ

హైదరాబాద్, కొత్తగూడెం, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): సింగరేణి కార్మికులకు ఆ సంస్థ దీపావళి బోనస్ ప్రకటించింది. పనితీరు ఆధారిత రివార్డు (పీఎల్ఆర్) పథకం కింద అర్హత కలిగిన కార్మికులకు రూ.1.03 లక్షల చొప్పున బోనస్ చెల్లించేందుకు సింగరేణి యాజమాన్యం నిర్ణయించింది. డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క ఆదేశాలతో శనివారం కార్మికుల ఖాతాల్లో ఆ మొత్తాన్ని జమ చేయనున్నట్లు సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ తెలిపారు. 2024-25 సంవత్సరానికి సంబంధించి ఉపరితల గనుల్లో కనీసం 240 రోజులు, భూగర్భ గనుల్లో 190 రోజులు పనిచేసిన కార్మికులకు రూ. 1.03 లక్షల బోనస్‌ను అందించనున్నారు. అంతకంటే తక్కువ పనిదినాలు పూర్తిచేసిన వారికి నిష్పత్తి ప్రకారం బోనస్‌ను చెల్లిస్తారు. అందుకోసం సింగరేణిలో పనిచేస్తున్న సుమారు 39,500 మంది కార్మికులకు గాను రూ.400 కోట్లను సంస్థ కేటాయించింది. కనీసం 30 మస్టర్లు పూర్తి చేసిన కార్మికులను బోనస్ పొందడానికి అర్హులుగా పరిగణిస్తుండగా.. హింసాత్మక ప్రవర్తన, కంపెనీ ఆస్తిని ధ్వంసం చేయడం వంటి కారణాలతో సర్వీస్ నుంచి తొలగించిన ఉద్యోగులు అనర్హులని ఉత్తర్వుల్లో పేర్కొంది. సింగరేణి కార్మికులకు దీపావళి బోనస్‌ను ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వానికి, సీఎం, డిప్యూటీ సీఎంకు కార్మికుల పక్షాన సింగరేణి సీఎండీ కృతజ్ఞతలు తెలిపారు.

బీజేపీ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడి రాజీనామా

» పంతం నెగ్గించుకున్న ఎంపీ కొండా

హైదరాబాద్/వికారాబాద్, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): వికారాబాద్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు కొప్పు రాజశేఖర్‌రెడ్డి తన పదవికి రాజీనామా చేశారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్‌రావు, ఆయన రాజీనామాను ఆమోదించారు. వికారాబాద్ జిల్లా పార్టీ కన్వీనర్‌గా కరణం ప్రహ్లాదరావును నియమించారు. ఈ నియామకం తక్షణం అమల్లోకి వస్తుందని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్. గౌతంరావు తెలిపారు. కాగా, తన లోక్‌సభ నియోజకవర్గంలోని వికారాబాద్, రంగారెడ్డి రూరల్ జిల్లా పార్టీ అధ్యక్షుల వైఖరిపై చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ వచ్చారు. పార్టీ కార్యక్రమాలను సమన్వయం చేయాల్సిన జిల్లా అధ్యక్షులు, తనకు అసలు సమాచారం కూడా ఇవ్వడంలేదని వాపోయారు. ఆ ఇద్దరు జిల్లా అధ్యక్షుల వైఖరిని ఎండగడుతూ ఆయన, రాష్ట్ర పార్టీ నాయకత్వం దృష్టికి పలుమార్లు తీసుకువెళ్లారు. పార్టీ నాయకులు తనతో ఫుట్‌బాల్ ఆడుకుంటున్నారని అసహనం వ్యక్తం చేశారు. పార్టీ రాష్ట్ర కార్యాలయంలో సంస్థాగత ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ తివారీకి ఫుట్‌బాల్ ఇచ్చి తన అసంతృప్తిని వినూత్నరీతిలో వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి రాజీనామా చేసినట్లు కమలం నేతలు పేర్కొంటున్నారు. పార్టీ కార్యక్రమాల సమన్వయ లోపంపై మరోసారి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలని రంగారెడ్డి రూరల్ అధ్యక్షుడు రాంభూపాల్‌గౌడ్‌ను బీజేపీ పెద్దలు హెచ్చరించినట్లు సమాచారం.

వాట్సాప్ ద్వారా ప్రయాణికుల సమస్యల పరిష్కారం

» శంషాబాద్ విమానాశ్రయంలో ప్రయోగాత్మకంగా అమలు

శంషాబాద్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): విమాన ప్రయాణికులకు ఎదురయ్యే సమస్యలను వాట్సాప్ ద్వారా పరిష్కరించేందుకు శంషాబాద్ విమానాశ్రయ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రయాణికులకు అవసరమైన సమాచారం అందించేందుకు దేశంలోనే తొలిసారిగా వాట్సాప్ నంబరును అందుబాటులోకి తెస్తున్నారు. ప్రస్తుతం దీని పనితీరును ప్రయోగాత్మకంగా పరిశీలిస్తున్నారు. ప్రయాణికులు తమ ప్రయాణాలకు సంబంధించిన ఏదైనా సమాచారం కోసం విమానయాన సంస్థ లేదా విమానాశ్రయం అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించినపుడు కొన్ని సందర్భాలలో వాటిలో సరియైన సమాచారం ఉండదు. ఇలాంటి వారు వాట్సాప్ ద్వారా పూర్తి సమాచారం తెలుసుకోవచ్చు. విమానాశ్రయానికి బయలు దేరిన ప్రయాణికులు ఒక్కోసారి ట్రాఫిక్‌లో ఇరుక్కుపోవచ్చు లేదా వాహనంలో ఏదైనా సమస్య వచ్చినా వాట్సాప్ ద్వారా చెక్ ఇన్ సమయాన్ని కొద్దిసేపు పొడిగించుకునే వెసులుబాటును కల్పించనున్నారు.

అశ్లీల వీడియోలు చూపి ముగ్గురు చిన్నారులపై అత్యాచారం!

» పొరుగింటి వ్యక్తి ఘాతుకం..

» బ్లాక్‌మెయిల్ చేస్తూ మరో బాలికపై యువకుడి అఘాయిత్యం

హైదరాబాద్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): అశ్లీల వీడియోలు చూపి ముగ్గురు చిన్నారులపై పొరుగింట్లో ఉండే దుర్మార్గుడే అఘాయిత్యానికి ఒడిగట్టాడు. బాధిత బాలికల్లో ఇద్దరు అక్కాచెల్లెలున్నారు. హైదరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఈ ఘటన చోటు చేసుకుంది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు పోక్సో కేసు నమోదు చేశారు. ఇద్దరు అక్కాచెల్లెలు (10, 9), మరో బాలిక(9) స్థానిక స్కూల్‌లో చదువుతున్నారు. ఇటీవల వారు తరగతి గదిలో పిల్లలు ఎలా ప్రవర్తించాలనే విషయంపై అవగాహన కల్పిస్తుండగా.. ఓ విద్యార్థిని ఒక టీచర్.. దీంతో తల్లిదండ్రు లను స్కూలుకు పిలిపించి తెలియజేశారు. దీంతో తల్లిదండ్రులు పిల్లలను నిలదీసి అడగ్గా.. జరిగిన ఘోరాన్ని వివరించారు. ఆగస్టులో స్కూల్ సెలవుల్లో ఇంటి ముందు ఆడుకుంటుండగా పొరుగున ఉండే ఇర్ఫాన్ (36) తమ ముగ్గుర్ని ఇంట్లోకి పిలిచి ఫోన్ అశ్లీల చిత్రాలు చూపించాడని.. ఆపై అసభ్యంగా ప్రవర్తించాడని తెలిపారు. ఇలా పలుమార్లు జరిగిందని.. ఈ విషయాన్ని ఎవరికైనా చెబితే చంపేస్తానని బెదిరించాడని ఏడుస్తూ చెప్పారు. దీంతో తల్లిదండ్రులు పోలీసులను ఆశ్రయించారు. మరో ఘటనలో.. బాలికపై అత్యాచారం చేసి వేధింపులకు గురిచేస్తున్న యువకుడిపై హైదరాబాద్ పోలీసులు కేసు నమోదు చేశారు. స్థానికంగా నివసించే ఓ మహిళ భర్తతో విభేదించి 15 ఏళ్ల కూతురితో కలిసి ఉంటోంది. అయితే తరచూ ఓ యువకుడు ఇంటికి వచ్చి, కూతురితో మాట్లాడిపోతున్నాడని తల్లికి పొరుగు వారు చెప్పారు. దీంతో ఆమెను తల్లి నిలదీసింది. ఏడాది క్రితం ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో రియాజ్ అనే వ్యక్తి బెదిరించి తనపై అత్యాచారం చేశాడని, అప్పుడు తీసిన ఫొటోలు అందరికీ పంపుతానని బెదిరిస్తూ పలుమార్లు అఘాయిత్యానికి పాల్పడ్డాడని వివరించింది. దీనిపై బాధితురాలి తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది.

క్యాబినెట్ సమావేశంలో.. రాద్ధాంతం జరిగిందని నిరూపించగలవా?

» హరీశ్‌రావుకు సీతక్క సవాల్



హైదరాబాద్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : "నా తల్లిదండ్రులు సమ్మక్క, సమ్మయ్యలపై ప్రమాణం చేసి చెబుతున్నా. గురువారం జరిగిన రాష్ట్ర మంత్రి వర్గ సమావేశంలో ఎలాంటి రాద్ధాంతమూ జరగలేదు. సమావేశం ఆహ్లాదకర ప్రజల సమస్యలపైన తప్ప ఇంక దేని పైనా చర్చ జరగలేదు. మంత్రివర్గ సమావేశంలో రాద్ధాంతం జరిగిందంటున్న హరీశ్‌రావు.. దాన్ని నిరూపించగలరా?" అంటూ మంత్రి సీతక్క సవాల్ విసిరారు. ఓల్డ్ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో శుక్రవారంనాడు సీతక్క మీడియాతో మాట్లాడుతూ.. జరిగిన విషయాలు జరిగినట్లు చెబుతూ హరీశ్‌రావు తన స్థాయిని దిగజార్చుకుంటున్నారు. నిన్న వ్యక్తిగతంగా సీఎం రేవంత్‌రెడ్డితో మాట్లాడినప్పుడు కూడా ఇతర మంత్రులపై చర్చ చేయలేదన్నారు. అబద్ధాలకు అరదుగుల సాక్ష్యం హరీశ్‌రావు అని విమర్శించారు. కేసీఆర్ హయాంలో మంత్రివర్గ సమావేశాలు తూతూమంత్రంగా జరిగేవన్నారు. కేసీఆర్ కూతురు కవిత.. హరీశ్‌రావుపై అనేక ఆరోపణలు చేశారని, వాటికి ఆయన సమాధానం చెప్పాలన్నారు. రాష్ట్రంలో గన్ కల్చర్‌ను తీసుకువచ్చింది.. నడిరోడ్డుపైన ఆడ్డకత్తెరను నరికించింది బీఆర్‌ఎస్ పార్టీనేనని ఆరోపించారు. "బీఆర్‌ఎస్ హయాంలో ఇబ్రహీంపట్నంలో రియల్ ఎస్టేట్ గొడవల్లో తుపాకులతో కాల్చిన ఘటన మరిచిపోయారా. హరీశ్‌రావు సొంత నియోజకవర్గం సిద్దిపేట కేంద్రంలో సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయ ఆవరణలో తుపాకీతో కాల్పులు జరిపి రూ.42 లక్షలు ఎత్తుకుపోయారు" అని గుర్తుచేశారు. కేసీఆర్ హయాంలో మంత్రులంతా వంగలంలో చిలుకలేనని, వారికి మాట్లాడే స్వేచ్ఛ లేదన్నారు.

నేడు తెలంగాణ బీసీ బంద్

(మొదటి పేజీ తరువాయి)



బీసీ రిజర్వేషన్ బంద్ కోసం దిల్‌సుఖ్‌నగర్‌లో సన్నాహక ర్యాలీ నిర్వహిస్తున్న ఎంపీ ఆర్. కృష్ణయ్య తదితరులు

నడపాలని ఆర్టీసీ సంఘాలు నిర్ణయించాయి. కాగా, బీసీల బంద్‌కు అధికార కాంగ్రెస్ పూర్తి మద్దతునిస్తున్నట్లు ప్రకటించింది. బీసీలకు రిజర్వేషన్ల విషయంలో వెనకడుగు వేసేది లేదని పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ ఓ ప్రకటనలో తెలిపారు. కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలంతా బంద్‌లో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. బీఆర్‌ఎస్ కూడా బంద్‌కు తమ సంపూర్ణ మద్దతు ఇస్తుందని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రకటించారు. అలాగే బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు కూడా బంద్‌కు మద్దతు ఉంటుందని తెలిపారు.

కేంద్ర ప్రభుత్వానికి సెగ తగలాలి..

రిజర్వేషన్ల కోసం నిర్వహిస్తున్న బీసీ బంద్ సెగ కేంద్ర ప్రభుత్వానికి తగలాలని బీసీ జేఏసీ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య అన్నారు. షైన్లు, బార్ అండ్ రెస్టారెంట్లు స్వచ్ఛందంగా మూసివేసి వ్యాపారులు బంద్‌కు సహకరించాలని కోరారు. ఆస్పత్రులు, మెడికల్ షాపులు మినహాయించి అన్ని వ్యాపార, వాణిజ్య సంస్థలు, దుకాణాలు, విద్యా సంస్థలు మూసి వేసి బంద్‌లో పాల్గొనాలన్నారు. రాష్ట్ర బంద్ సందర్భంగా ముందస్తు అరెస్టులు ఉండవని, పోలీసులు పూర్తిగా సహకరించాలని కోరారు. శుక్రవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో బీసీ జేఏసీ వైస్ చైర్మన్ వీజీఆర్ నారగోని, మీడియా కో-ఆర్డినేటర్ గుజ్జ కృష్ణల సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆర్.కృష్ణయ్య మాట్లాడారు. శనివారం తెల్లవారుజామున 4 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు బంద్ కొనసాగుతుందన్నారు. అంతకుముందు బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో దిల్‌సుఖ్‌నగర్ చౌరస్తా నుంచి ముసారాంబాగ్ చౌరస్తా వరకు నిర్వహించిన విద్యార్థుల ర్యాలీకి ఆర్.కృష్ణయ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 42 శాతం బీసీ రిజర్వేషన్ల అమలు కోసం సుప్రీంకోర్టులో వేసిన స్పెషల్ లీవ్ పిటిషన్‌ను కొట్టివేయడం తీవ్ర అభ్యంతరకరమన్నారు. సుప్రీంకోర్టు ఎప్పటికీ శిలాశాసనమా? సుప్రీంకోర్టు దేశాన్ని పరిపాలిస్తుందా? అని ప్రశ్నించారు. 'జనాభా ప్రాతిపదిక రిజర్వేషన్లు మా హక్కు' అని అన్నారు. కాగా, బీసీ బంద్‌కు మద్దతుగా ఆటో యూనియన్ జేఏసీ నాయకులు శుక్రవారం ఆటో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని ఆర్.కృష్ణయ్య జెండా ఊపి ప్రారంభించారు.

సకల జనులు మద్దతుగా నిలవాలి..

బీసీ రిజర్వేషన్ల న్యాయమైన వాటా కోసం తలపెట్టిన తెలంగాణ బీసీ బంద్‌ను విజయవంతం చేయాలని జేఏసీ వర్కింగ్ చైర్మన్ జాజుల శ్రీనివాస్‌గౌడ్ బీసీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బంద్‌కు సకల జనులు మద్దతుగా నిలవాలని కోరారు. బీసీ శ్రేణులన్నీ రాజకీయ పార్టీలను, సామాజిక ఉద్యమ ప్రగతిశీల శక్తులను సమన్వయం చేసుకొని శాంతియుతంగా ప్రజాస్వామ్యబద్ధంగా బంద్‌ను విజయవంతం చేయాలన్నారు. బంద్ రోజు రాష్ట్ర ప్రజలు తమ ప్రయాణాలను వాయిదా వేసుకోవాలని కోరారు. రాష్ట్ర బంద్‌ను విజయవంతం చేయడం ద్వారా ఢిల్లీ పాలకుల దిమ్మ తిరగాలన్నారు. కాగా, రాష్ట్ర బంద్‌కు జర్నలిస్టులు బాసటగా నిలవాలని బీసీ జేఏసీ కో చైర్మన్ దాసు సురేశ్ పిలుపునిచ్చారు. రాష్ట్రంలో జరిగే బీసీ ఉద్యమం అంటుకుంటిది, ఈ ఉద్యమానికి బీసీ జర్నలిస్టులు వారి కలాన్ని, గళాన్ని ఆయుధాలుగా అందించాలని కోరారు. మీడియా సంస్థలు మూల స్తంభాలు బీసీలేనన్నారు. బీసీల ఆత్మగౌరవ పోరాటానికి చిహ్నంగా బంద్‌కు అండగా నిలిచి విజయవంతం చేయాలని మీడియా సంస్థలకు విజ్ఞప్తి చేశారు. బీసీ జేఏసీ బంద్‌కు తెలంగాణ జాగృతి మద్దతుగా నిలుస్తుందని ఆ సంస్థ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. బంద్‌కు మద్దతివ్వాలని బీసీ ఆర్.కృష్ణయ్య కోరిన నేపథ్యంలో ఆమె స్పందించారు. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఖైరతాబాద్ చౌరస్తాలో మానవహారం నిర్వహిస్తామన్నారు.

సీపీఎం ఛలో రాజ్‌భవన్ ఉద్రిక్తం..

స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్ల చట్టబద్ధతకు కేంద్ర ప్రభుత్వానికి గవర్నర్ సిఫారసు చేయాలంటూ సీపీఎం ఆధ్వర్యంలో చేపట్టిన ఛలో రాజ్‌భవన్ ఉద్రిక్తతకు దారితీసింది. రాజ్‌భవన్ కు పెద్దసంఖ్యలో చేరుకొని ముట్టడించేందుకు ప్రయత్నించిన నేతలను పోలీసులు అరెస్టు చేశారు. అనంతరం కొంతమంది నేతలను అనుమతించడంతో రాజ్‌భవన్‌లో వినతిపత్రం అందజేశారు.

బంద్‌లో పాల్గొననున్న టీపీసీసీ చీఫ్, మంత్రులు, ఎమ్మెల్యేలు

బీసీ బంద్‌లో టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్, మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులూ పాల్గొననున్నారు. అంబర్‌పేటలోని ప్రధాన రహదారిలో జరిగే బంద్‌లో మహేశ్‌కుమార్‌గౌడ్, ఎమ్మెల్సీ దానం నాగేందర్, సీనియర్ నేత వి. హన్మంతరావు పాల్గొంటారు. సికింద్రాబాద్‌లోని రేతిఫైల్ బస్‌స్టాండ్ వద్ద బంద్‌లో మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్సీ శ్రీగణేశ్ పాల్గొంటారు. ఇమ్లీబన్ బస్ స్టేషన్ వద్ద మంత్రి వాకిటి శ్రీహరి, ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్ పాల్గొంటారు.

శాంతియుతంగా నిర్వహించాలి: డీజీపీ

బీసీ సంఘాలు తలపెట్టిన రాష్ట్ర బంద్‌ను శాంతియుతంగా నిర్వహించాలని డీజీపీ శివధర్‌రెడ్డి సూచించారు. బంద్ పేరుతో ఎవరైనా అవాంఛనీయ సంఘటనలకు, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు.

తెలంగాణ ఉద్యమం తరహాలో బీసీ ఉద్యమం

స్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్లు సాధించే వరకు పోరాటం ఆగదని బీసీ సంఘాల నేతలు స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమం తరహాలోనే బీసీ ఉద్యమం చేపడతామని ప్రకటించారు. బీసీ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించే రాష్ట్ర బంద్‌కు సంఘీభావంగా శుక్రవారం బషీర్‌బాగ్‌లోని బాబూజగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద నుంచి లోయర్ ట్యాంక్‌బండ్‌లోని అంబేద్కర్ విగ్రహం వరకు సంఘీభావ ర్యాలీ నిర్వహించారు. దిల్‌సుఖ్‌నగర్‌లో బీసీ పొలిటికల్ ఫ్రంట్ చైర్మన్ బాలగోని బాలరాజ్‌గౌడ్, బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ చైర్మన్ వీరవరం మహాలాక్ష్మి విలేకరులతో మాట్లాడారు. బీసీ రిజర్వేషన్ల సాధన కోసం 24న చలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఇందిరాపార్కు వద్ద మహాధర్నా చేపడుతున్నట్లు తెలిపారు. బంద్ నేపథ్యంలో శనివారం నగరంలోని వివిధ వృత్తివిద్యా కళాశాలలు మూసివేయాలని ప్రైవేటు యాజమాన్యాలు నిర్ణయించాయి. శనివారం సెలవు ప్రకటించాయి. బీసీ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన బంద్‌కు ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘాలు, రాజకీయ పార్టీల తరఫున సంఘీభావం తెలుపుతున్నట్లు సీపీఐ ఏపీ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.



మీడియాతో మాట్లాడుతున్న భట్టి విక్రమార్క

బండి సంజయ్, కిషన్ రెడ్డి అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్తే మేమూ వస్తాం

» బీసీ రిజర్వేషన్లను బీజేపీ అడ్డుకుంటోంది

» పార్లమెంట్‌లో బిల్లు పెట్టకుండా జాప్యం

» నేటి బంద్‌లో అందరూ పాల్గొనాలి: భట్టి

ఖమ్మం, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్‌రెడ్డి, ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు బీసీ బిల్లు ఆమోదం కోసం ప్రధాని మోదీ, రాష్ట్రపతి వద్ద సమయం తీసుకోవాలని, వారి నాయకత్వంలోనే అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకువెళ్తే వచ్చేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. శుక్రవారం ఖమ్మంలో ఆయన మాట్లాడారు. బీజేపీకి వ్యతిరేకంగా శనివారం రాష్ట్రవ్యాప్తంగా జరిగే బీసీ బంద్‌లో అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. బీసీలకు స్థానిక సంస్థల్లో 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం చేసిన బిల్లును బీజేపీ అడ్డుకుంటోందని, పార్లమెంట్‌లో బిల్లు పెట్టకుండా ఆ పార్టీ జాప్యం చేస్తోందని భట్టి ఆరోపించారు. రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ పార్టీ, కాంగ్రెస్ పక్షాన దేశవ్యాప్తంగా ఉద్యమిస్తామన్నారు. బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం చట్టాన్ని చేసి కేంద్రానికి పంపితే.. పార్లమెంట్‌లో బిల్లు చేయకుండా బీజేపీ వ్యవహరించిన తీరుతో రిజర్వేషన్ల అమల్లో ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. పార్లమెంట్‌లో బిల్లు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రధాని, రాష్ట్రపతిని కలిసేందుకు వెళ్తే అపాయింట్‌మెంట్ ఇవ్వలేదన్నారు. ఇప్పటికైనా బీజేపీ నేతలు రిజర్వేషన్ బిల్లు ఆమోదం కోసం వారి ఆధ్వర్యంలో ప్రధాని మోదీని కలిసేందుకు ఢిల్లీ తీసుకెళ్తే వచ్చేందుకు తాము సిద్ధంగా ఉన్నామని చెప్పారు. 2018లో కేసీఆర్ ప్రభుత్వం స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు 50శాతం మించకుండా చట్టం చేసిందని, ఆ చట్టాన్ని తొలగిస్తూ ఆర్డినెన్సు ఇచ్చామని చెప్పారు. స్థానిక సంస్థలు, విద్యా ఉద్యోగాల్లో బీసీలకు రిజర్వేషన్లు పెంచుతూ రెండు బిల్లులు ఏకగ్రీవంగా ఆమోదించి గవర్నర్‌కు పంపామన్నారు. బీసీ రిజర్వేషన్ల కోసం ప్రత్యేక కమిషన్‌ను నియమించామని, అన్ని దశల్లో తగు చర్యలు తీసుకుని ప్రభుత్వం జాగ్రత్తలు పాటించిందని చెప్పారు. ప్రధాని, రాష్ట్రపతిని కలిసేందుకు అనేకసార్లు ప్రయత్నించినా అనుమతివ్వలేదన్నారు. హైకోర్టు, సుప్రీంకోర్టులో రిజర్వేషన్ బిల్లుపై అనుభవం కలిగిన అభిషేక్ సింఘ్వి, రవివర్మ లాంటి న్యాయవాదులను ప్రభుత్వం నియమించి కొట్లాడిందన్నారు. 42% రిజర్వేషన్ అమల్లో కాంగ్రెస్ ప్రభుత్వం, పార్టీకి చిత్తశుద్ధి ఉందన్నారు.కాగా సింగరేణి కార్మికులకు దీపావళి బోనస్‌గా 400 కోట్లు విడుదల చేశామని భట్టి వెల్లడించారు.





కానిస్టేబుల్ ప్రమోద్(ఫైల్) దాడి చేసిన రియాజ్

కానిస్టేబుల్‌ను పొడిచి చంపిన

పాత నేరస్థుడు

» నిజామాబాద్‌లో నడిరోడ్డుపై దారుణం

» బైక్ చోరీ కేసు నిందితుణ్ని అరెస్ట్ చేసి తీసుకెళ్తుండగా ఘటన

నిజామాబాద్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): బైక్ చోరీ కేసులో నిందితుణ్ని అరెస్టు చేసి తీసుకెళ్తున్న పోలీస్ కానిస్టేబుల్ను.. ఆ నిందితుడు నడిరోడ్డుపై పొడిచి పారిపోయాడు. నిజామాబాద్‌లోని నాలుగో టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వినాయక్ నగర్ ప్రాంతంలో శుక్రవారం రాత్రి ఈ దారుణ ఘటన చోటుచేసుకుంది. సీసీఎస్ ఎస్‌ఐ విట్టల్, కానిస్టేబుల్ ప్రమోద్.. బైక్ చోరీలకు పాల్పడుతున్న నగరానికి చెందిన రియాజ్ అనే పాత నేరగాణ్ని బైక్ చోరీ కేసులో పట్టుకున్నారు. ప్రమోద్ రియాజ్‌ను బైక్‌పై వెనుక కూర్చోబెట్టుకొని తీసుకెళ్తుండగా.. రియాజ్ వెనుక నుంచి ప్రమోద్ ఛాతీలో కత్తితో పొడిచాడు. కత్తి గాయంతో ప్రమోద్‌కు తీవ్ర రక్తస్రావం కావడంతో.. ఆ సమయంలో అటుగా వెళ్తున్న మోపాల్ ఎస్సై తన వాహనంలో ఆతణ్ని జిల్లా ఆస్పత్రికి తీసుకెళ్లారు. కానీ, మార్గమధ్యంలోనే అతడు మరణించాడు. కానిస్టేబుల్ ప్రమోద్‌పై కత్తితో దాడి చేసే సమయంలో అడ్డుపడిన ఎస్సైపై కూడా నిందితుడు దాడికి దిగాడు. దీంతో ఆయన చేతికి గాయం అయింది. దాడి అనంతరం తప్పించుకు పారిపోయిన రియాజ్ కోసం పోలీసులు ముమ్మరంగా గాలిస్తున్నారు. 2003 బ్యాచ్‌కు చెందిన కానిస్టేబుల్ ప్రమోద్.. ఇటీవల బదిలీలలో ట్రాఫిక్ విభాగం నుంచి సీసీఎస్‌కు వచ్చారు. ఆయనకు భార్య, ముగ్గురు కుమారులు ఉన్నారు. రియాజ్‌పై దొంగతనం, హత్య, చైన్ స్నాచింగ్ సహా పలు కేసులు పెండింగ్‌లో ఉన్నాయి.

26న రైతు నేస్తం పురస్కారాలు

హైదరాబాద్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): ముప్పవరపు ఫౌండేషన్, రైతునేస్తం మాసపత్రిక ఆధ్వర్యంలో.. 26వ తేదీన రైతునేస్తం పురస్కారాలు అందజేయనున్నట్లు రైతు నేస్తం ఎడిటర్ వై.వెంకటేశ్వరరావు తెలిపారు. స్వర్ణభారత్ ట్రస్ట్ ప్రాంగణంలో ఈనాడు అవార్డుల ప్రదానం ఉంటుంది. సందర్భంగా సేవలందిస్తున్న వారికి ప్రతి యేటా రైతునేస్తం పురస్కారాలు పంపిణీ చేస్తున్నామని, 21వ వార్షికోత్సవం సందర్భంగా స్వర్ణభారత్ ట్రస్ట్ ప్రాంగణంలో ఈనాడు అవార్డుల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు ముఖ్య అతిథిగా హాజరవుతున్నట్లు తెలిపారు. ఏపీకి చెందిన వ్యవసాయ శాస్త్రవేత్త కొసరాజు చంద్రశేఖరరావుకు జీవన సాఫల్య పురస్కారం, తెలంగాణకు చెందిన భూమి హక్కుల కార్యకర్త ఎం. సునీల్ కుమార్‌కు భూమిరత్న, ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర కౌశిక మొక్కల బొట్టు సీతావ్ జేఎస్‌ఎస్‌రాజు కృషిరత్న వివిధులు ప్రదానం చేయనున్నట్లు వెంకటేశ్వరరావు వెల్లడించారు.

కేసీఆర్ హయాంలో..

ఓటర్ల సమాచారం దుర్వినియోగం

(మొదటి పేజీ తరువాయి)

రాశారు. "ఓటరు కార్డు సమాచారాన్ని ఆధార్‌తో అనుసంధానిస్తామని, అందుకు మీ వద్ద ఉన్న ఓటరు గుర్తింపు కార్డుదారుల సమాచారాన్ని ఇవ్వాలని కేసీఆర్ ప్రభుత్వం గతంలో రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని కోరింది. అందుకు ఎన్నికల సంఘం అనుమతి ఇచ్చింది. ఎన్నికల సంఘం సర్వర్ల ద్వారానే ఈ ప్రక్రియను చేపట్టారు. కానీ, నిబంధనలకు విరుద్ధంగా ఐటీ శాఖ తన సర్వర్లను ఇందుకు ఉపయోగించింది. దాంతో, సమాచారం మొత్తం రాష్ట్ర ప్రభుత్వ గుప్పెట్లోకి వెళ్లిపోయింది. 2015 నుంచి జూలై 2021 వరకు ఎన్నికల సంఘం వద్ద ఉన్న రాష్ట్ర పౌరుల ఓటరు కార్డు సమాచారమంతా రాష్ట్ర ప్రభుత్వం వద్ద ఉంది. తర్వాత.. ఆ సమాచారాన్ని వినియోగించవద్దని ఎన్నికల సంఘం ఆదేశించింది. ఇచ్చిన అనుమతిని రద్దు చేసింది. అయినా, రాష్ట్ర ప్రభుత్వం దానిని తనవద్దే ఉంచుకుంది. సరికదా.. సీతాకోక సమాచారం ఇవ్వకుండా దానిని అక్రమంగా ఉపయోగించుకుంది. అంతేనా, వీలుంచు పద కానికి సంబంధించిన సాఫ్ట్‌వేర్ అప్లికేషన్‌ను రూపొందించడానికి ఆ సమాచారాన్ని ప్రైవేటు కంపెనీకు అప్పగించింది" అని ఆ లేఖలో పేర్కొంది. ఎన్నికల సంఘం తాజా లేఖ ద్వారా రాష్ట్రంలోని పౌరుల వ్యక్తిగత సమాచారమంతా దుర్వినియోగమవుతోందని, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో ఆ ఐటీ శాఖ సమాచార చౌర్యానికి పాల్పడుతోందని 'ఆంధ్రజ్యోతి' 2019 నవంబరు 1, 2 తేదీల్లో ప్రచురించిన ప్రత్యేక కథనాలు నిజమని తేలింది. ఎంతో భద్రంగా ఉంచాల్సిన ప్రజల సమాచారాన్ని అప్పట్లో ప్రభుత్వం నిబంధనలకు విరుద్ధంగా పోసిడెక్స్ అనే ప్రైవేటు కంపెనీకి అప్పగించింది, ఆ కంపెనీ అప్పట్లో మీసేవ కమిషనర్‌గా చేసిన గౌరవెల్లి వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులదేనని 'ఆంధ్రజ్యోతి' ఆధారాలతో సహా కుండబద్దలు కొట్టినా.. గత ప్రభుత్వం స్పందించలేదు. పైగా, 'ఆంధ్రజ్యోతి' అసత్య కథనాలు ప్రచురిస్తోందని, ప్రభుత్వంపై బురద చల్లుతోందని అప్పటి ఐటీ శాఖ మంత్రిగా ఉన్న కేటీఆర్ ఆరోపించారు. అయితే, తాజాగా ఎన్నికల సంఘం ప్రధానాధికారి సుదర్శన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలతో.. బీఆర్‌ఎస్ గత ప్రభుత్వం పాల్పడిన సమాచార చౌర్యం నిజానిజాలు వెలుగులోకి వచ్చాయి.

ఫ్యామిలీ.. ధమాకా



'పోసిడెక్స్' వెనుక ఐఏఎస్ కుమారుల వెంకటేశ్వర రావు

ఆ సంస్థలోని కీలకస్థానాల్లో ఆయన కుటుంబసభ్యులు

నవంబరు-2, 2019న 'పోసిడెక్స్' కంపెనీపై 'ఆంధ్రజ్యోతి' కథనం.

సమాచారమంతా 'పోసిడెక్స్' చేతుల్లోకి

ఓటరు గుర్తింపు కార్డులు జారీ చేయడానికి ఎన్నికల సంఘం పౌరుల నుంచి సేకరించే సమాచారమంతా కేంద్ర ఎన్నికల సంఘం సర్వర్లలో నిక్షిప్తమై ఉంటుంది. ప్రజల వ్యక్తిగత సమాచారం కావడంతో అది ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లకుండా, దుర్వినియోగం కాకుండా ప్రత్యేక భద్రతా చర్యలు తీసుకుంటారు. ఎన్నికల సంఘం నుంచి తీసుకున్న పౌరుల సమాచారంతోపాటు తాను సేకరించిన సమాచారాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత భద్రంగా ఉంచాల్సి ఉంది. కానీ, అప్పటి కేసీఆర్ ప్రభుత్వం దీనిని ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో పెట్టింది. దీని వర్క్ వేకప బాధ్యతలను హైదరాబాద్ కేంద్రంగా ఉన్న డేటా మైనింగ్, డేటా అనలిటిక్స్ కంపెనీ 'పోసిడెక్స్'కు అప్పగించింది. ఈ కంపెనీ గత ప్రభుత్వంలో ఐటీ శాఖలో కీలకంగా వ్యవహరించిన మీసేవ కమిషనర్ గౌరవెల్లి వెంకటేశ్వర్ కుటుంబ సభ్యులది. ఆయన తల్లి గౌరవెల్లి లీలాకుమారి, తమ్ముడు గౌరవెల్లి వేణుగోపాల్ ఈ కంపెనీ వ్యవస్థాపకులు ఉన్నారు. ఈ విషయాన్ని 'ఆంధ్రజ్యోతి' అప్పట్లో ఆధారాలతో సహా ప్రచురించింది. ప్రజల సమాచారాన్ని ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో పెట్టడంపై వరుస కథనాలు వెలువరించింది. వాటిని గత ప్రభుత్వం అవాస్తవ కథనాలు అంటూ కొట్టిపారేసింది. కానీ, తాజాగా కేంద్ర ఎన్నికల సంఘానికి రాష్ట్ర సీఈవో రాసిన లేఖలో కూడా 'పోసిడెక్స్' కంపెనీ గురించి ప్రత్యేకంగా ప్రస్తావించడం గమనార్హం. నిజానికి, అన్ని ప్రభుత్వ శాఖల సమాచారాన్ని గత ప్రభుత్వం టీఎస్ పేరుతో సేకరించింది. టీఎస్ సేకరించిన సమాచారంతోపాటు ఎన్నికల సంఘం నుంచి సేకరించిన ఓటరు సమాచారాన్ని పింఛనుదారుల వివరాలు రాబట్టడానికి కలిపింది. ఈ ప్రక్రియంతా ప్రైవేటు కంపెనీ పోసిడెక్స్ ఆధ్వర్యంలో జరిగింది. గతంలో 'ఆంధ్రజ్యోతి' చెప్పిన విషయాన్నే తాజాగా ఎన్నికల సంఘం చెప్పింది. 2018లో కేసీఆర్ ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి రావడం వెనక, ప్రజల వ్యక్తిగత సమాచారాన్ని దుర్వినియోగం చేయడం కూడా ఉందని అప్పట్లోనే తీవ్ర విమర్శలు వచ్చాయి. అందులో నిజం ఉందని తాజాగా ఈసీ ప్రకటనలో తెలుస్తోంది.

దండుపాళ్యం ముఠాలా రేవంత్ క్యాబినెట్

» కాంగ్రెస్ పాలనలో పెరిగిన గన్ కల్చర్

» రాష్ట్ర ప్రభుత్వ అక్రమాలపై కేంద్రంలోని బీజేపీ మౌనం వీడాలి: హరీశ్ రావు



హైదరాబాద్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): అక్రమాలు, ఆరాచకాలతో లక్షలాది కాంగ్రెస్ పార్టీ నేతలు దండుపాళ్యంలా రేవంత్ రెడ్డి మంత్రివర్గం.. దండుపాళ్యం ముఠా కంటే అధ్వానంగా వ్యవహరిస్తోందని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. ప్రజా సమస్యలను పక్కన పెట్టి కాంట్రాక్టులు, కమీషన్లు, వాటాలు, కబ్జాలు, మంత్రుల పంచాయితీలపై చర్చలే రాష్ట్ర క్యాబినెట్ పరిమితమైందని ఎద్దేవా చేశారు. రేవంత్ క్యాబినెట్ ఆరడజను వర్గాలుగా విడిపోయిందని దెప్పి పొడిచారు. మంత్రివర్గ భేటీలో మంత్రులు ఒకరినొకరు తిట్టుకుంటున్నారని, రాష్ట్ర ప్రభుత్వం తతంగం తిరుగుతుంది అనే పరిస్థితి నెలకొందన్నారు. ఈ విచారణ సంబంధించి ఎన్నికల సమయంలో పేర్కొన్నారు. దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలన్న చందంగా కాంగ్రెస్ పార్టీ నేతలు అందిన కాడికి దోచుకుంటున్నారన్నారు. రేవంత్ రెడ్డి పాలనలో తుపాకుల గురి పెట్టి బెదిరించే సంస్కృతి (గన్ కల్చర్) పెరిగిందని ఆరోపిస్తూ వ్యక్తం చేశారు. పారిశ్రామిక, వ్యాపార వేత్తలను, సినీ రంగ, రియల్ ఎస్టేట్ రంగాల వారిని తుపాకులతో బెదిరిస్తున్నట్లు ఆరోపణలున్నాయని హరీశ్.. వారితోపాటు నేతలు, కార్యకర్తలకు బీఆర్‌ఎస్ అండగా ఉంటుందన్నారు. తన తమ్ముళ్ల కోసం పైరవీలు సీఎం నిలిపివేస్తున్నారని, ఆయన సన్నిహితులే తుపాకీతో బెదిరించే పరిస్థితులున్నాయని ఓ మంత్రి కుటుంబ సభ్యులే ఆరోపిస్తున్నారని అన్నారు. వాటాల కోసం దేవాదాయశాఖ వెంచర్లను మరో శాఖకు మార్చి, తమ సంస్థలకు మంత్రులు బెదిరిస్తున్నారని హరీశ్ ఆరోపించారు. రెడ్ బుక్ ఏ బుక్ ఉండదని, ఖాకీ బుక్ మాత్రమే ఉంటుందని డీజీపీ శివధర్ రెడ్డి చెప్పారని, కానీ, కొందరు మంత్రులు, సన్నిహితుల చేతుల్లో ఉన్న మంత్రులు, కాంట్రాక్టర్లు పెత్తనం చెలాయిస్తున్నారని ఉన్న సీఎం సన్నిహితులకు ఖాకీ బుక్‌లో వేరే రూల్స్ ఉన్నాయా? అని ఆయన ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వ చర్యలపై కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ నోరెందుకు మెదపడం లేదని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అక్రమాలపై కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ మౌనం తగదన్న హరీశ్.. కేంద్ర దర్యాప్తు సంస్థలతో విచారణ జరిపించాలన్నారు. లేని పక్షంలో కాంగ్రెస్, బీజేపీ మధ్య అక్రమ సంబంధం ఉందని భావించాల్సి ఉంటుందని చెప్పారు. కమీషన్ల దందాకోసమే ఆ హ్యామ్ విధానంలో రోడ్ల నిర్మాణం చేపడతామని కాంగ్రెస్ సర్కారు కొత్త పాట పాడుతోందని హరీశ్ ఆరోపించారు. ఆ విధానమే బోగస్ అన్నారు.

నేడు గ్రూప్-2 అభ్యర్థులకు నియామకపత్రాలు

- హైదరాబాద్, శిల్పకళావేదికలో కార్యక్రమం
- సీఎం రేవంత్ చేతుల మీదగా పత్రాల అందజేత
- రిజిస్ట్రేషన్ల శాఖకు కొత్తగా 14 మంది సబ్ రిజిస్ట్రార్లు

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): టీజీపీఎస్సీ నిర్వహించిన గ్రూప్-2 పరీక్షలో ఉత్తీర్ణులై, ఉద్యోగానికి ఎంపికైన అభ్యర్థులకు శనివారం నియామక పత్రాలు అందజేయనున్నారు. హైదరాబాద్, శిల్పకళా వేదికలో శనివారం జరిగే ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయా అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేస్తారు. కాగా, ఈ నియామకాల్లో భాగంగా రిజిస్ట్రేషన్ల శాఖలో 14 మంది సబ్ రిజిస్ట్రార్ పోస్టులకు ఎంపికయ్యారు. వీరిలో నలుగురిని చార్మినార్ (హైదరాబాద్) జోన్‌కు, నలుగురిని బాసర జోన్‌కు, కాళేశ్వరం, భద్రాద్రి జోన్లకు ముగ్గురేసి చొప్పున కేటాయించారు. వీరికి ఏడాది శిక్షణ అనంతరం పోస్టింగులు ఇస్తారు. కాగా, దాదాపు పదేళ్ల తర్వాత రిజిస్ట్రేషన్ల శాఖకు కొత్త సబ్ రిజిస్ట్రార్లు వస్తుండడం పట్ల ఉద్యోగ సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.

శిక్షణ పూర్తయిన సర్వేయర్లకు లైసెన్సులు

- ముఖ్యమంత్రి చేతుల మీదుగా రేపు అందజేత
- శిక్షణలో 3,465 మంది అర్హులు: మంత్రి పొంగులేటి



హైదరాబాద్, అక్టోబరు17(ఆంధ్రజ్యోతి): రెవెన్యూ శాఖకు, సర్వే విభాగానికి అవినాభావ సంబంధం ఉందని, సర్వే వ్యవస్థ బలంగా ఉంటేనే ప్రజలకు భద్రత, న్యాయం లభిస్తాయని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. రెవెన్యూ శాఖ అధికారులతో సచివాలయంలో శుక్రవారం ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాష్ట్రంలోని ప్రతి మండలానికి లైసెన్స్‌డ్ సర్వేయర్లను నియమిస్తున్నామని చెప్పారు. ఇందులో భాగంగా ఇప్పటికే శిక్షణ పూర్తి చేసుకున్న సర్వేయర్లకు హైదరాబాద్‌లోని శిల్పాకళావేదికలో ఆదివారం(19వ తేదీ) జరిగే కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి అనుమతి పత్రాల అందజేస్తారని వెల్లడించారు. లైసెన్స్‌డ్ సర్వేయర్ల కోసం దరఖాస్తులు ఆహ్వానించగా పది వేల దరఖాస్తులు వచ్చాయన్నారు. అందులో తొలి విడతలో 7,000 మందికి శిక్షణ ఇవ్వగా వారిలో 3,465 మంది అర్హత సాధించారని మంత్రి పేర్కొన్నారు. రెండో విడతలో మరో 3,000 మందికి ఆగస్టు 18 నుంచి శిక్షణ ప్రారంభించామని అక్టోబరు 26న వారికి పరీక్ష ఉంటుందని తెలిపారు.

పీఎం జన్‌మన్‌లో తెలంగాణకు మూడో ర్యాంక్

- రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అవార్డు ప్రదానం

న్యూఢిల్లీ, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): ప్రధానమంత్రి జన్‌జాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్‌లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన తెలంగాణ మూడో స్థానంలో నిలిచింది. దీంతో ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో శుక్రవారం జరిగిన ఓ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ సమన్వయ కార్యదర్శి డాక్టర్ గౌరవ్ ఉప్పల్‌కు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అవార్డు ప్రదానం చేశారు. విజ్ఞాన్ భవన్‌లో గిరిజన వ్యవహారాల మంతిత్వశాఖ ఆధ్వర్యంలో జరిగిన ఆది కర్మయోగి జాతీయ సదస్సులో ప్రధానమంత్రి జన్‌మన్, ఆది కర్మయోగి అభియాన్ కింద ఉత్తమ పనితీరు కనబరిచిన రాష్ట్రాలు, జిల్లాలు, మండలాలు, గ్రామస్థాయి అధికారులను ఆమె సన్మానించారు. తెలంగాణలోని గిరిజన సాంస్కృతిక పరిశోధన, శిక్షణ సంస్థ అసిస్టెంట్ డైరెక్టర్ పద్మ పి.విని సూపర్ కోచ్‌లు/రాష్ట్ర మాస్టర్ శిక్షకుల్లో ఒకరిగా సత్కరించారు. ఆదికర్మయోగి అభియాన్ కింద ఆదిలాబాద్, నల్లగొండ, ము లుగు, భద్రాద్రి-కొత్తగూడెం జిల్లాలు నిలవగా, ఉత్తమ ప్రదర్శన సూపర్ కోచ్/రాష్ట్ర మాస్టర్ శిక్షకురాలిగా డాక్టర్ కీర్తికి అవార్డు లభించింది. ధార్తీ అభా జనభాగిదారి అభియాన్‌లో ఆదిలాబాద్, ఆసిఫాబాద్ జిల్లాలు ప్రతిభ చూపాయి.

పోలవరం-బనకచర్లపై వారం రోజుల్లో వాస్తవిక పరిస్థితి తెలియజేయండి

- ఏపీ ప్రభుత్వానికి గోదావరి బోర్డు లేఖ

హైదరాబాద్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): పోలవరం-బనకచర్లపై వారం రోజుల్లో వాస్తవిక పరిస్థితి తెలియజేయాలని ఏపీ ప్రభుత్వానికి గోదావరి నది యాజమాన్య బోర్డు (జీఆర్ఎంబీ) లేఖ రాసింది. గోదావరి ట్రిబ్యునల్ తీర్పునకు విరుద్ధంగా, ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టాన్ని ఉల్లంఘించి పోలవరం-బనకచర్ల అనుసంధానం ప్రాజెక్టును ఏపీ చేపడుతోందని, ఈ విషయంలో ముందుకెళ్లకుండా నిలువరించాలని కోరుతూ తెలంగాణ ప్రభుత్వం చేసిన ఫిర్యాదుపై జీఆర్ఎంబీ కూడా స్పందించింది. ఈ ప్రాజెక్టు వాస్తవిక స్థితిగతులపై వారం రోజుల్లోగా సమాచారం అందించాలని సూచిస్తూ ఏపీ నీటిపారుదలశాఖ ఈఎన్‌సీ(ఇరిగేషన్)కు బోర్డు సభ్యుడు రంగస్వామి అళగేషన్ లేఖ రాశారు.

30 నెలల్లో నిర్మాణం.. 15 ఏళ్ల పాటు నిర్వహణ

- గ్రామీణ రోడ్ల అభివృద్ధి, ఉన్నతీకరణకు రూ.6,294 కోట్లతో 7,449 కి.మీ మేర పనులు
- ఈ నెల 27 నుంచి టెండర్ల ఆహ్వానం

రాష్ట్రంలో గ్రామీణ ప్రాంత రోడ్ల దశ మారనుంది. ప్రాంతాల వారీగా దెబ్బతిన్న రోడ్లు సహా పలు రహదారులన్నిటినీ హైబ్రిడ్ యాన్యుటీ మోడ్(హ్యామ్) విధానంలో అభివృద్ధి చేయడంతో పాటు కొన్నిచోట్ల ఉన్నతీకరించనున్నారు. ఈమేరకు ఆయా రోడ్లను పంచాయతీరాజ్ శాఖ అధికారులు గుర్తించారు. దాని ప్రకారం హ్యామ్ విధానంలో రోడ్ల అభివృద్ధి, ఉన్నతీకరణ కోసం ఈ నెల 27 నుంచి టెండర్లను ఆహ్వానించనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా మొదటి దశలో రూ.6,294.81 కోట్లతో 7,449.50 కిలోమీటర్ల మేర పనులు చేపట్టనున్నారు. టెండర్లను దక్కించుకున్న గుత్తేదారులు ఆయా రోడ్లను 30 నెలల వ్యవధిలో నిర్మించాలని, ఈ తర్వాత 15 ఏళ్ల పాటు నిర్వహణ చేయాలని సూచించారు.

ఉమ్మడి జిల్లాకొకటి చొప్పున 10 రోడ్లు!

రోడ్లు-భవనాల శాఖలో హైబ్రిడ్ యాన్యుటీ మోడ్(హ్యామ్)లో అభివృద్ధి చేయదలచిన రోడ్ల పనులను త్వరితగతిన పూర్తిచేసేలా అధికారులు కసరత్తు చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా మొదటి దశలో 5,566 కి.మీ మేర రోడ్లను రూ.10,547 కోట్లతో అభివృద్ధి చేయాలని నిర్ణయించిన మొత్తం 400 పనుల్లో మొదటగా కొన్నిటిని పైలెట్‌గా చేపట్టనున్నారు. ఉమ్మడి జిల్లాల వారీగా జిల్లాకొకటి చొప్పున 10 పనులను ప్రారంభించాలని, త్వరలోనే ఆయా పనులకు సంబంధించిన టెండర్లను ఆహ్వానించాలని నిర్ణయించారు. మొత్తం 32 ప్యాకేజీల పనులకు మూడు వారాల్లోగా టెండర్లను ఆహ్వానించాలని అధికారులు నిర్ణయించారు.

ఓవర్సీస్ విద్యానిధి దరఖాస్తుల గడువు పెంపు

మహాత్మా జ్యోతిబా పూలే ఓవర్సీస్ విద్యానిధి పథకం కింద విదేశాల్లో ఉన్నత విద్య అభ్యసించాలనుకునే బీసీ, ఈబీసీ విద్యార్థులకు దరఖాస్తు గడువును పొడిగిస్తూ బీసీ సంక్షేమశాఖ నిర్ణయం తీసుకుంది. ఈనెల 31 వరకు గడువు పొడిగిస్తున్నట్లు ఆ శాఖ డిప్యూటీ డైరెక్టర్ బాలమాయాదేవి ఓ ప్రకటనలో తెలిపారు.

ఎర్రగడ్డ ఆస్పత్రిలో డీ అడిక్షన్ సెంటర్

- మత్తు పదార్థాల వ్యసనాన్ని అరికట్టడమే లక్ష్యం: దామోదర

హైదరాబాద్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో మత్తుకు బానిసైనవారి కోసం హైదరాబాద్ ఎర్రగడ్డలోని మానసిక చికిత్సాలయం (ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్) ప్రాంగణంలో అత్యాధునిక వసతులతో డీఅడిక్షన్ సెంటర్‌ను ఏర్పాటు చేయనున్నట్టు వైద్యారోగ్య శాఖ మంత్రి రాజనర్సింహ తెలిపారు. ప్రభుత్వ బోధనాస్పత్రుల్లో ఇప్పటికే డీఅడిక్షన్ కేంద్రాలు ఉన్నాయని, అవసరాన్ని బట్టి మరిన్ని ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. శుక్రవారం సచివాలయంలో వైద్యారోగ్య శాఖ, యాంటీ నార్కోటిక్స్ బ్యూరో (టీఏఎన్‌బీ) ఉన్నతాధికారులతో మంత్రి సమీక్షించారు. రాష్ట్రంలో డ్రగ్స్ నిర్మూలనకు తీసుకుంటున్న చర్యలను టీఏఎన్‌బీ డైరెక్టర్ సందీప్ శాండిల్య ఈ సందర్భంగా వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. డ్రగ్స్ నిర్మూలన పోరాటంలో సమాజంలోని అన్ని వర్గాలనూ భాగస్వామ్యం చేయాలని సూచించారు. అన్ని విద్యాసంస్థల్లో యాంటీ నార్కోటిక్స్ టీమ్‌లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

వివరాలు అప్‌లోడ్ చేస్తేనే వేతనం!

ఉద్యోగుల వివరాలు ఈ నెల 25 వరకు పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలి

లేదంటే అక్టోబరు నెల వేతనాలు రావు.. అన్ని శాఖలకు ఆర్థిక శాఖ ఆదేశాలు

10,15,512 మందికిగాను ఇప్పటిరకు 4,97,220 మంది అప్‌లోడ్ చేసినట్లు వెల్లడి



హైదరాబాద్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న ఉద్యోగుల వివరాలను 'ఇంటిగ్రేటెడ్ ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్ అండ్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ (ఐఎఫ్ఎంఐఎస్)' పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలని అన్ని శాఖలను ఆర్థిక శాఖ ఆదేశించింది. ఈ నెల 25లోపు అప్‌లోడ్ చేయకపోతే అక్టోబరు నెల వేతనాలు అందవని హెచ్చరించింది. గడిచిన నెల వివరాలను తదుపరి నెల 10వ తేదీలోపు అప్‌లోడ్ చేయాలంటూ గతంలోనే ఆదేశించినా.. పలు శాఖల అధికారులు అప్‌లోడ్ చేయలేదని తెలిపింది. ఈ మేరకు రాష్ట్ర ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆగస్టు వివరాలను సెప్టెంబరు 20లోపు అప్‌లోడ్ చేయాలంటూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసినా పలు శాఖలు పట్టించుకోలేదని పేర్కొన్నారు. ఈ నెల 16 వరకు అప్‌లోడ్ చేసిన వివరాలను వెల్లడించారు. మొత్తం 5,21,692 రెగ్యులర్ ఉద్యోగుల్లో 2,22,376 మంది ఉద్యోగుల వివరాలు, మొత్తం 4,93,820 మంది తాత్కాలిక ఉద్యోగుల్లో 2,74,844 మంది సిబ్బంది వివరాలను మాత్రమే అప్‌లోడ్ చేశారని ప్రభుత్వం వెల్లడించింది. అంటే మొత్తం 10,15,512 మంది ఉద్యోగుల్లో 4,97,220 మంది ఉద్యోగుల వివరాలను మాత్రమే అప్‌లోడ్ చేశారని, ఇంకా 5,18,292 మంది వివరాలను అప్‌లోడ్ చేయలేదని తెలిపింది. ఇప్పటికైనా అన్ని శాఖల్లోని ఉద్యోగులకు సంబంధించిన ఆధార్, ఫోన్ నంబర్లు, వారు రెగ్యులర్ ఉద్యోగులా, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్, గౌరవ వేతనం, డెయిలీ వేజ్, పార్ట్ టైమ్, గెస్ట్, ఫుల్ టైమ్, గంటల వారీగా పని చేస్తున్నారా అన్న వివరాలను పోర్టల్‌లో పొందుపరచాలని సూచించింది. ఒక ఉద్యోగికి వేతనం చెల్లిస్తున్నారా, గౌరవ వేతనంపై పని చేస్తున్నారా అన్న వివరాలను కూడా అప్‌లోడ్ చేయాలని ఆదేశించింది.

అట్టహాసంగా నవీన్ నామినేషన్

(మొదటి పేజీ తరువాయి)

కలిసి ర్యాలీగా షేక్‌పేట తహసీల్దార్ కార్యాలయంలోని ఎన్నికల కార్యాలయానికి చేరుకున్నారు. డప్పు వాయిద్యాలు, బతుకమ్మ ఆటలు, కళాకారుల నృత్యాల మధ్య కాంగ్రెస్ అనుకూల నినాదాలతో ర్యాలీ అట్టహాసంగా సాగింది. మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి, మేయర్ గద్వాల్ విజయలక్ష్మీ, కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు, కార్పొరేటర్ సీఎన్ రెడ్డితో కలిసి రెండు సెట్ల నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి నవీన్ యాదవ్ అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి పొన్నం ప్రభాకర్.. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో తమ పార్టీ విజయం సాధించి తీరుతుందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలే తమ విజయానికి దారులు వేస్తాయన్నారు. పది సంవత్సరాల పాటు మున్సిపల్ మంత్రిగా ఉన్న కేటీఆర్ జూబ్లీహిల్స్ నియోజకవర్గాన్ని ఏం అభివృద్ధి చేశారని ప్రశ్నించారు. పార్లమెంట్ సభ్యుడిగా, కేంద్ర మంత్రిగా ఉన్న కిషన్‌రెడ్డి కూడా నియోజకవర్గ అభివృద్ధిపై నిర్లక్ష్యం వ్యవహరించారని ఆరోపించారు. నవీన్‌యాదవ్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు వనం సంగీతాయాదవ్, పి.విజయారెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రియాజ్, మాజీ ఎంపీ అజారుద్దీన్ పాల్గొన్నారు.

బిహార్ ఎన్నికల నేపథ్యంలో..

నామినేషన్ అనంతరం నవీన్‌యాదవ్ బంజారాహిల్స్ రోడ్డు నెంబరు 2లోని మసీదులో ప్రార్థనకు వచ్చిన ఎంఐఎం అధ్యక్షుడు, ఎంపీ అసదుద్దీన్ కలిసి మద్దతు కోరగా.. అందుకు ఆయన సుముఖత వ్యక్తం చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడిన అసదుద్దీన్.. ఈ ఉప ఎన్నికలో కాంగ్రెస్‌కే తమ మద్దతు అని స్పష్టం చేశారు. అయితే, బిహార్ శాసనసభ ఎన్నికల్లో మజ్లిస్ పార్టీ 100 స్థానాల్లో పోటీ చేస్తున్నందున తాను అక్కడ ప్రచారం చేయాల్సి ఉంటుందని, కాబట్టి జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచార కార్యక్రమంలో తాను పాల్గొనబోనని చెప్పారు. తమ పార్టీ కార్యకర్తలు, కిందిస్థాయి నాయకత్వం అంతా నవీన్ యాదవ్‌తో కలిసి పనిచేస్తారని వెల్లడించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి బీఆర్ఎస్ పదేళ్లపాటు ప్రాతినిధ్యం వహించినప్పటికీ అభివృద్ధి జరగలేదని విమర్శించారు. 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో.. అనారోగ్యంతో బాధపడుతున్న మాగంటి గోపీనాథ్‌కు బీఆర్ఎస్ టికెట్ కేటాయించడమే తప్పన్నారు. సానుభూతి కన్నా అభివృద్ధే ముఖ్యమని ఆయన స్పష్టం చేశారు. మరోవైపు.. సీపీఐ కూడా ఈ ఉప ఎన్నికలో కాంగ్రెస్‌కే మద్దతు ప్రకటించింది. ఆ పార్టీ మద్దతు కోరుతూ టీపీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్ శుక్రవారం మఖ్దూంభవన్‌కు వెళ్లి.. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, జాతీయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి తదితరులను కలిసి మాట్లాడగా వారు అందుకు సుముఖత తెలిపారు. కాగా.. నవీన్ యాదవ్ నామినేషన్ ర్యాలీ అంతర్రాష్ట్ర రౌడీల ప్రదర్శనలాగా కొనసాగిందని ఎమ్మెల్యేల దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఆరోపించారు. ర్యాలీలో పాల్గొన్నవారంతా కత్తులు, కటార్లతో వీరంగా వేశారని.. ఆ ప్రదేశం అంతా రౌడీలతో నిండిపోతే పోలీసులు చోద్యం చూశారని ధ్వజమెత్తారు. ఇక.. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్‌కు మజ్లిస్ పార్టీ బహిరంగంగా మద్దతు ప్రకటించడం సిగ్గుచేటు అని కేంద్ర మంత్రి బండి సంజయ్ ధ్వజమెత్తారు. "అసదుద్దీన్ కాంగ్రెస్‌ను శాసిస్తారు. అక్బరుద్దీన్ బీఆర్ఎస్‌కు సలహాలిస్తారు. తామేదో పరస్పరం పోట్లాడుకుంటున్నట్టు కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు నటిస్తాయి. కానీ బీజేపీని అడ్డుకునేందుకు ఆ రెండు పార్టీలూ ఎంఐఎం వద్ద రాజకీయ ట్యూషన్ తీసుకుంటున్నాయి" అని సంజయ్ 'ఎక్స్' వేదికగా దుయ్యబట్టారు. బీఆర్ఎస్, బీజేపీ పొత్తు తప్పుడు ప్రచారమేనని ఆయన స్పష్టం చేశారు.



నామినేషన్ దాఖలు చేస్తున్న నవీన్. చిత్రంలో వివేక్, పొన్నం

రూ.29.66 కోట్ల ఆస్తి.. 75 లక్షల అప్పు!

- 11 తులాల బంగారం.. స్కోడా కారు.. రూ.7 లక్షల షేర్లు
- ఇవీ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ఆస్తుల వివరాలు

జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్‌యాదవ్ దాఖలు చేసిన అఫిడవిట్ ప్రకారం.. ఆయన స్థిరాస్తుల విలువ రూ.29.66 కోట్లు.అ ప్పు రూ.75 లక్షలు. ఆయన చేతిలో రూ.4 లక్షల నగదు, 5 బ్యాంకు ఖాతాల్లో రూ.37.6 లక్షల సొమ్ము, ఒక స్కోడా కారు, రూ.7 లక్షల విలువ చేసే షేర్లు, 11 తులాల బంగారం, ఆయన పేరిట 14.39 ఎకరాల వ్యవసాయ భూమి, యూసుఫ్‌గూడలో 860 గజాల ఇంటిస్థలం ఉన్నాయి. ఆయనపై 7 క్రిమినల్ కేసులున్నాయి. ఇక.. ఆయన భార్య వర్షా యాదవ్ వద్ద 2లక్షల నగదు ఉన్నాయి, ఆమె పేరిట ఉన్న రెండు బ్యాంకు ఖాతాల్లో పది వేల రూపాయల సొమ్ము, రెండు కిలోల బంగారం, 15 కేజీల వెండి, 4.3 ఎకరాల వ్యవసాయ భూమి, 466 గజాల స్థలంలో ఇల్లు ఉన్నాయి. ఆమె ఆస్తుల విలువ 5.75 కోట్లు.

ఇప్పటిదాకా 63 నామినేషన్లు

బంజారాహిల్స్, యాచారం, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు నామినేషన్ల సందడి కొనసాగుతోంది. నామినేషన్ల దాఖలుకు 21వ తేదీ తుదిగడువు కాగా.. ఇప్పటిదాకా 63 నామినేషన్లు దాఖలయ్యాయి. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ సహా 17 మంది అభ్యర్థులు 23 సెట్లతో శుక్రవారం నామినేషన్లు దాఖలు చేశారు. బీజేపీ అభ్యర్థి లంకల దీపక్‌రెడ్డి 21న నామినేషన్ వేయనున్నారు. కాగా.. తెలంగాణ నిరుద్యోగ కళాకారుల సంఘం సభ్యులు మూకుమ్మడిగా నామినేషన్‌లు వేయడానికి సిద్ధమయ్యారు. అలాగే, రంగారెడ్డి జిల్లా యాచారం మండలంలోని ఫార్మా సిటీ బాధిత రైతులు కూడా.. కాంగ్రెస్ ప్రభుత్వం తమను మోసం చేసిందని ఆరోపిస్తూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో పోటీకి సిద్ధమవుతున్నారు. ఒక్కో గ్రామం నుంచి ఐదారుగురు చొప్పున రైతులు నామినేషన్లు వేయడానికి ఏర్పాట్లు చేసుకుంటున్నారు.

జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలో.. 10, 11, 14 తేదీల్లో సెలవులు

హైదరాబాద్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నిక జరిగే నవంబరు 11న, అంతకుముందు రోజు నవంబరు 10న, కౌంటింగ్ జరిగే నవంబరు 14న.. సెలవు దినాలుగా ప్రభుత్వం ప్రకటించింది. నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలు ఆయా రోజుల్లో పనిచేయవని తెలిపింది.

ఉప ఎన్నిక సెమీ ఫైనల్: అడ్లూరి

రాంగోపాల్‌పేట్, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో సోనియాగాంధీ, రాహుల్ గాంధీ నాయకత్వాన్ని అధికారంలోకి తీసుకురావాలని, ఆ ఎన్నికలకు ఇప్పటి జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కాంగ్రెస్‌కు సెమీ ఫైనల్ లాంటిదని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ అన్నారు. శుక్రవారం వెస్లీ కళాశాలలో నిర్వహించిన క్రిస్టియన్ల ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లా డారు. క్రిస్టియన్లు, దళిత, మైనార్టీ, పేదవర్గాలకు కాంగ్రెస్ ఎప్పటికీ అండగా ఉంటుందన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో దళిత, క్రిస్టియన్, మైనార్టీ వర్గాలు కాంగ్రెస్ అభ్యర్థి నవీన్‌యాదవ్‌కు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

నర్సరీ నుంచి 4వ తరగతి వరకు ప్రత్యేకంగా కొత్త పాఠశాలలు

వచ్చే విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల్లో ప్రయోగాత్మకంగా ప్రారంభం

కార్పొరేట్ స్కూళ్ల తరహాలో వసతుల కల్పన.. విద్యార్థులకు పాలు, అల్పాహారం, మధ్యాహ్న భోజనం

సౌకర్యాలు లేని ప్రాథమిక పాఠశాలలు ఇతర బడుల్లో విలీనం.. అన్ని బడుల్లో వసతుల కల్పనకు ప్రణాళికలు

విద్యాశాఖపై సుదీర్ఘ సమీక్షలో సీఎం రేవంత్ ఆదేశం.. ఉన్నతవిద్యలో సంస్కరణలపై విద్యా మండలి నివేదిక

హైదరాబాద్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో నర్సరీ నుంచి 4వ తరగతి వరకు బోధించేలా ప్రత్యేక ప్రభుత్వ పాఠశాలలను ఏర్పాటు చేయాలని, వచ్చే విద్యా సంవత్సరం నుంచే ప్రయోగాత్మకంగా ప్రారంభించాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. వాటిలో కార్పొరేట్ బడుల స్థాయిలో అన్ని వసతులు ఏర్పాటు చేయాలని.. విద్యార్థులకు పాలు, అల్పాహారం (బ్రేక్‌ఫాస్ట్), మధ్యాహ్న భోజనం (లంచ్) అందించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. విద్యాశాఖ బాధ్యతలు కూడా చూస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం తన నివాసంలో విద్యాశాఖ ఉన్నతాధికారులతో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. దాదాపు రెండున్నర గంటల పాటు జరిగిన ఈ సమావేశంలో.. విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణా, ఉన్నత విద్యామండలి అధ్యక్షుడు ఆచార్య బాలకిష్టారెడ్డి, ప్రభుత్వ సలహాదారు కే.కేశవరావు, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక (ప్రీప్రైమరీ) తరగతులు ప్రారంభించాలని ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయం తీసుకుందని గుర్తుచేశారు. వచ్చే విద్యా సంవత్సరంలో నర్సరీ నుంచి 4వ తరగతి వరకు ప్రత్యేక పాఠశాలలను ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. ఏమాత్రం సౌకర్యాలు లేని ప్రాథమిక పాఠశాలలను అందుబాటులో ఉన్న ప్రభుత్వ స్థలాల్లోకి, సమీపంలోని ప్రభుత్వ పాఠశాలలకు తరలించాలని సూచించారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన వసతుల కల్పన కోసం ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. తొలిదశలో ఔటర్ రింగ్‌రోడ్డు లోపల ఉన్న కోర్ అర్బన్ రీజియన్‌పై దృష్టి సారించాలన్నారు. ఈ రీజియన్‌లోని ప్రతి ప్రభుత్వ పాఠశాలను కార్పొరేట్ స్కూల్ తరహాలో తీర్చిదిద్దాలన్నారు. అవసరం మేరకు తరగతి గదులతోపాటు ఆటస్థలం, మంచి వాతావరణం ఉండేలా చూడాలని సూచించారు. ఈ మేరకు విద్యాశాఖ పరిధిలో ఉన్న స్థలాలను గుర్తించాలని సూచించారు. ఇక ఉన్నత విద్యలో అధిక ఫీజులతో విద్యార్థుల తల్లిదండ్రులతోపాటు ప్రభుత్వంపైనా భారం పడుతోందని, ఆ భారం తగ్గించేలా నిర్ణయాలు తీసుకోవాలని ఆదేశించారు. సమీక్ష సందర్భంగా ఉన్నత విద్యా రంగంలో గత ఏడాది సాధించిన విజయాలు, వచ్చే ఏడాదిలో అమలుచేయనున్న సంస్కరణలపై రూపొందించిన నివేదికను ఉన్నత విద్యామండలి అధ్యక్షుడు బాలకిష్టారెడ్డి ముఖ్యమంత్రికి అందించారు.

స్థానిక ఎన్నికలు ఎప్పుడు?

(మొదటిపేజీ తరువాయి)

జస్టిస్ అపరేశ్‌కుమార్ సింగ్, జస్టిస్ మొహియుద్దీన్‌ల ధర్మాసనం విచారణ చేపట్టింది. పిటిషనర్ తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తున్న జీవో 9పై మాత్రమే హైకోర్టు స్టే విధించిందని.. ఎన్నికలను ఆపాలని ఎక్కడా చెప్పలేదని గుర్తుచేశారు. పాత 50శాతం రిజర్వేషన్లతో ఎన్నికల ప్రక్రియ కొనసాగించాలని కోర్టు చాలా స్పష్టంగా పేర్కొందన్నారు. అలాగే జీవో 9పై హైకోర్టు ఇచ్చిన స్టే ఎత్తేయాలని రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించినా లాభం లేకపోయిందన్నారు. ఈ పరిస్థితుల్లో 50 శాతం రిజర్వేషన్లు, 50% ఓపెన్ కేటగిరీతో స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ ఇవ్వడం తప్ప ప్రభుత్వం, ఎస్ఈసీలకు మరో మార్గం లేదని తెలిపారు. ఎస్ఈసీ తరఫున సీనియర్ న్యాయవాది విద్యాసాగర్ వాదిస్తూ.. రిజర్వేషన్లను 50శాతంగా నోటిపై చేసి సమ్మతి ఇవ్వాలంటూ ఎస్ఈసీ ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాసిందని.. తమ వైపు నుంచి ఎలాంటి ఆలస్యం లేదని పేర్కొన్నారు. వాదనలు విన్న ధర్మాసనం.. స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ ఎప్పుడు ఇస్తారో 2వారాల్లోగా తెలియజేయాలని ఆదేశించింది. తదుపరి విచారణను 2వారాలకు వాయిదా వేసింది.

పెళ్లికి ముందే కౌన్సెలింగ్.. 33 కేంద్రాల ఏర్పాటు

హైదరాబాద్, అక్టోబరు17(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో పెరుగుతున్న వివాహ సంబంధ ఫిర్యాదులు, కుటుంబ కలహాలు, విడాకుల సమస్యలకు పరిష్కారం చూపే దిశగా రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. పెళ్లికి ముందు యువ జంటలకు అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో రాష్ట్రవ్యాప్తంగా 'వివాహ పూర్వ కౌన్సెలింగ్ కేంద్రాల'ను ఏర్పాటు చేయబోతున్నారు. ఈ మేరకు ఆ శాఖ మంత్రి సీతక్క సంబంధిత దస్త్రంపై సంతకం చేశారు. రాష్ట్ర మహిళా కమిషన్, సఖీ వన్ స్టాప్ సెంటర్లకు వస్తున్న ఫిర్యాదుల్లో భిన్నాభిప్రాయాలు, అవగాహన లోపం, తల్లిదండ్రుల జోక్యం, విడాకులు, పిల్లల మానసిక వేదన వంటి అనేక సమస్యలు ఎదురవుతున్నాయి. ఈ పరిస్థితుల్లో ప్రత్యేక కౌన్సెలింగ్ అవసరాన్ని రాష్ట్రప్రభుత్వం గుర్తించింది. జిల్లాకో కేంద్రం చొప్పున 33వివాహ పూర్వకౌన్సెలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయబోతున్నారు.

నాగారం భూదాన్ భూముల కేసు..

ఐఏఎస్, ఐపీఎస్‌లపై తీవ్ర ఆరోపణలున్నాయ్!

ప్రతివాదులు కొందరు కీలక పదవుల్లో ఉన్నారు.. ఆ భూములపై ఇచ్చిన స్టేను తొలగించం

- వాటిని నిషేధిత జాబితాలోనే ఉంచాలి: హైకోర్టు
- స్టే ఎత్తివేయాలన్న ఐఏఎస్, ఐపీఎస్‌ల పిటిషన్ కొట్టివేత

హైదరాబాద్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): నాగారం భూదాన్ భూముల విషయంలో పలువురు సీనియర్ ఐఏఎస్, ఐపీఎస్‌లకు, ఈఐపీఎల్ కన్‌స్ట్రక్షన్ కంపెనీకి హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం నాగారంలోని సర్వేనంబరు 181, 194, 195లోని భూదాన్/ప్రభుత్వ భూములను నిషేధిత జాబితాలో పెట్టాలన్న ఉత్తర్వులను ఎత్తివేసేందుకు న్యాయస్థానం నిరాకరించింది. ఆ భూములను నిషేధిత జాబితాలో పెట్టాలన్న ఉత్తర్వుల్ని ఎత్తేయాలని కోరుతూ పలువురు ఐఏఎస్, ఐపీఎస్‌లు, ఈఐపీఎల్ కన్‌స్ట్రక్షన్ కంపెనీ దాఖలు చేసిన మధ్యంతర పిటిషన్లను హైకోర్టు శుక్రవారం కొట్టివేసింది. ఆ భూములను నిషేధిత జాబితాలో పెట్టాలని, వాటిలో ఎలాంటి లావాదేవీలు, నిర్మాణాలు చేపట్టరాదంటూ ఏప్రిల్ 24న ఇచ్చిన ఉత్తర్వులు అలాగే కొనసాగుతాయని స్పష్టంచేసింది. నాగారంలోని భూదాన్ భూముల రెవెన్యూ రికార్డులను తారుమారు చేసి పాస్‌పుస్తకాలు జారీచేశారని, ఆ భూములను ఏపీ, తెలంగాణలకు చెందిన పలువురు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, వారి బినామీల పేరిట రిజిస్ట్రేషన్లు చేశారని.. ఈ అక్రమాలపై ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదని పేర్కొంటూ రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం అమీర్‌పేట్ గ్రామానికి చెందిన బిర్ల మల్లేశ్ హైకోర్టులో పిటిషన్ వేశారు. దానిపై ఈ ఏడాది ఏప్రిల్ 4న విచారణ చేపట్టిన జస్టిస్ సీవీ భాస్కర్‌రెడ్డి ధర్మాసనం.. వివాదాస్పద భూములను నిషేధిత జాబితాలో పెట్టాలని ఆదేశిస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీచేసింది. ఆ ఉత్తర్వులు ఎత్తివేయాలని కోరుతూ పలువురు ఐఏఎస్, ఐపీఎస్‌లు, ఈఐపీఎల్ సంస్థ హైకోర్టులో వెకేట్ స్టే అప్లికేషన్లు దాఖలు చేశారు. వీటిపై జస్టిస్ కె.లక్ష్మణ్ ధర్మాసనం శుక్రవారం విచారణ చేపట్టింది. "నాగారంలోని సర్వే నంబరు 181, 194, 195లో పెద్ద ఎత్తున ఆక్రమణలు జరుగుతున్నాయని, దీనిపై ఫిర్యాదు చేసినా ఎవరూ పట్టించుకోవడం లేదంటూ ఈ పిటిషన్ దాఖలైంది. ప్రాథమికంగా పరిశీలిస్తే ఈ కేసులో ప్రతివాదులు గా ఉన్న ఐఏఎస్, ఐపీఎస్‌లతోపాటు రెవెన్యూ అధికారులపై తీవ్రమైన ఆరోపణలు ఉన్నట్లు స్పష్టమవుతోంది. అనధికార ప్రతివాదులుగా ఉన్న ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, వారి బంధువులు.. నవీన్‌మిట్టల్, జ్ఞానముద్ర (సోమేశ్‌కుమార్), తాటిపర్తి పావనీరావు, ఐశ్వర్య రాజ్ (వికాస్ రాజ్), వసుంధరా సిన్హా (అంజనీ సిన్హా), ఎస్.హరీశ్, అమోయ్‌కుమార్, యశస్విని, అనురాగ్ శర్మ, ఇందూరావు, ఎన్.మధుసూదన్, బూసిరెడ్డి రాహుల్, సవ్యసాచి ప్రతాప్ సింగ్, బత్తుల హేమలత (బి.శివధర్‌రెడ్డి), టీకే రాహుల్ హెగ్డే, లెంకల సుబ్బారాయుడు, అజయ్ జైన్, దివ్యశ్రీ, పేర్ల వరుణ్, రేణూగోయెల్ (జితేందర్‌కుమార్ గోయెల్), తరుణ్ జోషి, రాజర్షి షా, రవిగుప్తా, రేఖా షరాఫ్(ఉమేశ్ షరాఫ్), స్వాతి లక్రా, సౌమ్య మిశ్రా, తోట శ్రీనివాస్‌రావు, ముదిరెడ్డి నితేశ్‌రెడ్డి (ముదిరెడ్డి మహేందర్‌రెడ్డి), ఎంఎం భగవత్, దండ రాధిక (వీబీ కమలాసన్‌రెడ్డి), రీటా సుల్తానియా (సందీప్ కుమార్ సుల్తానియా), నందినీ మాన్, ఓం అనిరుధ్, అజిత్‌కుమార్ మహంతి తదితరులు రాష్ట్ర ప్రభుత్వంలో కీలక పదవుల్లో ఉన్నారు. 56వ ప్రతివాదిగా ఉన్న డి.అమోయ్‌కుమార్ రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌గా ఉన్నప్పుడు అక్రమాలకు పాల్పడ్డారని తీవ్ర అభియోగాలు ఉన్నాయి. ఈ ఆరోపణలన్నీ రిట్ పిటిషన్‌లో పూర్తిస్థాయి విచారణలో మాత్రమే తెలుస్తాయి" అని హైకోర్టు పేర్కొంది. ఐఏఎస్, ఐపీఎస్‌లు, ఈఐపీఎల్ సంస్థ దాఖలు చేసిన పిటిషన్లను కొట్టేసింది. తదుపరి విచారణ కోసం బిర్ల మల్లేశ్ దాఖలు చేసిన పిటిషన్‌ను వాయిదా వేసింది. భూమి కొనుగోలు చేసినందున, తమ వాదన కూడా వినాలని పేర్కొంటూ ఎస్.చిరంజీవిరాజు, మరో 28 మంది దాఖలు చేసిన ఇంప్లీడ్ పిటిషన్లను అనుమతించింది.

విచారణ కమిషన్ వేయాలన్న పిటిషన్ కొట్టివేత

నాగారంలో రికార్డులు తారుమారు చేసి, భూములు అక్రమంగా బదిలీ చేసుకున్న వ్యవహారంపై విచారణ కమిషన్‌ను నియమించాలంటూ దాఖలైన పిటిషన్‌ను కూడా హైకోర్టు కొట్టేసింది. తనకు తరతరాలుగా వారసత్వంగా వస్తున్న నాగారంలోని సర్వే నంబరు 194, 195లోని 10.17 ఎకరాల భూమిని అక్రమంగా బదిలీ చేసుకున్నారని.. రెవెన్యూ రికార్డుల్లో తన పేరు తొలగించారని.. ఈ అక్రమ భూబదిలీలపై విచారణ కమిషన్ నియమించేలా ప్రభుత్వానికి ఆదేశాలు జారీచేయాలని పేర్కొంటూ వడిత్య రాములు పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన జస్టిస్ కె.లక్ష్మణ్ ధర్మాసనం.. విచారణ కమిషన్ అవసరంలేదని పేర్కొంటూ పిటిషన్‌ను కొట్టివేసింది. కాగా, సర్వే నంబరు 194లో ఉన్న ప్రభుత్వ భూములకు అక్రమంగా పట్టాదారు పాస్‌పుస్తకాలు జారీచేశారని.. వాటికి సంబంధించిన మ్యుటేషన్ ప్రక్రియ కాపీలు అందజేసేలా ఆదేశాలు జారీచేయాలని పేర్కొంటూ బిర్ల మల్లేశ్ దాఖలు చేసిన మరో పిటిషన్‌ను సైతం హైకోర్టు కొట్టేసింది.

ఒక్కరోజే 25వేల దరఖాస్తులు

రాష్ట్రవ్యాప్తంగా మద్యం దుకాణాల కోసం 50 వేలకు చేరిన దరఖాస్తులు.. నేడే ఆఖరు

- లక్ష దరఖాస్తులు వస్తాయనుకుంటే సగమే రావడంతో ఎక్సైజ్ వర్గాల్లో ఆందోళన
- తుదిరోజైన శనివారం రద్దీపైనే అధికారుల ఆశలు



శుక్రవారం ఎక్సైజ్ కార్యాలయం షాపుల కోసం టెండర్లు వేస్తున్న ప్రజలు

హైదరాబాద్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రవ్యాప్తంగా కొత్త మద్యం దరఖాస్తుల కోసం శుక్రవారం ఒక్కరోజే సుమారు 25వేల దరఖాస్తులు వచ్చాయి. వీటితో కలిపి మొత్తం దరఖాస్తుల సంఖ్య దాదాపు 50 వేలకు చేరింది. శనివారంతోనే ఈ దరఖాస్తుల గడువు ముగియనుంది. మొత్తంగా లక్షకుపైగా దరఖాస్తులు వస్తాయని ఎక్సైజ్‌శాఖ అంచనా వేసుకోగా.. ఇప్పటివరకు అందులో సగమే రావడంతో ఎక్సైజ్ వర్గాల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. చివరిరోజైన శనివారం భారీగా దరఖాస్తులు వస్తాయని అధికారులు ఆశలు పెట్టుకున్నారు. ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 2,620 మద్యం దుకాణాలకు లాటరీ పద్ధతిలో లైసెన్సులు కేటాయించేందుకు గత నెల 25న నోటిఫికేషన్ విడుదల చేసిన సంగతి తెలిసిందే. తిరిగి చెల్లించని (నాన్ రిఫండబుల్) విధానంలో ఒక్కో దరఖాస్తుకు రూ.3లక్షల చొప్పున ఫీజు నిర్ణయించారు. మొత్తంగా సర్కారుకు రూ.3వేల కోట్లు ఆదాయం సమకూరుతుందని అంచనా వేశారు. అయితే, ఈ నెల 16 వరకు 20 రోజుల్లో సుమారు 25వేల దరఖాస్తులు మాత్రమే వచ్చాయి. శుక్రవారం రాత్రివరకు మరో 25 వేల దరఖాస్తులు రావడంతో.. మొత్తం దరఖాస్తులు 50వేల వరకు చేరాయి. చివరిరోజైన శనివారం (18న) ఎన్ని దరఖాస్తులు వస్తాయన్నదానిపై ఆసక్తి నెలకొంది.

గడువు పెంపుపై తర్జనభర్జన

లక్ష్యం మేరకు దరఖాస్తులు రాకపోవడంతో గడువు పెంచితే ఎలా ఉంటుందన్న దానిపై ఎక్సైజ్ శాఖ తర్జనభర్జన పడుతున్నట్టు తెలిసింది. అయితే 19న ఆదివారం, తర్వాత దీపావళి సెలవు, ఆ తర్వాత మంచిరోజులు లేకపోవడం వల్ల గడువు పెంచినా ప్రయోజనం ఉండకపోవచ్చని కొందరు అధికారులు అభిప్రాయపడినట్టు తెలిసింది. పైగా మద్యం దుకాణాల దరఖాస్తుల అమ్మకాలు పెంచి ఆదాయం రాబట్టుకోవడానికి చూస్తోందని ప్రభుత్వం విమర్శలు వస్తాయని పేర్కొన్నట్టు సమాచారం.

సిండికేట్లుగా దరఖాస్తులతోనూ..!

హైదరాబాద్‌లోని ఒక మద్యం దుకాణానికి కేవలం ఒకే ఒక్క దరఖాస్తు వచ్చినట్టు తెలిసింది. రిజర్వ్‌డ్ దుకాణాలకూ గతంతో పోల్చితే దరఖాస్తులు తగ్గినట్టు సమాచారం. వ్యాపారులు సిండికేట్లుగా మారి కొన్నే దరఖాస్తులు వేస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. ఇలా అతి తక్కువ దరఖాస్తులు వచ్చిన చోట ఏం చేయాలనే దానిపై ఆలోచన చేస్తున్నట్టు తెలిసింది.

రాత్రి స్టోర్ రూమ్‌కి వెళ్లాడు.. తెల్లారేసరికి శవమయ్యాడు!

- నిమ్స్‌లో వైద్య విద్యార్థి అనుమానాస్పద మృతి
- ఆస్పత్రిలో అనస్థీషియాలో ఇంటర్న్‌షిప్ చేస్తున్న నితిన్
- సమగ్ర విచారణ జరపాలి.. మృతుడి సోదరుడి డిమాండ్

నిమ్స్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): ఇంటర్న్‌షిప్ చేస్తున్న ఓ వైద్య విద్యార్థి అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఘటన నిమ్స్ ఆస్పత్రిలో చోటుచేసుకుంది. అతను ఆత్మహత్య చేసుకున్నాడని ఆస్పత్రి వర్గాలు చెబుతుండగా.. కుటుంబసభ్యులు, సహచర విద్యార్థులు మాత్రం మృతిపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. మెదక్ జిల్లా కొల్చా మండలం తుమ్మలపల్లి తండాకు చెందిన రమావత్ లక్ష్మణ్, అమ్మి దంపతులకు కుమార్తె, ఇద్దరు కుమారులు ఉన్నారు. చిన్న కుమారుడు నితిన్(21) నిమ్స్ ఆస్పత్రిలో మూడేళ్ల అనస్థీషియా కోర్సు పూర్తిచేశారు. బోరబండలోని గిరిజన సంక్షేమ వసతిగృహంలో ఉంటూ నిమ్స్‌ఆస్పత్రిలో ఇంటర్న్‌షిప్ చేస్తున్నారు. ఆయన ఇంటర్న్‌షిప్ వచ్చే జనవరితో ముగియనుంది. గురువారం ఉదయం 8 గంటలకు విధులకు హాజరయ్యారు. మరుసటి రోజు ఉదయం 8 గంటల వరకు ఆయన విధుల్లో ఉండాలి. గురువారం రాత్రి 11.30 గంటలకు నితిన్ సీనియర్ టెక్నీషియన్ నరేశ్‌కు ఫోన్ చేశారు. అతను వచ్చాక, పడుకోమని చెప్పడంతో నితిన్ స్టోర్‌రూమ్‌కు వెళ్లారు. లోపలి నుంచి గడియ పెట్టుకోవడంతో శుక్రవారం ఉదయం స్టోర్ రూమ్‌ను శుభ్రం చేయాడానికి వెళ్లిన సిబ్బంది తలుపు తట్టగా నితిన్ తీయలేదు. గట్టిగా తలుపు నెట్టి, చూడగా.. నితిన్ చలనం లేకుండా కనిపించారు. వెంటనే ఆస్పత్రి సిబ్బంది వెళ్లి, సీపీఆర్ చేసినా ఫలితం లేకపోయిందని ప్రిన్సిపల్ శ్రీనివాసులు తెలిపారు. అయితే నితిన్ స్టోర్ రూమ్‌కు ఎందుకు వెళ్లారు? అక్కడ ఏం జరిగింది? అన్నది ప్రశ్నార్థకంగా మారింది. పోస్టుమార్టం నివేదిక వస్తే కానీ, నితన్ మృతికి కారణాలు తెలియవని అధికారులు చెబుతున్నారు.

మృతిపై అనుమానాలు..!

కుమారుడి మరణవార్త తెలుసుకున్న తల్లిదండ్రులు ఆస్పత్రికి వచ్చి, కన్నీరుమున్నీరుగా విలపించారు. హాస్టల్‌లో ఉండే నితిన్ స్నేహితులు కొందరు నిమ్స్ ఆస్పత్రికి వచ్చి.. 'ఇది ఆత్మహత్య కాదు. ఎవరో చంపేసి ఉంటారు' అని అనుమానం వ్యక్తం చేశారు. నితిన్ మృతిపై సమగ్ర విచారణ జరపాలని అతని సోదరుడు పవన్ పోలీసులను కోరారు. కాగా, నితిన్‌తో పాటు ఇంటర్న్‌షిప్ చేస్తున్న విద్యార్థులు మాట్లాడుతూ.. తమకు పని ఒత్తిడి ఎక్కువగా ఉంటుందని చెప్పారు. అనస్థీషియాలో మాత్రమే 24 గంటల పని విధానం ఉందన్నారు. నితిన్ మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రికి తరలించారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు పంజాగుట్ట పోలీసులు తెలిపారు. నితిన్ మృతి చెందిన స్టోర్ రూమ్‌లో ఆత్మహత్య చేసుకున్న దాఖలాలు కనిపించలేదని చెప్పారు.





Printed and Published by Koganti Venkata Seshagiri Rao on behalf of Aamoda Publications Pvt. Ltd., Printed and Published at Aamoda press, Sy no.1054, Andhrajyothi Building, Madikonda Village, Khazipet Mandal, Hanamkonda (Dist), Pin. 506142, Editor: N.Rahul Kumar. Ph. No. (0870) 2100480/84,
RNI No:APTEL/2003/9741, Managing Director : Vemuri Radha Krishna Founder: K.L.N.Prasad.